THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Tuesday, the 9th March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the Clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

I. QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS.

SHORT NOTICE (STARRED) QUESTION.

Second Language Test to Co-operative Sub-Registrars.

* 247-A. Q.— Sri PILLALAMARRI VENKATESWARLU :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

Whether the Government propose to abolish the second language test to Co-operative Sub-Registrars (CSR) which is a bar to draw increment ?

The Hon. Sri D. SANJIVAYYA :— The Government are examining, as a general question, the continuance or otherwise of Language Test for the services. This question covers also the case of Sub-Registrars in the Co-operative Department.

Sri PILLALAMARRI VENKATESWARLU:-అధ్యక్షా, మనము composite Madras State లో వున్నప్పుడు పార్టీషన్ను అయ్యేముందు Co-operative Registrar యీ Second Language Test ను ఎత్తివెయ్యాలని సూచన చేసినసంగతి నిజమేనా ?

THE HON. SRI D. SANJIVAYYA :— నాకు తెలియదండి.

SRI M. VEERABHADRAM:— 45 సం॥ల వయస్సుదాటిన వారిని, యీ టెస్టునుంచి మినహాయించారు అనే సంగతి నిజమేనా ?

[9th March 1954

THE HON. SRI D. SANJIVAYYA :—నాకు తెలియదండి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఈ జి. వో. లో వలభై సంవత్సరాలు దాటిన వుద్యోగుల సందరిని రిటైరు చేయించిన సంగతి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA :— తెలియదండి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— మంత్రిగారు యిలాగే "నాకు తెలియదండి" అనే సమాధానం యిస్తున్నారు అంది నాకు అర్థంకావడం లేదు. ఏదైనా ప్రశ్న వేసి నప్పుడు దానికి సమాధానం వివరాలతో చెబితే సరిపోతుంది. నా ప్రశ్నకు వివరంగా సమాధానం కావాలని కోరుతున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :— ఈ ప్రశ్నకు సమాధానం యింతకుముందే చెప్పాను. ఈ విషయం అన్ని డిపార్టుమెంట్లలో వున్న వుద్యోగస్థులకు కూడా సంబంధించినది కాబట్టి, దీనికి ప్రత్యేకంగా చెప్పలేను. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత ఈ పద్ధతిలో ఉత్తర్వులు కావలసిన అవసరమున్నదా లేదా, ఉన్నట్లయితే, ఏ ఏ డిపార్టుమెంటులలో, ఎంతమంది వున్నారనే విషయాలు అన్నియు సమగ్రంగా సేకరించవలసిన అవసరం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం యింకా ఏ నిర్ణయానికి రాలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇంకా ఎంతకాలంలో ప్రభుత్వం నిర్ణయానికి రాగలదు ?

THE HON. SRI D. SANJIVAYYA :—త్వరలోనే నిర్ణయానికి వస్తాము.

Gazetted Officers in Andhra State.

* 248 Q.—Sri C. V. K. RAO :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the publication of a list of Gazetted Officers in Andhra State is ready ; and

(b) if not, when it will be ready ?

9 th March 1954]

The Hon. Sri N. SANJIVA REDDI :— (a) and (b):- The list is being compiled. It is likely to be ready by April 1954.

Deficit of Andhras in the Electricity Department.

* 249 Q.—Sri K. KRISHNA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to State :

(a) Whether it is a fact that there is a paucity of Andhras in the number of employees in the technical departments of the Andhra and Rayalaseema Systems ; and

(b) if so, the steps the Government have taken to make up the deficit of Andhras in the technical departments of the Electricity Department?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration.

SRI K. GOVINDA RAO :— మన ఆంధ్ర రాష్ట్రములో Technical Departments కు అర్హతగలవారు తగినంతమంది లేరని మంత్రిగారు సమాధాన మిచ్చారు. మార్చ్ ఖండ్ లో ఆంధ్రులు వుండగానే, ఆంధ్రేతర వుద్యోగస్థులను పిలిపించి, అక్కడ వున్నవారిని నిర్లక్ష్యము చేస్తూ, వెనుకబడవేయడం జరిగిందనే సంగతి నిజమేనా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—రాష్ట్రం విభజన రోజులలో ఆంధ్రేతరులయిన కొంతమంది వుద్యోగస్థులను మన ప్రభుత్వం P. W. D. శాఖలోకి తీసుకోవడం జరిగింది. మనకు సరియైనవారు దొరుకుతారు అనే ధైర్యం ప్రభుత్వానికి కలిగిన తరువాత, ఆంధ్రేతరులను పంపివేయటానికి అభ్యంతరము వుండదు. వారందరిని మన ప్రభుత్వంయొక్క అవసరాన్నిబట్టి తెచ్చుకున్నాము.

Sri P. PUNDARIKASKHACHARYULU:-Central Government Service లో ఆంధ్రులు ఎంతోమంది వున్నారని తెలుస్తున్నది? వారినందరిని పిలిపించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

[9th March 1954

The Hon. Sri. N. SAJEEVA REDDI:— Central Government Service లో వున్నవారిని మనము తప్పకుండా రమ్మని ఆహ్వానిస్తూనే వున్నాము.

Sri C. SUBBARAYUDU:—ఎంత తొందరలో యీ కొరతను, ఏవిధంగా పూర్తిచేయటానికి ఆలోచన చేస్తున్నారో తెలియజేస్తారా?

The Hon. Sri. N. SANJEEVA REDDI:— ఈ డిపార్టుమెంట్లలో కొద్దిమంది ఆంధ్రేతరులను మాత్రమే తీసుకున్నాము. అది కూడా యిప్పుడు జరగలేదు. వారిని క్రింది తరగతులనుంచే Assistant Engineers గా తీసుకున్నాము. వున్నవారిని promote చేస్తున్నాము. Executive Engineers ను, Superintending Engineers ను ఆయారాష్ట్రాలనుంచి తెప్పించాలని Chief Engineer చెప్పారు. వారు ఆప్రయత్నమే చేస్తున్నారు. ఆవిధంగా కొరత పూర్తిఅవుతుందని ప్రభుత్వంఅభిప్రాయపడుతున్నది.

* Sri VAVILALA GOPALAKRISHNAIAH- ఆంధ్రరాష్ట్రంవచ్చినతరువాత, ఎలాట్‌మెంటు చేసేముందు తుంగభద్ర ప్రాజెక్టులో పనిచేస్తూఉండే Engineers ను, సెలవులోవున్నవారిని రాజీనామాలు యివ్వాలని కోరడమయ్యిందని విన్నాను. వారిని సర్వీసులో continue చేశారా? వారివల్ల యితరులకు priority లేకపోతే పోయినప్పటికిని, వారితో సమానంగానైనా priority యివ్వటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వారుచెప్పే information ఆ విధంగా వుంటే, I accept it with thanks.

Sri. G. YELLAMANDA REDDI:— Technical personnel మనప్రభుత్వానికి కొరతగా వున్నదని మంత్రిగారు చెబుతున్నారు. ఇంతవరకు కాలేజిల్లో పాసయిన వారందరికి ఉద్యోగాలు లభించాయని అర్థమా?

9th March 1954]

The Hon. Sri N. SANJEEVA REDDI :—మనకు కావలసినంతమంది Assistant Engineers. Supervisors వున్నారు. త్వరలోనే Superintending Engineer పదవి కావాలని అంటారు. మన ఆంధ్రులలో చాల మంది చదువుకున్నవారు వున్నారు కాని మంచి అనుభవమువుంటేనేగాని ఆపై వుద్యోగాలకు వేయము. ఇప్పుడు చదువు కొన్నవారు, అందరు మంచి అనుభవం సంపాదించి బాగా తయారు అయితేనేగాని, ఆంధ్రేతరులను పంపించటానికి వీలుండదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— మచ్ ఖండ్ ఏరియాలో గుమాస్తాల దగ్గరనుంచి మేస్త్రీలవరకు ఆంధ్రేతరులను, ముఖ్యంగా తమిళనాడు నుంచి తీసుకొని వచ్చిన విషయం మంత్రిగారికి తెలుసునా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—చిన్న చిన్న ఉద్యోగస్థులలో అంటే tracers, గుమాస్తాలు ఉన్నారు. ఇంకను allotted వారు గూడా కొంతమంది వున్నమాట నిజమే. వారినుంచి జరిగేపని పూర్తి అయ్యేవరకు, వున్నవారిలో యిష్టమువచ్చినవారిని కొంతమందిని చేర్చుకోవడం అవసరంవుంటుంది.

Sri K. MALAKONDAYYA:—ఇప్పుడువున్న Engineers లో అరవలు మొత్తం ఎంతమంది ఉన్నారో చెబుతారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— నా వద్ద list వున్నది.

I. Superintending Engineers	(1) Krishnamurthi (2) Venkateswaran (3) Krishaswami
II. Executive Engineers	(1) U. P. Naik (2) Garudachari (3) C.Tirunavukkarasu (4) K. P. Bhat (5) L.S.Vaidyanathan (6) J. H. LeMerle

III. Assistant Engineers; 4.

IV. Draftsman — Ist Grade 7
II Grade 3
III Grade I

V. Tracers 9

Sri. S. VEMAIAH :— అధ్యక్షా, ఆంధ్రులు కొరతగా వున్నారని మంత్రిగారు చెబుతున్నారు. ఏ category లో కొరతగా వున్నారో సెలవిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఇప్పుడు categorical గా కొరతగావున్నవారి పేర్లను చెప్పాను, అదంతా కొరత అన్నమాటే.

Sri P. PUNDARIKAKSHACHARYULU:—ఇతర ప్రభుత్వాలనుంచి యిక్కడికి రావడానికి, యిక్కడ జీతాలు ఎక్కువగా యిస్తారనే కారణమేమైనా యిక్కడ వస్తున్నదా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అదికూడా ఉంటే ఉండవచ్చు. ఇక్కడ రాష్ట్రములో కొరత వుండబట్టి, మనం ఎక్కువ salaries యిస్తేనేగాని రారు, అయితే యిప్పుడున్న ఆంధ్రులకు అపకారము చేసినట్లుగూడ అవుతుంది.

అయిదువందలు జీతము ఒక ఉద్యోగానికిగాను యిక్కడ యిస్తున్నప్పుడు, బైటవారికి 8 వందలు యిస్తే, యిక్కడి వారికి బాధకలుగుతుంది. అందుచేత వారికి మనకు సరిపోయేటట్లుగా ఏదైనా ఒక agreement తీసుకోవలసి వుంటుంది.

SRI T. POTHA RAJU:—అనుభవము వున్నవారిని promote చేయకూడదా?

THE Hon. SRI N. SANJEEVA REDDI:- తప్పకుండా చేయవచ్చు. కాని అనుభవం వున్నవారు అంటే మన దృష్టిలో కాదు.

9 th March 1954]

చీఫ్ యింజనీరు దృష్టిలో చూడాలి. నాలుగు, అయిదు సంవత్సరాలు Assistant Engineer గా వుండి వెంటనే Executive Engineer గా గాని Superintending Engineer గా కావాలని ప్రతివాడికి వుంటుంది. కొంతమంది అనుభవమున్నా లేకపోయినా, రెండేళ్ళు సర్వీసుచేసి, వెంటనే Superintending Engineer యివ్వమంటే, అది సాధ్యపడదు. Chief Engineer కూడా సరియైన అనుభవము, తగినంత సర్వీసు వుంటేనేగాని, కావటానికి సావకాశాలుండవు.

Survey and Settlement in the Zamindari Estates.

* 250 Q.—Sri G. YELLAMANDA REDDI:— will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) Whether the Government propose to complete in the current year the survey and settlements in the Zamindari Estates taken over by Government in 1949 ; and

(b) if not, why ?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) & (b): A statement showing the progress of Survey and Settlement operations as on 30-11-53 in the Estates taken over in 1949 in given below.

	Sq. Miles.
1. Total area of estates taken over in 1949 ;	4672·03
2. Total area out of item No. 1, in which Survey has been completed	2506·79
3. Out of the area of item No. 2, the area for which records have been supplied to the Settlement Department.	1578·18
4. Out of the area shown in item No. 3, the area in which Settlement work has been completed.	1264·69

It will not be possible to complete in the current year the Survey and Settlement of the Estates taken over in 1949, for while on the one hand the area to be covered is very extensive, on the other, the scope for expansion of the survey operations is limited due to the dearth of experienced personhel. The Government propose however to make every endeavour to speed up Survey and Settlement operations to the extent possible.

Sri K. RAJAGOPALA RAO :— ఇప్పుడు ప్రశ్నలకు యిచ్చే జవాబులు, informative గా వుండి, పొడుగుగా వుంటే, అటు వంటి జవాబులకు table మీద పెట్టిస్తే, కొంచెము సౌకర్యముగా వుంటుంది. అలాగే figures యేమైనా వుంటే కూడ వ్రాతపూర్వక ముగా యిప్పించడం మంచిది. కాబట్టి, ఆ విధంగా యేర్పాటు చేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :— ఆలోచిస్తాము.

Cut in V. G. Os', House Rent.

* 251 Q.—Sri S. VEMAIAH :— Will the Hon. the Minister for Finance and Law be pleased to state whether it is a fact that Rs. 2/- was cut out of the Non-Gazetted Officers' house rent ?

The Hon. Sri T. VISWANATHAM :— No, Sir. ఆలాగున ఏమీ తగ్గించలేదండి.

Non-implementation of the G. O. Ms. No. 1593, Health D. 28th April 1953.

* 252 Q.—Sri M. VEERABHADRAM :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state -

(a) the names of medical institutions in the State that have not implemented the G.O. Ms. No. 1593, Health dated 28th April 1953 ; and

(b) the reasons for their non-implementation ?

9 th March 1954]

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The following institutions have not yet implemented the orders issued in G. O. Ms. No. 1593 Health. dated 28th April, 1953 :—

NAME OF THE INSTITUTION.			DISTRICT.
Government Dispensary, Chintapalli.			Visakhapatnam and Srikakulam.
-do-	Hospital, Anakapalli.		-do-
-do-	Dispensary, Seethampeta.		-do-
-do-	-do-	Araku.	-do-
-do-	-do-	Somepeta.	-do-
-do-	Dispensary, Krishnadevipeta.		-do-
-do-	Hospital. Araku Valley.		-do-
-do-	-do-	Narasepatnam.	-do-
-do-	Maharani Hospital, Vizianagaram.		-do-
-do-	Hospital, Tekkali.		-do-
-do-	Hospital. Srikakulam.		-do-
-do-	Police Hospital, Vizianagaram.		-do-
-do-	Headquarters Hospital, Masulipatam.		Krishna
-do-	Hospital, Vijayawada.		-do-
-do-	-do-	Gudivada.	-do-
-do-	-do-	Nuzvid.	-do-
-do-	-do-	Munagala.	-do-

(b) The delay in implementing the orders sdiue to the following reasons :

(1) The Director of Medical Services has to collect necessary particulars in the matter of obtaining sanction of Government for relaxing age rule in respect of over-aged personnel.

(2) He has to collect similar particulars in regard to pay drawn in order to refix pay at the appropriate points in the scales to be given to the personnel.

SRI M. VEERABHADRAM :— ఈ G. O. ను బందరు హాస్పిటలులోను, తదితర ముఖ్యమైన హాస్పిటల్సులోను అమలు జరుప

[9th March 1954

లేదని మంత్రిగారు చెప్పారు. అసలు ప్రభుత్వము యిచ్చిన scalse ప్రకారము యిప్పుడు జీతాలు యిస్తున్నారు కదా. ఈ G. O. ను అమలు పర్చుటలో జరిగిన ఆలస్యమునకు కారణం యేమిటో తెలియ జేస్తారా? వెంటనే ఆ G. O. ను అమలుపర్చడానికి (ఆ తారీఖునుండే) కృషిచేస్తారా?

THE HON SRI D. SANJIVAYYA:— అమలు జరుప డానికి తప్పకుండా కృషిచేస్తాము. కాని నేను చెప్పిన కారణాలుగా age exemption, pay refixation మొదలైన అన్ని విషయాలను సమగ్రంగా ఆలోచించవలసి ఉన్నది కాబట్టి, కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవము.

SRI K. GOVINDA RAO:—ఇందాకా ఏ ఏ Hospitalsలో యీ G. O. implement కాలేదో వాటి పేర్లను మంత్రిగారు చెప్పారు. కాని, ఆ G. O. ను implement చేసిన hospitals యేవో చెపుతారా?

THE HON. SRI D. SANJIVAYYA:—ఇవి కాకుండా తక్కిన hospitals అన్నింటిలోను implement అయినవని అర్థం.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఈ order 1948-వ సంవత్సరములో pass అయింది కదా. దానిని చదివితే, అందులో "This recommendation was accepted in the case of hospital workers and given effect to in 1948" అని వున్నది. Cabinet Sub-Committee వారు ఉద్యోగుల జీతముల గురించి 1947-వ సంవత్సరంలో సిఫార్సులు చేస్తే ఆ recommendations 1948-వ సంవత్సరంలో accept చేసి, implement చేయాలని వుంది. కాని, యింతవరకు అంటే, ఆరు సంవత్సరముల వరకు ఆలస్యం జరుగుతే, పభుత్వం యేమైనా చర్యలు తీసుకుందా? ఇంతవరకు అమలు జరుపకుండా వుండటంలో వుండే ఉద్దేశం యేమిటో తెలియజేస్తారా?

[9th March 1954

గారు చెప్పుతున్నారు. ఈ recommendations ను హృదయ పూర్వకముగా అంగీకరిస్తున్నారా? Anomaly అని అనుకొని అంగీకరిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—ఈ recommendations ను హృదయపూర్వకముగా అంగీకరించకపోయి యున్నట్లయితే, మిగతా hospitals విషయంలో యీ order ను implement చేశాము. ఈ order లో యీ వాక్యము యిక్కడ వున్నది. "In April, 1953, the Government accepted the recommendations passed in G. O. No. 1593, Health, dated 28-4-53," అని వున్నది. శ్రీ వెంకటేశ్వర్లుగారు యింకొక order ఏదో తీసుకువచ్చి, అందులోని విషయాలు చెప్తున్నారు. కాబట్టి ఆ order copy నాకు యిస్తే, దానిని పరిశీలించి దీనికి సంబంధించిన అన్ని విషయాలకు సమాధానము యిస్తాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మంత్రిగారి office లో వుండే records లో యీ G. O. copy లేకపోతే, యీ copy ని మాద్వారా వారికి అందజేస్తున్నాను.

Mr. SPEAKER :— I think it is not an authenticated copy. అది authenticated కాపీ కాదు కాబట్టి.... (interruption.)

Sri PILLALAMARRI VENKATESWARLU :—We will take the responsibility for the correctness of the copy.

Students studying outside India.

*253 Q.—SRI T. LAKSHMINARAYANA REDDY:- Will the Hon. the Minister for Education and Industries be pleased to state :

(a) the number of students of this province who are studying outside India ;

(b) the number of students that are given Government help ; and

9th March 1954]

(c) whether there are students of this province studying in Russia, China, Germany, Poland and England?

The Hon. Sri. S. B. P. PATTABHIRAMA RAO:—(a) (b) and (c), Government have no information regarding the number of private students of this State studying abroad. But one Andhra Officer is at present undergoing advanced studies in the United Kingdom with Government help.

SRI K. RAJAGOPALA RAO:—అలాంటి information తెప్పించి ఇతరదేశాల్లో చదువుకుంటున్న ఎంతమందికి గవర్నమెంటు help కావలసివస్తుందో పరిశీలిస్తారా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—ఆంధ్రదేశం అంతా పరిశీలించాలి. దానికి చాలా కాలంపడుతుంది. ప్రైవేటుగా వెళ్లినవారి సంగతి నాకు తెలియదు కాని, గవర్నమెంటు ద్వారా వెళ్లినవారు మాత్రం ఒక్కరు. ప్రైవేటుగా వెళ్లిన వారి విషయం తెలుసుకోడానికి కొంత కాలం పడుతుంది. ఆ వివరాలు మాదగ్గర లేవు.

*Sri P. RANGA REDDI:—ఒక ఆంధ్రా ఆఫీసరు చదువుతున్నారని చెప్పారు. ఆయిన పేరు చెప్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—Sri K. Umamaheswara Rao Assistant Lecturer of Mathematics, formerly in Government College of Technology, Coimbatore has been selected and sent abroad on the Government of India overseas scholarship.

*Sri VAVILALA GOPALAKRISHNAIAH:—ఇతర దేశాలకు వెళ్లిన విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేకంగా ఒక బీరువా ఉంది. ఆవిధంగా వాళ్లకు కావలసిన సౌక

ర్యాలు ఆయా ప్రభుత్వాలే చేస్తున్నాయి. ఇక్కడ కూడా అటువంటిది లేదా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— ఇక్కడ ఇంకా అటువంటి బిరువాలు తెరవలేదు.

* Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఆ బిరువాలు ఎప్పుడు తెరుస్తారు ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— అసలు బిరువా అంటే ఖజానా బిరువా అనా లేక ఇంకేదైనా బిరువానా? నాకర్థంకాలేదండి.

Representations from the public of Venkatagiri Town.

*254 Q.—Sri K. SHANMUGAM :—Will the Hon. the Chief Minister be pleased to state-

(*a*) whether any representations have been made by the public of Venkatagiri Town, Nellore District, to the Government requesting that either all or some of the State Offices which are at present retained at Madras may be located at Venkatagiri in view of a number of palatial buildings being readily available for accommodating the offices along with a large number of residential quarters for housing the officials as well as the clerical staff of the offices ; and

(*b*) if, so, the action taken thereon ?

The Hon. Sri T. PRAKASAM.

Clause (*a*) :—The answer is in the affirmative.

Clause (*b*) :—The representation was considered. The general question of shifting the Andhra Government offices now in Madras is under the consideration of the Government, and no decision has been taken in the matter.

(ఎ) అవును.

9th March 1954]

(బి) చేసినటువంటి రిప్రజంటేషన్ ఆలోచించబడ్డది. కాని, అసలు ఆంధ్రా గవర్నమెంట్ ఆఫీసులు అన్నికూడా మద్రాసునుంచి కర్నూలుకి మార్చవలెననే సంగతి యోచనచేయబడుతున్నది. దానికి సరిగా ఏర్పాట్లుకాలేదు. ఏర్పాట్లు కాగానే మీకందరకూ చెబుతాం.

SRI T. POTHA RAJU:— గత సమావేశంలో బెజవాడ గుంటూరు ప్రాంతంలో ఆఫీసులు పెట్టడానికి ఒక amendment వచ్చింది వెంటనే వాటిని అక్కడకు తరలించడానికి గవర్నమెంట్ ఏమైనా ఆలోచిస్తుందా ?

THE HON. SRI T. PRAKASAM:—అనేక మోస్తరులుగా ప్రశ్నలు వేస్తున్నారు. వారికి వారే జవాబులు చెప్పుకుంటున్నారు. గవర్నమెంటుకు సంబంధించినంతవరకు తీవ్రమైన ఆలోచనలోవుంది. అందుచేత ఏవిషయమైకూడా మీకు సమాధానం చెప్పడానికి వీలులేక పోతున్నది.

Opening of a new ward in Atmakur Town Hospital.

* 255 Q.—Sri G. C. KONDIAH:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state .when the new ward built recently in Atmakur Town Hospital will be opened ?

The Hon. Sri D. SANJIVAYYA:—The newly built maternity ward in the hospital has been handed over to the Medical Department on 2nd September 1953 and from that time onwards maternity cases are being admitted into the ward,

SRI G. C. KONDAYYA:—ఇంతవరకు ఏమీ admit చేసుకోవడంలేదు. ఒక company కి ఫర్నిచరు సప్లయి చేయడానికి ఆర్డరు ఇచ్చారు. ఫర్నిచరు లేనికారణం చేత admit చేసుకోవడంలేదు. దాని విషయంలో ఏమైనా చర్య తీసుకుంటారా ?

THE HON. SRI. D. SANJIVAYYA:—నాకు information వచ్చినంతవరకు, అక్కడ admit చేస్తున్నారని తెలిసింది. మీరు

furniture లేనందువల్ల admit చేసుకోవడం లేదని చెప్పారు. అలా జరిగినట్లయితే తప్పకుండా చర్యతీసుకుంటాం.

SRI S. VENKATA RAO:—ఇప్పటికి ఎన్ని కేసులు admit చేసుకున్నారో మంత్రిగారు జవాబుచెప్తారా ?

THE Hon. SRI D. SANJIVAYYA :—దానికి ప్రత్యేక ప్రశ్నవేస్తే జవాబు చెప్తాను.

Retrenchment of teachers in District Board Schools,

*256 Q.—Sri S. KASIREDDY:—Will the Hon. tbe Minister for Education and Industries be pleased to state—

(a) whether it is a fact that the Government had sent orders to all the teachers of Board Elementary Schools asking them to inform the vill gers to provide free accommodation for schools, and if the accommodation is not available the schools would b losed;

(b) whether there is retrenchment of teachers in Elementary and High Schools of District Boards, and

(c) If so, the reasons for su ction?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—

(a) The answer is in the negative.

(b) No retrenchment was effected in Elementary Schools under District Boards. Some teachers in High Schools have been retrenched in Nellore, Guntur and Chittoor District Boards.

(c) In view of the financial stringency, in other cases, on account of inadequate strength in schools, retrenchment had to be effected.

SRI G. YELLAMANDA REDDI:—నెల్లూరు జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరు పర్సనలు అసిస్టెంటు, స్కూలు బిల్డింగు గ్రామస్తులు వుచితంగా యివ్వకపోతే స్కూల్సు ఎత్తివేయవలసి వస్తుందని ఒకసర్క్యులరు జారీచేశారు. ఈ విషయము మంత్రిగారికి తెలియదా ?

9th March 1954]

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:- ఏమని పంపించారని వారి అభిప్రాయం.

Sri G. YELLAMANDA REDDI:— ఏ గ్రామంలో అయినా సరే ఆ గ్రామస్తులు ధనసహాయం చేయక పోతే స్కూలు ప్రంచమని.

The Hon. Sri. S. B. P. PATTABHIRAMA RAO:— అట్లా పంపించలేదు. కొన్ని గ్రామాల్లో స్కూలుకు బిల్డింగ్స్ దొరక నప్పుడు ఇంకో విధంగా ఏర్పాటు చేయవలసి వచ్చింది. మేము స్కూల్సు తీసేస్తాం అని చెప్పలేదు. స్వార్థరహితులైన ఉదారు లెవరైనా బిల్డింగ్స్ కట్టుకోడానికి ధనసహాయం చేస్తే చేయమన్నాం. అలా చేయడంవల్ల అద్దెలేకుండా ఇళ్లు వచ్చాయి. అంతేకాని అసలు మేము స్కూలుపెట్టము అని చెప్పలేదు. దానివలన ఆరు చోట్ల స్కూళ్ళు ఇచ్చారు.

Panduva Gandi Scheme in Kanigiri Taluq.

* 257 Q.—Sri G. YELLAMANDA REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Panduva Gandi scheme in Kanigiri Taluk, Nellore District, was sanctioned ; and

(b) if so, whether and when its execution be taken up ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a) The answer is in the negative,

(b) The scheme has been recommended to the Planning Commission.

Abolition of Inams.

*258. Q.—Sri K. GOVINDA RAO:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether the Government are considering the proposal to take up the abolition of inams ; and

(b) if so, when ?

The Hon. Sri K. KOTI REDDI :—clauses (a) and (b): As the hon. Member is aware, the Madras

[9th March 1954

Estates Abolition Act, 1948, applies to all inam estates as defined under Section 3, Clause (2) (*d*) of the Estates Land Act, other than inams which became estates by virtue of the Madras Estates Land (Third Amendment) Act, 1936. The question of extension of the Abolition Act to other classes of inam estates will be considered as soon as the financial position of the State Government permits.

SRI K. GOVINDA RAO:—Financial position బాగుపడిన తరువాత దీన్ని accept చేస్తాం అనిచెప్పారు. దానిఅర్థం ఏమిటండి ?

THE HON. SRI K. KOTI REDDI:—ఈ inam estates ను తీసుకుంటే compensation ఇవ్వవలసి ఉంటుంది. తరవాత ఈ abolition acts కు సంబంధంలేనివి కొన్ని ఉన్నాయి. ఈ రెండూ కూడా ప్రొప్రైటర్ను చేతుల్లో ఉంటాయి ఏకో రెండుమూడు తప్ప మిగతావి తీసుకున్నాము. ఈ రెంటివిషయంలో. High Court Stay Orders ఉండడంవల్ల తీసుకో లేదు. Compensation ఇస్తేగాని ఇదంతా సాధ్యంకాదు. ప్రస్తుతం మన ఆర్థికపరిస్థితులను బట్టి అన్ని ఎస్టేట్సు తీసుకోడానికి వీలు లేదని చెప్పాను. మన ఆర్థిక పరిస్థితి బాగుపడితే అంతా చేయవచ్చు.

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—Government, compensation ఇవ్వడానికి డబ్బులేక ఊరుకున్నదా, లేక legal points అడ్డంవచ్చాయా?

THE HON. SRI K. KOTI REDDI:—Legal points అడ్డు వచ్చికాదు.

SRI P. PUNDARIKAKSHACHARYULU:—ఇతర ఈనామ్ ఎస్టేట్లు రద్దుచెయ్యడం విషయంలో ప్రభుత్వ ఆర్థికపరిస్థితులు బాగావుంటే చేస్తామన్నారు. ఈలోపుగా రైతుల రక్షణకు interim legislation చెయ్యడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తోందా ?

9 th March 1954]

THE HON. SRI K. KOTI REDDI:—ప్రభుత్వం సలహా ప్రకారం యీనాములన్నీ Rent Reduction Act క్రిందకు వస్తాయి. Rent Reduction Act క్రింద rents తగ్గించారు. అందువల్ల ఇనాము ఎస్టేట్లు రద్దయినా కాకపోయినా రైతులకేమీ యిబ్బందులుండవు financial position అభివృద్ధిచెందితేగాని వీటిని రద్దు చేయడానికి వీలుండదు.

SRI K. GOVINDA RAO:—చట్టంలో కొన్ని సెక్షన్లు amplify చేసి రైతులకు సహాయం చేసెందు కొక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురాబోతున్నామని క్రిందటి బడ్జెటు ఉపన్యాసంలో గౌ. విశ్వనాధంగారు చెప్పారు. కాని మీరు చట్టం అవసరం లేదని, ప్రభుత్వం వారి ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే దీనిని తీసుకుంటామని చెప్పారు. ఇందులో ఏది నమ్మాలో తెలియడం లేదు. ఇందులో ఎవరు చెప్పిన విషయం సరైనదో చెపుతారా?

THE HON. SRI K. KOTI REDDI:—మీరు వేశిన ప్రశ్నకు నేను సరైన సమాధానమే చెప్పాను. కొన్ని ఈనాములు Estates Abolition Act క్రిందకు, మరికొన్ని ఇనాములు Rent Reduction Act క్రిందకు వస్తాయి. వీటిలో కొన్ని రద్దు చెయ్యబడ్డాయి. మిగతావి డబ్బువున్నప్పుడు రద్దుచేస్తాము.

SRI K. GOVINDA RAO:—నేను ప్రస్తుతం అమలు జరుగుతున్న 1936 సం॥ పు Rent Reduction Act ను గురించి చెపుతున్నాను. Inams ను రద్దుచేయటానికి యింకా కొంత time కావాలి అంటున్నారు. కాని ఈలోగా రైతుల రక్షణకు ఒకబిల్లును తీసుకొస్తామని శ్రీ విశ్వనాధం చెప్పారు. ఇదెంత వరకు నిజమో చెపుతారా?

THE HON. SRI K. KOTI REDDI:— ఇవికూడా 1936 సం॥ పు Inams Abolition Act క్రిందికే వస్తాయి. 62, 63 కేసులుతప్ప మిగతావన్నీ ఇదివరకే తీసుకున్నాము. ఈ 62, 63 విషయంలో హైకోర్టులో stay orders వున్నాయి. కాబట్టి వాటిని ఇప్పుడు తీసుకొనేందుకు సాధ్యపడ లేదు.

[9th March 1954

SRI K. GOVINDA RAO:— ఇది చాలా ముఖ్యమైన సమస్య. దీనిని వెంటనే పరిష్కరించక పోతే చాలా తీవ్రమైన పరిణాములు కలుగుతాయి. ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితులు చక్కబడితేనేగాని వాటిని తీసుకోవడానికి వీలులేదని చెప్పారు. కాని అక్కడ రైతులను జమీందార్లు భూములనుంచి వెళ్ళగొట్టి నానాహింసలు పెడుతున్నారు. కోర్టులలో దావాలు, డిక్రీలు, కేసులు ఎన్నో గొడవలు జరుగుతున్నాయి. కాబట్టి వాటి విషయమై వెంటనే stay orders యిప్పిస్తారా?

Mr. SPEAKER—As the hon. Minister has already answered sufficiently, I cannot allow this question.

L. F. Dispensary at Uravakonda.

* 259 Q:— SRI S. NARAYANAPPA: Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether there is a proposal to convert the Local Fund Dispensary at Uravakonda into a Government Hospital: and

(b) if so, when the proposal would be given effect to?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) The answer is in the affirmative.

(b) The scheme is under examination and will be considered in connection with the budget for 1955-56.

SRI C. SUBBARAYUDU:— ఈ లోకల్ ఫండు డిస్పెన్సరీలలో మందులులేక డాక్టర్లు పని చెయ్యలేకుండా వున్నారు. కాబట్టి సదరు డిస్పెన్సరీలకు చాలినన్ని మందులు సప్లయిచేయిస్తారా? యాడకి గ్రామం లోని హాస్పిటలులో మందులులేవని డాక్టర్లు చెప్పడం, రోగులు బాధపడడం జరుగుతోంది.

THE Hon. SRI D. SANJIVAYYA:— అన్ని హాస్పిటల్సు లోను మందులులేవని జనరల్ కంప్లయింటు చేసేదానికన్నా ఫలానా

9th March 1954]

హాస్పిటల్‌లో మందులు లేవంటే దానివిషయమై ఆలోచిస్తాము. మీరు చెప్పిన యాడికిని గురించి తప్పక చర్యతీసుకుంటాము.

SRI K. MALAKONDAYYA :— మాజిల్లానుంచి, ఇంకా ఇతర జిల్లాలనుంచికూడ కొన్ని కంప్లెయింట్లు మీ దగ్గరకువచ్చినట్లు తెలుస్తున్నది. వాటిని గురించి మీరేమైనా చర్యతీసుకున్నారా?

THE HON. SRI D. SANJIVAYYA:—I do not know how this question is relevant. It relates to provincialisation of Uravakonda hospital.

SRI K. RAJAGOPALA RAO:— మా పామర్రు ఆస్పత్రికి సంవత్సరానికి సుమారు 7 వేలు ఖర్చవుతుంటే, రు. 700 లు మాత్రమే మందులకని శాంక్షన్ చేస్తున్నారు. ఆడబ్బుతో కొన్నమందులు బొత్తుగా చాలడంలేదు. దానివల్ల రోగులకు ఏమీ ఉపకారం జరగడంలేదు. కాబట్టి రోగుల సంఖ్యనుబట్టి అవసరాన్నిబట్టి మందులకు డబ్బు శాంక్షను చేయిస్తారా?

THE HON. SRI D. SANIVJAYYA:— తప్పకుండా ఆలోచిస్తాము.

SRI G. C. KONDAYYA:— మాజిల్లాలోని తాలూకా head-quarters లోవున్న హాస్పిటల్సుగురించిఅనుభవాన్నిబట్టి చెపుతున్నాను. ఒకొక్క ఆస్పత్రికి రు. 1500 యిస్తున్నారు. ఆ డబ్బు జూన్, జూలై నెలలవరకు సరిపోతుంది. ఆ తర్వాత రంగునీళ్ళతో ఆస్పత్రులు నడుస్తూవుంటాయి. కాబట్టి వాళ్ళకిచ్చే శాంక్షను ఎక్కువచేసి సంవత్సరం పొడుగునా రోగులకు మందులిచ్చే యేర్పాట్లు చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:— ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని ఎంతవరకు సహాయం చెయ్యడానికి వీలుంటుందో అంతవరకు చేస్తాము.

SRI M. VEERABHADRAM:— ఉరవకొండ ఆస్పత్రిని ప్రభుత్వం తీసుకునేందుకు ఎంతడబ్బు వలసివస్తుందండి?

The Hon. Sri D. SANJIVAYYA:—I cannot give the answer. I will give the information later on.

[9th March 1954

SRI M. VEERABHADRAM :— ఎంతడబ్బు ఖర్చవుతుందో తెలుసుకోకుండా ప్రభుత్వం ఏవిధంగా దీనిని తీసుకుంటుందో తెలియడం లేదు. దయచేసి మంత్రిగారు కొంచెం తెలవిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:–మేము Director of Medical Services ను అడిగాము. ఆయన అనంతపురం జిల్లా మెడికల్ ఆఫీసరును అడిగారు. ఆయన తన proposals ను పంపించగానే తెలియజేస్తాను.

SRI K. RAJAGOPALA RAO:— మేము information అడిగినప్పుడు నోటీసు కావాలని చెప్పడం, information లేదని చెప్పడం ఆలోచిస్తామనడం మంత్రులకు అలవాటయిపోయింది. కాస్తో కూస్తో సమాధానం యివ్వడానికి అలవాటున్న గౌ। సంజీవయ్యగారు కూడా "ఆలోచిస్తాము" అంటే సభ్యులకు చాలా అసౌకర్యం కలుగుతోంది. ఈ విషయమై మంత్రులకు తగుహెచ్చరికచేసి, ఇకనైనా పూర్తి సమాధానాలు మాకు అందజేయిస్తారా?

No reply.

SRI VAVILALA GOPALAKRISHNAIAH :— అయ్యా రోజుకు 300 మంది out-patients, 30 మంది in-patients వున్న మా సత్తెనపల్లి ఆస్పత్రికి సంవత్సరానికి రు. 1400 రూ. ల మందుల నిమిత్తం యిస్తున్నారు. ఇది సరిపోదని ప్రభుత్వంకూడా అనుకుంటోంది. కాబట్టి దీనిని రాష్ట్రప్రభుత్వ అజమాయిషీక్రిందకు తీసుకుంటారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఒక్కొక్క ఆస్పత్రి విషయం తీసుకుని ఈ ఉరవకొండ ఆస్పత్రి సందర్భంలోనే చెపితే సమాధానం చెప్పడం కష్టం. వారు ప్రత్యేకంగా ప్రశ్న వేయవచ్చు. లేదా నాకు ఉత్తరంవ్రాస్తే సమాధానం చెప్పడానికి సావకాశం వుంటుంది. అంతేగాకుండా ఒక్కొక్క ఆస్పత్రికి సంవత్సరానికి ఎంతెంతడబ్బు సరిపోతుందని Director of Medical Services ను అడిగిచేస్తూ వుంటాము.

ఏదైనా ప్రత్యేకంగా ఒక ఆస్పత్రికి ఎక్కువ డబ్బు కావాలంటే తప్పకుండా ఆలోచిస్తాము.

Mr. SPEAKER :— It is not at all a question. It is only an impression of the hon. Member.

THE HON. SRI D. SANJIVAYYA:—అసలు questionకు దీనికి ఏమీ సంబంధము లేదు.

SRI M. VEERABHADRAM:—ఈ Uravakonda Local Fund Hospital ను Government Hospital గా చేయడం విషయమై 1955-56 బడ్జెటు అంచనాలు వేయు సందర్భంలో ఆలోచిస్తామన్నారు. అలా ఏ ప్రాతిపదిక క్రింద దీని విషయమై ఆలోచిస్తామని చెప్పారండి ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఆ విధంగా ప్రాతిపదికలపైన ఆలోచనలు చేస్తున్నాము. ఆ ఆలోచనలలోనే ప్రాతిపదిక కూడా include అయివుంది.

SRI N. SIVARAMI REDDI :— ఈ Local Fund Hospitals లో కొన్ని మందులను ఉచితంగా ఇస్తున్నట్లు, కొన్ని మందులకు charge తీసుకుంటున్నట్లు ప్రభుత్వానికి తెలుసా ?

THE HON. SRI D. SANJIVAYYA:— అది నాకు తెలీదండీ. ఆవిధంగా జరుగుతుంటే దానినిగురించి విచారిస్తాను.

Lingamma Kunta Tank of Nagampalli :

* 260 Q.— Sri S. KASIREDDY :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether the Government estimated the cost of repairs and extension of Lingamma Kunta tank of Nagampalli of Podili Taluk, Nellore District ;

(b) if so, what the estimated amount is ; and

(c) how far the tank was repaired ?

[9th March 1954

THE HON. SRI K. KOTI REDDI :—

(a) Yes.

(b) Rs. 47,930-0-0.

(c) The work has not yet been sanctioned.

SRI S. KASI REDDY:— అధ్యక్షా ! ఈ చెరువు మరమ్మత్తు మొదట sanction అయింది. అయిన తరువాత 2 వేల రూపాయలు ఖర్చుచేసి, కొంతవరకు పనిచేశారు. తరువాత contractors వచ్చి డబ్బుయిమ్మని అడిగితే, మీరు tenders పంపుకోండి అని పని ఆపివేయడం జరిగింది. ఈ చెరువు వ్యక్తిపరమైంది. దానిని స్వాధీనం చేసుకొనేటపుడు owners కు నష్టపరిహారం యివ్వలేదు. వారు ఒక statement ను పంపడంకూడా జరిగింది. వారికి ఇంతవరకు నష్టపరిహారం యివ్వలేదు. పని మొదలుపెట్టి 2 వేల రూపాయల పనిచేసి ఆపివేయడం జరిగింది. Sanction అయిన తరువాతనే 2 వేల రూపాయలను ఖర్చుచేసి పనిచేయడం జరిగింది. ఆ పనిని sanction చేశారు. కాబట్టి ఈ పనిని మొదలుపెట్టుటకు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— Information నాకు సరిగా రాలేదు. అయినా దీని విషయమై information తెప్పించి విచారిస్తాను. ఇందులో వ్యక్తిపరమైన చెరువు అంటె నాకు అర్థంకాలేదు.

SRI P. PUNDARIKAKSHACHARYULU :— ఈ చెరువుకు ఎంతకాలం క్రిందట మరమ్మత్తు చేయడం జరిగిందండి ?

THE HON. SRI K. KOTI REDDI :— Information లేదండీ. Notice ఇస్తే information తెప్పించి చెప్తాను.

* SRI S. VEMIAH:— అయ్యా ! ఈ చెరువు ఏ class క్రింద register అయివున్నది ? దీనిక్రింద ఆయకట్టు ఎంత ?

THE HON. SRI K. KOTI REDDI :— Information లేదండి. Information తెప్పించి చెపాను.

9 th March 1954]

SRI G. C. KONDAYYA :— వ్యక్తిపరమైన tanks అంటే, private tanks. ప్రభుత్వం ఈ private tanks కు repairs విషయంలో కనుక అశ్రద్ధచేయడంవల్ల అక్కడ వ్యవసాయం దెబ్బతింటోంది. ఎందువల్ల ప్రభుత్వం ఆ చెరువులకు మరమ్మతులు చేయించడంలేదు ? Private tanks కు repairs చేయించడం విషయంలో ఆయకట్టు దారులనుంచి ఆ repairs కు అయ్యేఖర్చు రాబట్టడం ప్రభుత్వం policy గా తీసుకుంటుందా?

The Hon. Sri K. KOTI REDDI :— Private tanks కు మరమ్మతులు ఉన్నా, ఏమైనా breaches పడినా, వాటిని ప్రభుత్వం repair చేసి, ఆ ఖర్చయిన డబ్బును proprietors వద్దనుంచి సాధారణంగా రాబట్టటం జరుగుతుంది. ఆ proprietors కనుక ఇవ్వక పోతే, ఆ చెరువుక్రిందనున్న ఆయకట్టుదారులపైన అభివృద్ధిపన్ను విధించి గాని, వారిని అడిగిగాని వారివద్దనుంచి రాబట్టవచ్చును.

Sri B. KRISHNAMURTHY RAO :— చెరువు, వ్యక్తి పరంగా ఒకరి స్వాధీనంలో ఉంటే, దానికి, repairs కు గాను దాని owner దగ్గరనుంచి ఆ ఖర్చులను తీసుకోకుండా, ఆయకట్టుదారులను ఆ ఖర్చులను భరించమని అడగడం అంత సబబుగా, న్యాయంగా ఉంటుందా అని అడుగుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI :—Private చెరువుల repairకు అయ్యేఖర్చు ఆయకట్టుదారులనుంచే తీసుకుంటేనేకాని ఆ పనులు కాకుండా వుంటున్నవి. మనం దీనినిగురించి ఒక చట్టంచేయాలి. ఎందుకంటే proprietors ఏదో ఒక విధమైన rent ఏర్పాటుచేసి వున్నారు. ఆ rent ను increase చేసి ఆ విధంగా వారిదగ్గరనుండి తీసుకొనడానికి అవకాశము వుంటుంది. లేకపోతే ఆయకట్టుదారుల వద్దనుండి తీసుకొనడానికి ఏమీ చట్టంలేదు. ఆయకట్టుదారులకు మీకు నీరుతప్పకుండా యిస్తామని, మీరు water rate హెచ్చుగా యివ్వాలని చెప్పి కొన్ని ఏర్పాట్లు చేశాము. దీనిని చెల్లించవలసినదిగా 1946-1948 సంవత్సరముల లోపల pass చేయబడిన ఒకచట్టాన్ననుసరించి ఆయకట్టుదారులను అడుగుతున్నాము.

9 th March 1954]

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఈనాములను గురించి ఒక అరగంట డిబేటు జరగాలి అని కోరుతున్నాను. ఈ విషయమై సభ్యులు తమ అభిప్రాయం చెప్పడానికి, ప్రభుత్వం పేవరంగా జవాబుచెప్పడానికి వీలువుంటుంది. Finance Minister గారు ఏదో బిల్లు తీసుకువస్తామంటున్నారు. అది ఎప్పుడో, ఏమిటో తెలియదు. Finance Minister చెప్పినదానికి, Revenue Minister చెప్పినదానికి భేదం కనిపిస్తోంది. ఈ పరిస్థితి ఆలోచించడానికి దయచేసి ఒక అరగంట వ్యవధి ఇప్పించాలి అని కోరుతున్నాను.

Mr. SPEAKER :— I think I have already allowed enough supplementary questions. So, I do not find any necessity for allowing half-hour debate.

Sri B. KRISHNAMURTHY RAO :— During the General Discussion of the Budget for 1954-55, the hon. Member may dwell on this subject at length.

II. ADJOURNMENT MOTIONS.

Mr. SPEAKER: There is an adjournment motion given notice of by Sri Murthi Raju. I see the hon. Member is not present in the House. Hon. Members can throw out their suggestions on this subject during the next two or three days. This is an old trouble; as old as Adam and Eve.

Sri Potha Raju has given notice of an adjournment motion. The hon. Member can just read it and no more.

Sri T. POTHA RAJU:—Mr. Speaker, Sir, I beg to move the following adjournment motion:—

'This House stands adjourned to discuss a definite matter of urgent public importance of recent occurrence, namely, the situation arising out of the direct intervention of the I. L. B. by sending telegraphic orders to stay the Council meeting of the Vijayawada Municipality to be held on 24-3-1954, to discuss a resolution

signed by 26 out of 34 members of the Council expressing no confidence in the Chairman, thus causing grave discontentment, leading to serious consequences among the people of Vijayawada.'

Mr. SPEAKER:-I do not allow the motion; I rule it out of it order, as it does not involve an urgent matter of public importance,

(Sri Pillalamarri Venkateswarlu rose in his seat).

Mr. SPEAKER:—I am not allowing any discussion on my ruling.

Sri PILLALAMARRI VENKATESWARLU అధ్యక్షా, గోతరాజుగారి adjournment motion గురించి మాట్లాడానికి కాదు నేను లేచింది. కాని మీరు disallow చేసేటప్పుడు మంత్రివర్గంనుంచి దానిమీద ఏమైనా అభిప్రాయం తీసుకొని దానిని సభ్యులకు తెలియ చేసి తరువాత disallow చేయాలిఅని కోరుతున్నాను. ఇప్పుడు House లో ఒక adjournment motion చదవడం జరిగింది. దానిమీద కొన్ని వివరాలు తెలుసుకోవాలి. నిజంగా stay order ను ప్రభుత్వం పంపించిందా? ఈ విషయం తెలుసుకోవలసివున్నది. Disallow చెయడానికి పూర్వం అసలువిషయం ఏమిటి అనేది తెలియచేయడానికి మంత్రి వర్గానికి అవకాశం ఇవ్వాలని మాతరఫున, మంత్రివర్గం తరఫున కోరుతున్నాను.

Mr. SPEAKER:— I am not allowing even half a second for any member to speak on my ruling. When I am disallowing the motion why should the hon. Member want to make a speech?

Sri PILLALAMARRI VENKATESWARLU:— It is not for making a speech I am rising now.

Mr. SPEAKER:—For what should the hon. Member rise then?

Sri PILLALAMARRI VENKATESWARLU:— I want to make a request to the Speaker.

9th March 1954]

Mr. SPEAKER:-If I have allowed the motion there may be room for making a request.

Sri PILLALAMARRI VENKATESWARLU:— If you are not allowing us even to make a request, how can we function here?

Mr. SPEAKER:—The hon. Member may make his request without making a speech.

Sri Murthy Raju may read his adjournment motion now.

Sri Ch. S. R. V. P. MURTHY RAJU:— అసెంబ్లీముందు adjournment motion చదువుతున్నాను.

That this Assembly stands adjourned to discuss a definite matter of urgent public importance, namely, failure of the second crop in the Godavari western delta due to the negligence of the Government.

విశ్వేశ్వరం లాకువద్ద మేటవేయడంవల్ల ఇపుడు గోదావరి western జిల్లాలోని భూమి అంతా చాలా ప్రమాదంలోవుంది. 3 లక్షల ఎకరాలలో పంట పాడైపోయేస్థితిలో వున్నది. ఆరు మాసాల క్రితం వచ్చిన వరదలవల్ల ఎడమగట్టు అంతా గండ్లుపడి central delta పాడైపోయింది. దానివల్ల central delta వారికి నష్టంవచ్చింది. ఇప్పుడు లాభం కలిగింది. కుడిప్రక్కన silt up అయిపోవడంవల్ల కర్నూలుపట్టణమంత లంకవేసినది. దానిని తీసివేయకపోవడంవల్ల మూడు లక్షల ఎకరాలకు western delta లో నీళ్లులేకపోవడం జరుగుతోంది. గవర్నమెంటు ఇంతవరకు చూడకుండా ఇలా వుండడంమూలంగా ప్రజలు చాలాబాధ పడుతున్నారు. ఇప్పుడు ఈ ఇసుకను తీసివేసి 500 అడుగులు వెడల్పు 20 అడుగులులోతు తీస్తేనేగాని జిల్లాను బ్రతికించడానికి వీలులేదు. ఈ విషయంలో కొంతమంది పనిచేస్తున్నారు. కాని ఏమీ ఉపయోగంకలిగే ఆశలేదు. అసలు గోదావరివరదలు అయిపోగానే Department వారు levels తీసికొని మామూలుగా ఎక్కడ silt up అయినదో చూసుకొని అక్కడ మరమ్మతు చేయవలసింది. అక్కడవుండే officers యొక్క negligence వల్ల గవర్నమెంటు action తీసికోని

[9th March 1954

కారణంగా western delta కు మూడుమాసములనుండి ప్రత్యేక Executive Engineer లేకుండా చేయడంవల్ల 3 లక్షల ఎకరాలలోని second crop కు నష్టంకలుగచేయడం జరిగింది. ఇది చూసినవారికి గాని అర్థంకాదు. Chief Engineer గాని మంత్రులుగాని గోదావరిజిల్లా దెబ్బతింటుంటే యింతవరకు ఎప్పుడూ చూడ్డంకనిపించడం లేదు. ఇంతవరకు ఏవిధమైన action తీసుకున్నట్లు లేదు. ఇప్పుడు వున్న పరిస్థితులు Chief Engineer గారు వెళ్లిచూడాలి. Proportionate water discharge అనేది ఇప్పుడు మన Chief Engineer గారు కళా వెంకట్రావుగార్ల వరప్రసాదం. దీని ఫలితంగా 10 సంవత్సరాలుగా western delta అంతా సర్వనాశనమైపోయింది. ఎన్ని చెప్పుకున్నా ఎవరూ వినడంలేదు. ఇప్పుడు western delta దెబ్బతింటోంది. Proportionate water discharge అనేది ఎందుకు పెట్టారో తెలియదు. దీనివల్ల మూడులక్షల ఎకరాల్లో 6 కోట్లరూపాయల పంటకు నష్టంవస్తోంది. నిరుడు సంవత్సరంలో గోదావరిలో నీటిమట్టం 5.3 అడుగులు వుంటే ఇప్పుడు 6.3 అడుగులు వున్నది. ఈ స్థితిలో డెల్టా దెబ్బతింటోంది. అంటే western delta కు వేరే Executive Engineer లేకపోడంవల్ల officers తగినశ్రద్ధ తీసుకోడంలేదు. ఇప్పుడు నీటిని వదలడంలో central delta కు ఎక్కువ prefarance ఇవ్వడం, western delta కు అన్యాయంచేయడం జరుగుతోంది. ఈవిషయంలో ప్రజలు పడేబాధ, జరిగిన అన్యాయము మేము చూడలేకపోతున్నాము. వెంటనే చర్యతీసుకుని కృష్ణానీరు కొంతవరకైనా western delta కు పంపించడానికి సావకాశంవున్నది. Chief Engineer గారు సహాయపడతాను, కృష్ణా Superintending Engineer గారికి వ్రాసాము అని చెప్పారు. ఈవిషయంలో telegraphic orders పంపించి కృష్ణనీరు ఏలూరువెళ్లే కాలువగుండా పంపించాలి అని కోరుతున్నాను. కృష్ణ ఆనకట్టపై ఒకఅడుగు వరకు నీరువున్నది. గాన western delta కు నీరు పంపుటకు వీలున్నది.

తరువాత ఈ తుంగభద్ర నీట్ని మనం కంట్రోలులోకి తీసుకురావలసిన అవసరం వున్నది. దానిని మనం వుపయోగించుకోవలసినంతగా వుపయోగించుకోనడం లేదు. తుంగభద్రనీరు, కృష్ణానీరు వెస్టర్న డెల్టాకు వుపయోగించనందువల్ల నష్టంకలుగుతున్నది. గోదావరినదికి రిజర్వాయరు ఎందుకు కట్టారో నాకు అంతుకాకుండా వున్నది. 3 లక్షల

ఎకరాలు 6 కోట్లరూపాయలు ప్రథమపంటకు వస్తుంది. ఇంతవరకు గవర్న మెంటు ఏ విధంగా యీ విషయములో పనిచేసింది? శబరి ప్రాజెక్టుగాని ఒక రిజర్వాయరు కట్టేందుకు ప్రభుత్వం చర్యతీసుకోవాలి శబరిప్రాజెక్టు వల్ల ప్రత్యేకముగా western delta లో మాత్రమే 3 లక్షల ఎకరములు రెండు పంటలు వచ్చును. తరువాత తుంగభద్రా వాటరు సరిగా వాడుకోక పోవడంలో మాకు చాలనష్టం కలుగుతుంది. కృష్ణనీరు యిందువల్ల కొంత వరకు వేస్టు అవుతుంది. Krishna delta వుపయోగంగురించి మీరు యిచ్చినటువంటి గ్యారంటీ అమలులోపెట్టాలి. అందుచేత ఏప్రిలు నెలాఖరుకు తుంగభద్ర వాటరు కృష్ణానది నుంచి పశ్చిమగోదావరి డెల్టాకు రావడానికి భారతప్రభుత్వాన్నైనా తప్పకుండా సహాయం అర్థించాలి. వెస్టర్న డెల్టా రైతుల గురించి ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలని నా మనవి. గోదావరి డెల్టాలో సుమారు 3 లక్షల ఎకరాలకు సంబంధించిన విషయం కనుక యిది definite matter అయింది. తరువాత కొన్ని కోట్లరూపాయల నష్టం వస్తున్నది కాబట్టి, ఆహారానికి కొరతవస్తుంది కాబట్టి యిది matter of urgent public importance. ఇది రైతులకు సంబంధించిన విషయంగాని ప్రత్యేక వ్యక్తికి సంబంధించినదికాదు. పైనపెనేకాను అందుచేత వెంటనే చర్యతీసుకుని పశ్చిమగోదావరి డెల్టాకు చీఫ్ఇంజనీరును వెంటనే పంపించాలని, దీనిలో ఎట్టి విలంబన జరగకుండా చూడాలి. వెంటనే పశ్చిమడెల్టా ప్రాంతాలకు ఒక Executive Engineer ను గాని అధమపక్షం ఒక అనుభవమున్న, divisional officer ను గాని వేయవలసిందని కోరుతున్నాను ఈ పొరపాటును యికముందైనా సవరించుకోవాలని కోరుతున్నాను. తుంగభద్ర వాటరును పశ్చిమగోదావరి డెల్టాకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr. SPEAKER:—Leave is refused. This matter can be discussed at length during the budget debate.

Sri PILLALAMARRI VENKATESWARLU:—It has already been discussed.

Sri T. POTHA RAJU:—అయ్యా, Point of order. మూర్తి రాజుగారి adjournment motion విషయంలో ఏపద్ధతి అనుసరిం

చాకో అది చాలా బాగుంది. ప్రతి adjournment motion విషయంలో యిలాంటి అవకాశంయిచ్చి యిదేపద్ధతి అనుసరించాలని నాయొక్క అభిప్రాయము. అయితే మూర్తిరాజుగారి adjournment motion కు నేను యిచ్చిన adjournment motionకు తేడా ఎక్కడవచ్చినదో నాకు అర్థం కావడంలేదు. నా adjournment motion ను చదవమన్నారే గాని దానిగురించి మాట్లాడ్డానికి ఒకటి రెండు నిముషాలుయిచ్చి explain చేయడానికవకాశం యివ్వలేదని విచారిస్తున్నాను. మూర్తిరాజుగారికి 10, 15 నిముషాలు యిచ్చారని సంతోషించాను. కాని యికముందు కూడా అన్ని adjournment motion లకు యీవిధంగానే అవకాశం యిస్తారని ఆశిస్తున్నాను. ఈ తేడా నాకు అర్థంకావడంలేదు.

Mr. SPEAKER:— The hon. Member can have 15 minutes for this during the discussion on the budget.

Sri. PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, Point of order. I am rising on an entirely different matter.

Sri. G. NAGABHUSHANAM:— The hon. Member Sri Potha Raju, in his observations has cast a reflection on the chair. The Chair gave a ruling and it is the duty of the hon. Members to obey. But the observations made by Sri Potha Raju constitute a reflection on the Chair and this shows our attitude towards parlimentary procedure.

Mr. SPEAKER:-The Chair knows it and it is cultivating patience.

Sri PILLALAMARRI VENKATESWARLU:— మా వుద్దేశ్యము అది కాదు. మంచి పని చేశారు అని చెబుతున్నాము. Chair మీద reflection యివ్వడం మా వుద్దేశ్యం కాదు. మీరు యిచ్చినటువంటు ruling ను గౌరవిస్తున్నాం. ఏదో బుర్రలోకి వచ్చినట్టు వారు మీముందు పెట్టారు. అది సరియైనది కాదు. Chair మీద aspersions వేయడం మావుద్దేశంకాదు. మూర్తిరాజుగారి adjournment motion విషయంలో మీరు సరియైన విధానం అవలంబించారనీ, మద్రాసు అసెంబ్లీలోకూడా యిదే విధానం అవలంబి

చారనీ, అన్ని adjournment motions విషయంలో యిదేవిధంగా వుండాలనీ మనవిచేశాం. అంతే; ఒకవిషయం నిమీాముందుపెట్టాం. దానిని గురించి ముఖ్యమంత్రిగారు, సంజీవరెడ్డిగారు, విశ్వనాథంగారు ఏమైనా చెబుతారేమోనని ఆశించాము. మీాదృష్టికి తీసుకవచ్చాం. ఇలాంటి adjournment motion విషయంలో యికముందుకూడా యిట్టి విధానంనే అవలంబిసారని ఆశించాము; అంతేగాని Chair పైన aspersion వదలడం మాయొక్కగాని, మాపార్టీయొక్కగాని వుద్దేశ్యంకాదు, అని విన్నవిస్తున్నాను. వారి బుర్రలో పనిచేస్తున్నది వేరు.

Mr. SPEAKER—I have not taken it as an aspersion on me.

I am not totally unaware that there is something behind it, but I do not want to say anything on it.

Sri G. NAGABHUSHANAM:—On a point of order about బుర్రలో...

Mr. SPEAKER—I am not taking it seriously. Why should the hon. Member bother?

III. BUDGET FOR 1954-55.

GENERAL DISCUSSION OF THE BUDGET.

Mr. SPEAKER—We will now start general discussion on the budget. Sri Pillalamarri Venkateswarlu will start the discussion on behalf of the Leader of the Opposition and he will be allowed, as a special case, half an hour. The other hon. Members will have 10 minutes each. Only two parties have sent the names of speakers. There is the third section consisting of all other parties and they have not sent any names. Members from each party will be called alternately.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా ఇది రెండవతడవ విశ్వనాథంగారు budget ను సమర్పించడము. అయినా దీనిని మొదటి Budget క్రిందనే తీసికోవాలి. గత budget లో వారిచ్చిన వివరాలు composite State లో యివ్వబడినవే. కాని యీా budget వారిచేతులతో వారి సంతకముతో తయారైన

వచుట లేదు, అంతేకాదు. యీ ఉపన్యాసములో అన్ని సమస్యలనుగురించి ప్రస్తావన చేయలేదు. Expenditure ను తగ్గించడానికి యేవిధమైన చర్యయాలు తీసుకోవాలో అనేదానినిగూర్చి budget లో చెప్పలేదు. దానిని తగ్గించడానికి యేమార్గాలు ఆలోచించబోతున్నారో budget లో చెప్పలేదు. ప్రజల ఆర్థికపరిస్థితి, ప్రజలకొనుగోలుశక్తి పెరిగాయన్నారు. ఎక్కడ పెరిగాయి. ఎక్కువమంది మధ్యతరగతి ప్రజలు కూడ రిక్షాలులాగుకునే హీనస్థితిలో వున్నారు. రోజురోజుకు ప్రజల జీవితము అధ్వాన్నమైపోతుంది. చిట్టచివరకు budget లో ఒక కోటి రూపాయలు పన్ను ప్రజలనుండి వసూలు చేయబోతున్నామని అంటున్నారు. రూపాయలు వసూలు చేయడము మాటలా! ప్రజలు పన్ను చెల్లించే పరిస్థితులలో వున్నారా? ముఖ్య budget లో చాలా లోపాలున్నాయి. కాని ఆ లోపాలను తీర్చారా అంటే తీర్చలేదు. Officers యొక్క సంఖ్య తెలుపలేదు. వాండ్ల జీతాలనుగురించి చెప్పలేదు. మనకు ఏఏ Department లలో ఎందరున్నారో తెలియదు. మొత్తము ఎంత ఖర్చుబోతుందనే వివరాలు మాత్రము మనకు యివ్వడము జరుగుతున్నది. యీ వివరాలు యివ్వడము కన్న మొత్తము ఎన్ని Estimates ఉన్నాయి, పూర్వముకంటె క్రొత్తవి యెన్ని, ఎన్ని works తీసుకున్నారు. ఆ works కు పూర్వము ఎంత ఖర్చుఅయినది. యీ సంవత్సరము ఎంత ఖర్చు పెట్టబోతున్నారు, అనే వివరాలు కన్పించడములేదు. యీ సంవత్సరము యింత allot చేస్తామంటారు. అసలు ఖర్చుపెడుతున్నారా అనే అనుమానముంది. విశ్వనాథంగారి ఉపన్యాసము చదివితే అనుమానానికి ఆస్కారం లేకపోలేదు. Revenue Estimatesలో చాల variance వుంది. జిల్లా అధికారులనుంచి వచ్చిన లెక్కలనుబట్టి అంచనాలు తయారుచేస్తామంటారు. యీ వ్యత్యాసము ఎందువల్లవచ్చింది. అంతేగాదు. గతములో వచ్చిన మార్పులు చాలావున్నాయి. ఈ budget లో ప్రధానంగా అనేక లోపాలున్నవని చెబుతున్నాను. ఇవన్నీ తప్పనిసరిగా సరిచేసుకోవలసిన అవసరము వుందని మేము అనుకుంటున్నాము. మైనర్ వర్క్సుక్రింద పూర్తి వివరములు తెలుపబడలేదు. సివిల్ వర్క్సు (50A) లో మైనరు వర్క్సుక్రింద 12 లక్షలు ఖర్చు అవుతుందని, అందులో 6 లక్షల మైనర్ వర్క్సుకు వివరములు యివ్వకుండా "మైనర్ వర్క్సుక్రింద" అని

Sri Pillalamarri Venkateswarlu] [9th March 1954

వ్రాసుటం జరిగింది. ఈఖర్చు దేనికి? గోడలకు సిమెంటు పూయటానికా? ఇంటిలో రంగులు వేయటానికా? దేనికైనదీ వివరములులేవు. (50D) లో rates ane taxes క్రింద 7 లక్షలని అన్నారు. దీనిలో గవర్నరుగారి కోసము ఎంతైనదీ వివరములు యివ్వలేదు. ఈ rates దేనికి? ఏమి టాక్సులు? వీటివివరములు యివ్వవలసిన అవుసరంవుంది. Top heavy expenditure ను గురించి 1946 నుండి నేను చెబుతూనే ఉన్నాను. గవర్నరుగారి జీతాలు I. C. S. వుద్యోగస్తుల జీతాలు ఇట్లా రెండేసి వేలు పదిహేనువందలు, వెయ్యిరూపాయల చొప్పున, భరించలేమని చెపుతున్నాను Andhra State ఒకవంక డబ్బులేక చాలా అవస్థలు పడుతుంటే, యీ జీతాలు తగ్గించడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తు న్నారా? మంత్రులకు 500 రూపాయలు జీతాలు వుండాలని మేముఅంటే చాలవని, మంత్రిగారు మళ్ళీ పెట్టారు. నేను ఒక్క విషయం చెప్పా తున్నాను. ఇంతింత పెద్దపెద్దజీతాలు వుద్యోగస్తులక్రింద ఖర్చుపెడుతుంటే, top heavy expenditure తగ్గించలేము. ప్రజలనుండివచ్చే ఆదా యము 21 కోట్లు, ఖర్చు 24 కోట్లు అవుతున్నది. ప్రొహిబిషన్ విషయంవస్తే అది కాంగ్రెస్ సిద్ధాంతం అంటారు. ఇట్టి విషయాలలో ఆ సిద్ధాంతాలు ఏవీరావు. కాబట్టిఈ top heavy expenditure తగ్గిం చాలని సూచిస్తున్నాను. ఈ ఆంధ్రరాష్ట్రము పుట్టి 6 నెలలయింది. ఇంతలో ఇంత పెద్దపెద్ద జీతాలు మనము భరించగలమా? ఉద్యోగస్థులను తగ్గించమని నేను అనను, ఆవిధముగా నేను సూచించడములేదు. పెద్ద పెద్ద జీతాలు తగ్గించమని చెబుతున్నాను. Police Department క్రింద చాలా ఖర్చుపెట్టుతున్నారు. D. S. P. లు Dy. S. P. లు ఇలాంటి ఎన్నోగ్రేడులవారు వున్నారు. ఇందులో కొన్ని పోస్టులు ఎక్కువగా పెంచబడినవి. పెద్దపెద్ద వుద్యోగస్తులను తగ్గిస్తేగాని యీసమస్య పరిష్కా రముగాదు. అప్పుడు మన ఆయవ్యయాలను కొంత balance చేసు కోగలము. (Special Armed Police) క్రింద ఎంతగానో ఖర్చు పెడుతున్నారు. కాంపొజిట్ State లో వున్నప్పుడు ఇంతఖర్చులేదు. ఈ S. A. P. క్రిందయినా 18 లక్షలు ఎందువల్ల పెడుతున్నారు? వీరు చేసేపనులు మామూలు పోలీసులు చేయగలరు. ఈ S. A. P. లు వుండటంవల్ల జరిగేది ఏమీలేదు. ఇప్పటి పరిస్థితులలో వీరు అవుసరము లేదు. 25 లక్షలు వీరిమీద ఖర్చుపెట్టడం అనవసరం. కాబట్టి ఈ పోలీసు

Sri Pillalamarri Venkateswarlu] [9th March 1954

వేస్తే ప్రజలకు మనము ఏమీ సహాయం చేయలేని వారమవుతాము. ఆ 8 లక్షలైనా చెరువుల మరమ్మత్తులకు ఖర్చు పెట్టితేబాగుగా వుంటుంది. అట్లు కాకుండా గవర్నరుగారి ఖర్చులక్రింద 18 లక్షలు ఖర్చు పెట్టుతూ యీరకంగా ఎంత కాలము నడుపుతారు.

తరువాత ఈ P. W. D. civil works అన్నీకూడ contractors కు ఇవ్వడం జరుగుతున్నది. ఈ కంట్రాక్టర్లు ఏ విధంగా అన్యాయంగా ప్రభుత్వ డబ్బంతా కాజేస్తున్నారో చూస్తున్నాము. నిన్న బస్సులో వెళ్ళుతూవుంటే కొంతమంది ఈ కంట్రాక్టర్లగురించి ఈ విధంగా మాట్లాడు కొంటున్నారు. రోడ్లకు నీళ్ళువేసే విషయములో, వాన వచ్చినరోజు కూడ రోడ్డుకు నీళ్లువేసినట్లుగా ఆ రోజుకుగూడ ఖర్చు చూపుతూ కంట్రాక్టర్లు బిల్లుచేశారని, ఆ బిల్లును ఆమోదించడం జరిగిందని అనుకొంటున్నారు. ఈ విధంగా దేవుడువేసిన నీళ్ళకుకూడ వీరే నీళ్లువేసినట్లు దానిక్రింద డబ్బు తీసుకొంటున్నారు. దీనివల్ల మనకు చాలా నష్టమువస్తున్నది. ఇప్పుడు తుంగభద్రా ప్రాజెక్టు కట్టించారు. ఆ పనిని చిన్న చిన్న భాగాలుగా విభజించి, వాటిని కంట్రాక్టర్లద్వారా, వారిమీద supervision వేసి చేయిస్తున్నారు. ఆ విధంగానే కృష్ణా-రెగ్యులేటర్ బ్రిడ్జి విషయములోనూ, దానిని చిన్న చిన్న విభాలుగా విభజించి, supervision క్రింద వాటిని కంట్రాక్టర్లకు యిస్తే, అంత అన్యాయము జరుగదు. ఈ కంట్రాక్టర్లకు స్వేచ్ఛనిచ్చినట్లయితే, మనకు కొన్ని లక్షలో, లేక కోట్లో మిగిలే అవకాశమున్నది. కనుక దీనిని ప్రభుత్వము చాలా జాగ్రత్తగా ఆలోచించవలసి యున్నది. తరువాత Medical క్రింద ఒక కోటి, మూడులక్షలు ఖర్చు చూపించారు. మందులకుగాను, 23 లక్షలు చూపించారు. కాని ఆఫీసర్ల జీతముక్రింద మాత్రము 44 లక్షలు చూపించారు. ఇంత వ్యత్యాసము ఏవిధంగా వచ్చిందో బడ్జెటును ఒకతడవచూస్తే విషయాలు బోధపడుతవి. ఇళ్ళ స్థలాల విషయములో, హరిజనులను ఉద్ధరించేటట్లు చెప్పుతూవుంటారు, సంజీవయ్యగారు గూడ చెప్పవచ్చును. ఈ new housing scheme క్రింద, 53 వేల రూపాయలు చూపించారు. Rural housing societies కు గాను 2 లక్షల, 25 వేలు ఇచ్చారు. అదే విధముగా co-operative housing societies కు 30 లక్షల రూపాయలు ఇచ్చారు. Handloom weavers కు గాను, వాళ్ళ housing scheme క్రింద

Sri Pillalamarri Venkateswarlu] [9th March 1954

18 లక్షలు యిచ్చారు. ఈ co-operative housing societies ఇచ్చేటటువంటి 30 లక్షలు ఎవరికిగాను, ఎవరికోసమై యిస్తున్నారని అడుగుతున్నాను. ఇది నిజంగా డబ్బులేనివారికి పోతున్నదా, లేక డబ్బుగల, పలుకుబడిగలిగినటువంటి రాజకీయపార్టీ వ్యక్తులకు పోతున్నదా ఆలోచించుకోమ్మంటున్నాను. రాజకీయపార్టీ వ్యక్తులకే పోతున్నదనే విషయం స్పష్టంగా తెలుస్తున్నది. పేర్లు చెప్పదలచుకోలేను. పేరుచెప్పితే కోపము తెచ్చుకొంటారు. కనుక చెప్పదలచుకోలేను. అయితే, వారికే అర్థంకాగలదు. మద్రాసులో విషయాలు చూసుకొన్నప్పటికీ, ఈనాడు మన ఆంధ్రరాష్ట్రములో జరుగుతున్నది చూసుకొన్నప్పటికీ, ఎవరికోసం యింతడబ్బు ఈ housing societies కు ఇస్తున్నామో తెలుస్తూనే యుంది. ఈనాడు handloom weavers ఎన్ని అగచాట్లు పడుతున్నది మనం చూస్తున్నాము కదా! వారిని గురించి ఎంతో సానుభూతి తెలియజేస్తూ పబ్లిక్ మీటింగులలో అందరు మాట్లాడమే కాని, కార్యరూపములో వారికేమీ ఉపకారము జరగడంలేదు. లేకపోయిన వీరికి housing క్రింద 18 లక్షలు మాత్రమే చూపడం, Co-operative Societies అనే పేరుక్రింద రాజకీయపార్టీ వ్యక్తులకు 30 లక్షలు కేటాయించడం ఎందుకని అడుగుచున్నాను. హరిజనులకు 1948 వ సంవత్సరము నుండి 1952 వరకు house sites ఇస్తున్నామంటున్నారు. అది ఎంత మట్టుకు ఇచ్చారో లెక్కలుచూస్తే బోధపడుతుంది. ఇంతవరకు 92 గ్రామాలలో 720 ఎకరాలు బంజర్లు యిచ్చారు. తరువాత, 120 గ్రామాలలో 590 ఎకరాలను ప్రయివేటు వ్యక్తులనుండి acquisition చేసి యిచ్చారు. ఈ 4 సంవత్సరాలనుంచి కాంగ్రెసు గవర్నమెంటు హరిజనులకు చేస్తున్నటువంటిది ఇంతమట్టుకే. Intensive and extensive cultivation కోసమై 8 లక్షలు ఖర్చుచేస్తున్నారు. దీనికొరకు 8 లక్షలుకాదు, 8 కోట్లు ఖర్చుపెట్టినప్పటికిని, ఇది failure అవుతుంది. ఇదివరకే fail అయిపోయింది. మరల దానికొరకు 8 లక్షలు ఖర్చుపెట్టడమంటే, ఇది నిజంగా ప్రజలకు ఉపయోగపడలేదని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప మరేమికాదు. కనుక దీనిని వెంటనే ఆపుచేయాలని కోరుచున్నాను.

తరువాత రెవిన్యూబోర్డు వున్నది. ఇది పోవాలని కోటిరెడ్డిగారు కూడ పత్రికలలో చెప్పారు. విశ్వనాథంగారు కూడ ఈ విషయము

Sri Pillalamarri Venkateswarlu] [9th March 1954

చెప్పుతూ వచ్చారు. మొన్న కోటిరెడ్డిగారు మరల ఇది పోవాలనే చెప్పారు. కాని, బడ్జెటులో ఏమైనా దీని సూచన వున్నదా అంటేలేదు. ఈ రివిన్యూబోర్డువల్ల ఏమీ ప్రయోజనము లేకపోగా, దానివల్ల డబ్బు ఖర్చుఅవుతున్నది. దీనివల్ల లాభముకంటె నష్టమే ఎక్కువగా అవుతున్నది. దీనిలోనే red-tapism కూడ ఎక్కువగా వుంటున్నది.

ఇక School of Indian Medicine ఒకటి start చేస్తున్నామని చెప్పారు. కాని బడ్జెట్ figures లో ఎక్కడా కూడ దానికి గాను ఇంత డబ్బు కేటాయించినట్లుగాని, ఫలానా సంవత్సరములో ఏర్పాటు చేస్తామనే సూచనగాని లేదు. ఉపన్యాసములో మాత్రము చెప్పారుగాని, ఈ School ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించబోతున్నారు, మొదలగు వివరాలు ఎందుకు యివ్వలేదని అడుగుతున్నాను. ఈవిధంగా ఈ విషయములో ఏలాంటి నిర్ణయంలేకుండా, దానికి ఏవిధమైనటువంటి plans, estimates లేకుండా చేయడం ఎందుకు అని అడుగుతున్నాను.

తరువాత Revenue Estimates విషయములో, composite State తో పోల్చిచూస్తే, చాలా వ్యత్యాసాలు కన్పడుతున్నాయి. దీనికి ఏ విధమైన explanation కన్పడడంలేదు. Land Revenue క్రింద Composite State లో 4 కోట్ల, 95 లక్షలువుంటే, యిప్పుడు మన బడ్జెటులో 4 కోట్ల, 78 లక్షలని సూచించారు. ఇదివరలో, 3, 4 సంవత్సరములు కరువు కాటకాల మూలకంగా, రెమిషన్ ఇవ్వవలసి వచ్చిన పరిస్థితులలో కూడ, 4 కోట్ల 95 లక్షలు అయినప్పుడు, ఇప్పుడు 4 కోట్ల, 78 లక్షలుమాత్రమే చూపించారు. ఇంత తగ్గడానికి కారణమేమిటి అని అడుగుతున్నాను. దీనియొక్క అంతరార్థం ఏమిటో తెలియడం లేదు. మనకు land revenue తగ్గడానికి అవకాశంలేదు. వర్షాలు బాగా కురిశాయి, పంటలు బాగా పండాయి, రెమిషను అవసరం వుండదు అని విశ్వనాథంగారు చెప్పారు. కాని, ఇంత తక్కువ మొత్తము ఎందుకు చూపించారో అర్థంకావడం లేదు. State Excise Duties క్రింద, 2 లక్షలు తక్కువ చూపబడింది. Composite Stateలో మనకు వస్తూన్నటువంటిది, 3 కోట్ల, 29 లక్షలైతే, యిప్పుడు 3 కోట్ల

9th March 1954] Sri Pillalamarri Venkateswarlu]

18 లక్షలు చూపించారు. ఆంధ్రదేశములో ఖచ్చితంగా, ఇంకా ఒక కోటి రూపాయలు ఎక్కువగా వస్తుందని విశ్వనాథంగారు మద్రాసు అసెంబ్లీలో చెప్పారు. కాని, ఈనాడు, ఈ మొత్తం ఏ కారణంవల్ల తగ్గిందో అర్థంకావడం లేదు. Tobacco tax క్రింద 8 లక్షలు తగ్గింది, Entertainment tax క్రింద 9 లక్షలు తగ్గింది, Agriculture క్రింద 18 లక్షలు తగ్గింది, Civil works యొక్క ఆదాయము 22 లక్షలు తగ్గించబడింది. ఇవన్నీ కలుపుకొని, మొత్తంమీద చూచినట్లయితే, ఒకకోటి, 34 లక్షలకు పైగా తగ్గిపోయినట్లు కన్పడుతున్నది. ఇది ఎందుకు తగ్గిందో అర్థంకావడం లేదు. దాదాపు 50 వేల గ్రామాలకు అదనపుపంటకు నీరు యిచ్చారు. దానివల్ల కొంత అదనంగా పన్నువస్తుంది. Sales tax వల్ల, బాగా ఆదాయం వస్తుంది. ఇదంతా వస్తూయుండికూడ ఆదాయము తగ్గడానికి ఏమి కారణమో తెలియడం లేదు. దీనికి తగిన వివరాలు, బడ్జెట్ మెమోరాండంలో సరిగా లేవు. దీనిని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరమున్నది.

అందువల్ల నేను చెప్పేది ఏమిటంటే, ఈ Budget Estimates మరల revise చేయడానికి మన Assembly నుంచి ఒక కమిటీని వేయాలని నేను భావిస్తున్నాను.

తరువాత Partition కమిటీ వివరాలు యిదివరకే బైటికి వచ్చి యుండవలసింది. ఇంతవరకు బైటికి రాకపోవడానికి కారణము ఏమని అర్థము చేసుకోవాలి? ఇదంతా మరచి పోయారేమోగాని నాకు తెలియదు. Partition కమిటీ వివరాలు ఏమిటో త్వరలో బైటపెట్టమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందులో లచ్చన్నగారు, విశ్వనాథంగారు, సంజీవరెడ్డిగారు వున్నారు. Special Officer గావున్న త్రివేదిగారు వేసిన Partition Committee యే. దాని వివరాలు త్వరలో బైట పెట్టండి. దాని వివరాలు శాసన సభ్యులకు తెలియజేయవలసిన అగత్యము లేదని యీ ప్రభుత్వం భావిస్తున్నదా?

Prohibition రద్దు చేస్తామని అంటూ ఒక కమిటీనివేశారు. ఆకమిటీ రిపోర్టు వచ్చింది. ఆకమిటీవారు చేసిన సూచనలను ప్రభుత్వం యింతవరకు అంగీకరించలేదు. ప్రభుత్వాన్ని అడిగితే consider చేస్తున్నామని అంటారు. ఎన్నాళ్లు యీ consideration? ఇంతవరకు

9th March 1954] Sri Pillalamarri Venkateswarlu]

ఇంకొక విషయం సూచన చేస్తున్నారు. రాయల సీమలోని educational institutions అన్ని ఆంధ్రయూనివర్సిటీలో affiliate చేయటానికి చాలా ఆతురత పడుతున్నామని శ్రీ విశ్వనాథంగారు చెప్పారు. తిరుపతి యూనివర్సిటీ affiliated University యా? లేక residential University యా, ఏదైనదిన్ని చెప్పలేదు. ఈ యూనివర్సిటీకి తిరుపతి దేవాలయం ఆదాయంలోనుంచి ఖర్చుపెట్టటానికి ఎవరు కూడా అభ్యంతరము పెట్టరు. నెల్లూరు జిల్లాలోని కళాశాలలలో చేర్చటానికి అభ్యంతరాలు ఏమిటో తెలియజేయడం లేదు. ఆ అభ్యంతరాలు ఏమయిందిన్ని చూస్తాము. ఆంధ్రదేశములో వున్న ప్రజానీకాన్నంతా ఐకమత్యం చేయటానికి చేసేపనులు ఏమిటో చెప్పమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం యీ యూనివర్సిటీ విషయంలో చేస్తున్న పనులు అన్నియు చూస్తే, ఎక్కడికక్కడకు చీలికలు చేసి, ప్రాంతీయ అభిమానాలను రెచ్చకొట్టటానికి చూస్తున్నట్లు కనబడుతున్నదని హెచ్చరిస్తున్నాను. ఎవరైతే యీ బాధ్యతను నిర్వహించటానికి పూనుకుంటున్నారో, వారికే నేను యీ ప్రశ్న వేస్తున్నానని తెలుసుకోవాలి.

తరువాత Land Revenue Reforms గురించి చాలా చెప్పారు. దానివిషయంలో agricultural labourers ను గురించి ప్రభుత్వం rules ను తయారుచేస్తున్నామని చెప్పారు. ఆరూల్సు యేవిధంగా వుంటునో ఎందుకు బైట పెట్టగూడదు? అంతామార్పుతామని అంటున్నారు. కోటిరెడ్డిగారు వారివద్ద 18 వేల objections వచ్చియున్నవి అని చెప్పారు. ఇన్ని వేల objections వుంటే, వారు ఏమి చేశారు అని అడుగుతున్నాను. అవియేమి చేయటానికి వారు పూనుకుంటున్నారో, ఏవిధంగా dispose of చేయదలచారో చెప్పడము లేదు. తరువాత రైతులకు moratorium ప్రకటిస్తామని అంటూవున్నారేకాని, యింత వరకు దాన్ని ప్రకటించలేదు. కౌలీలచట్టము తీసుకొని వస్తామని చెప్పారా అంటే అదికూడా కనబడదు. అభివృద్ధి, అభివృద్ధి అంటారే గాని యిప్పుడు ప్రభుత్వము యొక్క విధానము అభివృద్ధికి ఏవిధంగా తోడ్పడుతుందో అర్థంకావడంలేదు. విశ్వనాథంగారిని అడిగితే, వారు నాకు తెలియదు అనగలరా అని అంటున్నాను.

కృష్ణాజిల్లాలో 25 వేల ఎకరాల భూములు పెద్దపెద్ద భూస్వా

Sri Pillalamarri Venkateswarlu] [9th March 1954

ములు, జమీందార్లు అనుభవిస్తున్నారు. ఈ భూమిని ప్రభుత్వం ఏ విధంగా స్వాధీనం చేసుకొని పంపకము చేస్తుందని,- ప్రశ్నిస్తున్నాను.

తరువాత కొత్తపన్నుల విషయంచెప్పి ముగిస్తాను. నాకుఇచ్చినటైము చాలనందున త్వరలో ముగించదలచుచున్నాను. ప్రజలమీద కొత్త పన్నులు వేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. ఇందులో ముఖ్యమైనది పొగాకు ఈ పొగాకు పండించే రైతులు ఆర్థికస్థోమతుపోయి, కొనుగోలు శక్తిలేక అలమటించిపోతున్న సమయంలో ప్రభుత్వం వీరిమీద యింకను పన్ను వేయటానికి చూస్తున్నది. పొగాకురైతులస్థితి యీనాడు ఏవిధంగా క్లిష్టంగా వున్నదో అందరికి తెలుసు. వీరికి ఆదాయం తగ్గటానికి కారణాం, వీరు యిచ్చిన లెక్కలు ప్రభుత్వం అంగీకరించకపోవడము తప్ప మరేమిటో గుర్తించాలి. ప్రజలయొక్క కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయినందువలననే, వీరు అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. వీరికి రక్షణ యివ్వటానికి బదులు, అదనంగా కొత్తరకమైన పన్నులువేసి బాధింప చూస్తున్నారు. ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పటికీ యీ పొగాకు ఎగుమతి విషయములో సుమారు సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి రాకుండాపోతున్నది. రాష్ట్రమునకు ఆర్థికస్తోమతు లేనప్పుడు కేంద్రప్రభుత్వాన్ని, యితర రాష్ట్రాలమాదిరి, సబ్సిడీయివ్వమని ఎందుకు ఒత్తిడి చేయగూడదు. బెంగాలు, బీహారు రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం subsidy యివ్వడములేదు. మన ఆంధ్రరాష్ట్రము నూతనముగా ఏర్పడ్డదని, ఆర్థికస్థోమతు లేదని కేంద్రప్రభుత్వానికి తెలియదా ? ఈ ప్రభుత్వం యీ పన్నులువేసేబదులు, కేంద్ర ప్రభుత్వమునుంచి యీ subsidy వచ్చేటందుకు ఎందుకు ప్రయత్నించగూడదు ? మనము అడగటానికి తగినన్ని కారణాలు లేవా ? మనకు పరిశ్రమలులేవు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు లేవు. Electricity schemes కూడా లేవు. ప్రజలకు కొనుగోలుశక్తి పడిపోవడంచేత, యీ కొత్తగా పన్నులు విధించకుండా కేంద్ర ప్రభుత్వమునే approach చేయమంటున్నాను. మన రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తిఅయ్యేవరకు కేంద్రప్రభుత్వంనుంచి ఆర్థికసహాయం కోరడం తప్పా ? బెంగాలు రాష్ట్రములో ఎన్నో అభివృద్ధి ప్రణాళికలు కేంద్రప్రభుత్వ సహాయంతో నిర్వహించుకొంటున్నది. ఆ విధంగా మన

Sri P. Ranga Reddi] [9th March 1954

విషయాలన్ని తీసుకొని, వాటిని పరిష్కారము చేయుటకు కావలసిన అన్ని ప్రయత్నాలు చేసినట్లు యీ budget నిరూపిస్తున్నది. ఇంకా చాలా విషయములు వున్నవి. ఆర్థికమంత్రిగారు అవన్ని చేశారా? అని అంటె అందులో యథార్థము లేకపోలేదు. వారు చేసిన విషయాలన్ని మరచిపోయినందున మాత్రంచేత, యింకాచేయాలి, యింకాచేయాలి అని అంటే, నేడు యీ అనుమానాలుగా వున్న యీ నూతన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమునొక్క ఆర్థికస్థోమతను చూస్తే, అక్కడవుండే చిక్కులు తప్పకుండా బోధపడుతవి.

ఇప్పుడు ప్రభుత్వము చేసిన విషయాలలో ముఖ్యమైనది ఆహార విధానము. అది యేవిధముగా అమలుజరుపబడింది, దేశములో వుత్పత్తి అయిన ధాన్యానికి సరియైన ధరలు వుండి రైతులకు లాభించేటట్లుగా చేసిన నిర్ణయమునుబట్టి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము రైతులకు యెంతవరకు సహాయపడుతున్నదో అందరికి తెలిసిన విషయము. అన్యాయమైన ధరలకు అరికట్టడానికి యీ ఆహారవిధానము తోడ్పడుతున్నదీ లేనిదీ ఆలోచించుకో వచ్చును.

తరువాత, అనేకపర్యాయములు, అనేక సందర్భములలోగూడ యీ భూ సంస్కరణలను గురించి, బంజరు భూములగురించి మాట్లాడుతూ, వాటిని త్వరలో పరిష్కారము చెయ్యాలని గత బడ్జెటు సమావేశములో అందరూ కోరిన విషయమే. దాని పరిష్కార నిమిత్తమై ప్రభుత్వముపై బాధ్యతవున్నదీ లేనిదీ, వారు యిచ్చిన అంకెలనుబట్టి స్పష్టముగా బోధ పడగలదు. శివాయిజమా భూములు మొత్తము 4,06,662 యెకరములు వున్నాయని, ఆ అంకెల, వివరములు సేకరించడము జరిగింది. ఆలాగునసే బీదలస్వాధీనములోవున్న 2,41,471 యెకరము భూమి యీనాటివరకు బీదల స్వాధీనములోనే వున్నట్లు తెలుస్తున్నది. ఆ శివాయిజమాభూముల పైన, బీదల స్వాధీనములోగల భూములపైన, వారికి పట్టాలు యివ్వడానికి యెటువంటి ఆటంకమువుండదని నేను అనుకొంటున్నాను. వాటిని పరిష్కరించడములోకూడా అనేకచిక్కు సమస్యలు లేకపోలేదు. ఆభూములు బీదలస్వాధీనములో వున్నట్లుగా లెక్కలు పెట్టినప్పటికీ, అవి మరొకరి చేతులలో వున్నట్లు తెలుస్తుంది. ఇక కరణముల లెక్కలుచూస్తే, ఆ భూములు యింకొకరిచేతులలో వున్నట్లు కనబడుతుంది. ఈ చిక్కుల

9th March 1954] [Sri P. Ranga Reddi

సన్నిటిని పరిష్కరించడానికిగాను, అన్యాయములు జరుగకుండా వుండు టకుగాను ప్రభుత్వము చేయాలంటే కొంత వ్యవధికావాలి. తెలె నెల ముప్పన్ని సక్రమంగా అమలుజరుగక, ధరలు చాలా ఆందోళన కలిగించే విషయంగా వున్నది. ఈ సమస్యల నన్నింటిని పరిష్కారముచేస్తున్నా, శ్రీ వెంకటేశ్వర్లుగారు యింకా ప్రభుత్వము యేమిచేశారు? అని పదేపదే అంటున్నారు. కాని యిందులో వుండే difficulties వారికి తెలి సును. ఎందుకంటె, వారు గత సమావేశములో యీసమస్యలను సత్వ రమే పరిష్కరించవలెనని చెప్పినారే గాని, యేవిధంగా పరిష్కరించ వలెనో వారు ఆనాడుగాని, యీనాడుగాని చెప్పియుండలేదు. ఈ శివాయి జమాభూములు పేదల స్వాధీనములో వుండేభూములుగాక, యింకా 6 లక్షల 25 వేలకు పైచిల్లర సాగుకు లాయికీ అయినభూములు వున్నట్లు లెక్కలనుబట్టి తెలుస్తున్నది. ఈ భూము లన్నిటిని యే విధంగా, యే సూత్రాలప్రకారము యెట్లాగున పంపకముచేయాలో శ్రీ వెంకటే శ్వర్లుగారు సూచిస్తే బాగుంటుంది. కాని వారు అదేమీ చెప్పడములేదు. దాని పరిష్కారానికి ప్రభుత్వమునకు కొంత వ్యవధి అవసరము లేకపో లేదు. అనేకమంది బీదలు దేశంలో యీభూములను అడుగుతున్నారు. శివాయిజమాభూములు పేదల స్వాధీనములోవున్న భూములు పోను, యిప్పుడు మిగిలివున్న 6 లేక 7 లక్షల యెకరముల భూమిని యేవిధంగా పంపకము చేయాలనేది మనమందరముకలసి ఆలోచించవలసిన విషయము. త్వరితగతిని పంచిపెట్టమంటే జరిగేదికాదు. పైగా ఆందోళనపడి, త్వరపడి చేసినట్లయితే, చాలమందికి పలువిధాల అన్యాయాలు జరుగగలవు అని నేను హెచ్చరిస్తున్నాను.

ఇక విశ్వవిద్యాలయముల విషయంచూచిన, ఎన్నో యేండ్ల నుండి రాయలసీమ ప్రజలు, విద్యార్థులుగూడా, రాయలసీమకు ప్రత్యేక ముగా ఒక విశ్వవిద్యాలయము కావలెనని చెప్పి, అడుగుతున్నారు. ఈ విషయము అందరికీ విదితమే. ఆ విషయంలో ప్రభుత్వము ముందంజ వేసి, అటువంటి ప్రత్యేక విశ్వవిద్యాలయ స్థాపనకు పూనుకుంటే, దానికి గూడా మిత్రులు ప్రతిపక్షంవారు క్రొత్తసమస్యలను కల్పించడము చాల విచారకరమైన విషయము, మిక్కిలి శోచనీయము. వారుచెప్పేది యేమి టంటే, తిరుపతి దేవస్థానములనుండి వచ్చే ఆదాయమునంతను రాయల సీమకే ఖర్చుపెట్టవలెనని కోరుతున్నారు. ప్రభుత్వము రాయలసీమలో

Sri P. Ranga Reddi] [9th March 1954

స్థాపించబోయే విశ్వవిద్యాలయమును, యిప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయమును యీ రెండిటినీ, అభివృద్ధిపర్చడానికి ప్రయత్నంచేస్తూంటే దానికి గూడా ప్రతిపక్షమిత్రులు మరికొన్ని క్రొత్తసమస్యలను కల్పించటము, ప్రాంతీయ దురభిమానములకు దారితీయగలదని ఆరోపించడము, యిట్టి అభూతకల్పనలు సృష్టించడము చాల విచారకరము. అటువంటి ద్వేషభావములు యెవ్వరికీ లేవని నేను నొక్కిచెప్పుతున్నాను. ఈ రెండు విశ్వవిద్యాలయములుగూడ సంపూర్ణాభివృద్ధి చెందవలెనని ఆశయము అందరికీ వున్నది. అందువలననే, యీ బడ్జెటులో యీ క్రొత్త, పాత విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కొన్ని లక్షల రూపాయలను సేకరించి, వీటిఅభివృద్ధికి పూనుకొంటున్నామని స్పష్టంగా చెప్పబడివున్నది. అందులకు మనమందరము ప్రభుత్వమునకు అభినందనలు తెల్పవలయునని నేను అంటున్నాను.

ఇక, చేనేత పరిశ్రమ విషయంలోగూడ ప్రతిపక్షము తరఫున శ్రీ వేంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, ప్రభుత్వము యేమిచేశారు అని ప్రశ్నిస్తూవచ్చారు. చేనేత విషయంలో ప్రభుత్వము యెటువంటి శ్రద్ధ తీసుకొన్నదీ, ముందు యెటువంటి శ్రద్ధవహించ బూనుకొనుచున్నదీ, యిదంతయు క్లుప్తముగా బడ్జెటులోచెప్పబడింది. నిజమునకు, చేనేతపారిశ్రామికుల కోర్కెల నన్నింటినీ యీ ప్రభుత్వము సంపూర్ణముగా ఈడేర్చవలెనంటే, అంతయు యీ ప్రభుత్వమువారి చేతులలో లేదు. వారికి కావలసిన మిల్లునూలు, వారికి ప్రత్యేక నూలుమిల్లులు యివన్నీకూడా కేంద్రప్రభుత్వమువారి చేతులలో ఉన్నాయి. ఈ విషయములోకూడా, ప్రత్యేకంగా వారికి చీరెలు, ధోవతలు తయారు చేయుటకు అనుమతినిస్తూ, మిల్లులు వాటిని తయారుచేయకుండా నిషేధిస్తూ, చేనేత వారికే ప్రత్యేకంగా కేటాయించమని అందరమూ చెపుతున్నాము. రెండవది, యీ ఖాదీ వుత్పత్తి యెందుకు? అని ప్రశ్నిస్తున్నారు. దానికై డబ్బు దండుగచేస్తున్నారని వారు అంటున్నారు. వారు యీ చేనేతవారి అభివృద్ధికి చేస్తున్నదేమిటో definite గా చెప్పమని, నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. అందుచేత, "ఈ ఖాదీనూలు అంతా అక్కరలేదు. ఈ ప్రభుత్వం డబ్బంతా వృధాగా ఖర్చుచేస్తున్నది," అని వారు చెప్పడము చాల హాస్యాస్పదము. ఈనాడుకూడా పలుమంది చేనేతవారు గ్రామ

9th March 1954] [Sri P. Ranga Reddi

గ్రామాలలో మిల్లునూలుకు బదులు ఖాదీనూలే యెక్కువగా కావాలంటు న్నారు. ఈవిషయము ప్రతిపక్షంవారు తెలుసుకోవలెనని, నేను చెప్తూ తున్నాను. ఈమిల్లునూలును తగ్గించి, ప్రతిగ్రామంలోను యెక్కువగా ఖాదీనూలు supply చేసిన, చేనేతవారికి యిూపాట్లు, కడగండ్లు, దుస్థితి తొలగుతవని, వారి యిబ్బందులు తీరుతవని చేనేత పారిశ్రామికులు చెప్తు న్నారంటే, ఆ విషయాలను మరచిపోవద్దని శ్రీ వెంకటేశ్వర్లుగారికి నేను చెప్తున్నాను. ఈ ఖాదీ డెవలప్ మెంటు విషయమై ప్రభుత్వము తీసుకొన్న శ్రద్ధకు చర్యలకు, మనం వారికి మన అభినందనలు తెలుప వలసివుంది.

నీరుపారుదల సమస్యను తీసుకుంటేకూడా, అనేకమైన పెద్దపెద్ద ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి మన ప్రభుత్వం తగు చర్యలను తీసుకొంటున్నది. వారు యీ సంవత్సరమే వాటిని అమలు జరుప ప్రయత్నిస్తున్నారు. అందులకువారికి నాఅభినందనలు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లుగా, గ్రామాలలోవుండే minor irrigation schemes విషయంలోను tank restoration schemes విషయంలో ప్రభుత్వము అశ్రద్ధచూపిస్తున్నదని, నేనుకూడా వారితో యేకీభవిస్తూ ఆ విషయాన్ని మరొకసారి చెప్పకతప్పదు. గ్రామాలలో అనేక చెరువులు repair కావలసివున్నవి. దానికి యీ budget లో కేటాయించబడిన డబ్బుచాల తక్కువవిన్నీ, ఆ పద్దుక్రింద మరికొంత డబ్బును కేటా యించి, వాటన్నిటికీ మరమ్మత్తులు పూర్తిచేయించాలనీ ప్రభుత్వము వారిని నేను కోరుతున్నాను.

అలాగే electricity schemes విషయంలో ఇప్పుడు వేసిన పథకం కొన్నిప్రాంతాలకు అట్టే లాభదాయకంగా కనిపించడం లేదు. ప్రక్కనవున్న మార్కాపురం, కనిగిరి, దర్శి ప్రాంతాలకుకూడ ఉపయోగపడేందుకు వీలుగా ఆ ప్రాంతాలకు hydro-electric schemes ద్వారాగాని, డీసెల్ ఇంజనులు ద్వారాగాని electricityని సప్లై చేయాలని, ఏ పెద్ద ప్రాజెక్టు సహాయపడనట్టి ఈ ప్రాంతాలకు తప్పకుండా ఈ పవర్ సప్లై చేయుడానికి ఒక ప్రణాళికను వేస్తారని నేను ఆశిస్తున్నాను. రోడ్లవిషయంలో కూడా మరింతశ్రద్ధ తీసుకోవలసివుందని మనవిచేస్తున్నాను. గుత్తి,—కర్నూలు రోడ్డుకు, నంద్యాల,—కర్నూలు

రోడ్లకు ఒంగోలు రోడ్డుకు black topping చేయడానికి ప్రభుత్వం పూను కోవాలని కోరుతున్నారు. ఇంతకంటె గ్రామాల్లో వున్నటువంటి రోడ్లను కూడా పూర్తిచేయడానికి పూనుకుంటె, ఈ పెద్దరోడ్లను ఆపినా కాని, ఫరవాలేదని చెపుతున్నారు. ఈనాడు కొన్నిలక్షల రూపాయలు యీ సిమ్మెంటు రోడ్లకు ఖర్చుపెట్టేకంటె గ్రామాల్లో ఉన్నటువంటి చిన్న చిన్న రోడ్లకు ఖర్చుపెట్టడం మంచిది. ఏమైనప్పటికి ఈరోజున ఇక్కడ ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా బాగుంది. ఈ చెప్పిన విషయా లన్నీ వారు ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాను.

The House then adjourned for lunch.
(After lunch: 2 P. M.)
(Mr. Speaker in the Chair)

* Sri K. GOVINDA RAO :—అధ్యక్షా ! మిగతామంత్రులు ఎవరూలేరు. అనేక ముఖ్య విషయాలున్న సందర్భంలో బడ్జెటుచర్చ జరుగుతున్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఆర్థిక మంత్రిగారు తప్ప, ఎవరూలేరు.

The Hon. Sri T. VISWANATHAM :— మంత్రులు ఎవరూలేరని చెప్పడం అలవాటుకొద్దీ చెపుతున్నారు. కాని, ముఖ్య మంత్రిగారు ఉన్నారు, బడ్జెటుకు reply ఇవ్వవలసిన నేను వున్నాను.

* Sri K. GOVINDA RAO — అధ్యక్షా ! క్రిందటిసారి interim budget ప్రవేశపెట్టినప్పుడు, ఆర్థికమంత్రి విశ్వనాథంగారు ఏదో తొందరగా ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భములో ఈ బడ్జెటు ప్రవేశపెడుతున్నాము. రేపు రాబోయే బడ్జెట్ అసలైన బడ్జెట్ అనీ, అప్పుడు మా విధానాలన్నీ అందులో పొందుపరచుకుంటాం, అని చెప్పారు. దానిమీద ఆంధ్రప్రజలందరు కూడా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రథమ బడ్జెట్‌లో తమ అభివృద్ధికి, ఆంధ్రదేశ అభివృద్ధికి అనువైన ప్రణాళికలు అందులో వుంటాయని ఆశించారు. ఈ ప్రసంగం చూచి నప్పుడు ఒక rosy picture కన్పిస్తున్నది. ఒకవైపున పంచవర్షప్రణాళిక క్రింద స్కీములు కనిపిస్తున్నాయి. రెండవవైపున బంజరుభూములను గురించి చెప్పారు. ఈ బంజరుభూముల గురించి లెక్కలుకూడా సేకరించ బడుతున్నాయని రంగారెడ్డిగారు చెప్పారు. అలాగే land tenures

Sri K. Govinda Rao] [9th March 1954

కాని ఆ ప్రేమ ఆచరణలో ఏమైనా కనిపిస్తుందేమోనని చూచాను. ఒక్క విషయంలోకూడా కన్పించలేదు. కాని, రాజాజీ గవర్నమెంటులో రావణాపల్లె రిజర్వాయరు స్కీముకు శాంక్షన్ చేసిన 5 వేల రూపాయలు ఇందులో కన్పిస్తున్నది. విశాఖపట్నంపై ప్రేమంతా ఏమైంది? ఏ రాజకీయ కారణంవల్ల చేశారో తెలియకుండా వుంది. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేస్తాం-అనిచెప్పినవారు ఆచరణలో ఏమిచేశారని అడుగుతున్నాను.

కమ్యూనిటీ డెవలెప్‌మెంటు ప్రాజెక్టులు శ్రీకాకుళం జిల్లాలో ఒకటి, వాయల్పాడు తాలూకాలో ఒకటి పెట్టారు. ప్రభుత్వం ఏ పని చేసినా ఏదో ఒకవిధమైన రాజకీయాలు కనిపిస్తున్నాయి. ఈ మధ్యనే శ్రీకాకుళం జిల్లాలో శ్రీ సీలాద్రిరావు రెడ్డిగారి constituency లో ఒకటి గౌ॥ మంత్రి తిమ్మారెడ్డిగారి constituency లో ఒకటి, ఈ రెండు ప్రాజెక్టులు ఈ సంవత్సరం తీసుకున్నారు. ఇంతవరకు ఒక్కస్కీముకూడా విశాఖపట్టణం జిల్లాలో అమలుపర్చలేదు. ఇదంతా రాజకీయపక్షపాత దృష్టితో జరుగుతోంది. ఆమధ్య గౌ॥ ఉపముఖ్యమంత్రిగారు మాజిల్లా వచ్చినప్పుడు famine areas కు సహాయం చెయ్యడానికి Central Government 5 కోట్లు శాంక్షన్ చేసినట్లూ అందులోనుంచి మాజిల్లాకు, శ్రీకాకుళంజిల్లాకు కలిపి ఒక్క కోటిరూపాయలు యిస్తామనిచెప్పారు. కాని ఇంతవరకు, విశాఖపట్నం జిల్లాకు సంబంధించినంతవరకు, వీరు చేయబోయే స్కీములు ఒక్కటికూడా బడ్జెటులో కనిపించడంలేదు. 1 కోటి కాదుగదా 10, లేక 20 లక్షల రూపాయలైనా యిస్తున్నారా అంటే అదీ కనిపించదు.

దాదాపు 6 లక్షలు ఖర్చుపెట్టి 1200 యకరాలు సాగయే అవకాశంవున్న ఒకేఒక గంభీరగడ్డ అనే ప్రాజెక్టుకు అంగీకరించారు. మాకు కావాలని అడగకుండానే హైకోర్టు యిస్తామనిచెప్పిన ప్రభుత్వం, మాకు కావాలని కోరిన అభివృద్ధిప్రణాళికల కొక్కదానికికూడా ఏమీ డబ్బుయివ్వడంలేదు. మా జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి 1 కోటిరూపాయలిస్తే క్షామాలు తగ్గిపోతాయని, విశాఖపట్టణం జిల్లానుంచివచ్చిన ఆర్థికమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఒక కోటిరూపాయలు యివ్వాలంటే పెద్ద సమస్యకాదు. Prohibition ను

9th March 1954] [Sri K. Govinda Rao

మొత్తివేసి, ఆమాత్రం డబ్బు మాకు సహాయంచేస్తే 10, 12 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మేము నిర్మించుకోగలము.

Sarada river system క్రిందవున్న కాలువలద్వారా 10,000 ఎకరాల భూమి సాగవుతోంది. కాని దాని ఆనకట్టలు శిథిలమై పోయాయి. వాటి maintenance విషయమై P. W. D. కి hand over చేశారు. కాని సదరు ఆనకట్టల రిపేరింగ్ విషయంలో మేము Executive Engineer ను అడిగితే మాకు extra staff యిస్తేనే గాని చేయలేమంటున్నారు. ఆ పని వెంటనే చెయ్యకపోతే రైతులకు నీళ్లులేకుండా పోతాయి.

చెరువుల మరమ్మత్తుక్రింద రాష్ట్రంలో 8 లక్షలు మంజూరు చేశారు. కాని ప్రత్యేకంగా విశాఖపట్టణం జిల్లాలో వున్న చెరువుల మరమ్మత్తుకు ఎంతడబ్బు మంజూరుచేశారో బడ్జెటులో కనపించడంలేదు.

Electricity స్కీములకు 5 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసినట్లు బడ్జెటులో కనిపిస్తోంది. అందులో 3 కోట్లు మాచ్ ఖండకు యిచ్చారు. సంతోషమే. కాని ఆచరణలో చూస్తే దీంట్లో చాలా లోపాలు కనిపిస్తున్నాయి. పని డిపార్టుమెంటల్ గా చెయ్యకుండా కంట్రాక్టర్లద్వారా చేయించడమువల్ల efficiency తగ్గిపోయి schedule రేట్లకంటె నూటికి15వంతులుఎక్కువఖర్చుపెట్టవలసివస్తుంది. ఇంతేకాకుండా 2000 మంది కార్మికులు కొద్దిరోజుల్లో నిరుద్యోగులై పోతున్నారు. Gannon Dunkerly కంపెనీవారు కట్టిన flume channel ఒకటి crack యిచ్చి డబ్బంతా వృధాఅయిపోయింది. Deparimental గా చేస్తే efficient గా వుంటుంది. ప్రాజెక్టులు కట్టడంలో కూడా ఆలోచనలేకుండా చేస్తున్నారు. రాజమండ్రినుంచి "గుణదల" వరకు 20 లక్షలు ఖర్చుపెట్టి electric line వేస్తే లెవెల్ సరిగాలేదని, తప్పుగా జరిగిందని తిరిగి 2 లక్షలు అదనంగా ఖర్చు చేసి పాతలైను పీకిపారవేయించారు. ఇటువంటి అనవసరపు దుబారా ఖర్చులు అవుతూవుంటే ప్రభుత్వం ఏమిచేస్తోంది. ఈ దుబారాఖర్చులు ఎందుకు జరుగుతున్నాయో విచారించాలి. అందుకనే దీనిని ప్రజలు "పప్పుపులుసు డిపార్టుమెంటులెండి" అంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జాగ్రత్త వహించవలసినదిగా కోరుతున్నాను.

[9th March 1954

* Sri G. NAGABHUSHANAM:—Mr. Speaker, all the points raised by my hon. Friend Mr. P. Venkateswarlu has come to this, namely, speed, efficiency and that the moneys spent for Government servants and for Governor should be reduced and used for public good. In answer to the questions, I want to read a statement made by the Hon. Sri V. V. Giri recently to show to what extent the Andhra Ministers have taken steps to contribute for the common good by foregoing some of their comforts and convenience.

"The infant State of Andhra has made a good beginning in setting up good traditions and its Ministers have set up an ideal example by staying in unostentatious buildings which is a study in simplicity."

Referring to the zeal and enthusiasm with which the Secretariat staff is working, Mr. Giri remarked.

"I must congratulate the staff of the Secretariat." (Laughter) These are the observations made by the Hon. Sri V. V. Giri and hon. Members may laugh, but I may tell them that they have no parlimentary experience and they have come to the Assembly for the first time. Therefore I ignore their laughter, because, as I said, they lack parliamentary practice procedure, courtesy and all that.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Mr. Speaker, on a point of order.

గౌరవసభ్యులుమాట్లాడుతూ యితర సభ్యులునవ్వుతున్నారనీ, అందువల్ల వారికి పార్లమెంటరీ experience, tradition తెలియవని, courtesy తెలియదని సభ్యులమీద aspersions ను pass చేస్తున్నారు. ఇదివరలోకూడా వారి కనేకసార్లు చెప్పడం జరిగింది, ఇంకా అదేవిధంగా చేస్తే మావైపునుంచికూడా అనవలసి వస్తుంది. వారు భరించలేరు. కాబట్టి సభ్యులహక్కులకు మీరు రక్షణ ఇవ్వాలి, వారికే పార్లమెంటరీ practice బాగా తెలుసుననీ, మాకు తెలియదనీ అనుకొంటున్నారు.

9th March 1954] [Sri Pillalamarri Venkateswarlu

ఇతరులను గురించి ఎటువంటి భాష ఉపయోగించాలో పాపం వారి బుర్రకు తట్టినట్టులేదు.

Sri G. NAGABHUSHANAM:— I must congratulate Mr. Venkateswarlu because he is at liberty to speak as he likes. No parliamentary procedure affects my friend.

Sri K. RAJAGOPALA RAO:-బుర్రలు అన్నది unparliamentary పదమని నాగభూషణంగా రంటున్నారు. ఈ పదం mind అనే అర్థంలో వాడబడింది. మీరు ruling యివ్వకపోతే అది రికార్డులో వుండిపోతుంది. అదికూడా ఉపయోగించకూడదంటే చాలాకష్టం.

Sri G. NAGABHUSHANAM:- I know Telugu very well and I can speak better chaste Telugu. But as I am accustomed to speak in English, I am speaking in English.

Sir, the problem of weavers is before the country for the last two years. Excepting the suggestion made by Sri C. Rajagopalachariar that the problem of weavers can only be solved by reserving for the weavers the manufacture of dhotis and coloured saris, there is no other practical suggestion in India today. Democracy likes criticism and democracy stands on criticism. We are democrats and we welcome criticism, but mere criticism without constructive suggestions is of no use. Criticism must be constructive and practical to enable the Government to take practical steps in that direction. Criticism for critism's sake is absolutely futile. Of course, Government have done much for the handloom weavers and I don't deny it. They have sanctioned Rs. 20.0 lakhs as loan to help the weaver. But so far, I see that money has not reached the weavers. I am coming from Rayadrug constituency, a very big weaving centre with a population of about 10,000 weavers. In Rayadrug taluk there are larger number of weavers than in any other taluk. There is also a big powerloom factory with 100 power looms where silk saris, upper cloths, etc. are manufactured.

Sri G. Nagabhushanam] [9th March 1954

Further, in Rayadrug taluk the weavers are supplied yarn from Anantapur which is nearly 62 miles by bus and 107 miles by rail. Hitherto they were getting yarn from Bellary. There-fore the Government should consider in what way the weavers living in Rayadrug should be benefited. I have already submitted a memorandum to the Government to permit the weavers of Rayadrug to purchase yarn from Bellary or to make such other arrangements as are necessary to purchase yarn from other areas at a cheap rate.

Then, the people manning the co-operative department and the co-operative societies, in my humble opinion, are trained in British Raj, for a Police State In my humble opinion, they are not fit to carry on the duties imposed on them in the present set-up of a Welfare State. Welfare State requires enthusiasm, zeal and push to do good to the people. The public servants who are employed at present in co-operative societies, in my humble opinion, are not showing these qualities essential to realize the objective, viz. conferring happiness on our weavers. They have not done much in solving the problem of unemployment of weavers. Therefore I would request the Government to take immediate steps to see that the relief scheme that is announced by the Government is put into force at once. I would also request that a show-room may be opened at Rayadrug where the weavers have been manufacturing, silk cloth with embroidery, lace and several other artistic works, besides cotton cloth. So it is fit and proper that a show-room exhibiting the above products is opened there. As unemployment amongst weavers is growing, I request the Government to implement the relief scheme immediately.

I congratulate, the Government on having set apart Rs. 5·0 crores for the development of electricity. The Hon. Finance Minister Sri T. Viswanatham, in his

budget speech, said that priority should be given for the extension of electricity to rural areas. I congratulate the Ministry. Rural areas should be supplied with electricity because it helps directly the Grow More Food Campaign. In Mysore State, electricity is extended to the villages not for decorating the village with lights, but for producing more food, i.e., for well-irrigation. Our State also can follow that example because our supply of electric energy is small and we have to borrow every time from Mysore State. In 1951 Rayadrug town was supplied with electricity and we could not make proper use of it due to handicaps and could extend only to one village. Therefore, I would request the Government to see that electricity is extended to all the villages, at least within 10 miles round Rayadrug town, so that people may use electricity for growing more food.

Regarding the Bhairavanithippa project, I have to say a few words. The foundation stone was laid as far back as 1951 by the then Revenue Minister, Sri Sitarama Reddi. Even in this budget only Rs. 5·0 lakhs is shown as the amount allotted. It is mere paper allotment. But I take the assurance of the Hon. Sri T. Viswanatham that the matter would be taken up immediately and I hope that all the differences between the Mysore Government and this State will be settled and the project will be taken up shortly. I hope also that the Hon. Sri T. Viswanatham will pursue these negotiations with Mysore State and see that the project becomes a *fait accompli*.

After the formation of the Andhra State, Rayadrug has come within the jurisdiction of Anantapur district. The people of Rayadrug taluk are feeling it very defficult to go to Ananthapur because there are no direct roads, particularly from the villages. Some roads that were laid last year as famine work have to be

Sri G. Nagabhushanam] [9th March 1954

improved considerly. I would request the Government to take up road works so that the villagers can go to the district headquarters at least by bus. If these small roads are metalled, instead of being neglected they would become our national asset and would also facilitate the villagers to go to the district headquarters. Thank you Sir.

Sri G. C. KONDAYYA:— అధ్యక్షా! మొట్టమొదటిసారి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత సంపూర్ణమైన బడ్జెట్ ఈరోజున మన ముందు ప్రవేశపెట్టబడింది. ఆంధ్రప్రజలు, ఆంధ్రరాష్ట్రంవస్తే తమకష్టాలు పరిష్కారం కాగలవని ఆశించారు. కాని వారు ఆశించినట్లుగా ఏమీ జరగడంలేదు. మనకు రాష్ట్రం వచ్చేముందు, ప్రజలు ఎలాంటి కష్టముల ననుభవించేవారో మనకు రాష్ట్రం వచ్చినతరువాత ఈనాడుకూడా ఆ కష్టములనే అనుభవిస్తున్నారు. ఆంధ్రప్రజలు, తమ కష్టములను ఈ నూతన ఆంధ్రప్రభుత్వం తొలగించుటకుగాను ప్రయత్నిస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని ఈవేళ మనముందు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలించి చూచినట్లయితే మన ప్రజల కష్టాలను పరిష్కరించడానికిగాని, వారు ఆ కష్టములనుండి తొలగడానికిగాని ఎంతమాత్రం తోడ్పడేదిగా లేదు, ఈబడ్జెట్ మన ఆంధ్రప్రజల ఆశయాలను నెరవేర్చలేదు, అని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా మన ఆంధ్రదేశంలో గత 5, 6 సంవత్సరములుగా అనేక క్రొత్తసమస్యలు ఉత్పన్నమవడం, అవి అల్లాగే పరిష్కార మవకుండా ఉండడం జరుగుతోంది. అందువల్ల ప్రజలు చాలా కష్టములను, చాలా చిక్కు సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రస్తుతం మన ఆంధ్రదేశంలోని ప్రజలుచాలా కష్టముల ననుభవిస్తున్నారు. కష్టములను తొలగించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో సూచించలేదు. ముఖ్యంగా వ్యవసాయకూలీలు, పేదరైతులు, పేదప్రజలు ఈ హరిజనులు అనేక కష్టముల ననుభవిస్తున్నారు. అదేవిధంగా చేనేత పారిశ్రామికులుకూడా అనేక కష్టముల ననుభవిస్తున్నారు. వారు మన ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత వారికి అన్ని సౌకర్యములు లభించనున్నాయని ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు కాని ఇప్పుడు

9th March 1954] [Sri G. C. Kondayya

వారి ఆశలన్నీ నిరాశలై పోయాయి. వారిలో చాలామందికి పనులు లేక నిరుద్యోగులై పోవటం సంభవిస్తోంది. వారికోసమై గంజికేంద్రములను నెలకొల్పినంతమాత్రమున వారికున్న కష్టములన్నీ తీరవు అని నేను మనవిచేస్తున్నాను వారి ఆర్థిక పరిస్థితిని పెంచేటందుకు, వారికి పని కల్పించేందుకు ప్రభుత్వం తగు కృషిచేయాలి. ఈ చేనేత పారిశ్రామికుల విషయంలో ప్రభుత్వం చెప్పుకోదగినంతగా ఏమీ వారికి సౌకర్యములు కల్పించలేదని, నేను అభిప్రాయపడుతున్నాను. తరువాత బంజరు భూముల పంపకం సమస్య చాలా కాలంనుంచి పరిష్కరింపబడకుండా ఉన్నది, దానిని గురించి ఇంతవరకు ప్రభుత్వంవారు ఆలోచించక పోవడం చాలా విచారకరమైన విషయం. ఈ బంజరుభూములను పంచినంత మాత్రమున ఈ బడ్జెటులో లోటువస్తుందని నాకు నమ్మకంలేదు అలాంటప్పుడు ఈ బంజరు భూముల పంపకం సమస్యను పరిష్కరించడానికి ఎందుకు మన ప్రభుత్వం పూనుకోలేదు. అని అడుగుతున్నాను. బంజరు భూముల పంపకం సమస్యను పరిష్కరించుటకు మనముందు ఉంచిన బడ్జెట్‌లో ఏమాత్రం సూచించనందుకు చాలా విచారిస్తున్నాను ఈ బంజరుభూముల పంపకం విషయము మొన్న non-offical రోజున చర్చించినప్పుడు, ఈ సమస్యాపరిష్కారమునకు ఒక సంవత్సరం కాలం అవసరమని ప్రభుత్వం వారన్నారు. ఈ సమస్యనుపరిష్కరించడానికి ఒక expert ను కూడా వేస్తామన్నారు. అసలు ఈ బంజరు భూములసమస్యను పరిష్కరించడానికి సంవత్సరం రోజులు పడుతుందని నేను అనుకోను. ఇప్పుడు బంజరు భూములు 4 లక్షల ఎకరములు భూస్వాములక్రింద, 23 లక్షలు ఎకరాలు ఎస్టేట్లలోను, జమీందారులవద్ద, కొన్ని లక్షల ఎకరములు assignment కాకుండానే దురాక్రమణక్రింద ఉన్నాయి. ఈ బంజరు భూములను జమీందారుల దగ్గరనుంచి, భూస్వాముల దగ్గరనుంచి స్వాధీనంచేసుకొని వాటిని బీదలకు, వ్యవసాయ కూలీలకు, హరిజనులకు పంచిపెట్టడానికి సంవత్సరంకాలం ఎందుకు అవసరమో నాకు అర్థంకావడంలేదు. ఈ బంజరుభూముల సమస్యను పరిష్కరించినంత మాత్రాన బడ్జెట్‌లో లోటురాదుకదా; అలాంటప్పుడుదీనిని పరిష్కరించుటకు ఈ సంవత్సరమే ప్రభుత్వం ఎందుకు పూనుకోకూడదు? మనం అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఉన్నపుడు కౌలుదారుల సమస్యను పరిష్కరించే సందర్భంలో తంజావూర్ ordinance ప్రవేశపెట్టినట్లు ఈ

Sri G. C. Kondayya] [9th March 1954

బంజరు భూముల విషయంలోకూడా ఒక ordinance ను చేయాలని నేను కోరుతున్నాను. మన ఆంధ్రప్రభుత్వం కౌలుదారుల సమస్య విషయంలో చేస్తున్న ప్రకటనలను, ఇక్కడ మనంచేస్తున్న ఉపన్యాసాలను ఆధారంగా చేసుకొని భూస్వాములు కౌలుదార్లను భూములనుండి వెళ్ళగొట్టడం, భూములనుంచి తొలగమని నిర్బంధం చేయడం జరుగుతున్నది. ఈ కౌలుదారుల సమస్యను పరిష్కరించడానికి మన ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకొని ఒక ordinance ను pass చేయవలయును. ఈకౌలుదారులను భూస్వాములు తొలగించడంవల్ల వారికి చాలా యిబ్బందిగా ఉన్నది. చాలా కష్టపడుతున్నారు. అందుచేత ఈకౌలుదార్ల రక్షణకుగాను మన ప్రభుత్వం ఒక ordinance ను pass చేయవలసి ఉంటుంది. ఈ కౌలుదార్ల సమస్యను పరిష్కరించడానికికూడా ఈబడ్జెట్‌లో సూచించలేదు. మొట్టమొదట కౌలుదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం వెంటనే ఒక ordinance ను ఒకదానిని ప్రవేశపెట్టవలయును. తరువాత క్రమంగా కౌలుదారుల రక్షణకు ఒక చట్టమునుకూడా ప్రవేశపెట్టవలయును. కౌలుదారుల విషయం, బంజరు భూముల విషయం ఈ రెండూ ప్రధానమైన సమస్యలుగా ఉన్నాయి. ఈ విషయముల గురించి యిప్పటికైనా ప్రభుత్వంవారు ఆలోచించుచున్నందుకు సంతోషమే. వీటి పరిష్కారమునకై ఒక expert ను నియమించుచున్నామని అన్నారు. ఈ సమస్యల పరిష్కారమునకు ఇప్పటికైనా మన ప్రభుత్వం పూనుకొంటున్నందుకు సంతోషమే, కాని దానిని వీరుపూర్తిగా వెంటనే పరిష్కరించుతారనే నమ్మకంమాత్రం నాకు లేదు. ఈ రెండు సమస్యలు చాలా ప్రధానమైనవంటివి కనుక వీటిని వెంటనే పరిష్కరించవలసియుంటుందని ఈ మంత్రివర్గానికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి, నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో మన ప్రభుత్వం కొంచెం శ్రద్ధతీసుకుంటున్నమాట వాస్తవమే. కాని ఆ పనులను వెంటనే పూర్తి చేస్తారా? అనే నమ్మకంలేదు. మొన్న ముఖ్యమంత్రిగారు క్రిష్ణా రోడ్ రెగ్యులేటర్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. సంతోషించదగ్గ విషయమే. కాని వెంటనే పని ప్రారంభించి దానిని పూర్తిచేస్తారనే నమ్మకం నాకు లేదు. ఈ క్రిష్ణా రోడ్ రెగ్యులేటర్ బ్రిడ్జ విషయమై Planning Commission ఆమోదమును పొందకుండానే మొదలుపెట్టడమైనది అన్నారు. అది అత్యవసరమగుటవలన దానిని ముందుగనే మొదలుపెట్టి తరువాత

9th March 1954] [Sri G. C. Kondayya

ప్లానింగ్ కమిషన్ వారియొక్క ఆమోదమునకై ప్రాశాము అని ప్రభుత్వం అంటున్నారు. పెద్దపెద్ద ప్రాజెక్టులను కట్టుటకు యిపుడు ప్రభుత్వం తల పెట్టారు. ఈ ప్రాజెక్టులను చాలా ఎక్కువడబ్బు వ్యయంచేసి కట్టటం, వాటికి చాలా కాలం పట్టడం జరుగుతుంది. పెద్దపెద్ద ప్రాజెక్టులను కట్టుటకు అధమపక్షం 10 ఏళ్లు పడుతుంది. ఇటువంటి ప్రాజెక్టులను కట్టుటకు మన ప్రభుత్వం వారు ప్లానింగ్ కమిషన్ యొక్క ఆమోదమును పొంది తరువాత వారిచ్చిన రిపోర్టును అంగీకరించవలసివుంది. తరువాత ఆ ప్రాజెక్టు విషయమై 7 కోట్లో, 8 కోట్లో ఖర్చు అవుతుందని ఇండియా గవర్నమెంటును అడిగితే, 7, 8 కోట్లుకాదు 5 కోట్లు యిస్తామని వారు చెప్పడం జరుగుతోంది. ఇంక ఆ పెద్దప్రాజెక్టులు పూర్తిఅవడానికి 10 ఏళ్ళకాలం తక్కువపట్టదు. 10 ఏళ్లు పూర్తి అయ్యేసరికి ప్రాజెక్టులో ఇది వరకు కట్టినభాగం శిథిలమైపోవడం జరుగుతుంది. పోతాయని చెప్పక తప్పదు. అందువల్ల ప్రభుత్వం పెద్దపెద్ద స్కీములుకాక చిన్నచిన్న స్కీములను ఏర్పాటుచేసి త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేయుటకు పూనుకోనవలయును. ఇక చెరువులసంగతి తీసుకుంటాను. చెరువుల repair లకుగాను ప్రభుత్వం 5 లక్షల రూపాయలను కేటాయించారు. అసలే 4 సంవత్సరముల నుంచి repairs లేని చెరువులు చాలా ఉన్నాయి. చెరువులు repair కు 5 లక్షలు చాలదు. చెరువుల విషయంలోను, చిన్నచిన్న వ్యవసాయపు పనులను చేయడం విషయమై ప్రభుత్వం బడ్జెట్‌లో ఏమి సూచించలేదని నేను అభిప్రాయపడుతున్నాను

ఇక electricity గురించి మనవిచేస్తాను, నెల్లూరు థర్మల్ స్టేషన్‌ను అవిభక్త మద్రాస్ గవర్నమెంట్ కట్టించారు. తరువాత దానిని అభివృద్ధి పరచే ఆలోచనే ఆ ప్రభుత్వానికి లేకపోయింది. దానివిషయమై ఈ బడ్జెటులో కనపరచడం చాలా సంతోషించ దగ్గవిషయమే. కాని దానిని ఎంతవరకు చేయగలరు అనేది నాకు అనుమానము. ఈ thermal station, మిగతా electricity schemes, అన్నీ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డాయి అన్నారు. ఈనెల్లూరు thermal station లో ఉత్పత్తయ్యేవిద్యుచ్ఛక్తి ఇరిగేషన్ కొరకై అచ్చటి రైతులకు చాలా అవసరము. దానిలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి చాలాతక్కువ. ఆ stationలో ఇంకా ఎక్కువ electricity ఉత్పత్తి చేయుటకు ప్రభుత్వం తలపెట్టినది. అందుకు చాలా సంతోషించ వలసినదే.

Sri G. C. Kondayya] [9th March 1954

ఇక community projects, national development schemes విషయంలో మన రాష్ట్రంలో చాలా తక్కువ బ్లాకులు చేర్చబడినాయి. పంచవర్ష ప్రణాళిక, community projects, national development schemes క్రింద ఇంకా స్కీములను చేర్చుటకు, వాటిని రాష్ట్రం అంతటా విస్తరింప చేయటానికి ఎటువంటి ప్రయత్నములు జరగవని నేను అభిప్రాయ పడుతున్నాను.

ఈవేళ కమ్యూనిటీ ప్రాజెక్టులని, నేషనల్ డెవలప్‌మెంటు స్కీము క్రింద కొన్ని బ్లాక్సు వేసారు. కొంత మంది మంత్రులు చేసిన ఉపన్యాసాల వల్ల తప్పకుండా వోట్లు ఇచ్చి తమ ప్రభుత్వాన్ని బలపరచే వారికి మాత్రమే ఇవన్నీ grant చేశారనే అభిప్రాయం ప్రజలలో కలిగింది. ఇది కేవలం opposition లో వున్న వారు ఏదో చెబుతున్నారంటే లాభం లేదు. బడ్జెటు తీసుకున్నపుడు వెనుకబడ్డ ప్రాంతాలు ఏవి, శిధిలావస్థలో వున్న చెరువులుఏవి, ఉత్పత్తికి అడ్డం కలిగించే విషయాలు ఏవి, అన్నవి దృష్టిలో వుంచుకోవాలేగాని మాకు వోట్లు ఎవరు ఇచ్చారు, ఎవరు ఇవ్వలేదు అనే విషయం అర్థంలేని సంగతి అని అభిప్రాయ పడుతున్నాను. ప్రజలు ఎవరినో ఒకరిని ఎన్నుకొని పంపించిన తరువాత రాష్ట్ర వ్యాపితమైన దృక్పదంతో సమస్యలను పరిష్కరించాలి తప్ప పార్టీకమైన దృక్పధంతో బడ్జెటు సమస్యలను పరిశీలిస్తే బడ్జెటు proposals అమలు జరుపడం సాధ్యం కాదని, ఆంధ్రులలో అనైక్యతకు ఇది దారితీస్తుందని అభిప్రాయ పడుతున్నాను. లోటును పూడ్చడం కోసము కొన్ని సూచనలు చేసారు. ఖర్చులను చూస్తే 20 కోట్ల రూపాయిలు పరిపాలనా నిర్వహణకు అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇది top heavy administrationఅని అందరమూ అంటున్నాం. నేను చెప్పేది, ఉద్యోగులను తీసివెయ్యాలని కాదు. వారి జీతాలను సవరించవచ్చును. ప్రభుత్వం కొంత attention కనబరిస్తే వాటిని సవరించ వచ్చును. అసాధ్యం ఏమీకాదు. ఎస్టిమేట్లు తయారు చేసిన తరువాత assesment 20 వంతులు వుంటేగాని వీలుకాదనే కారణంతో ఎస్టిమేట్లు రద్దుచేస్తారు. ఇటువంటి G.O. లను scrap చేయాలి. ఈ నియమం వుంటే కొన్ని పనులు అసలు సాధ్యమేకావు. దీనికి డబ్బు అడ్డం రాదు. బంజరు భూముల విషయంలో మూడు సంవత్సరాల నుంచి pending గా వున్న కేసులువున్నాయి. 5 ఎకరాలు మించిఉన్న వారికి బంజరులు ఇవ్వకూడదని వున్నా వందల ఎకరాలు వున్నవాళ్లు కూడా

9th March 1954] [Sri G. C. Kondayya

బంజరులు సాగు చేస్తున్నారు. ఇక హక్కులెందుకో, అప్పీళ్ళు ఎందుకో అర్థంకావడం లేదు. వీటిని అమలు పరుస్తూ, బంజరుభూములు పంపకం జరుపడానికి డబ్బు అక్కర్లేదు. సక్రమంగా జరిగేట్లు చూడవచ్చు. ఒక రైతుగాని కూలీగాని పిటిషను పెడితే సంవత్సరంలోపుగా ఏమీ పరిష్కారం కాదు. ఈ విధమైన దాన్ని సంస్కరించ వలసిన అవసరం ఎంతైనా వున్నది. రెవెన్యూ డిపార్టుమెంటునుంచి 4, 5 నెలలలోపుగాను, Public Works Department లో technical విషయాలలో 6 నెలలలోను జవాబువచ్చేట్లు చూడవచ్చును.

ఇంక లంచగొండితనం గురించి విసిగి విసిగి వారే ఊరుకుంటున్నట్లువున్నది కాని సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. అసలు G. O. ల లోనే తప్పులువున్నాయి. వాటిని సంస్కరించాలనే దోరణి లేక పోవడం దురదృష్టకరం అనుకుంటాను. ఈ బడ్జెటులో కొన్ని అదనపు పన్నులు వేశారు. Water tax ఎక్కువచేయడం; వాణిజ్య పంటలమీద ఎక్కువ పన్ను వేయడం; betterment tax వేయడం. మనకు వచ్చే ఆదాయంలో నూటికి 80 వంతులు రైతులనుంచే వస్తోంది. మళ్లీ ఇప్పుడు వేసే పన్నులు, వాళ్ళమీదనే పడుతున్నాయి అని అనుకుంటున్నాను. నెల్లూరు జిల్లా తీసుకుంటే ఒక లక్షా 70 వేల ఎకరాలు డెల్టాగా సాగు చేస్తూన్నట్లు వున్నా, సగానికి పైగా సాగు కాకుండానే వుంటోంది దానినికూడా డెల్టాగా తీసుకుని చెరువుల క్రింద వున్నదానిమీద కూడా పన్ను వేస్తే రు. 9, 10 లు శిస్తు వుండేది 12, 15 రూపాయిల వరకు పోతుంది. రైతాంగం ఇంత హెచ్చు పన్నులు భరించలేరని మనవి చేస్తున్నాను. పొగాకు విడుదలకాక కొన్ని కోట్ల రూపాయిలు విలువగలసరుకు నిలువవుండిపోయిందని వింటున్నాము. వేరు శనగ ధరలు కూడా పడి పోతున్నాయి. ఇటువంటి వాణిజ్య పంటల మీద ఇంకా హెచ్చు పన్నులు వేస్తే చిక్కులు రాగలవని అనుకుంటు న్నాను. ఇంతకు దీనివల్లవచ్చే ఆదాయం ఒకకోటి వరకు మాత్రమే. మద్రాసు ఎసంబ్లీలో betterment tax వచ్చినప్పుడు graded agricultural income tax వేస్తాము అన్నారు. భూమి తాహతునుబట్టి అయిదు ఎకరాల వరకు తొలగించి, భూమినుంచి వచ్చే ఆదాయాన్నిబట్టి పన్ను వేయవచ్చు. దీనివల్ల సమాజంలోవున్న ఆస్తిపరులనుంచి మాత్రమే tax వసూలు చేయడం జరుగుతుంది. అభివృద్ధి ప్రణాళికల

Sri G. C. Kondayya] [9th March 1954

కోసము అవసరమైన ఈ పన్నులు ఆస్తిపరుల మీాద పడునట్లు చూసి పోగాను విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ వాటా వచ్చేట్లా కృషి చేసారని అభిప్రాయ పడుతున్నాను.

Sri M. RAJESWARA RAO :—అధ్యక్షా, మనముందు వున్న బడ్జెటు—దీని ఫలితాలు ఏమైనా—ఒక నూతన విశ్వాసము మాత్రం ఇందులో కనిపిస్తోంది. చాలా తరగతుల ప్రజలకు చాలా ఆశా జనకంగా కనిపిస్తోంది. దీనికి కారణం బహుశా చాలారోజులు ప్రతి పక్షంలో వున్న విశ్వనాథంగారు తయారుచేశిన బడ్జెటు అవడమే అనుకుంటాను. హరిజనులకుకాని భూమిలేని వారికిగాని ఇది చాలా ఆశాజనకంగా కనిపిస్తోంది. గవర్నమెంట్లును continue కానిస్తే దీనిని ఏవిధంగా అమలుపరుస్తారో చూడగలము. తరువాత పోయినసారి బడ్జెటులో మాట్లాడినప్పుడు కొన్ని సూచనలు ఇచ్చాను. దానికితగ్గట్టుగా ఇందులో కొన్ని సూచనలు వచ్చినందుకు ఈ సభవారికి కృతజ్ఞత తెలుపవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా బడ్జెటు గురించి చర్చించేటప్పుడు దేశంలో వున్న పరిస్థితులు ఏవిధంగావున్నాయి, వాటిని తీర్చడానికి ఈ బడ్జెటు దోహదం కలుగ చేస్తోందా అనే విషయం పరిశీలించాలి. ముఖ్యంగా సమాజంలో తారతమ్యాలు ఎక్కువగా వుండడం చూస్తున్నాము. పోయినసారి విశ్వనాథంగారు, రామమూర్తిగారు డెమాక్రసీ సక్రమంగా నడవడానికి ఈ తారతమ్యాలు, inequalities తొలగించ వలసిన అవసరం గురించి చెప్పారు. దానికి అనుగుణంగా బడ్జెటులను రూపొందించాలి అనిచెప్పారు. దానికి ముఖ్యమైన విధానం taxation. Taxation ఏవిధంగా వేస్తే inequalities పోతాయి అనేది ప్రతి ఆర్థిక శాస్త్రవేత్త ఆలోచించ వలసివుంటుంది. ఇవి అన్నీ విశ్వనాథంగారు ఆలోచించారు అని అనుకుంటాను. దీన్ని మనం progressive taxation అంటున్నాము. Economists marginal utility, marginal income అని చెబుతుంటారు. ఏ tax వల్ల ఎంతవరకు ఆదాయం వస్తుందో గమనించి వేయాలి. అంతకుమించి వేస్తే income తగ్గుతుందికాని పెరుగదు. దీనికి ఒక్క ఉదాహరణ చెప్పాలంటే, మద్రాసు శాసన సభలో Motor vehicles passengers and goods Act వల్ల 40 %, motor vehicles మీాద పన్ను పెంచడంవల్ల 20% బస్సులు సర్వీసులో నుంచి

9th March 1954] [Sri M. Rajeswara Rao

withdraw చేయబడ్డాయి; కోనుగోలు శక్తిలేక చాలా మంది stop చేసారు. అటువంటి tax regressive అన్నప్పుడు తగ్గించ డానికి ప్రయత్నం చేయాలి. ఈ Act చెల్లదు అని High Court చెప్పడం తెలుసును. కాబట్టి నేను మనవి చేసేది యేమిటంటే పన్నులు వేసే టప్పుడు ఆదాయము taxation regressive గా వున్నదా అన్న విష యాన్ని జాగ్రతగా ఆలోచించాలి. ఈరోజుల్లో agricultural labourer పరిస్థితి చాలా ఘోరంగా వున్నది. Weavers గురించి చాలా ప్రచారం జరుగుతోంది. వారిగురించి ప్రభుత్వం చాలాసహాయం చేస్తున్నది. ఈ నాడు agricultural labourers విషయంలో ప్రభుత్వం జాగ్రతవహిం చడం లేదు. Agricultural labourers కోట్లు వున్నారు. వారి పరిస్థితి చాలా ఘోరంగా వున్నది. చర్యలు తీసుకోడం లేదు. Minimum wages గురించి చాలా విన్నాంగాని ఈ సమస్య యింత వరకు పరిష్కారం కాలేదు. సరైనటువంటి propaganda సాగే అవ కాశం లేక పోయింది. దీనిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. వారిగురించి ప్రభుత్వం మరచిపోయి నట్లయితే దేశము చాలా ప్రమాదాలకు గురికావలసి వస్తుందని మనవి చేస్తున్నాను. "దున్నేవానిదే భూమి" అని చాలాకాలంనుంచి కేకలు వింటూవస్తున్నాం. గాని ఆచరణలో పెట్టబడలేదు. Land tenure విధా నంలో మార్పులు గురించి చాలాఆందోళన జరిగింది. కాని ఆంధ్ర ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిగురించి చాలమంది సభ్యులు సూచిం చారు. కాని యింతవరకు అమలు పరచక పోవడం శోచనీయం. ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను. Agrarian reform విష యంలో ఆచరణకన్న చాలవరకు ప్రచారం ఎక్కువగ జరుగుచున్నది. ఈ ప్రచారం చాల ప్రమాదకరం. The talk has done more harm than good. ఈ ప్రచారం చాల harm చేస్తున్నది. కాబట్టి మంత్రులు, ప్రభుత్వంవారు, బాధ్యతవున్నవారు యిలాంటి propaganda చాలించి రాజగోపాలాచారిగారు పెట్టిన ordinance వంటిది పెట్టి కార్యా చరణలో దీక్ష చూపించాలని మనవిచేస్తున్నాను. కౌలుదారుల విష యంలో expert committee వేస్తామని చెప్పారు. చాల కమిటీలు యిదివరకు వేయబడ్డాయి. సుబ్రహ్మణ్యం కమిటీ కొన్ని సూచనలు చేశారు. వాటి పరిశీలన యింకా జరగలేదు. ఈ ప్రభుత్వంవారు

Sri M. Rajeswara Rao] [9th March 1954

expert ను వేస్తున్నాం అన్నారు. కావలసిన information కూడా సేకరించారు కనుక, కొంతకాలం వేచివుండవలసిన అవసరంవున్నది. తరువాత ఈ waste lands విషయంలో ప్రభుత్వం వైఖరికి వారిని అభినందిస్తున్నారు. చాలకాలంగా ప్రభుత్వం దీనిమీద తమదృష్టి కేంద్రీకరించలేదు. హరిజనులకు, పేదలకు భూములను సక్రమంగా యివ్వాలి. ప్రభుత్వం దానిగురించి G.O. లుయిచ్చింది, cancel చేసింది. కాని ఒక definite policy లేదు. మన ప్రభుత్వంవారు దీనిగురించి కావలసిన information సేకరించి ప్రత్యేకించి ఒక cabinet sub-committee వేశారు. కాబట్టి యీ సమస్య పరిష్కారం అవుతుందని నాకు నమ్మకం వున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే యీ సమస్యను పరిష్కారం చేయాలని మనవిచేస్తున్నాను. తరువాత హరిజనుల విషయం. హరిజనులలో చర్మకారులనే వారున్నారు. వారి పరిశ్రమ చాల వెనుకబడియున్నందువల్ల తిండిలేక యితరమైనటువంటి వృత్తులలో పడుతున్నారు. ఇటువంటి labour ను absorb చేయాలంటే నికరమైన ఆధారం చూపించాలంటె యీ పరిశ్రమను అభివృద్ధి చేయాలి. కనుక slump పరిస్థితులలో సరైనటువంటి నికరమైన జీవనాధారం వచ్చేలాగ పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిచేయాలి.

Agricultural industrial relations లో ఏర్పడిన యీ labour slump తగ్గుతుంది. వారికి జీవనాధారము ఏర్పడుటకు యిక ముందు industrial development చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత ఈ Harijan welfare విషయం. ఈ demands మీద చర్చవచ్చినప్పుడు వివరంగా మాట్లాడుతాను. ప్రకాశం పంతులుగారు హరిజనులకు కోటి రూపాయలు ప్రత్యేకించడం చూస్తే, తప్పకుండా ప్రత్యేకమైన శ్రద్ధచూపిస్తారని అనుకుంటాను. ఇండ్లస్థలం విషయంలో 53 వేల రూపాయలు ప్రత్యేకించారు. Land Acquisition Act క్రింద 10 సంవత్సరాలవరకు pending case లు తీర్పుకావడానికి అవకాశం లేదు. ఈ సంగతి ప్రభుత్వదృష్టికి తెస్తూ సాధ్యమైనంత త్వరలో దాన్ని సవరించడానికి Central Government కు మన ప్రభుత్వం recommendatory measures ప్రభుత్వం తీసుకోవాలనే rural areas లోనే కాకుండా urban areas లో కూడా అమలుపరచేందుకు

9th March 1954] [Sri M. Rajeswara Rao

అనుకూలంగా సవరణ చేయాలని మనవిచేస్తున్నాను. Sheduled tribes విషయంలో మలయప్పన్ కమిటీ రిపోర్టు అమలుకు 10 సం వత్సరములు పడుతుందనుకుంటాను. National Services విష యంలో సూచనలు చేశారు. ఈ రెండూ compare చేసినప్పుడు యీ విషయంలో extension services scheme అమలుపరిస్తే పురోభి వృద్ధి అవుతుందని memorandum లో తెలిపాయి. ప్రత్యేకంగా విజ్ఞప్తిచేశాము. మలయప్పన్ కమిటీ రిపోర్టు యింత వరకు పరిశీలింపబడలేదు. దానిగురించి పరిశీలించాలని మనవిచేస్తున్నాను. తరువాత వెంకటేశ్వర యూనివర్సిటి గురించి ఒకటిరెండు విషయాలు మనవిచేయాల్సి వుంటుంది. మొదటినుంచీకూడా, యిదివరకటి బడ్జెటు సమావేశంలో కూడా విజ్ఞప్తిచేశాను. ఒక బడ్జెటును రూపొందించే టప్పుడు ఏ ప్రాంతాలు వెనుకబడివున్నాయో, ఏ ప్రాంతాలభివృద్ధి చెందాలో దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాతిపదికమీద రూపొందించవలసినది గాని ప్రాంతీయ అభిమానాలతో రూపొందించకూడదని మనవిచేస్తు న్నాను. దురదృష్టవశాత్తు రాయలసీమవారు సర్కారువారు అనే అల్ల కల్లోలం వచ్చింది. ఇది చాలా ప్రమాదకరమైన సంగతి. మనమందరము కలసి ఆంధ్రులం అనే అభిప్రాయంతో పనిచేయాలని మనవిచేస్తున్నాను. రాయలసీమవారికి యూనివర్సిటీ కావలిస్తే ఆంధ్రా యూనివర్సిటీని తర లించుకోవచ్చును. మాకు కావలిస్తే ఆనర్సు కోర్సులు చదువుకోడానికి మరో 10 రూపాయలు ఎక్కువైనాసరే మేము రాయలసీమకు పోగలం. కాని రాయలసీమ ప్రత్యేక యూనివర్సిటీ అంటే నేను చాల బాధ పడ్డాను. మనకు ఎక్కువగా డబ్బువుంటే జిల్లాకొక యూనివర్సిటీ పెట్టుకోవచ్చును. కాని లోటుబడ్జెటులో వున్న మనరాష్ట్రంలో రాయలసీమ అనే ప్రాంతీయ విభేదాలతో యీ యూనివర్సిటీ స్థాపన బాగులేదని మనవిచేస్తున్నాను. తరువాత ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి విషయం ప్రత్యేకంగా చెప్పవలసివున్నది. రాయలసీమ మనకు కార్బంకుల్ లాంటిది. ప్రతిఏటా కరువు కాటకాలకు రాయలసీమ గురిఅవుతున్నది. ఒక రోగికి చిన్నచిన్న డాక్టర్లను పెట్టి నయంచేయడానికి ప్రయత్నించేకంటే పెద్దవ్యయం అయినాసరే మంచిడాక్టరును పెట్టి ఆ వ్యాధిని నివారించాలి. లేకపోతే మిగతా దేహానికి ఆ వ్యాధి

Sri M. Rajeswara Rao] [9th March 1954

వ్యాపిస్తుంది. అలాగే ఈ బడ్జెటులో రాయలసీమ సమస్యను permanent గా పరిష్కారం చేయడానికి ఆలోచించాలి.

తరువాత General amnesty విషయంలో ఒక విషయం చెప్పదలచాను. General amnesty లో 6 వేల మంది presoners విడుదలయ్యారు. బాగానేవుంది. కాని కొంతమంది వుద్యోగస్తులు disciplinary proceedings లో వున్నారు. వారేమిపాపం చేశారు? Murderers కంటె వారుచేసిన పాపం పెద్దదా? వాళ్ళ విషయంలో కూడా ఆంధ్రరాష్ట్రం వచ్చిన సంతోషసమయంలో వారిని కరుణిస్తే సంతోషిస్తారు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన ఈ సంతోషసమయంలో పాత రికార్డులు రద్దుచేసి వారికి fresh గా అవకాశం యివ్వాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. Co-operation విషయంలో చిన్న మనవి. ఇది వరకు co-operative society స్థాపించడానికి వెయ్యిరూపాయలు share capital కావలసివుందని నిబంధనలున్నవి. దానిని కనీసం 5 వందల రూపాయలకు తగ్గిస్తే Co-operative Societies form చేయడానికి ప్రభుత్వం సహాయపడుతుందని మనవిచేస్తున్నాను. తరువాత ముఖ్యంగా education విషయంలో ఒక మనవి. పరులేకరు కమిటీ నివేదిక అనుసరించి నిర్ణయం తీసుకోడానికి కొంతకాలం పడుతుంది కనుక అప్పటివరకు teachers కు salaries disburse చేయడానికి ఖర్చు గురించి ఆలోచించకుండా గవర్నమెంటు ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటులో రాయలసీమ సర్కారు విభేదాలు పాటించకుండా ఆంధ్రులందరూ ఒకటే అన్న సిద్ధాంతంతో పనిచేయాలని ప్రభుత్వం వారికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* Sri V. CHIDANANDAM: అధ్యక్షా, నన్ను ఇప్పుడుమాట్లాడ నిచ్చినందుకు మీకు కృతజ్ఞతను తెలుపుతున్నాను. మనము ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సంవత్సరపు Budget ను చర్చిస్తున్నాము. ఆంధ్రరాష్ట్రము అప్పుతోనే ప్రారంభమైంది. ఈ ఆయ వ్యయ పట్టిక అప్పు చూపుతూనే వుంది. నష్టము తో ఆంధ్ర రాష్ట్రము పనిచేయవలసియున్నది. అట్టి సందర్భములో ఇప్పుడు మనము ప్రవేశపెట్టిన Budget సంవత్సరవారి ఆదాయవ్యయపట్టిక సమంజస మైనదే చెప్పవచ్చును. ఐతే మంత్రివర్గమువారు ప్రభుత్వము తరఫున

9th March 1954] [Sri V. Chidanandam

వారు చేస్తామని చెప్పినటులు అన్నీ సమగ్రముగా యిందులో చెప్పబడి వుండలేదు. కొన్ని విషయాలలో యథార్థంగా యీ బడ్జెట్టు ఆమోదించడానికి వీలులేదని నా అభిప్రాయము. ఉదాహరణకు Prohibition తీసుకోండి. ఇప్పుడు మనకు నాయకత్వం వహించిన ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు, ఆర్థికమంత్రి విశ్వనాథంగారు మద్రాసులో మమ్ములను Prohibition కు against గా vote చేయమన్నవారు. వారే Prohibition విషయములో తీసుకొనే policy ఏమిటో నిర్ధారణ చేయకుండ consider చేస్తామంటున్నారు. ఆ నిర్ణయము ఏమిటో తేల్చేఅంతవరకు ఊరుకోండి అంటున్నారు. Budget సమావేశము ఏర్పడేవరకు ఇది sitting అని చెప్పడముకాని sessions అని చెప్పడానికిగాని వీలులేదు. Budget session సాంప్రదాయానుసారంగా Governor గారి ఉపన్యాసముతో ప్రారంభము కావలసింది. రాజాజీ గారిని prohibition లో ఓడించదలచి ఓటుచేసినవాండ్లలో నే నొకనిని అందులో majority రాలేదు. నెగ్గలేదు. రాజాజీని Elementary Education Policy లో ఓడించినాము. కాని అది advice గా మాత్రమే తీసుకున్నారు. అప్పుడట్లా vote చేసినవారుకూడ ఇట్లనడము అనేది ఒకప్రశ్న. నీటిపారుదలవిషయంలో కడపజిల్లాలో ఒక పెద్ద Lower Sagileru Project ను శాంక్షనుచేసినారు. అందుకని వారు మైనరు స్కీములు చేయించేదానిలో బద్వేలు తాలూకాలో ఇండియా ప్రభుత్వానికి సిఫారస్సు చేసివుండలేదు అని తెలుస్తున్నది. రాయచోటితాలూకాలోని కాంచాలమ్మ చెరువును సిఫారసు చేయడమైంది. దానినిచ్చుట యీ ప్రభుత్వం ఆమోదించలేదు. రాజంపేట బాదెనగట్ట ప్రాజెక్టు 60 లేక 70 వేల ఎకరాలు సాగుచేసి ఆహారకొరతను తీర్చే పెద్ద ప్రాజెక్టును సిఫార్సుచేయకపోవడము బాగులేదు అచ్చట అసెంబ్లీ మెంబరు కమ్యూనిస్టు కాబట్టి అక్కడ ఏమి తీసుకోగూడదని అనడము చాల తప్పు. క్రిష్ణమూర్తిరావు వున్నాడని పుంగనూరులోను మంత్రి తిమ్మారెడ్డి వున్నాడని వాయల్పాడులోను అభివృద్ధి కార్యక్రమాలు తీసికోబడినవి. మీరు Minor Irrigation విషయము తీసికోండి. ప్రభుత్వము ప్రతి సంవత్సరము sanction చేసే మొత్తములో ఎక్కువ మొత్తమును Overseers గ్రామాలలో సులభముగా వుండే చెరువు repairs కు ఖర్చుచేసి కొత్తచెరువులు కట్టడానికి అవకాశము లేకుండ [illegible]

Sri V. Chidanandam]　　　　[9th March 1954

చేస్తున్నారు. ప్రభుత్వము వీటిని గమనించడము లేదు. ఇక నిరుద్యోగసమస్య. దానినిగురించి మన ప్రభుత్వము బొత్తిగా ఆలోచించడము లేదు. ఉద్యోగాలు Secretary లకు కావలసిన వాండ్లకు యిస్తున్నారు. యిక భూసంస్కరణ, కౌలుదారీ రక్షణబిల్లు అనేది ఎక్కడ లేదు. ప్రాథమిక విద్యావిధానములో పిల్లలకు అర్థరోజుమాత్రమే చెప్పడము జరుగుతుంది. ఆపిల్లల పెద్దలు మమ్ములను ఎంతగా దూషించుతున్నారో మంత్రులకు తెలియదు. మిగిలిన అర్థరోజు వాండ్ల తల్లిదండ్రుల వృత్తులు నేర్చుకోవాలి. ఆ పిల్లల తల్లిదండ్రులు తమ జీవనార్థమై బయటికి పనికి పోయినప్పుడు పిల్లలకు వాండ్లవృత్తి ఎట్లా నేర్పెదరో నాకర్థము కావడములేదు. గవర్నమెంటువారు aided school ను తమ స్వాధీనము చేసుకొనకపోతే పిల్లలకు చదువురాదు. Grants ఎక్కువగా ఇస్తేగాని స్కూళ్లు బాగుపడవు. ముఖ్యంగా స్కూళ్ళలో సంస్కృతము చెప్పాలి. అప్పుడే మన హిందూమతము అభివృద్ధిచెందుతుంది. ఇప్పుడు స్కూళ్ళు Christians చేతులలో పడడముచేత మన మతానికి చాల దెబ్బ. ప్రభుత్వము రైతులకు బావులు త్రవ్వించుకోడానికి రు. 750 లు యిచ్చినారు. రైతులు సక్రమంగా తీర్చలేకుండవున్నారు. రైతులను నిర్బంధముపెట్టి జప్తీలు జరుపడము జరుగుచున్నది. దీనిని అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామఉద్యోగుల విషయము తీసుకోండి. వాండ్లను enquiry కాకముందే suspension లో పెట్టుతున్నారు. గ్రామఉద్యోగులపైన అధికారము చలాయించడము ఎక్కువైపోయింది. వాండ్లు వంశపారంపర్యమునుండి వస్తున్నారని అంటారు. వాండ్లకు ఎక్కువ జీతాలుయిచ్చి transfers చేయువచ్చును. వాండ్లు whole time servants కారు కాబట్టి జీతాలు ఎక్కువ యివ్వడానికి వీలులేదంటారు. వాండ్లు గౌరవ ఉద్యోగులని ప్రభుత్వమువారు మాటలు చెప్పుతూనే వున్నారు. వారు కాంట్రాక్టులు చేసుకొనరాదని వుత్తర్వు చేసియున్నారు. పరిపాలనావిధానము చాలా loose గాను అధ్వాన్నము గాను వున్నది. యీ machinary లో red-tapism చాలవుంది. ఉదాహరణకు ఆంధ్రరాష్ట్రము రాకపూర్వము ఒక Assistant Engineer లంచం తీసుకున్నాడని ఒకకూలి అర్జీయిచ్చినాడు. ఆ అర్జీని నా covering letter తో P. W. శాఖ మంత్రిగారికి పంపించినాను. ఇప్పటివరకు enquiry జరుగుతూనేవుంది. అందుకొరకు ఒక

9th March 1954] [Sri V. Chidanandam

ప్రశ్న వేసినాను. అర్జీ చేరిందో, ఏమైందో action తీసికున్నారో లేదో ఏమీ తెలియలేదు. Lands cess విషయములోను, భూములు పేదలకు పంచిపెట్టేదానికి అధికంగా అడిషనల్ కలెక్టర్లను, అసిస్టెంటు కలెక్టర్లను ఇంకా కొంతమందిని వేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతంవున్న కలెక్టర్లుచేస్తే సరిపోతుంది, అట్లాగాకపోతే ఫిర్కాలను చిన్నవిచేసో, తాలూకాలను చిన్నవిచేసో, యీ విధంగా ఏరియాలను చిన్నవిగా చేసుకొని ప్రభుత్వ యంత్రాన్ని చేసుకోవచ్చును, ప్రభుత్వం ప్రతిపనికీ అడిషనల్ కలెక్టర్లను ఎక్కువ వేసినందువల్ల ప్రయోజనం వుండదు. వీరు గ్రామాలకు వెళ్ళినపుడు, వీరికి మర్యాదలు చేయటానికి, కూడుపెట్టడానికి అక్కడ వుద్యోగస్తులు చస్తున్నారు. రోగి, జ్వరమువల్లగాకుండా యంత్రాలబరువు మోపై, చచ్చినట్లుగా వుంటుంది. అట్లాగే, యీ ఆఫీసర్లు గ్రామాలకు వచ్చినపుడు అక్కడి ఉద్యోగస్తులకు వీళ్ళకు వంటలుచేసి పెట్టలేక వంటకు, కట్టెలు దొరకక నానాఅవస్థలు పడటం జరుగుతున్నది.

రైతులకు కొనుగోలుశక్తి చాలా తగ్గింది. దానికి తగిన విధానము ఆలోచింపవలసియున్నది. Special Armed Police లు అనవసరమని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. ఈ విషయంలో, కొంచెము భేదమువుంది స్పెషల్ ఆరమ్డుపోలీసు వుండితీరాలి. మామూలు పోలీసులు ఇతర పనులకు వుండాలి. మేము చచ్చినా ఫరవాలేదు. వీళ్ళను తీసివేయమని అంటున్నారు. వారు అట్లా చస్తామంటే పోనిస్తామా? కాబట్టివారు చచ్చిపోవటానికి వీలులేదు. ఒకరి ఆకలితో చస్తే పెద్దగోలచేసే కమ్యూనిస్టులు పోలీసులు చుట్టుతే వూరుకుంటారా? వారిని సంరక్షించడానికి Special Armed Police వుండాలి. గాబట్టి, యీ పోలీసులు వుండితీరాలి. పోలీసులకు తక్కువ జీతాలు యివ్వటం వల్ల, కొంతమంది కమ్యూనిస్టు భావాలు పెట్టుకున్నారని, ఒక అభిప్రాయము వున్నది. ఉద్యోగస్తులుగా వుంటున్నవారు ఎవరూగూడా ఏ పార్టీలలోను వుండగూడదు. అట్లావుండటం, చాలా శోచనీయముగా వుంటుంది. అట్లావుంటే, తగినవిధముగా, ప్రభుత్వం చర్యతీసుకుంటుందని నమ్ముచున్నాను. Andhra State లో efficiency తగ్గిపోయి లంచగొండితనం పెరిగిపోయింది. దీనిని నిర్మూలించవలసినదని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. వుద్యోగస్థులు తమ పనులను సరిగాచేయుటలేదు. ఆఫీస

Sri V. Chidanandam] [9th March 1954

రులు టూర్సు వెళ్ళినప్పుడు విషయాలన్ని తెలుసుకోకుండా, కరణాలు తయారుచేసిన లెక్కలలో సంతకాలు చేస్తున్నారు. కాబట్టి పూర్వంవున్న efficiency వుద్యోగస్థులలో యిప్పుడు లేదని మనవిచేస్తున్నాను. Tax విషయములో, Sales Tax Bill వల్ల రాదగిన ఆదాయము సంపూర్ణంగా వస్తూవుందని చెప్పడానికి బొత్తిగా వీలులేదు.

ఈనాములలో అనేకరకములైనవి వున్నవి. అందులో చాకరి యీనాములు అని వున్నవి. వీటిని వారు విక్రయించినప్పుడు, పట్టాలు మంజూరు చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు చేసినది ఇటువంటి ఈనాములకు పట్టాలు జారీచేసినట్లయితే యీ భూములమీద పన్నులు వస్తవి. ఇంకా భటవృత్తి యీనాములు, వగయిరాలవంటివి చాలా వున్నాయి. వీటినన్నింటిని, సర్కారు పట్టాలక్రింద మార్చవలసినదిగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇక డెవలప్మెంటు ప్రాజెక్టులు. 22 ప్రాజెక్టులు మంజూరు అయినవని, జిల్లాకు రెండువస్తాయని ఆశతో వున్నాము. కడప జిల్లాకు ఒక్కటే అని చెప్పారు. ఇట్లా రావటం పక్షపాతమని చెప్పుతున్నాను. రాయచోటి తాలూకా, బద్వేలి తాలూకా వగయిరా తాలూకాలు చాలా వున్నవి. ప్రస్తుతం ఆ తాలూకాలస్థితి, చాలా హీనముగానున్నది. ఒకచోటయిచ్చి, మరొకచోట తక్కువచేయటంలో, అర్థము కావటము లేదు. మంత్రిగారున్నచోటు అన్ని యిస్తారా? కాబట్టి యీ విషయంలో బాగా ఆలోచించలేదని అనిపిస్తున్నది. ఖాశిద్దవట్టం తాలూకాకు రెండు elections ప్రాజెక్టులు యివ్వడానికి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వము శాంక్షన్ చేసినను వాటినిగురించి ఏమీ చెప్పబడలేదు. వెంకటేశ్వర విద్యాలయం విషయంలో శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ, మార్చితే బాగుంటుందనే దానికి పనికి రాదన్నారు. High Court ను Capital ను Vizag లో పెట్టాలనికోరిన, Vizag వారు వూరుకుంటారా? Capital సమస్యలో శ్రీ రాజేశ్వరరావుగారు మా కర్నూలుపై చూపిన దయ తెలుస్తూనే యున్నదికదా? Weavers ను ప్రోత్సహించటమనేది ప్రభుత్వం చేయవలసినదే. శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పినట్లు వ్యవసాయ కూలీల విషయములో ప్రభుత్వంవారి దృష్టి కేంద్రీకరించలేక పోవటమనేది విచారకరము. వీవర్సులో ఎన్నోరకాల [illegible]

వారున్నారు. ప్రపంచములో ఏవరున్న అంటే, అందరుకాపిని నామానవి. యుద్ధానంతరము అనేకులు వ్యవసాయదారులు మొదట నేతపని లోను, కొంతమంది మగ్గాల పనిలో ప్రవేశిపోయినారు. "సాలి నేసె సాలి నేత"గా అయింది. వేరేపనిలోక వెళ్ళలేక, ఈ వృత్తిలోను వుండలేక, ఉభయభ్రష్టులుగా వున్నారు. వీరిని గురించి ఒక లెక్క తయారు చేస్తే మంచిది. నేతపరిశ్రమయములో, మనరాష్ట్రములో 11 కోట్ల వేయాలని చెప్పారు. మంత్రులకు కావలసివస్తే రోడ్లు వస్తాయి.

తరువాత ఒక చట్టము మరకు ప్రభుత్వం తలపెట్టలేదు. తలపెట్ట మని, మంత్రిగారిని ప్రార్థిస్తున్నాము. శ్రీ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారు ఢిల్లీలో ఒక సభయందు మాట్లాడుతూ, కొంతమంది స్త్రీలు, పురుషులవలె వేషము వేస్తున్నారనీ, ఇందువల్ల పురుషులకు, స్త్రీలకు భేదం తెలియటం లేదనీ, పాజాబుడ్రెస్, bobbed hair లవి, ఒక షరాయి తొడుక్కొని, వారి అంగసౌష్టవమును బహిరంగముగా ప్రద ర్శిస్తూ వున్నారని, ఏకాంతముగా భర్తలు చూడవలసిన అంగసౌష్టవ మును, యీ విధముగా చూపటం బాగుండలేదని అన్నారు. దాని మీదట శ్రీ నెహ్రూగారు జవాబు చెప్తూ, High Officers లో చాలామంది పాశ్చాత్య నాగరికతా మహోత్యంలోబడి సామాన్యప్రజలకు దూరమగుచున్నారని చెప్పిరి. కాబట్టి dress విషయములో, స్థలాని విధంగా వుంటే బాగుంటుందని ఒక చట్టము వుండాలని అంటున్నాను. నాకు యీ time యిచ్చినందులకు చాలా సంతోషిస్తున్నాను. అధ్య క్షుల వారికి వందనము లర్పిస్తూ ముగించుచున్నాను.

* Sri G. YELLAMANDA REDDI :— నూతన ఆంధ్ర రాష్ట్రములో మొదట పూర్తి Budget ప్రవేశపెట్టబడింది. ఐతే, యీ Budget వివరములు చూసిన తరువాత, మొదటనుంచి ఏవిధంగావుందో, దానికిమించి ఒక నూతన సాంప్రదాయముగాని, సిద్ధాంతముగాని ప్రవేశ పెట్టబడలేదు. ప్రభుత్వ వుద్యోగులు లెక్కలు తయారు చేయటము, దానికి మంత్రిగారు కొన్ని సూచనలు చేయుటం, యీ విధంగా Budget తయారు చేయటం పాతపద్ధతిలోనే జరుగుచున్నది. కాని, ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత, దేశములో ప్రజల అందరియొక్క [illegible] ప్రత్యేకంగా [illegible], ప్రజల కష్టాలు [illegible], ప

Sri G. Yellamanda Reddi] [9th March 1954

పనులు సమగ్రంగా జరగాలో, అనే విషయాలను దృష్టిలో వుంచుకోవటం చాలా ముఖ్యమైనది ప్రజలయొక్క సహకారము అత్యవసరము. ఆ విధంగా, ప్రజలకు వుపయోగపడేవి ప్రజలనుత్సాహపరచే విషయాలు యీ Budget లో లేవని మాత్రము నేను మనవి చేస్తున్నాను. అనేక ముఖ్యవిషయాలను గురించి చాలా రోజులనుండి ఆంధ్ర ప్రజలు విజ్ఞాపనలద్వారా, అర్జీలద్వారా ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఆంధ్ర ప్రజానీకానికి, యీ Budget చాలా నిరాశను కలిగించిందని నేను మనవి చేస్తున్నాను.

Capital outlay క్రింద, కొన్ని ప్రాజెక్టుల విషయంలో, irrigation projects విషయంగాని, electricity projects విషయంగాని, వీటిని ఆంధ్రప్రజలందరు ఆమోదించేపద్ధతిలో, తీసుకోబడలేదని మనవి చేస్తున్నాను. ఏదో 2 కోట్లో, 3 కోట్లో ఖర్చుపెట్టి ఒకటి, రెండు ప్రాజెక్టులు తీసుకొన్నంతమాత్రంచేత ప్రజల అంగీకారము, సహకారం లభిస్తుందని అనుకోవడం పొరపాటు అని, ఇది సక్రమంగా జరగలేదని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రజలందరికి జాతీయప్రాజెక్టయిన నందికొండ విషయము యింతవరకూ ఏమీ తేలలేదు. ఆర్థికమంత్రిగారు తమ ఉపన్యాసములో, ఇందుకు సమాధానం చెప్పుతూ, ఆంధ్రరాష్ట్రము వచ్చింది కాబట్టి ఈనాడు రాష్ట్రపునర్నిర్మాణం గురించి ఒక బ్రహ్మాండమైన urge ఉన్నదని, అందువలన revenue లో పైపద్దుఖర్చు జాస్తిగా ఉంటున్నదని చెప్పారు. ఇది సంపూర్ణముగా వాస్తవముకాదు. Administration విషయంలో, పోలీసు మొదలగు staff కు ఖర్చు పెరిగిపోయి, ప్రజలకు అత్యవసరమైనట్టి పనులు జరగకుండా పోయినాయి. ఈ రోజు మన capital outlay expenditure ను గత 2 సంవత్సరములకు పోల్చిచూచినట్లయితే తేడా ఏమీలేదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు 1952-53 లోని capital outlay దానికిని, ఈనాటి దానికిని పెద్ద తేడాలేదు. పూర్వము ఉన్నటువంటి కొద్దిప్రాజెక్టులను కొనసాగించడంమాత్రం జరుగుచున్నది. కాని, కొన్ని ముఖ్యమైన irrigation schemes తీసుకోవడం జరగలేదు. నందికొండ ప్రాజెక్టు విషయం చాలారోజులనుంచి చెప్పుతూ వచ్చాము. గత బడ్జెటు సమావేశములో కూడ ఈ విషయమై చెప్పాము. ఆర్థికమంత్రి సత్వరచర్య తీసుకొంటామని

9th March 1954] [Sri G. Yellamanda Reddi

చెప్పారు. కాని ఈ బడ్జెటు ఉపన్యాసములో irrigation పద్దులో దీని విషయం ప్రస్తావించలేదు. ఈ నందికొండ విషయములో, చాలా చర్చ భర్జనలు జరిగి అనుమానాస్పదమైన విషయాలు బయటికి వస్తున్నాయి. దీనికట్టు ఎత్తు 591 లేక 560 అడుగులుండవలెనా, లేక 610 అడుగులా అనే విషయము గురించి Engineers సంప్రతింపులు జరిపారు. ఈ విషయము అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చింది. ఈవిషయములో అసెంబ్లీకి యింతవరకు సరియైన సమాధానం ఇవ్వలేదు. హైదరాబాదు Engineers కూడ 591 అడుగులు ఇంకా, అవసరమైతే, 610 అడుగులు ఉండడానికి మాకేమీ అభ్యంతరం లేదని చెపుతున్నారు. ఈనందికొండ విషయములో హైదరాబాదు ప్రభుత్వము తయారుగనే ఉన్నది. కాబట్టి ఆంధ్రప్రజల దరు ఆశిస్తున్నటువంటి ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వము ఒక స్పష్టమైనటువంటి statement చేయవలసిన అవసరమున్నదని నేను కోరుచున్నాను. ఎందువల్లనంటే ఈ విషయమై నెలనుంచి సంప్రతింపులు జరిగాయి. ఒక joint report కూడ తయారుచేశారు. కనుక ఈ విషయములో, ఒక సంపూర్ణమైనటువంటి రిపోర్టును తయారుచేసి అందరికి అంగీకారముగా ఉండేటట్లు, ఆంధ్రప్రజానీకము ఆశయము సిద్ధించే విధముగా చేస్తే బాగుంటుంది. ఇది 591 అడుగులకు ఏమాత్రము తగ్గించరాదు. వీలుంటె కట్టఎత్తు 610 అడుగులుండేటట్లు recommend చేయాలి. దీనిని 591 అడుగులకంటె ఎత్తు తగ్గించినట్లయితే, నెల్లూరు, గుంటూరు మెట్టతాలూకాలలో చాలాభాగము కాలువక్రిందికి రాకుండా పోతుంది. కొంతమంది experts కూడా 610 అడుగులు ఉండినా పరవాలేదని చెప్పారు, కట్టఎత్తు 590 అడుగులనుండి 560 కి తగ్గిస్తే 6¼ కోట్లు ఖర్చు తగ్గుతుందని చెప్పడం సరికాదు. ఎందువల్లనంటే, దీనివల్ల 10 లక్షలు ఎకరాలు మాగాణిక్రిందకు వస్తుంది. వీటినుండి ప్రభుత్వమునకు ఆదాయం ఉంటుంది. అందువల్ల 6 కోట్లకు భయపడి, దీనిని మానుకోవడం సరికాదు. కట్టఎత్తు 591 కంటే తగ్గిస్తే ఆంధ్రప్రజలు ఎంతమాత్రము అంగీకరించరు. నందికొండ కుడికాలువ కొలతలు కోస్లాకమిటీ సూచించినట్లు సాగించలేదు. అందుచేత నెల్లూరు, గుంటూరు జిల్లాల మెట్టప్రాంతాలలో అధికభాగము సాగులోకి రాకుండా పోతుంది. ఇది ఈ కరువుప్రాంతాల ప్రజలకు తీరని నష్టాన్ని కలిగిస్తుంది. కుడికాలువ ఖోస్లా సూచించిన విధంగా చేయాలని మనవిచేస్తున్నాను. కృష్ణపై ఒక ప్రాజెక్టు కట్టవలెనని

Sri G. Yellamanda Reddi] [9th March 1954

మూడు సంవత్సరాలనాడు ప్లానింగు కమిషన్ అంగీకరించింది కాని యింతవరకు దానివిషయము యేమితేలలేదు. ఇప్పుడైనా తక్షణము పంచవర్ష ప్రణాళికలో నందికొండను చేర్చునట్లు చూడాలి. ఈనాడు, ప్రజలు కోరుచున్నటువంటి సిద్ధేశ్వరం, నందికొండలను ప్రారంభిస్తే, ప్రజల సహకారము తప్పకుండా వస్తుంది. ఇందుకు కావలసిన డబ్బు, అప్పురూపములో ప్రజలవద్దనుండి కొన్నికోట్ల రూపాయలు రాగలవని నేను హామీ ఇవ్వగలను. ప్రజలకు ఉపకరించేటటువంటి పనికి పూను కొంటే, ప్రజలు తప్పక సహకరిస్తారు. ఈ నందికొండ ప్రాజెక్టు విషయమై, దీనిని పంచవర్ష ప్రణాళికలోచేర్పించవలెనని మూడు సంవత్సరములనుండి ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికీ, ఈనాటికినీ, ఇంకా చూస్తున్నాము, ఇదిగో చూస్తాము, అదిగో చూస్తాము, అని అంటున్నారు. ఈ నందికొండ విషయములో, అనేక తర్జనభర్జనలు, దీనికి వ్యతిరేకంగా statements వస్తున్నాయి. నాగార్జునకొండ శిల్పాల రక్షణకోసం ఈ ప్రాజెక్టు వాయిదా వేయమని కొంతమంది అధికారులు చెప్పడము ఆశ్చర్యాన్ని కలిగించకమానదు. ఈ ప్రాజెక్టు విషయములో అటువంటి అనుమానాస్పదమైన వార్తలకు దోహదమివ్వకుండా, దీనిని తప్పకుండా పంచవర్షప్రణాళికలో చేర్చమని, త్వరగా ప్రారంభించవలెనని కోరు చున్నాను.

ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వమే కొన్నికొన్ని పెద్దపెద్ద ప్రాజెక్టులు ప్రారంభిస్తుంది. బీహారు రాష్ట్రములోవున్న మాదిరిగా ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు జరుగుతూవుంటే, మన రాష్ట్రంలో యింకను investigation, re-investigation, ఒడంబడికలు, యిలాంటివి జరిపే పరిస్థితిలోనే మన ప్రభుత్వం వుంటున్నది. ఇప్పటి కైనను ప్రభుత్వం తొందరపడి యివన్నియుగూడ పూర్తిచేయాలని చెబుతున్నాను.

Minor irrigation విషయములో ప్రభుత్వం పూర్తిగా శ్రద్ధ వహించి త్వరలో పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనావున్నది. కానీ ప్రభుత్వం ఆ విషయం గుర్తించినట్లు లేదు. తూర్పు తాలూకాల్లో వందల [illegible] ప్రాజెక్టులకి [illegible] [illegible] వున్నది. కాని క్రింద కొంత [illegible] [illegible] ఆ [illegible] [illegible] ప్రభుత్వానికి [illegible]

5, 6 సంవత్సరాలనుంచి చాలా కష్టము కలుగుచున్నది. ఇప్పటికి ముగ్గురు కలెక్టరులు వచ్చి యీ విషయమును గురించి, యీ ప్రదేశము చూచి పోయినారు. చివరకు Revenue Board Member కూడా వచ్చి చూచిపోయినారు. ఆ నెమ్మదుపడ్డ గండి పూడ్చివేగాని, ప్రభుత్వానికి నష్టం రాకుండాపోదు అని అభిప్రాయము తెల్పారు. ఇప్పటి ప్రజలు ఎంతో బాధపడుచున్నారు. ఆ గండి పూడ్చవలసిన అవసరం ఎంతో వున్నది. ప్రభుత్వం యీ విషయంలో శ్రద్ధవహించి నిర్లక్ష్యాన్ని వదలి వెంటనే ఆ గండి పూడ్చించే ఏర్పాట్లు చేయాలంటున్నాను.

తరువాత forests విషయం కొంత ప్రభుత్వం దృష్టికి తేదలచాను. ఆంధ్రరాష్ట్రములో గ్రామాలకు సమీపములోవున్న అడవులలో పేదవాళ్లు పశువులు మేపుకోవడానికిన్ని, కట్టె, కంప తెచ్చుకొనుటకు అవకాశములు కలుగజేయాలి సైము చాలనందున నేను యీ విషయము లన్నియు క్లుప్తముగా చెప్పవలసి వచ్చింది. ఈ అడవులు పేద రైతాంగమునకు వుపయోగము లేకపోవుటవల్ల, వాళ్ళు చాలా యిబ్బందులు పడవలసి వస్తున్నది.

రైతులకు ప్రభుత్వం తక్కావి అప్పులు యిస్తున్నారు. ఈఅప్పులు రైతులకు సరిపోయేటట్లుగా యివ్వబడడము లేదు. అవన్ని సకాలంలో అందడములేదు. Composite Madras State లో వున్నప్పుడుకూడా రైతులకు యీ అప్పులు తగినంత వీలుగా యివ్వకుండా చేశారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాతనైనా రైతులకు యీ యిబ్బందులు లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత post-war development schemes అని ప్రభుత్వం తలపెట్టింది మా కనిగిరి తాలూకాలో ఎటుచూచినా సుమారు నలభై మైళ్ళవరకు రోడ్లు లేకుండావున్న ప్రదేశాలువున్నవి. ఈ post-war development schemes క్రింద యిదివరలో కొంతపని సాగించబడి యున్నది. ఆ పని contractors వల్ల కానివ్వండి, మరే యితర కారణములవల్ల కానివ్వండి, ఆ పని అంతటను ఆపివేయబడ్డది. ఇప్పటికైనా దీని వెంటనే తీసుకోవాలి. ఎక్కడ చూచినను ఒక medical dispensary కూడా లేదు. ప్రభుత్వం త్వరలోనే ప్రజలఆరోగ్య క్షేమం

Sri G. Yellamanda Reddi] [9th March 1954

దృష్టిలో పెట్టుకొని, అక్కడక్కడ ముఖ్యంగా యీ dispensariesను ఏర్పాటు చేయిస్తారని ఆశిస్తున్నాను ఆపివేయబడిన యీ development schemes మరల ప్రభుత్వం తలపెట్టి పూర్తిచేయించ కోరుతున్నాను.

Famine Relief Fund నుంచి ఖర్చుచేసే విషయంలో యిది వరకు యీ fund నుంచి 30, 40 లక్షలవరకు ప్రభుత్వం ఖర్చుచేస్తూ వస్తున్నారు. అటువంటిది రాబోవు సంవత్సరం బడ్జెటులో చూస్తే 15 లక్షలే కేటాయించబడినట్లు తెలుస్తున్నది. అక్కడక్కడ బావులు త్రవ్వించడం, minor irrigation works repairs చేయించడం, యిటువంటి చిన్నచిన్న పనులు యీ నిధినుంచి ఖర్చుచేస్తూ యీపనులు సకాలంలో చేయిస్తూ వుంటేనేగాని ప్రజలు క్షామంనుంచి బాధపడడము అనేది తప్పిపోదు అని ప్రభుత్వం గుర్తించవలసి యున్నది.

తరువాత rural water supply scheme ప్రభుత్వం తలపెట్టిన స్కీములలో నొకటిగా వున్నది. మా తాలూకాలో దిగుడు బావులు కావడంవల్ల, పరిశుభ్రముగా వుండకపోవటం వల్ల, ప్రజలు నారికురుపులవల్ల ఎక్కువగా బాధపడుచూ వుంటున్నారు. సాధారణంగా నూటికి 75 మంది యీ కురుపులవల్ల కొన్ని గ్రామాలలో బాధపడుతూ వుంటున్నారు. ఇందుకుగాను గ్రామాలలో అక్కడక్కడ, protected water supply schemes అమలులో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఇవికాకుండా అక్కడక్కడ తోడుకునేబావులు కూడా త్రవ్వించాలంటున్నాను. నారికురుపులవల్ల బాధపడేవాళ్లు డాక్టర్ల వద్దకు వెళ్ళి చెప్పుకుంటే, "ఏమి చెయ్యమంటారు. మావద్ద వాటికి మందులులేవు. తగిన స్టాఫ్ లేదు, రావటానికి conveyance లేదు" అనే విషయాలు యీ డాక్టర్లు చెబుతూవుంటారు. కాబట్టి యీ protected water supply schemes ప్రభుత్వం అమలులోకి తెస్తేనేగాని, గ్రామాలలోవుండే ప్రజలు ముఖ్యంగా యీ కురుపులబాధ నుండి తప్పించుకోలేరు. ప్రభుత్వం యీ విషయంలో తగు శ్రద్ధవహించి వెంటనే యీ స్కీములకు ప్రాముఖ్యమిచ్చి ముందు అమలులో పెట్టుతుందని ఆశిస్తున్నాను.

9th March 1954] [Sri G. Yellamanda Reddi

తరువాత education విషయంలో మా కనిగిరి తాలూకాలో ఒక training school వున్నది. అది యిప్పటికి 10, 12 సంవత్సరాలనుంచి బాడుగయింట్లో పెట్టబడియున్నది. బాడుగకూడా నెలకు 70, 50 రూపాయలు యివ్వడం జరుగుచున్నది. ఆ స్కూలుకుగాను ఒక building కట్టించినట్లైతే, ఆ స్కూలుకు యీ బాడుగ యివ్వకుండా తప్పిపోతుంది. అక్కడి ప్రజలు ఈ స్కూలుకు building కట్టించాలని చాలా కాలంనుంచి ఆందోళన చేస్తున్నారు. ఈ సంవత్సరము higher grade, secondary grade training కు కూడా ఏర్పాటు చేశారు. ఈ స్కూలుకు బిల్డింగు కట్టించుట ఎంతైనా అవసరము. ఈ బాడుగవల్ల ప్రభుత్వము ఎంత యివ్వవలసి వస్తున్నదో గమనించాలి. ఈ బిల్డింగు ఏనాడో కట్టించినట్లైతే, యీ బాడుగక్రింద ఖర్చుచేసేది యీ స్కూలుకు ఆదాయముగా మిగిలేది.

ప్రభుత్వానికి నేను యీ రోజున తెలియజేసిన ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా నందికొండ ప్రాజెక్టుకు ప్రాముఖ్యమిస్తూ ఆ ప్రజావసరాలను ప్రభుత్వం గుర్తించి త్వరలో నెరవేర్చుతారని ఆశిస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri B. GANGAYYA NAIDU:—అధ్యక్షా, మన ఎదుట యీ 1954-55 సంవత్సరానికి బడ్జెటు అంచనాలు పెట్టబడి చర్చకు తేబడ్డవి. లోగడ కాంగ్రెసు ప్రభుత్వంవారు తయారు చేసిన బడ్జెటుకు యీ బడ్జెటుకు ముఖ్యమైన విషయాలలో ఏమాత్రము తేడా లేదు. ఇంకను పాత పద్ధతులలోనే యీ బడ్జెటు అంచనాలు తయారు చేయబడ్డవి. ఇంకను యీబడ్జెటులో రాష్ట్రంలో ముఖ్యంగా మా విశాఖపట్టణం జిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతములలోని పారిశ్రామికులు, పేదకూలీలు, రైతులు వాళ్లను బాగు పరచటానికి తగినంత మొత్తము కేటాయించ బడ లేదని నా అభిప్రాయము. మన రాష్ట్రములో వెనుకబడ్డ జిల్లాలో విశాఖపట్టణం జిల్లాకూడ వున్నది. ఈజిల్లాలో అధిక సంఖ్యాకులుగా వున్న ప్రజలు వైద్య విద్య సౌకర్యాలు లేకుండా, వ్యవసాయంమీద ఆధారపడి జీవించుచున్నారని అందరికి తెలుసును. విశాఖపట్టణం జిల్లాలోని ప్రజలు ఎందుచేత ఆర్థికంగా వెనుకబడి వున్నారో గుర్తించి, యీ

Sri B. Gangayya Naidu] [9th March 1954

ప్రభుత్వంవారు వారిని ముందుకు తీసుకొని రావటానికి కృషి చేయవలసి యున్నది. విశాఖపట్టణం జిల్లా చాలాభాగము జమీందార్ల చేత ఆక్రమించబడియుండిన కారణంవల్ల, ఆ జమీందార్లే యీ పేద రైతులవద్ద నుంచి శిస్తులు వసూలు చేసి, ఆసొమ్మంతా గూడా వారి స్వంతానికి ఖర్చు పెట్టుకుంటున్నారు. జిల్లాలో మంచి నీటి వనరులు వున్నప్పటికిని, వాటిని సరియైన పద్ధతిలో వుపయోగించకుండా, ఏకొద్ది మొత్తము గూడా చెరువులు, కాలవలు మరమ్మతుల వగైరాలకు వుపయోగించకుండా వసూలుచేసిన డబ్బు అంతా వారి స్వలాభానికి వుపయోగించుకోవడం వల్ల, రైతుల బాగు ఏమాత్రము చూడబడలేదు. ఈ కారణముగా రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. అందువల్ల యీ విశాఖపట్టణం జిల్లా చాలామటుకు మెట్టప్రాంతమనే చెప్పవలసి యున్నది. రైతులు మెట్ట పంటలు మీదనే ఆధారపడియున్నారు. వర్షాధారంవున్న జిల్లా అయినప్పటికిని ప్రజలు యేవిధంగాను బాగుపడలేదు. ఇప్పటికి గూడా వారి ఆర్థిక స్థితి చాలాహీనంగా వున్నది. మాజిల్లాలో వీరవల్లి తాలూకాలో మాడుగుల ఎస్టేటు వున్నది. ఒకసంవత్సరం క్రింద యిది రద్దుచేయబడింది. ఈఎస్టేటులో చాలా నీటి వనరులు వున్నవనిన్నీ, యీ వనరులు బాగుచేస్తే మెట్టపంటలే కాకుండా పల్లపు సాగుగూడా చేయవచ్చుననిన్నీ ప్రభుత్వం దీనియందుశ్రద్ధ వహిస్తే, ప్రజలు బాగుపడుతారని యిదివరకు ఎన్నోసార్లు మన శాసన సభలో ప్రభుత్వ దృష్టికి తెచ్చియున్నాను. ఆ నాడు యీ ఎస్టేటు జమీందార్ల స్వాధీనములో వున్నప్పుడు ప్రభుత్వం యీ నీటి వనరులు బాగుచేయటానికి వీలులేదని చెప్పారు. యిప్పుడు యీ ఎస్టేటు రద్దు అయి ఒకసంవత్సరము అయింది. ఈ ఎస్టేటు ప్రాంతంలోని భూమి యిప్పుడు రైతువారి భూమి అయింది. ప్రభుత్వం యీ ప్రాంతంలో శిస్తు వసూలు చేస్తూండడం తప్ప, యీ ప్రాంతాన్ని అభివృద్ధికి తీసుకొని రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్టు యీబడ్జెటు అంచనాలవల్ల స్పష్టమగుచున్నది. ఈ వీరవల్లి తాలూకాలో శారదా నది అనేది ఒక జీవనది పారుతున్నది. దీనికి నీటి వసతి బాగావున్నది. దీనికి యిదివరలో ఒక ఆనకట్టగూడా కట్టబడి వున్నది. ఈ ఆనకట్ట పగిలి పోయిన కారణంగా దీనికి మరమ్మతులు లేక శిథిలావస్థలో వున్నది. ఈ ఆనకట్ట మరమ్మతు చేయవలసిందిగా ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేయడమైనది. ఇదివరకు ఎన్నో ఆర్జీలు

పిటీషనులు అక్కడి రైతులు పంపుకొని యున్నారు. ప్రభుత్వం యీ అర్జీలు, పిటిషనులు చూచినట్లు కనబడదు. ప్రజలయొక్క అవసరాలు గుర్తించినట్లు కనబడదు. ఈ ఆనకట్ట మరమ్మతు చాలా నిర్లక్ష్యము చేయబడుచున్నది. ఇంతవరకు ఏవిధమైన steps కూడా ప్రభుత్వం తీసుకోలేదు. ఇప్పటికి 5, 6 మాసాలక్రితం Executive Engineer preliminary investigation చేయటానికి వచ్చి, యిప్పుడు ఆనకట్ట వున్నచోట మరల కట్టితే ప్రయోజనము వుండదు, డబ్బుకూడా వృథాగా ఖర్చు చేసినట్లు అవుతుంది, పైగా చాలా అవుతుంది. అందువల్ల అక్కడ కట్టిన లాభములేదు, యింకా ఎక్కడనో అరండేలుడాము దిగువ భాగాన దేవరపల్లివద్ద రిజర్వాయరు కట్టితే ఎక్కువ భూమి సాగులోనికి వచ్చి ప్రజలకు మరింత వుపయోగపడుతుందని సిఫార్సు చేశారు. అటుతరువాత 5, 6 మాసాలు అయిన తరువాత ఛీఫ్ యింజనీరుగారు వచ్చి, యీడాము యిక్కడ కట్టకూడదు, దీని వల్ల లాభములేదు తామ్రపర్ణి వద్ద కట్టితే యింకా వుపయోగముగా వుంటుంది గనుక అక్కడ కట్టవలసిందని ఆయన చెప్పారు. ఈ విధంగా preliminary investigation -నే పేరుతో యీ యింజనీర్లు వచ్చి చూచి యేదో ఒకటి వ్రాసి పోవడమేగాని, దీన్ని బాగుచేసేయత్నం ఒకటికూడ కనబడదు. ఆ తరువాత యింకొక యింజనీరువచ్చి ఇదిఇక్కడ కట్టేదానికన్న యీ ఎస్టేటులో లింగవారిపల్లినుంచి కొడవల్లి వరకు ఆమధ్య ప్రాంతంలోవున్న భూములన్నియు సాగులోనికి రావటానికి వీలుంటుంది. కాబట్టి అక్కడ కట్టితే బాగుంటుందని ఆయన వ్రాశాడు. కాబట్టి యీ preliminary investigation అనే పేరుతో కాలయాపన చేయకుండా ఒకేసారి detailed investigation చేయించి, estimates తయారు చేయించి యీ పని త్వరలో ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీరవల్లి తాలూకాలో ముఖ్యమైన నీటివనర్లు ఎక్కువగా వున్నవి. అక్కడ పోడూరు కోనేరువద్ద కట్టినట్లైతే, సుమారు 20 వేల యకరాల భూమి సాగులోనికి రావటానికి వీలగుతుంది. ఈ విషయము రైతులు అనేకసార్లు ఎన్నో విజ్ఞప్తులద్వారా ప్రభుత్వానికి తెలియపరచడమైంది. ఈ శారదా నదికి ఆనకట్టవిషయంలో ఎన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికిని, ప్రభుత్వం యింజనీర్లుచేసిన investigation ఎంతవరకు వుపయోగించుతుంది అనేవిషయం ఎత్తుకున్నట్లు కనబడదు. ఇంజనీరు

Sri B. Gangayya Naidu] [9th March 1954

వద్దకు ప్రజలు వెళ్ళి చెప్పుకుంటే, మమ్మల్ని ఏమిచెయ్యమంటారు, మావద్ద తగిన staff లేదు, గవర్నమెంటువద్దకు పోయి శాంక్షను తెచ్చుకుంటే, మేము ఆపని చేస్తామంటున్నారు. ఇక్కడ ప్రభుత్వం వద్దకు వస్తే అది అంత సులభమైన పనికాదు. త్వరపడి లాభంలేదని కాలయాపన చేయటానికి చూస్తుంటారు. ఈ మధ్య మన ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారు మా జిల్లాలో పర్యటించే సమయంలో యీ ప్రదేశము అంతయు తనిఖీచేసి, రాబోవుసంవత్సరపు బడ్జెటులో సొమ్ము కేటాయించి యీ పని ప్రారంభించేటట్లు చేస్తామని చెప్పి వచ్చారు. ఇదంతా జరిగినప్పటికి గూడా యీవిషయం యిప్పుడు మనముందు వున్న రాబోవు సంవత్సరపు బడ్జెటులో ఏమూల చూచినను కనబడక పోవటం చాలా శోచనీయంగావున్నది. ఈ ఎస్టేటులో ఇన్ని నీటిసౌకర్యాలు వున్నప్పుడు యివన్నియు బాగుచేయిస్తే, యీజిల్లాలోని ప్రజలు తిండికి కష్టపడకుండా జీవించగలరు. ఈ జిల్లాలో నూటికి యాభై వంతులకు పైగా ఈ క్షామం తప్పిపోతుంది. ఈపెటి వనర్లు అన్నియు ఒక్కొక్కదాన్ని తీసుకొని బాగుచేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొద్దికాలంలో, ఎక్కువ భూమిసాగులోనికి వచ్చే చోట, తక్కువ ఖర్చులో కట్టటానికి వీలయిన చోట్లువున్నవి. అవిముందు తీసుకోవాలని ప్రభుత్వానికిమనవిచేస్తున్నాను. నీటితీరువలు, శిస్తు వసూలు విషయంలో జమీందార్ల హయాములో ఎకరానికి 20 రూపాయలు రైతులు జమీందార్లకు చెల్లించు చుండేవారు. అప్పుడే ఈపన్నులు భారమై రైతులు కృంగి కృశించుచుండేవారు. ప్రభుత్వంవారి స్వాధీనములోకి వస్తేపన్నుల భారము తగ్గుతుందని ఆశిస్తే, ఈ ప్రభుత్వం వారిస్వాధీనములోకి వచ్చినతరువాత గూడా ఈ పన్నులు భారము మరింత ఎక్కువఅయింది. ఎకరానికి 20 రూపాయలు కట్టే భూమికి యిప్పుడు 25 రూపాయలు వసూలు చేస్తున్నారు. శిస్తుక్రింద యింతఅని, నీటితీరువలని, శెస్సులని రకరకాలుగా, యింకా అయిదు రూపాయలు పెంచారు. పన్నుల భారము తగ్గుతుందని ఆశిస్తే యిప్పుడు మరింత ఎక్కువ చేశారు. శిస్తు చూడటానికి 18 రూపాయలకు తగ్గించినట్లు కనబరుస్తూ. యితర శెస్సులు వగైరాలు జాస్తిచేసి, మొత్తము మీద ఎక్కువగా వసూలుచేస్తున్నారు. అందులో ప్రథమపంటకు యింత అని, రెండవపంటకు యింతఅని, ఈ విధంగా మధ్య పెట్టి ఎక్కువ శిస్తు లాగటంగా కనబడుతున్నది. మా జిల్లాలో రైతులయొక్క ఆర్థిక స్థితి

9th March 1954] [Sri B. Gangayya Naidu

ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, శిస్తులు తగ్గించవలసిందిగా యింతవరకు ఎన్నో పర్యాయాలు ప్రజలు కోరియున్నారు. ప్రభుత్వం ఈవిషయంలో ఏమాత్రం శ్రద్ధవహించలేదు.

మరొకవిషయం చెబుతున్నాను. ఈమధ్య రెండు మూడేండ్లక్రితం Central Government వారు well subsidy scheme క్రింద రైతులకు అప్పులు యిస్తున్నారు. దీనియొక్క వుద్దేశ్యము రైతులు వారి వారి భూములలో బావులు తీయించుకొని పంటలు పండించటానికి సహాయం చేస్తున్నారు. ఈ అప్పు యిచ్చేటప్పుడు ఒకరకమైన షరతుక్రింద యిచ్చారు. రైతులవద్దనుంచి ప్రభుత్వము హామీగూడ తీసుకున్నది. గవర్నమెంటువద్దనుంచి అప్పుతీసుకున్న రెండుమూడు ఏండ్లలోపల యీ బావులు పూర్తిచేయాలనే షరతుమీద అప్పులుయిచ్చారు. ఆ షరతులోపల పూర్తిచేసేటందుకు వీలుకాని కారణంచేత ఆ అప్పుల మూలంగా యివ్వబడ్డ డబ్బు అంతయూ వసూలుచేయుమని రివిన్యూ మినిష్టరుగారు ఉత్తరువులు చేశారు. ఈ వుత్తరువులవల్ల రైతులకు చాలా అన్యాయాలు జరుగుచున్నవి. ఈ బావులు సకాలంలో కట్టటం పూర్తి చేసుకోలేక పోయారు. కాబట్టి ఈ అప్పులు ప్రస్తుతము యీ రైతులవద్ద నుంచి వసూలుచేయడం అవసరములేకుండా ఒక stay order యివ్వవలసిన అవసరము వున్నట్లుగా కన్పిస్తున్నది.

ఈ బడ్జెటులోచూస్తే, ప్రభుత్వం ఏవో కొత్తపన్నులు వేయటానికి పూనుకొన్నది కొత్తపన్నులు వేయుదలచినప్పుడు ప్రజల ఆర్థికస్థితికూడా ప్రభుత్వం గమనించవలసియున్నది. అటువంటిది ఏమీ కనబడదు. ముఖ్యంగా మా శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోని రైతులు యెంత హీనస్థితిలో వున్నారో ప్రభుత్వం గుర్తించినట్లు లేదు. నీటి తీరువలుగూడా హెచ్చుచేస్తున్నారు.

ఇప్పుడు commercial crops అంటే, వాణిజ్యపంటలు రాష్ట్రములో పండుచున్నవి. ఈ పంటలమీద చాలామంది ప్రజలు ఆధారపడి పండించుకొంటూ యిదే జీవనాధారంగా చేసుకొని జీవించుచున్న జిల్లాలు కూడా వున్నవి. అలాంటప్పుడు యీ పంటలమీద పన్నులువేస్తే రైతులు ఆర్థికస్థితి అసలే పడిపోయిన సమయంలో మరింత కష్టపరిస్థితికి

Sri B. Gangayya Naidu] [9th March 1954

పోగలదని అంటున్నాను. కొలుగోలుశక్తి పూర్తిగా పడిపోయినందువల్ల, ఆర్థికదుస్థితిని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ కారణమువల్ల ప్రభుత్వము తలపెట్టిన యీ కొత్తపన్నులు ప్రస్తుతము రద్దుచేయవలసిందిగా కోరుతున్నాను.

తరువాత Prohibition విషయం తీసుకుంటే, ప్రజలకోరిక ఎట్లున్ననూ, ప్రభుత్వంవారు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీవారు యీ Prohibition రద్దుచేయవలసిందిగా సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది. ప్రజాభిప్రాయం ప్రకారమే ఆ కమిటీవారు ఆ విధంగా రిపోర్టు పంపగలిగారు అనే విషయం ప్రభుత్వం గుర్తించాలి. రాష్ట్రములో చూద్దామంటే ప్రజలు యావన్మంది ఏకగ్రీవంగా యీ Prohibition రద్దుచేయాలనే కోరుతున్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పాటించితే సమంజసమైన విషయమని చెబుతున్నాను. ఈ Prohibition రద్దుచేస్తే ప్రభుత్వానికి ఆదాయము కోటానుకోట్లు రాగలదు. ఆ డబ్బుతో రాష్ట్రములోని వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టులుకట్టి, ప్రజల ఆర్థికపరిస్థితి ఎందుకు బాగుచేయకూడదు? ప్రజలు యీ పరిస్థితులనుండి ఎందుకు యిబ్బందులు పడాలి? ఈ Prohibition రద్దుచేయడంవల్ల లభించే ఆదాయముపెట్టి ప్రజలను ఎన్నోవిధాల ముందుకు తీసుకురావటానికి అవకాశాలువుండును. కాబట్టి యీ కొత్తపన్నులువేసే proposalను, Prohibition ను, రద్దుచేయాలని ప్రభుత్వాన్నికోరుతూ, బడ్జెటులో చూపించిన taxation proposals మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri S. VEMIAH :— అధ్యక్షా, ఇప్పుడు మనముందర వున్న బడ్జెటును పురస్కరించుకొని, కొన్ని విషయములు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలసిన అవసరమువుంది. భూములు బీదలకు పంచిపెడతామని, యీ Budget లో సూచించారు. దీనిని గురించి, గత Budget సమావేశములో ముఖ్యంగా కొన్ని సూచనలు సూచించాము. అందుకు ఒక పథకమును తయారుచేసి అందజేయవలసినదని శ్రీ టి. విశ్వనాథంగారు కోరారు. ఇప్పుడు భూములను పంపకము చేసే విధానములో, ప్రభుత్వ లెక్కలను తీసుకొన్నట్లయితే, అవి చాలా తప్పుగా వుంటాయి. దానికన్న గ్రామాలవారిగా సరియైన సాగుకు

9th March 1554] [Sri S. Vemaiah

లాయిక్ అయిన భూముల list తీసుకుంటే చాలా బాగుంటుంది. 1918-వ సంవత్సరములో depressed classes కు భూములుయివ్వాలని చెప్పి, ఒక list ను తయారుచేయమన్నారు. అప్పుడు కొందరే గ్రామోద్యోగులు మంచిమంచి పొలాలను దాచిపెట్టి, యెందుకూ పనికిరాని భూములను, స్మశానాలకు పనికివచ్చే భూములను వారు ఆ list లో పొందుపరచి యిచ్చారన్న విషయమును యిప్పుడు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అందువల్ల యీనాడు యీ లెక్కలను తిరిగి సేకరించాలని, ఆ విషయం ప్రభుత్వము పునారాలోచన చేయాలని నేను కోరుతున్నాను. ఇవన్నీ వారికి న్యాయంగా యిచ్చే విషయము ఆలోచించవలసినదని అంటున్నాను. ఆనాడు వారు assignment చేసిన తరువాత చూస్తే, అన్నీ అవి పనికిరాని భూములుగా అయివున్నవి. అందుచేత, యీనాడు కూడా ఆ గ్రామోద్యోగులపై ఆధారపడకుండా వుండి, ఈ లెక్కలను సేకరించుటకొరకై, ప్రత్యేక కమిటీవేసి, ఆ కమిటీద్వారా లెక్కలను సేకరించి, ఆ భూములను పేద హరిజనులకు యివ్వవలెనని నేను కోరుతున్నాను. ఈ భూములను పంపకములో, పేదలకు యివ్వడానికి, పెద్ద, పెద్ద procedures ను adopt చేయవద్దని నేను కోరుతున్నాను. ఇప్పుడు political sufferers కు బంజరు భూములను యిచ్చేటప్పుడు అనుసరించే procedure నే follow అవకుండా, శీఘ్రంగా పేదహరిజనులకు ఆ భూములపై పట్టాలు యిచ్చేటట్లుగా చేయాలని. దీని విషయంలో ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించుటకు ప్రభుత్వము ఆలోచించవలసినదని నేను కోరుతున్నాను. ఈ విధంగా అనుసరించి, చేసినట్లయిన అది ప్రభుత్వమునకు గూడ లాభదాయకము. అందుచేత వాటిని వారికి తొందరగా పట్టాలు యిచ్చి, వాటిమీద శిస్తులు వసూలుచేయాలని వుత్తర్వులు యివ్వాలని అంటున్నాను. అనవసరంగా వాటిని యిప్పుడు దాచిపెట్టడంవల్ల వాటిలో సాగుజరుగకుండా పోతున్నది. ఈ భూములు చాలమట్టుకు యీలాగున వున్నాయి. దీనిలో assessed dry అని, assessed wet అనివున్నవి. వీటికిగూడ వెంటనే పట్టాలు యివ్వకుండా, 30 సంవత్సరములనుండి సాగుచేస్తున్నా కూడా, ఇంతవరకూ వారికి పట్టాలుయివ్వకుండా బాధలు పెడుతున్నారు.

Sri Vemiah] [9th March 1954

D. C. lands [illegible] 1918-20 సంవత్సరముల లగా [illegible] భూములమీద [illegible], ఆ D. C. people వాటిని [illegible] D. C. భూము [illegible] తెల్లుకిపోవడంవల్ల, వాటిని యీనాడు బీడులుగా [illegible]. అందువల్ల, ఆ విషయంలో తక్షణ చర్యలు [illegible] D. C. Lands C. T. settlers కు reserve చేసిన భూములు [illegible] సాగుచేయడానికివీలుగా, ప్రభుత్వము [illegible] జారీచేయాలని కోరుతున్నాను ఈ D. C., C. T. [illegible] భూములు యీరోజున వారి స్వాధీన [illegible] అందరూ సాగుచేయడం జరుగుతోంది. [illegible] వెంటనే సర్వతీసుకొని, అలాంటి భూములను reserve [illegible] D. C. people కు C. T. settlers యివ్వకపోవడము [illegible] విషయము.

మా జిల్లాలో, కోవ్వూరు తాలూకాలో ఒక భూమినిగురించి తగువు వచ్చింది. అది హైకోర్టువరకు పోయింది. అది D. C. land అయినప్పటికి [illegible] హైకోర్టు తీర్పుయిచ్చింది. దానిని ప్రభుత్వమువారు [illegible]. D. C. people కు సాక్రమించేటట్లు చూడక ఆ పెద్దరైతు సాగుచేసుకొంచ్చునని తీర్పుయిచ్చారు. అందుచేత దానిని ఆ D. C. class people కు యివ్వడానికి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీచేస్తారని [illegible]. ఈ విషయమై ప్రభుత్వము యీ కేసును సుప్రీంకోర్టుకు తీసికొనిపోవలసిందిగ అభ్యర్థించుచున్నాను.

ఇక tank beds విషయంలో, నేను మొన్న కొన్ని సూచనలు యిచ్చాను. చెరువులు చాలాభాగం silt up అయిపోయినవి. ఆ భూములమీద penalty రద్దుచేసి, అదికూడా పట్టాలకు యిచ్చుటకు ప్రభుత్వము పూనుకోవలెనని నేనుకోరుతున్నాను.

ఇక forest lands తీసుకుంటే, Forest Act ప్రకారం lease కు యివ్వకుండా, వృథాగావుండే భూములు వున్నవి. ఆత్మకూరు తాలూకాలో, కరేడు కోటేటిగుంట అనే గ్రామందగ్గర 500 యెకరములు భూమి colonisation scheme క్రింద యిస్తామన్నారు.

9th March 1954] [Sri S. Vemiah

ఇప్పటి అది 6 సంవత్సరములనుండి సాగులేకుండా బీడుగా వున్నది. ఈ విధంగా అనేక ప్రదేశాలలో యీ forest lands కూడా వున్నవి. వాటికికూడా పట్టాలు యివ్వడానికి యే విధమైన ఆక్షేపణలేదని నేను మనవిచేస్తున్నాను. అంతేగాకుండా. యింకా యెన్నో లక్షలాది యెకరాల deserted dry lands వున్నవి. ఒకటి వుదాహరణకు చెప్పాలంటే, వూడిపర్తి అనే గ్రామంలో రెండువేల యెకరాల అనాక్రాంత భూములు వున్నవి. హరిజనులకు 500 ఎకరములు యివ్వబడినవి. రైతుల ఆక్షేపణవల్ల ఈ వ్యవహారం Board of Revenue వరకు వెళ్ళడం జరిగింది. మళ్లీ తిరిగి ఆ papers క్రిందకు వచ్చినవి. నాకు తెలిసినంతవరకు, Board వారు Board Standing Orders ప్రకారం భూమిపట్టాకు యివ్వాలని వున్నది. దానికి యింతవరకు పట్టాలు యివ్వకుండా పోవడమేగాక హరిజనులను బాధలుపెడుతున్నారు. వారిని ఆ భూములలోనికి రానివ్వడంలేదు. ఆభూమిపై పంటపోవటమేగాక, ఆ విధంగా ప్రభుత్వమునకు శిస్తురాకుండా రైతులు చేస్తున్నారు. ఆభూమిని కంచెలుగా పశువులను మేపుకోకుండా చేయవలెనని కోరుతున్నారు. కాబట్టి ఆ కంచెభూముల విషయంలో ప్రభుత్వం దర్యాప్తుచేయించి, వెంటనే నేను చెప్పిన సూచనల ప్రకారము అమలు చేయాలని చెపుతున్నాను.

ఇక, రైల్వే భూములు కొన్నివున్నవి. Railway department (Central Government) తో మన రాష్ట్రప్రభుత్వము యీ భూముల విషయంలో సంబంధం పెట్టుకొన్నందువల్ల చాలా ఆలస్యం జరుగుతున్నది. ఆ భూములలో పేదరైతులు పైరువేసుకొన్నారు. ఆ భూములను యిప్పటికీ వేలంవేసి యిస్తున్నారు. అందుచేత యిప్పుడు లంకభూములు యిస్తున్నట్లు, వేలంలేకుండా, యీ సొసైటీలకు యీరైల్వే భూములను యివ్వాలి. అంతేకాకుండా, coastal areas లో Central Government కు కావలసినభూమి, వుప్పు వుత్పత్తికి వుపయోగపడేభూమి కాకుండా, Central Government స్వాధీనములోవుండే భూములను, యీ రెండిటిని మన రాష్ట్రప్రభుత్వము స్వాధీనముచేసుకోవలసిన అవసరం వుంది. ఈ భూముల పంపకానికి వెంటనే-ప్రభుత్వం పూనుకోవాలని చెప్పుతున్నాను.

Sri S. Vemi‹h] [9th March 1954

ఇనాందారీ గాని కొన్ని భూములు వున్నవి. జమీందారీలు abolish చేసామని ప్రభుత్వము చెప్తున్నారు, కాని వారి స్వంత కమతాలక్రింద ఎక్కువ సాగుజరుగుచున్నది. ఈస్వంత కమతాలు వున్న ఎస్టేట్ ప్రాంతాలలోను రైతులను అనేకచోట్ల బాధపెడుతున్నారు ఎక్కడ రైతులను అనేకరకాలుగా బాధపెడుతున్నారు. స్వంతపట్టాలు లేనివారికి యీ భూములను పట్టాలుపై యివ్వడం, వారిపై కోర్టులో రిట్లు (writs) వేయడం యీవిధంగా వారిని చాల బాధలు పెడుతున్నారు. అందుచేత, ప్రభుత్వం యీభూములను వెంటనే స్వాధీనము చేసుకొని, యీ estates అన్నింటిని రద్దుచేసి, యీ భూములను తిరిగి సంక్రమించకుండా వుండేటట్లు చూడాలని కోరుతున్నాను. కంట్రోలున్న చాలాచోట్ల తిరిగి జమీందార్లకు యివ్వడము జరుగుచున్నది. దీనినిగూర్చి వెంటనే చట్టముచేసి పేదల రక్షించాలి. రెవిన్యూ డిపార్టుమెంట్ దగ్గర బంజరుభూముల లెక్కలు ఉన్నాయి. కాబట్టి అట్టి బంజరులను పరుల వాళ్ళకు వాపస్ ఇవ్వడం జరుగుతున్నది. కనుక వెంటనే ప్రభుత్వం ఈ భూములను భూమిలేని వాళ్ళకు పంచి ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వంవారు ఇప్పుడిచ్చిన లెక్కలనుబట్టి చూస్తే 13లక్షలపైచిల్లరకు భూమి ఉన్నట్లు లెక్కలు ఇచ్చారు. భూములు ఉన్న వాళ్ళుకూడా కొన్ని లక్షలు ఎకరాలు స్వాధీనం చేసుకున్నట్లు కనిపిస్తున్నది 1949, 1953 G. O. లో 5 ఎకరాలకంటె ఎక్కువభూమి ఉన్న వాళ్ళకు భూమి ఇవ్వకూడదని ఉంది. అందుచేత ఆ విధంగా స్వాధీనం చేసుకున్నటువంటి వాళ్ళదగ్గరనుంచి ఎకరాకు 20 రూ. చొప్పున పెనాలిటీల ద్వారా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో వసూలుచేస్తే ఒకకోటి రూపాయల ఆదాయం మనం రాబట్టవచ్చు. తరవాత ఈ marriages అన్నీ కూడా ఇప్పటి పద్ధతిలో కాకుండా, ఒక్కొక్క marriage కి ఇంత ఫీజు అని పెట్టి రిజిష్టరుచేస్తే దానివల్ల కొంత రాబడి సంపాదించవచ్చని చెబుతున్నాను.

అగ్రికల్చర్ ఇన్‌కంటాక్సుకూడా వసూలుచేస్తే బాగుంటుంది, బెటర్‌మెంట్‌టాక్సు వసూలు చేయడానికి కొందరు అబ్జెక్ట్ చేస్తున్నారు. కాని నేను దాన్ని బలపరుస్తున్నాను. ఈ ఆకుతోటలు అవీ ఉన్నాయి. ఒక్కొక్క ఎకరానికి 1200 రూపాయలచొప్పున రైతులు సాగుచేసుకో

9th March 1554] [Sri S. Vemaiah

దానికి ఇచ్చి ఎకరానికి 10 రూపాయలకంటె ఎక్కువ శిస్తు కట్టకుండేట్లు. అందుచేత కమ్మర్షియల్ క్రాప్స్ విషయంలో పన్ను వేయడానికి ఏలాంటి అభ్యంతరం లేదని చెప్తున్నాను.

తరువాత చాలామంది డబ్బున్నవారు జ్యూయిలరీ అంతా వంటిమీద పెట్టుకొని మోయలేక బాధపడుతున్నారు. దానికోసం 10 తులాల కంటె ఎక్కువ బంగారం ఉండగూడదని నియమించి వాళ్ల మీదకూడా కొంత టాక్సు వేయాలని కోరుతున్నాను.

ఈ sales tax వసూలు చేయడం విషయములో చాలామంది ఎగవేస్తున్నారు . King George Hospital కు ఎదురుగా ఒక మెడికల్ స్టోర్సు వాళ్ళ దగ్గరనుంచి పన్నులు అమలుజరపి tax వసూలు చేయడానికి ప్రభుత్వానికి 4 వందలు ఖర్చైంది. అలాకాకుండా సకాలంలో వీటిని వసూలుచేసినట్లయితే ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ డబ్బు రావడానికి వీలౌతుందని చెప్తున్నాను. ఈ బర్మాషెల్, కాల్టెక్సు మొదలైన కంపెనీలవాళ్లు చాలా లాభాలు సంపాదించి పట్టుకుపోతున్నారు. వాళ్ల దగ్గర నుంచి ఎక్కువ tax వసూలు చేయవచ్చు.

ఇక రిట్రెంచిమెంట్ విషయంలో ఈ రెవిన్యూ పోస్టులు డిప్యూటీ కలెక్టర్లు డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్, మొదలైన కొన్ని డిపార్టుమెంట్స్ వారిని రద్దుచేస్తే బాగుంటుంది. D. M. O. ప్రస్తుతము పనిచేయుచున్న ఆసుపత్రులపని District Health Officers కు వప్పగించితే D. M. O. ప్రయాణఖర్చులు మిగులును.

మంత్రులు మొదలైనవారు 50 వేల రూపాయలకంటె ఎక్కువ ఆస్తిఉన్నవాళ్ళు జీతాలు తీసుకోకుండా ఉంటే బాగుంటుందని చెప్తున్నాను. ఇప్పుడు labour schools మొదలైనవి స్థాపించారు. బోర్డు స్కూల్సును లేబరుస్కూల్సుతో కలిపివేస్తే బాగుంటుందని చెప్తున్నాను. మామూలు వేస్టులాండ్సు, గవర్నమెంట్‌పట్టా భూముల లెక్కలు సేకరిద్దామనుకుంటే నాకు దొరకలేదు. ఈ మామూలు వేస్టు క్రింద పన్ను వేస్తే బాగుంటుందని చెప్తున్నాను. ఇర్రిగేషన్ విషయంలో డబ్బొచ్చేమార్గం చెప్తున్నాను. చాలా చోట్ల నీళ్ళు వృథాగా waste lands కు పారుచున్నవి. ఇలా అనవసరంగా నీళ్లు పాడుచేసేకంటె

Sri S. Vemiah] [9th March 1954

కావలసిన భూములకు ఆ నీరు సప్లయి చేయడం మంచిది. ఇలా నీరు సప్లయి చేసి రాష్ట్రములో తీవ్రమైన పన్ను వేస్తే బాగుంటుంది. 20 వందల పైనా సప్లయి చేయాలి. క్రొత్తగా పన్నులు అన్ని పనులకు ఇస్తే కొంత డబ్బు లభించడానికి వీలౌతుంది. Public Works Department లో జరిగే పనులన్నిటిని ప్రయివేట్ contractors కు ఇచ్చేకంటె ఆ పను లన్నికూడా ప్రభుత్వంవారే చేస్తే, కొంత ధనలాభం ఉంటుంది. నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కరించవచ్చని చెప్పి నేను ఇంతటితో ముగిస్తున్నాను.

Sri G. RAMA RAO :— అధ్యక్షా, ఈ బడ్జెట్ చదివిన తరువాత నాకు కనిపించిందేమంటే, ఇందులో పాత ప్రామిసెస్, ఇంకేవో ఇతర పిమనస్సులుతప్ప ప్రజలయొక్క ఆర్థికస్థాయిని పెంచడానికి నాకేమీ కనిపించలేదు. 5, 6 ఏళ్ళనుంచి ప్రభుత్వం ఏ బడ్జెట్ తీసు కొస్తున్నదో అదే తప్ప వేరే కల్పించడంలేదు. పన్నులను ఎక్కువ చేయడం ద్వారా ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కల్పించవచ్చుననే విషయం చూస్తే పన్నులు ఎక్కువచేసి, సౌకర్యాలు ఎక్కువ చేస్తారేమో అంటె అదీలేదు. Income and expenditure కూడా ఎక్కువ కనిపిస్తోంది. సంవత్సరానికి ప్రభుత్వానికివచ్చే శిస్తులో చాలా భాగం వ్యవసాయదారుల దగ్గరనుంచే వస్తున్నది. ఈ వ్యవసాయ కూలీలు పనులులేక వాళ్ల కొనుగోలు శక్తికూడా తగ్గిపోయింది. చిన్న చిన్న ఉద్యోగస్థులు జీతాలుచాలక బాధపడుతున్నారు. మోటారు కార్మికులను ఇతర కార్మికులను చూస్తే వాళ్ల పరిస్థితికూడా అలాగే వుంది. ఈ స్థితి ఇలా వుండడానికి కారణం ఏమిటి ? ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు భూములు కల్పించడానికి పూనుకోకుండా, పైపై మెరుగులు పెట్టడంవల్ల ఏమీ లాభంలేదని చెపుతున్నాను. ప్రభుత్వం ఈ డబ్బంతా ప్రజలనుంచి తీసుకొన్నప్పటికి దాన్ని సక్రమంగా ప్రజలకు ఉపయోగిస్తున్నారనే నమ్మకం నాకేమీ లేదు. ప్రభుత్వం చేతులలో ఉన్న లాంటి బంజరులను ప్రజలకు ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకు ? అడిగితే దాని లెక్కలు మాదగ్గర లేవని చెపుతున్నారు. ఇంతేకాకుండా చీఫ్ మినిష్టరుగార్ని non-gazetted officers ఎంతమంది వున్నారని లెక్కలు అడిగితే మాదగ్గర ఏమీలేదని చెప్పారు. Departments

9th march 1954] Sri G. Rama Rao]

లెక్కలు ఇస్తున్నారో లేదో మాకు తెలియడం లేదు. ఏ డిపార్టుమెంటు లోను లెక్కలు సరిగాలేక కాకుల లెక్కలక్రింద వుంది. ఈనా : వ్యవసాయకూలీ యొక్క జీవనవ్యయం చూస్తే సంవత్సరానికి 468 రూపాయలు, రాబడి 365 రూపాయలు కనిపిస్తున్నది. సంవత్సరానికి రు. 45, 105 రూపాయల చొప్పున అప్పుపడుతున్నారు.

మగవాడికి 100 రోజులు, స్త్రీకి 120 రోజులు పనిలేకుండా పోతుందని చెపుతున్నారు. వాళ్ళందరు ఆకు, అలము తిని జీవిస్తున్నారు. కాని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోంది. వ్యవసాయ కూలీలలో చదువుకున్నవాళ్లు నూటికి 37 మంది మాత్రమే ఇక వాళ్లకు వైద్య సౌకర్యాలసంగతి వేరే చెప్పనవసరం లేదు. Securitry measures క్రింద పోలీసు administration of justice కు ప్రభుత్వం 3 కోట్లు, social services, education, public health క్రింద 5 కోట్లు ఖర్చు చేస్తోంది. security services తో ఎవర్ని రక్షిస్తుందో తెలియదు. వ్యవసాయకూలీ తనకు కూలీరేటు హెచ్చించమని గట్టిగా అడిగినందుకు, కార్మికులు తమకు కొంచెం కరువుభత్యం ఎక్కువ చెయ్యమని అడిగినందుకు వాళ్లని జైళ్లకు పంపడానికితప్ప మరెందుకూ వాళ్ళు ఉపయోగించడం లేదు.

ఇక ఎడ్యుకేషన్ విషయంలో ఎంత శ్రద్ధ వహిస్తున్నారంటే, Teachers Federation లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్టిఫికేట్లు సస్పెండు, కాన్సిలు చెయ్యడం వాళ్లని డిస్మిస్ చెయ్యడం, ప్రైవేటు మానేజిమెంట్లు ఉపాధ్యాయుల జీతాలు మాటిమాటికి cuts చేస్తూ వాళ్లని ఏడిపిస్తున్నారు. ప్రభుత్వం సదరు స్కూళ్లను స్వాధీనం చేసుకొని నడిపించాలి.

Public health విషయం ఎలా వున్నదంటే వ్యవసాయ కూలీలు అక్టోబరు, నవంబరు నెలలలో ఉభయగోదావరి జిల్లాలలోవుండే కూలీలను కృష్ణాజిల్లాకు తీసుకుపోతూ వుంటారు. రైళ్లమీద ఎంత రద్దీ వున్నా పాపం Central Government రైళ్లు అరిగిపోతాయని కాజోలు ఒక్క పెట్టెకూడా అదనంగా వెయ్యరు. రాష్ట్ర ప్రభుత్వము కూడా వారికి కావలసిన సౌకర్యాలు చెయ్యక అనారోగ్యం పెరిగిపోయి కలరా, మసూచికాలకు గురవుతున్నారు.

Sri G. Rama Rao] [9th March 1954

Indian Constibution లో "The State shall promote with special care the educational and economic interests of the weaker sections of the people, and, in particular, of the scheduled castes and the scheduled tribes, and shall protect them from social injustice and all forms of exploitations." అని వుంది. దాని ప్రకారం హరిజనులను, షెడ్యూలు జాతులవారిని ఈ ప్రభుత్వం ఏవిధంగానూ కాపాడటం లేదని తెలుస్తోంది. గన్నవరం తాలూకా వుంగుటూరు అనే గ్రామంలో గ్రామమునసబు ఒక దొంగతనం సందర్భంలో అనుమానించి [illegible] హింసించాడు. దీనిని వెంటనే దర్యాప్తు చేయించాలి. కొమరవోలులో ఇద్దరు హరిజనులను భూస్వాములు చంపేశారు. అంతేగాక, కోర్టులో సరియైన సాక్ష్యం లేకుండాచేసి అబద్ధపుసాక్ష్యం పెట్టించి కేసు కొట్టించేశారు. వారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినవారిని కూడా హింసిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధతీసుకుని న్యాయం కలుగజెయ్యాలి. కోర్టులలోకూడా న్యాయంజరగడం లేదు. అది చాలా costly affair గా వుంది. దెబ్బలుతిన్న ఒక బీదవాడు డాక్టరు దగ్గరకు పోయి సర్టిఫికేట్టు డబ్బులేకుండా సంపాదించలేడు. కానిస్టేబుల్ దగ్గర నుంచి, పెద్ద ఆఫీసరువరకు లంచాలు తీసుకొని తిరిగి వాళ్ళకే సాయిచేస్తున్నారు. ఇంతాచేసి కోర్టుకుపోతే కేసు భూస్వామిపక్షాన్నే అవుతుంది. ఈ కులాలు, గోత్రాలు పుట్టడానికి కారణం ఆర్థికప్రతిపత్తే కారణంగా కనిపిస్తోంది. కాబట్టి హరిజనులకు, పేదలకు ప్రభుత్వం ఆర్థికసహాయం చెయ్యాలి.

ప్రస్తుతంవున్న rules ప్రకారం వాడిగావున్న భూస్వామి కోగలు యింకా పసందు చెయ్యడానికేగాని కృంగి కృశించిపోయే పేదవాళ్లకేమీ సహాయం జరగడంలేదు. కోఆపరేటివ్ బ్యాంకుల్లో అప్పులు భూస్వామికి దొరుకుతాయిగాని పేదకూలీకి దొరకదు. బ్యాంకిలో తక్కువ వడ్డీకి అప్పుతీసుకుని, తిరిగి కూలీకి హెచ్చువడ్డీకి అప్పిచ్చి వాణ్ణి పీల్చి పిప్పిచేస్తున్నాడు భూస్వామి. కాని ప్రభుత్వం యివన్నీ చూస్తూ వూరుకుంటోంది. ఎక్కడైనా పోరంబోకు భూమి, ఒక పేదవాడు సాగుచేసుకుంటే వాణ్ణి అందులోంచి తరిమెయ్యడంగాని, విపరీతముగా పెనాల్టీలు వెయ్యడముగాని చేసి హింసిస్తోంది. వాళ్ళకు Poverty certificate

9th March 1954] [Sri G. Rama Rao

కావలిస్తే ఒక వారంరోజులు కరణము, ఒక వారంరోజులు రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, ఇంకొకవారం తహసీల్దారు తిప్పితిప్పి పంపుతారు. ప్రభుత్వం చేసే చర్యలు బీదవాళ్ళ ఆర్థికస్థితినింకా దుర్భరంచేస్తున్నాయి.

హరిజనులకు చాలా సహాయం చేస్తున్నామంటుంది ప్రభుత్వం. 1946 సం॥ నుంచి హరిజనులకు గృహముల నిమిత్తం సంవత్సరానికి 5 లక్షల చొప్పున కేటాయిస్తే యిప్పటికి సుమారు 36 లక్షలు కనిపిస్తోంది. ఇందులో వాళ్ళ యిళ్ళనిమిత్తం యింతవరకు 11,54,000 మాత్రమే ఖర్చుచేశారు, మొత్తం కేటాయించిన 36 లక్షలలోను సుమారు 14 లక్షలు surrender చేస్తే, హరిజనులకేమాత్రం సహాయం చేశారో ఆలోచించండి. కోఆపరేటివ్ పద్ధతని యిళ్లు కట్టుకునేందుకు పెద్ద పెద్ద భూస్వాములకు, ధనవంతులకే ప్రభుత్వసహాయం లభిస్తోంది గాని పేదవాళ్ళకేమీ లాభం కలుగడంలేదు.

పేదవాళ్ళను ఒకప్రక్క ప్రభుత్వం ఆర్థికంగా మోసంచేస్తూ రెండవప్రక్క రాజకీయంగా exploit చేస్తున్నారు. గత పంచాయతీ బోర్డు యెన్నికలలో హరిజనులచేత, వ్యవసాయకూలీలచేత భూస్వాముల సమక్షంలో చేతులెత్తించి వోటునిప్పించారు. తెల్లవారితే భూస్వామి క్రింద పనిచెయ్యవలసిన వ్యవసాయకూలి భూస్వామికివ్యతిరేకంగా వోటు చేస్తే వాడిగతి ఏమవుతుందో గ్రహించండి. ఆమరునాటినుంచీ భూస్వామి వల్ల అతడు నానాహింసలకు గురవుతాడు. ఈ విధంగా వ్యవసాయ కూలీలకు ఘోరఅపచారం చేసింది మన శంకరరెడ్డిగారే.

అయితే ఈవిధంగా శంకరరెడ్డి దీనిని మనరాష్ట్రంలో తీసుకవచ్చి పెట్టడం తోటే, మనరాష్ట్రంలో శంకరరెడ్డి జాడ్యం మనదేశం అంతటా వ్యాపించింది. దానితో హింస పెరిగిపోయింది. హింసా యుతమైనటువంటి పద్ధతి వచ్చింది. వారికి ఓటు వేయక పోతే పొలాలకు రాకుండా చేయడం, పనిలోనికి రాకుండా చేయడం జరుగుతోంది. భూస్వాములు, పెద్ద రైతులు వారిని బాధపెట్టడం దిన దినమునకు ఎక్కువగు చున్నట్లు కనబడుతుంది అని నేను మనవి చేస్తున్నాను. హరిజనులు భూస్వాములవద్ద చాలా హింసల పాలవుతున్నారు. ప్రభుత్వం వారు హరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి ఏమిటో చేస్తున్నారు? హరి

Sri G. Rama Rao] [9th March 1954

జనుల నేటి ఆర్థిక పరిస్థితి దినదినం చాలా క్షీణస్థితికి వస్తున్నది అందుకని ప్రభుత్వంవారు వారియొక్క ఆర్థికస్థితిని బాగుచేయాలని నేను మనవి చేస్తున్నాను. Temple Entry Bill ను తీసుకు వచ్చారు. ఈ Bill ను ప్రవేశ పెట్టినంత మాత్రాన హరిజనులకు ఏమాత్రం ప్రయోజనం లేదు. దీనివల్ల వారి ఆర్థిక పరిస్థితి చక్కబడదు. అందువల్ల temple entry లాంటి Bill లు తీసుకురావడం వల్ల హరిజనులకు ఏమాత్రం లాభం లేదు. వారు temples లోకి ప్రవేశిస్తే వారికి వచ్చేలాభం ఏమిటి? ఈ temple entry బిల్లు ప్రవేశ పెట్టిన తరువాత చాలా విషయములు జరుగుతున్నవి. ఉదాహరణకు ఒకవిషయం మనవిచేస్తున్నాను. మాఊరుప్రక్కన ఒకచోట దేవుడి ఆలయంలోకి హరిజనులు ప్రవేశించారని, అప్పుడు దేముడు అపవిత్రుడై పోయాడని ఆగుడి పూజారి wife కి రాత్రి కలవచ్చిందట. అంతమాత్రాన ఆగుడిని వదిలేసి ఇంకొక చోటికి పోయారు. దానితో ఆగుడి నాశనమై పోయింది. ఒక కల వచ్చినంత మాత్రాన ఇలా జరిగింది. రేపు తిరుపతిలో దేవుడు కూడా హరిజనులు ప్రవేశించారు, ఆలయం అపవిత్రమై పోయిందని ఎవరికో కలలో కనిపించి చెప్పేసి ఎవరెస్ట్ శిఖరం మీదకు పోతాడు. అందువల్ల ఈ temple entry వల్ల వారికేమీలాభం లేదు. ఈ temple entry Bill మొదలైనవి అమలుజరుపుటవల్ల ఏమాత్రం ప్రయోజనం లేదు కనుక, వారి ఆర్థిక పరిస్థితి బాగుపరచడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. వారి ఆర్థికస్థితి వృద్ధిచేసే బిల్లులను అమలుపర్చి వారికి తోడ్పడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇకబంజరు భూముల విషయంలో చూస్తే, ఆబంజరు భూములను సాగుచేసు కోవడానికి హరిజనులకు ఇస్తామన్నారు. తరువాత ఏగ్రామంలోనున్న బంజరుభూములను ఆగ్రామంలోనున్న హరిజనులు బాగుచేసి సాగు చేసుకుంటున్నారు. ఈవిధమైన ఉత్తర్వును ప్రభుత్వం 1949 లో అమలుజరిపింది. గ్రామములలోనున్న బంజరు భూములను బాగుచేసుకొని ఎక్కువగా ఆహారమును పండించడానికిగాను హరిజనుల కిస్తున్నాము అనిచెప్పి హరిజనులను ఆ బంజరుభూములను బాగుచేసుకొనమన్నారు. దానితో ప్రతి గ్రామంలోని హరిజనులు, ఆయా గ్రామాలలోనున్న బంజరు భూములను బాగు చేసుకొని, కష్టపడి వాటిని పంటలకు లాయకుగా చేసుకొన్న తరువాత పంటలు పండించుకోడానికి సిద్ధంగా ఉన్నప్పుడు చివరికి వారి వద్దనుంచి

భూములకు ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ నాయులకు ఎందువలన అలా hand over చేసుకున్నారో వారికి తెలియదు. ఇదివరలో వారికి సాగుచేసుకొనే నిమిత్తము యిచ్చిన ఆర్తరవ్ని రద్దు చేసేశారు. ఈ బంజరు భూములను పెద్ద పెద్ద భూస్వాములకు పెద్ద పెద్ద రైతులకు nominal rent పైన యివ్వడం జరుగుతున్నది. మాఊరుకు దగ్గరలోవున్న కల్లిండి గ్రామంలో M. Satyanarayana అనే ఆయన కొంత భూమికి చాలాకాలం క్రిందట దరఖాస్తు పెట్టుకున్నాడు. ఆయన ఈమధ్యనే చచ్చిపోయాడు. చచ్చిపోయిన తరువాత ఆయనకి ఆ భూమి మంజూరైంది. ఆయన చచ్చిపోయిన తరువాత కూడా ఆయనకి భూమి మంజూరు చేశారు. అప్పుడు కొడుకు పేరున ఎవరో డబ్బు కట్టుకుంటే అతనికి ఆభూమిని మంజూరు చేశారు. కాని హరిజనులు ఇంతకుముందే Field Labour Co-operative Society కి దరఖాస్తులు పెట్టుకున్నా వారికి భూములు యివ్వలేదు. ఈ 500 ల ఎకరముల బంజరుభూములు చచ్చిపోయిన M. Satyanarayana అనే ఆయనికి మంజూరు చేయబడ్డాయి. మంజూరు చేసినప్పుడు ఏమైనా conditions ఉన్నాయా అంటే ఏమీలేవు, Unconditional గా ఆ 500 ల ఎకరాల భూమిని మంజూరు చేయడం దానికి పట్టా యివ్వడం జరిగింది. ఎంతో కష్టాలుపడుతున్న హరిజనులకు వ్యవసాయ కూలీలకు బంజరు భూములను ఇవ్వకుండా భూస్వాములకు, చచ్చిపోయిన వారికి మంజూరు చేస్తున్నారు. అందుచేత ఈవిషయమై ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఇలా ఈ temple entry మొదలైన తూతూ మంత్రాలతో ఈ హరిజనుల యొక్క ఆర్థిక స్థితి సాంఘిక జీవనం మెరుగుపొందదు. అందువల్ల ఈ బంజరు భూముల సమస్యను Land Reforms తెచ్చి దానిద్వారా పరిష్కరించి, వీరికి భూములను పంచిపెట్టి వారి ఆర్థికపరిస్థితిని, సాంఘిక జీవనాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri R. B. V. SUDARSANA VARMA:— అధ్యక్షా! ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు ఈయొక్క ప్రప్రథమ బడ్జెట్ మొత్తం సంవత్సరానికి ప్రవేశపెట్టినటువంటి ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని పని అభినందిస్తున్నాను. ఈవేళ తాత్కాలిక ప్రతిపక్ష నాయకుడుగా

Sri R. B. V. Sudarsana Varma] [9th March 1954

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఇది colourless budget, రంగులేనటువంటి బడ్జెట్ అన్నారు. రంగులేనిది కాబట్టే వారు కూడా వారు పూర్తిగా. బాగా విమర్శించారు కాని దానిని పెదవవలసిన తీరా విమర్శిస్తున్నట్లయితే దానికి ఏ విధమైన వంకలు, అడ్డులు పెట్టవలసిన అవసరం లేదు. మొట్టమొదటి అనేక సంవత్సరాలుగా నేటికికూడ పరిష్కారమునకు చాలా ఒత్తిడి వస్తున్నదో, ఆ బంజరుభూముల సమస్యను పరిష్కారము చేయాలి. ఇప్పటికి ఒక expert ను నియమించి, ఈ జమీందారీ, బంజరు భూముల సంస్కరణకు పాలపెట్టడం చాలా ముఖ్యమైన, ముదావహమైన విషయం. ఈ సమస్యను, ఎలాంటి criticism కు తావు యివ్వకుండా సమగ్రమైన, సానుకూలమైనటువంటి పరిష్కారానికి పూనుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక చేనేత పారిశ్రామికుల విషయంలో, నిన్న మొన్న బ్రహ్మాండమైన సత్యాగ్రహం జరిగినదని, ఆ సందర్భంలో పెద్దపెద్ద నాయకుల ఆర్టికల్స్, ఉపన్యాసాలు, పెద్దపెద్ద నాయకులు యిచ్చిన సందేశాలు అన్నీ పత్రికలలో చూస్తేవుంటారు. అవిఅన్నీ చూసినట్లయితే చేనేతవారి పరిస్థితి ఎలా ఉన్నదో బోధపడుతుంది. ఈ పరిశ్రమ మనదేశంలో చాలా ప్రాముఖ్యతవహించిన సంగతి మీకు అందరికీ తెలిసియేయున్నది. ఈ పరిశ్రమను East India Company వారు అంతమొందించాలని పట్టుబట్టారు. కాని విఫలమైంది. మున్నూరు ఏండ్లుగా దీనిని అంతమొందించాలన్నా, అంతమొందకుండా ఈ నాటికి చాలా ప్రాముఖ్యత వహించి యున్నది. గంజికేంద్రములను స్థాపించడంతోనే ఈ సమస్య పూర్తి పరిష్కారం కాదు. ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావలసివుంటే, ఈ మిల్లులు, handlooms ఒకరి కొకరు పోటీ చేసుకోకుండా, చీరలు, ధోవతులు, మొదలైనవి చేనేతవారికి, కేటాయించాలి. అలాగ ఏర్పాటు చేసి చేనేతవారికి సౌకర్యములు కల్గించితే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది. ఇక community project ల విషయంలో community development schemes, National development extension schemes ఆంధ్రరాష్ట్రానికి 22 బ్లాకులు యిచ్చారు. అందులో community development schemes చిత్తూరు జిల్లాలో వాయిల్పాడు, నగరి తిరుత్తనికి extension చేశారని విన్నాము. దానికి చిత్తూరువారు ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నా

న్నారు. ఇక వెంకటేశ్వర్లు చెప్పినటువంటి విషయం ఏమంటే క్రొత్త పన్నులు. ఈ పన్నులు, commercial taxes, ఎక్కువగా వేయనక్కరలేదని, ఎంతవరకు పన్నులు పెంచాలో అంతవరకే పెంచుతామని హామీ యిచ్చారు. ఆర్థికమంత్రి, శ్రీ విశ్వనాథంగారు. ప్రస్తుతం పన్నులు పెంచకుండా ఎంతవరకు అవసరమో అంతవరకే పెంచవలయును. లేనివారి మీద ప్రతిపక్షమువారు ఆక్షేపణ చెయ్యుటకు అవకాశం ఇవ్వకుండా క్రమమైన పన్నులను విధించాలని నేను కోరుతున్నాను. ఇక ఎలెక్ట్రిసిటీ extension, విషయంలో ముఖ్యంగా, నేను మొన్న ప్రభుత్వ పక్షమునకు సంబంధించినవారితో మాట్లాడిన సందర్భంలో పెద్దపెద్ద ప్రణాళికలలో కాలువల స్కీములేకాదు, ఎలెక్ట్రిసిటీని అనేకచోట్లకు సరఫరా చేసేందుకు ముఖ్యంగా ప్రభుత్వం పూనుకుంటుందని మాటల సందర్భంలో అన్నారు. ఈ విద్యుచ్ఛక్తి సరఫరాస్కీమును త్వరగా ప్రారంభించవలయునని మనవిచేస్తున్నాను. Electricity irrigation పనులకు చాలా అవసరం కనుక, దీనిని వెంటనే సరఫరా చేయాలి. చిత్తూరు జిల్లాలోని వారికి ఈ electricity irrigation స్కీములు వెంటనే అమలుపరచాలని కోరుతున్నాను. ప్రస్తుతం కొన్ని తాలూకాలలో కొలదిగ్రామాలకు మాత్రం సరఫరా అవుతోంది. ఇపుడు మిగతా చోట్లకుకూడా త్వరలో సరఫరా చేయాలని చెప్పి ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతున్నాను. నాగిరెడ్డిగారి జిల్లాకూడా చేరితే నాకు ఏమీ ఆక్షేపణలేదు. Major irrigation schemes లో తుంగభద్ర high level channel మామండూరులోయ మార్గంగా తిరుపతి, పుత్తూరు, తిరుత్తని వెళ్ళవచ్చునని కొందరు ఇంజనీర్లు చెప్పినట్లు విన్నాము. అది ఏమైనా వున్నట్లయితే దీనినికూడా సమగ్రంగా పరిశీలించవలసిందిగా కోరుచున్నాను.Local development schemes లో Collectorsను ప్రణాళిక పంపవలసినదని దానికి స్థానికంగా అర్ధ grant అవసరమని గవర్నమెంటువారు సూచనచేసినారు. ఇది స్థానికంగా కొంత ఉత్సాహం కలిగించేందుకు పూనుకుంటే కొన్ని చోట్ల 6, 7 సంవత్సరాలుగా పేదప్రాంతాలుగావున్న కొన్ని తాలూకాలలో అటువంటి అర్థ grants అయినా లేకుండా తుదకు కాయకష్టంతో అయినా భర్తీచేయకుండా చాలావరకు grant వృథాఅవుతోంది. ఇటువంటివి లేకుండా ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో కొన్ని ప్రాంతాలకు

Sri. R. B. V. Sudarsana Varma] [9th March 1954

Central Government grants ఇచ్చి కాముకష్టం. అర్థ grant [illegible] ప్రత్యేకంగా సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నారు. ఇక ముఖ్యమైనది తిరుపతి యూనివర్సిటీ. మొన్న మొన్న రాజధానీ హైకోర్టు వగైరాలన్నుండి బైటకు వచ్చిన తరువాత తిరిగి మనం విశ్వవిద్యాలయం వగైరాలకి ఇక్కట్లా తోస్తుంది. దేవునిపై కాన్ని వ్యక్తులు [illegible] కొన్ని విద్యాసంస్థలను నెలకొల్పి బాలురకు చదువు చెప్పిస్తున్న సంగతి మీకు అందరకు తెలుసును. దానిని ఒక యూని వర్సిటీగా మార్చి [illegible] యూనివర్సిటీ కేంద్రం నెలకొల్పడం అంటే [illegible] ప్రాంతీయ దురభిమానాలకు దారితీస్తుందని చెప్పడం చాలా చిత్రమైన విషయం.

* Sri. T. NAGI REDDI:—మేము అన్నది యూనివర్సిటీ పెట్ట వద్దని కాదు. అది Residential University గా వుండాలి అని మాత్రమే. దీన్ని మేము ముందు ప్రజలదృష్టికి తెచ్చాం.

Sri R. B. SUDARSANA VARMA :— ఇది technical objection. ముఖ్యంగా ఈ రోజు పత్రికల్లో మామిడిపూడి వెంకట రంగయ్యగారు ఇది ఆంధ్రులలో అనైక్యతకు దారితీస్తుంది అని ప్రచురిం చారు. వారు అనైక్యతకు ఇది కారణం కాదని గట్టిగా మీరు చెబు తున్నారు. ఒక చిన్న విషయం చెబుతాను. మద్రాసు రాష్ట్రంలో మద్రాసు యూనివర్సిటీ అన్నామలై యూనివర్సిటీ రెండు యూనివర్సిటీలు వున్నాయి. అవి తమిళులలో అనైక్యతకు దారితీసినవా? బొంబాయి రాష్ట్రంలో బొంబాయి, పూనా యూనివర్సిటీలు వున్నాయి. ఉత్తర ప్రదేశ్ లో ఆగ్రా, బెనారస్, అలిఘుర్, లక్నో యూనివర్సిటీలు అయిదు వున్నాయి. ఇవిఅన్నీ ప్రాంతీయ అభిమానాలకు దారితీస్తున్నాయా?

Sri T. NAGI REDDI:— అన్నామలై యూనివర్సిటీ, మీరు చెప్పిన యూనివర్సిటీలు అన్నీ Residential University లు.

Sri. R. B. SUDARSANAVARMA:—I know what you are aiming at. ఈవిశ్వవిద్యాలయాన్ని Residential Univer-

sity గా చేయడానికి డబ్బు అంత బాహాటంగా లేదు. Affiliating and Resedential University గా చేస్తే funds permit [illegible] Residential University గా మార్చుకోవచ్చును. ఆర్థిక మంత్రి గారు university development అంశములో 7 వ పేజిలో ఇలా చెప్పారు.

"Universities are an essential requirement for our growth and culture and their place in the social economy cannot be under-estimated. The Government have, therefore, decided to raise special funds for both the Universities amounting to Rs. 50 lakhs (Rs. 20 lakhs for Andhra University and Rs. 30 lakhs for Sri Venkateswara University) in order to speed up the development of the Andhra University and build up the Sri Venkateswara University."

కాబట్టి ఈ University ని Affiliating University గా చేయడంవల్ల ఎలాంటి విఘాతాలు రావని, వెంకటేశ్వరస్వామికి ఏలాంటి ప్రాంతీయ దురభిమానాలు లేవని తెలియజేస్తూ అభివృద్ధి ప్రణాళికలను త్వరలో అమలుజరిపి సర్వతోముఖమైన అభివృద్ధిని మన రాష్ట్రానికి చేకూరుస్తారని విశ్వసిస్తూ విరమిస్తున్నాను.

Sri N. SIVARAMA REDDI:- అధ్యక్షా, ఈ బడ్జెటు చూసిన తరువాత ఇది పాడినదే పాటగా యథాప్రకారంగా వున్నదికాని ఏమీ క్రొత్తదనం కనిపించడంలేదు. వెనుకటి session ఈ session మధ్యలో కొన్ని పరిణామాలు వచ్చాయి. ఈ ప్రభుత్వంయొక్క ప్రధాన విధానాలుచూస్తే, ముఖ్యంగా హైకోర్టు, రాజధాని స్థాపించడంలో వారు తెచ్చిన తీర్మానాలను నూతన విద్యావిధానాన్ని prohibition ను పట్టుదలతో అమలుపరచడం, జిల్లాబోర్డులను రద్దుచేయడం చూచిన తరువాత ఈ ప్రభుత్వం అనుసరించే విధానాలు పూర్తిగా ప్రజలకు వ్యతిరేకమైన విధానాలని చెప్పవలసియున్నది. తరువాత ఈ బడ్జెటులో ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న తీవ్రమైన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఏమాత్రం ప్రయత్నం లేదు.

తరువాత రాయలసీమలోను, యితర జిల్లాలలోనుకూడా రైతాంగం వ్యవసాయ కూలీలు ఋణభారంతో నలిగిపోతున్నారు. ఋణవిముక్తి కల్గించడానికి అనేక సంవత్సరాలనుండి శాశ్వతపరిష్కారం కావాలని-కోరుతూ వెంటనే మారటోరియం ప్రకటించాలని ప్రజానీకం ఆందోళన చేస్తూవుంటే మారటోరియం ప్రకటించడానికి ఏవిధమైనసూచనలు ప్రసక్తి గాని యీ బడ్జెటులో లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ప్రభుత్వం పైపైన కొన్నిస్కీములు- పనులు extension అనండి. కమ్యూనిటీ ప్రాజెక్టులనండి ఫిర్కా డెవలప్‌మెంటు అనండి- కొన్ని పైపైన పనులు చేస్తారంటుందిగాని దేశాన్ని ఎదుర్కొన్నటువంటి వ్యవసాయ సమస్యల పరిష్కారమునకు యీ ప్రభుత్వం ఏమాత్రం పూనుకోవడం లేదని తెలిసిపోతుంది. వ్యవసాయ సంస్కరణల విషయంలో expertను వేస్తున్నాం అనిచెప్పి బడ్జెటులోవున్నది. పోయినసారి మంత్రి కోటిరెడ్డి గారు మాట్లాడుతూ, "సాధారణంగా మనదేశంలో ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో వెయ్యిరూపాయలు శిస్తుచెల్లించే ఆసామి ఒకరూలేరు. ఎవరిభూముల్ని పంచాలి" అని మంత్రిగారు అన్నారు. దీన్నిబట్టి అర్థం అయిపోతుంది. వారు పెట్టబోయే శాసనం యింతకుముందు యినాముల రద్దుచట్టం మాదిరిగా ఎవరికీ వుపయోగంలేకుండా పోతుంది. ఈ బడ్జెటు ప్రసంగంలో ఒక ముఖ్యమైనటువంటి ఆక్షేపణకరమైనటువంటి వాక్యం వున్నది. "సకాలంలో వర్షాలు కుంభవృష్టిగా పడ్డాయి. పంటలు బాగా పండినవి కనుక శిస్తురెమిషను యిచ్చుటకు ఈతిబాధలకు గురియైన వ్యవసాయదార్లకు సహాయార్థం హెచ్చు మొత్తములను వెచ్చించు అవసరం వుండదని ఆశిస్తున్నాను." రాయలసీమ జిల్లాలలో అతివృష్టి కురిసిందిగాని సకాలంలో కురియలేదు అనిమాత్రం చెప్పగలను. రైతాంగానికిగల యీ బాధల్ని ప్రభుత్వం తెలుసుకోకపోవడం చాలా శోచనీయం అని చెబుతున్నాను. ఈ సంవత్సరం వేరుశెనగలాంటి వ్యాపారపంటలు తీసుకోడానికి విత్తనాలు కొనడానికి రైతాంగానికి శక్తి లేకపోయింది. పండిన తిండిగింజలు సంవత్సరానికిగూడా సరిపోవడంలేదు. దీన్ని గమనించకుండా, రైతాంగం పరిస్థితి బాగానేవున్నది వారికి ఎటువంటి సహాయం అవసరం వుండదని చెప్పడం చాలా శోచనీయం.

The Hon. Sri T. VISWANADHAM:—హెచ్చుగా అవసరం లేదు.

9th March 1954]

Sri N. SIVARAMA REDDI:— హెచ్చుగా అవసరం లేదన్నారు. ప్రభుత్వభాషలో మాటలగారడీలో ఆకర్షణంగా వుంటుంది. రాయలసీమలో పంటలు బాగా పండాయని ఏ రాయలసీమ శాసనసభ్యుడైనా అనగలరా అని అడుగుతున్నాను. దీన్ని గమనించకుండా ప్రభుత్వం అనుసరించే విధానం ఏమిటి? హెచ్చు సహాయం అవసరంలేదని విశ్వనాథంగారు చెబుతున్నారు. రాయచోటి తాలూకా మినహా మిగతా అన్ని తాలూకాలలోనూ, ప్రభుత్వఅప్పులు కఠినంగా రాబట్టుతున్నారు. వ్యవసాయ సంస్కరణల విషయం తీసుకుందాం. చాలాకాలంనుంచి భూమిని సాగుచేస్తున్న కౌలుదారున్ని భూములనుండి వెడలగొట్టకుండా భూస్వాములపై ఏ కట్టుదిట్టాలు చేయలేదు. పోతే ఇనాముల విషయం తీసుకుందాం. కోటిరెడ్డిగారు not taken over inams లో rent reduction apply చేయవచ్చు. కడప జిల్లాలో సుమారు 90 not taken over inams వున్నవి. Rent reduction apply చేయడానికికూడా వీలుకాకుండా వున్నది. ఎందుకంటే Rent Reduction Act ప్రకారం యినాందారు account furnish చేయాలి. కాని యినాందార్లు account furnish చేయరు. ఈ పరిస్థితులలో రెవిన్యూ అధికారులు కూడా Rent Reduction Act apply చేయలేని స్థితిలోవున్నారు. భూములనుంచి రైతులను వెళ్ళగొట్టడం జరుగుతుంది. దీనిగురించి తాత్కాలికంగా యేమి చర్య తీసుకున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఒక ప్రక్కన expert ను నియమిస్తున్నాము అంటారు. రెండోవైపున యినాంలను రద్దుచేస్తే నష్టపరిహారం ఎక్కువగా యిచ్చుకోవాలంటారు. ఈ విధంగావుంటే సమస్యా పరిష్కారం ఏ విధంగాను ఆశించలేరని అనుకుంటాను.

The Hon. Sri T. VISWANATHAM:—పరిష్కారం ఎల్లాగో అవుతుంది.

Sri N. SIVARAMA REDDI:—Prohibition గురించి Congress High Command నుంచి వుత్తరువులు వచ్చే వరకు వేచి వుంటాం అని సంజీవిరెడ్డిగారు అన్నారు. ఈ నాడు దేశం కాంగ్రెసు నాయకత్వం కోసం ఎదురు చూస్తుందా అని అడుగు తున్నాను. ఈ నాడు ప్రొహిబిషను విఫలమైందనిదాన్ని రద్దు చేయడంవల్ల వచ్చిన

[illegible] ప్రాజెక్టులకు వినియోగించ వచ్చునని రామమూర్తి కమిటీ స్పష్టంగా ఘంటాపథంగా చెప్పినప్పటికి ఆలస్యం చేస్తూ యింకా [illegible] ఇదే కాలయాపనం వేచివున్నారని చెప్పడం [illegible]. ప్రొహిబిషన్ రద్దుచేస్తే రెవిన్యూ డెఫిసిట్ చాలవరకు పూడ్చి [illegible]. ప్రొహిబిషన్ రద్దుచేసినట్లయితే 45-46 సం లో ప్రొహిబిషన్ లేని [illegible] రాష్ట్రదేశంలో 4 కోట్ల 60 లక్షల ఆదాయం వస్తుందని [illegible] చెబుతున్నది. ప్రొహిబిషను రద్దు చేసినట్లయితే revenue deficit లేకుండాపోయి కొత్త పన్నులు వేయ నవసరం ఉండదు. మనది surplus budget అవుతుంది. ఇరిగేషను విషయంలో కే. సి. కెనాల్ ఆయకట్టుదారులకు తుంగభద్రా రిజర్వాయరు నుండి రెండవపంటకు నీరు అందీయవచ్చు. ఈవిషయం వెనుక సంజీవ రెడ్డిగారితో [illegible], పుల్లారెడ్డిగారు మనవి చేసినాము. కాని యింతవరకు [illegible] కనబడుటలేదు. రాయలసీమలో పరిశ్రమలు చాల వెనుకబడియున్నాయి. కడప జిల్లాలో ముఖ్యంగా పులివెందల తాలూకాలో భారతదేశములోకెల్ల ప్రసిద్ధిపొందిన పైరైట్సు గనులున్నాయి. ఇది 49 లో 20 వేల టన్నులు నుండి యీనాడు 5 వేల టన్నులకు పడిపోయింది. దీనిబట్టి రాయలసీమలోని గనులు ఏవిధంగా వున్నాయో గమనించ వచ్చు. నిరుద్యోగం వ్యాపిస్తోంది. ఈ గనుల పరిశ్రమ అభివృద్ధి కావాలంటే గోపాలరావుగారి రిపోర్టు ప్రకారం రంగులు లితోపోను పరిశ్రమలు స్థాపించాలి. పరిశ్రమల అభివృద్ధి పరచడానికిగాని మార్కెట్టోరియము యివ్వడానికి గాని వ్యవసాయ కూలీల పరిస్థితిని బాగుచేయడానికిగాని ఒక విధానం, ఒక కార్యక్రమం యీప్రభుత్వానికి లేనట్టు కనబడుతుంది కాబట్టి ఈ బడ్జెటును ఏమాత్రం అంగీకరించలేమని మనవి చేస్తున్నాను.

Sri N. S. RAMACHANDRA RAO:— అధ్యక్షా, యీ budget లో ఏమీ క్రొత్తతనములేదు. కాని ఒక క్రొత్తతనము మాత్రము స్పష్టముగా కనబడుతుంది. సుబ్రహ్మణ్యంగారి budget కును విశ్వనాథంగారి బడ్జెట్టుకును తేడావుంది. సుబ్రహ్మణ్యంగారి బడ్జెటు బరువుగావుంది. విశ్వనాథంగారి బడ్జెటు తేలికగావుంది. వేరే ఏది క్రొత్తతనము కనబడడములేదు. ముఖ్యంగా నేను నొక్కి చెప్పదలచుకున్నది Agency

9th March 1954] [Sri P. S. Ramachandra Rao

వాండ్ల అభివృద్ధిని గురించి కొండజాతులవారి శ్రేయస్సు కోసము కొంత డబ్బు కేటాయించాము. Agency వాండ్ల శ్రేయస్సుకొరకు కేటాయించిన మొత్తము చాల స్వల్ప మొత్తము. మలయప్పన్ committee వారి సిఫార్సులదృష్ట్యా చూచినట్లయితే ఆయన 10 సంవత్సరములలో సాధించదలచిన కార్యక్రమము కొనసాగించవలెనంటే ఏటా రెండు మొత్తము Agency వారి శ్రేయస్సుకొరకుగాను ఖర్చుపెట్టవలసియున్నది. ఇవాళ Agency ఆదివిజాతులవారి సౌకర్యాలకోసము కొంత డబ్బు కేటాయించబడినది. ఆడబ్బులో ఒక్కదమ్మిడీకూడా వాండ్లకు అందడము లేదు. Agency లోని ముఠాదార్లు గవర్నమెంటు ఉద్యోగులు ముఖ్యంగా forest ఉద్యోగులకు వెట్టిచాకిరులు చేయడానికి ఏలాంటి డబ్బు అక్కరలేదు. యీవేళ ముఠాదారులు జమీందార్లు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారంటే అది చాలకాలము నుండి వస్తున్నది ఆవెట్టిచాకిరిని నిర్మూలించవలసిన గవర్నమెంటు ఉద్యోగులు ముఖ్యంగా forest department వారే వెట్టిచాకిరి చేయించుకోవడమనేది చాల అన్యాయము. దీనిని గవర్నమెంటు వెంటనే అరికట్టవలెను. వారికి రోజుకు యే 4 లేక 5 అణాలువస్తు ఆ డబ్బును కంట్రాక్టర్లు ముఠాల పెద్ద చేతులలో పెట్టితే అది వారికి ముట్టడమే లేదు. మలయప్పన్ కమిటీవారు స్పష్టంగా యీ వెట్టిచాకిరిని వెంటనే రద్దుచేయడానికి ప్రభుత్వము తగిచర్యలు తీసుకోవాలని చెప్పినారు. ఐతే ఇంతవరకు ఏమి చర్యతీసుకోలేదు. బేల్‌చెట్టి అనే గ్రామములో వెట్టిచాకిరిచేయలేదని ఆగ్రామ మునసబు అక్కడ వారిని విపరీతంగా ఒత్తిడిచేసి బాధలుపెట్టుతున్నారు. వీరికి మద్దతుగా చింతూరు Police S. I., అంకినాడు Forest Officer అక్కడ వున్న ప్రజలు వెట్టిచాకిరి చేయడానికి నిరాకరించినందువల్ల వాండ్లను హింసించడము జరుగుతుంది. యీ విషయములో మంత్రి విశ్వనాథంగారి దగ్గరకు అక్కడ రైతుసంఘమువారు రావడము పెటిషన్లు యివ్వడము జరిగింది. ఐనప్పటికి వాండ్లపైన చర్యఏమితీసికోలేదు. యీలాంటి ఉదాహరణాలు చెప్పాలంటే పోలవరము నుండి పార్వతీ పురంవరకు లెక్కలేనన్ని చెప్పవచ్చు. Agency కొండజాతులవారు యీ బాధలకు గురిఅవుతున్నారు. వెంటనే ప్రభుత్వము యీ వెట్టిచాకిరీ రద్దుచేయడానికి పూనుకోవాలి. మలయప్పన్ కమిటీ 5 కోట్ల రూపాయలు సిఫారసు చేసింది. యీడబ్బు P.W.D. వాండ్ల అంచనాలప్రకారంవేశిన మొత్తము.

Sri P. S. Ramachandra Rao] [9th March 1954

P.W.D. వాళ్ల అంచనాలు సాధారణముగా రెట్టింపు వుంటుందని గమనించవలసిన విషయం. P.W.D. వాళ్లు అంచనాలను తగ్గించి నిర్ణయించుకోవాలి. ఈ స్థితిలో పరిశీలించినట్లయితే ఇక్కడవున్న నీటి వనరులను ఎక్కువ డబ్బుతో సాధించడము జరుగుతుంది. అక్కడ సాగుకు ఉపయోగపడే reserve forest ను unserve చేసి సాగుకు ఇవ్వాలని సిఫారసు చేశారు. ఇప్పటికి ఏమిచర్యలు తీసికోలేదనేది కనబడుతుంది. ఇక్కడవున్న ఉద్యోగస్తులుతాము జీతాలకోసము పని చేస్తున్నాము గాక కొండ జాతులవారి శ్రేయస్సు కొరకు (service is our motto) అనే ఉద్దేశముతో పని చేచేయిస్తే చాల శీఘ్రముగా పనవుతుంది. ఇలా సులయప్పన్ కమిటీలోని 7 గురు సభ్యులలో 2-3గురిని సంపాదించడం జరిగింది. యీకమిటీవారు agency గ్రామాలలో తిరిగి అక్కడి కొండజాతులతుకలసి వాళ్ల కష్టసుఖాలను విచారించడానికి కృషిచేశారు. అలాంటి సులయప్పన్‌ను ఈ రాష్ట్రానికి తీసుకోడానికి ఏలాంటి కృషి చేయలేదు. మనకు అక్కరరాని officers అనేక మంది పెద్దఉద్యోగులను redtapism కు అలవాలంగా వుండే వాళ్లను తీసుకున్నారు. సులయప్పలాంటి ఉద్యోగులను తీసుకోలేదు. శ్రీవాత్శా శ్రీమన్నారాయణశాస్త్రి forest r... ను ఫారెస్టు ఉద్యోగులను లోబరచుకొని కుంకాల forest ను కాజ... గ్నాడని దానిని అరికట్టాలని గతసమావేశములో చెప్పివున్నాను. ఇప్పటికి ప్రభుత్వము ఏమి చర్య తీసికోలేదు. 7-8 లక్షల రూపాయల కలపను అపహరించడము జరిగింది.

P.W.D. tanks రెడ్డి గణపవరం ఆంకమ్మ...గారావు వగైరా గ్రామములలోను ఇంక కొన్ని గ్రామాలలో 4-5 సంవత్సరాలక్రితం తెగిపోయి ఎందుకు పనికిరాకపోతే వాటిని ఇంతవరకు మరమ్మతు చేయలేదు. గోదావరి నీటిని engines పెట్టి తోడుకోడానికి అనుమతివ్వాలి. అట్లు నీటిని ఉపయోగించుకున్నవారికి revenue department వాళ్లు 6-7 రెట్లు penalty వేస్తున్నారు. యీ సంవత్సరం వెంటనే రైతులందరు మహజర్లద్వారా పెటిషన్‌లద్వారా interviewలలో చెప్పినాకూడ నిర్లక్ష్యము చేశారు. వెంటనే యీ పెనాల్టీలను రద్దుచేయాలి. గోదావరి నీటిని తోడుకోడానికి pumping scheme పెట్టాలని కోటిరెడ్డిగారు ఆప్రాంతానికి వచ్చినపుడు ఈవిషయమైచెప్పి ఆ ప్రదేశము చూడమని కోరగా ఆయన కారులో నుంచి బయటికి కూడ రాలేదు.

ఒక్కడున్న రైతులు యిచ్చెడబ్బుతో ఈ scheme ను ప్రారంభం చేయవచ్చు గనుక investigation చేయుమని చెప్పితే డబ్బు వున్నవారి బాగుమాస్తే డబ్బులేని వాండ్ల స్థితిగతులు ఎవరు విచారించాలని చెప్పి వెళ్లిపోయినారు. వెంటనే దీని విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri P. GUNNAYYA :— అధ్యక్షా, యీ budget ను present చేసిన విశ్వనాథంగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కాని శ్రీకాకుళం జిల్లాలోని చీపురుపల్లి చాలా వెనుకబడి వున్నదని వారికి తెలుసు. చీపురుపల్లి తాలూకా వెనుకబడిన తాలూకా అని Finance Minister గారికి, ప్రకాశం పంతులుగారికి కూడ తెలుసు. ఆలాంటప్పుడు చీపురుపల్లెకు ఉపయోగములేని స్థలంలో నారాయణపురం దగ్గర scheme వస్తుందని చాల విచారిస్తున్నాను. బొబ్బిలితాలూకా వేగావతినదికి వారాదివద్ద ఆనకట్ట కట్టించినందువల్ల 40 గ్రామాలకు ఉపయోగపడి కొన్ని వేల ఎకరాలలో అన్ని పంటలుపండును. చీపురుపల్లి తాలూకాలో నందివాడదగ్గర కట్టడానికి ప్లానువున్నారని తెలుసు. కాని నారాయణపురం దగ్గర కట్టడానికి నిశ్చయమైంది. దీనివల్ల ఏ 10-15 గ్రామాలకు ఉపయోగముంటుంది. నందివాడదగ్గర కట్టిన కనీసము వందగ్రామాలకు ఉపయోగకరంగా వుంటుంది. కనుక విశ్వనాథం గారిని, ప్రకాశంగారిని నందివాడదగ్గర కట్టుమని ప్రార్థిస్తున్నాను. అదిగాక చీపురుపల్లి తాలూకాలో చిన్నచిన్న నీటివాగులు ఉన్నాయి. ఈవాగుల నీరు చెరువులోకి వచ్చేటట్లుగా ఏర్పాటుచేయుమని, మద్రాసు ప్రభుత్వము నుండి, అనేక దరఖాస్తులు ప్రభుత్వానికి పంపుతూవస్తున్నాము. పాతబస్తే ఆనే మధుపానమును 5 లేక 6 వేల రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మతు చేస్తే, ఆ ప్రాంతపు చెరువులనుండి కనీసము మూడువేల యకరాల భూమి తడిచి రెండుపంటలు పండటానికి అవకాశం వున్నది. వెంటనే ప్రభుత్వంవారు యీ విషయములో ప్లానుకొని పనిచేయించి, ఆ ప్రాంతపు రైతులకు యిబ్బందులు తొలగించాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముశిడివలస వూరచెరువు మొదలుకొని శిగడాం ఫాయ్స్యావాగుకు 10 వేలు ఖర్చుపెట్టి బండ్ త్రవిస్తే, జగన్నాథపురం, కొత్తపేట, శిగడాము, విద్దాము, మొదలగు 8 గ్రామముల చెర్వులకు సదరుబండ్ నీరువెళ్ళి

Sri P. S. Ramachandra Rao] [9th March 1954

సుమారు నాలుగైదు వేల యకరాలభూమిలో రెండు పంటలు పండటానికి అవకాశం వుంది. ఇప్పుడు [illegible] ఎక్కువపంటలు పండేటట్లుగా, [illegible] చేయాలి- ఆ ప్రాంతపు రైతుల కష్టాలకు [illegible] పాలకొండ మరమ్మత్తుచేయిస్తే ఆ గండి ద్వారా కనీసం కొన్ని వేల యకరాలభూమి సాగుఅవుతుంది. యీ గండిని [illegible] మూడు సంవత్సరాలనుండి, ప్రభుత్వంవారి దగ్గర pending లో వున్నది. దీనినికూడ త్వరలో పూర్తిచేయించి ఆ ప్రాంతపు ప్రజల యిబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా కాన్స్టిట్యూయన్సీలో 320 గ్రామాలు వున్నాయి. ఆ [illegible] ప్రాంతములో చూచినా, ఒక road లేదు. ప్రజలు అనేకసార్లు ప్రభుత్వమునకు, అక్కడి జిల్లాకలెక్టరుకు, జిల్లాబోర్డు ప్రెసిడెంట్లకు దరఖాస్తులు పెట్టుకున్నారు. బల్జిపేటనుండి సుందరవాడ వర్ధవాలు మీదుగా రాజాంపోయే రోడ్డుకు నిర్మిస్తే అక్కడివారికి చాలా ప్రయోజనముగా వుంటుంది. ఎందుకంటే, బలిజపేటలో సంత అక్కడ బాగా జరుగుతుంది. ఒక లక్షరూపాయలవరకు ఆసంత జరుగుతూ వుంటుంది. మూడుపల్లెలనుండి అనేకమంది రైతులు, కూలీలు ఈసంతకు వస్తూవుంటారు. సరియైనత్రోవ లేకపోవుటచేత ప్రజలు చాలా కష్టపడుచున్నారు. అక్కడ రోడ్డువేసేటట్లయితే-ఆ ప్రాంతపు ప్రజలు తగిన సహాయం చేయటానికికూడ సిద్ధముగావున్నారు ఆలాంటి రోడ్డుసౌకర్యం ఆ ప్రాంతపు ప్రజలకు ప్రభుత్వం చేయవలెనని మనవిచేస్తున్నాను. ఇప్పుడు శిగడాంనుంచి, చీపురుపల్లి పోయేరోడ్డు ఒకటి, శిగడాంనుండి సర్వేశ్వరం మీదుగా ఒకరోడ్డు వేయిస్తే చాలా సౌకర్యంగా వుంటుంది. శిగడాంలో చాలామంది వ్యాపారస్తులు వున్నారు. అక్కడ రోడ్డువేయిస్తే- అచ్చట వ్యాపారస్తులు ఇతరచోట్లకు వెళ్ళి రావటానికే ఆప్రాంతపు ప్రజలకు చాలావీలుగా వుంటుంది. ఆరోడ్డునుగూడా ప్రభుత్వమువారు వెంటనే పూర్తిచేయించి అచ్చట ప్రజలకు తగిన సౌకర్యాలు చేయించాలని, మనవి చేస్తున్నాను.

నాగవళి పేరు పొంగి పార్వతీపురం తాలూకాలో చోళపదంగ్రామములో 300 ఎకరములు గిజబ మొదలగు గ్రామములలో 200 ఎకరములు మేటలు వేసి పోయినవి. అవితీయించే విషయంలో ప్రభుత్వమువారు

[9th March 1954] [Sri P. S. Ramachandra Rao

అనేక సార్లు చెప్పుకున్నాము. రైతులు ఇంత వరకూ, మొరపెట్టు కొనేవున్నారు. వారికి తగిన సౌకర్యాలు చేయలేదు. కాబట్టి వారు కోరిన సౌకర్యాలు చేయాలని, ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను. బంజరు భూములను పేదవారికి యిస్తామని చెప్పుతున్నారు. కాని, శ్రీ ప్రకాశంపంతులుగారు హరిజనుల విషయములో ఎప్పటి నుండియో, ఉపకారం చేస్తామని, చెప్పుతున్నారు. ఆవిధంగా ఇప్పుడు పంటఫలించె రోజులు వచ్చాయి. కాబట్టి ప్రభుత్వమువారు హరిజనుల విషయములో 100 కి 70 వంతులైనా భూములను యిచ్చి మిగతా భూములను కూలీలకు యివ్వాలని, నేనుకోరుతున్నాను. హరిజనులకు ఇండ్లు కట్టుకొనేందుకు, నివేశన స్థలాలు యివ్వటము లేదు వారు ఇండ్లు కట్టుకునేటందుకు తగిన అవకాశాలు కలిపిస్తారని నమ్ముతున్నాను.

ఇండ్ల స్థలాల కోసము బొబ్బిలి తాలూకా పెదపెంకి గ్రామము లోని కొందరు హరిజనులు దరఖాస్తులు పెట్టారు. 1200 రూపాయలు deposit కూడ కట్టారు. వారికి యింతవరకు, స్థలాలు యివ్వలేదు. అక్కడ ప్రభుత్వ అధికారులకు చెప్పుచునే యున్నాము. వారియిబ్బందులను తొలగించవలసినదిగా ప్రభుత్వంవారికి మనవిచేస్తున్నాను.

అదేవిధంగా ధత్తిరాజేరు హరిజనులు ఇండ్ల నివేశస్థలములకు 600 రూపాయలు డిపాజిట్ చేసియున్నారు. వారికిగూడా స్థలముత్వరలో యిప్పిస్తారని ఆశిస్తున్నాను. పినపెంకినుంచి రాజేరు వందిగ్రామ మీదుగా తెర్లాముకు, ఒకరోడ్డు వేయించి అచ్చటి ప్రజల కష్టములను తొలగించ వేడుచున్నాను.

The House adjourned to meet again at 11 A.M. on Wednesday the 10th March 1954.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 10th March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the Clock. The Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS.

Construction of the Krishna Regulator cum Road Bridge.

* 261-A Q—Sri P. KOTAIAH :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to entrust the contractors with the construction of the Krishna Regulator Road Bridge or take it up themselves ?

The Hon. Sri N. SANJEEVA REDDY :—The work is proposed to be executed on contract.

Supreme Court Judgment on the Acquisition of Private power supply schemes.

* 261-B Q—Sri S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the steps that are being contemplated upon in pursuance of the Supreme Court Judgment, declaring that the acquisition of Private Power Supply schemes by the Government in the State is invalid ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— The matter is under consideration.

Immovable property of Government servants.

*262 Q.—Sri G. SIVASANKARA REDDY :—Will the Hon. the Chief Minister be pleased to state :

[10th March 1954

(a) whether Government servants are required to take the previous sanction of the State Government before they could earn or acquire any immovable property; and

(b) if so, the procedure followed to detect the defaulters?

The Hon. Sri T. PRAKASAM :—

(a) Government servants are required to take the previous sanction of the Heads of Departments or the State Government, as the case may be, for acquiring any immovable property other than for the purpose of residence, if its value exceeds Rs. 200.

(b) Every Government servant is required to submit to the Government or other prescribed authority before the 15th January of each year a statement containing full particulars about all immovable property held or acquired by him or by his wife or by any member of his family living with or in any way dependent upon him at the close of the preceding calendar year. Any attempt to mislead and any failure to give full and correct information will render him liable to dismissal from public service.

Sri C. SUBBARAYUDU:—ఇప్పుడు ఈ rule ను Government servants ఎంతవరకు అనుసరిస్తారో కాస్త విచారిస్తారా?

The Hon. Sri T. PRAKASAM :—ఇది విచారించడం కష్టమనే సంగతి ప్రశ్న వేసినటువంటి వారికి తెలుసును. అయినప్పటికీ, అడిగారు కనుక కనుక్కొని చెపుతాను.

Sri T. NAGI REDDI :— Immovable property ని acquire చేయడంలో defaulters ను detect చేయడమనేటటువంటిది కష్టమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని సులభము చేయడానికి ఏదైనా పద్ధతి అవలంభిస్తారా? అవలంబిస్తున్నట్లయితే, ఆ పద్ధతి ఏమిటి? అవలంభించక పోయినట్లయితే ఈ కష్టతరమైన దానిని సులభముగా ఎట్లు చేయగలుగుతారు?

10th March 1954]

The Hon. Sri T. PRAKASAM:—దీనికి మార్గము Opposition Leader గారే చూపిస్తారని నమ్ముచున్నాను.

Sri T. NAGI REDDI:— నేను చూపించునట్టి మార్గాన్ని ప్రభుత్వము ఆచరణలో పెడుతుందనే హామీ ఇస్తుందా ?

The Hon. Sri T. PRAKASAM:—ఆచరణ లో పెట్టడానికి అవకాశమున్నవన్నీ పెడుతున్నాము.

Sri P. PUNDARIKAKSHACHARYULU:— ఇది వరకు ప్రభుత్వము కోటీసుకు ఈలాంటి defaulters ఉన్నట్లు reports వచ్చాయా ? వచ్చిఉంటే, వాటిమీద చర్యతీసుకొన్నారా ?

The Hon. Sri T. PRAKASAM:—దానికి వేరేప్రశ్న వేస్తే, కనుక్కొని చెబుతాను.

Sri S. VEMIAH:—అయ్యా, Government servants మాత్రమే కాకుంటే, వాళ్ళభార్యలు, ఇతరబంధువులు acquire చేసి నట్లయితే, అటువంటి వాటిని దర్యాప్తు చేయడానికి వీలుఉన్నదా?

The Hon. Sri T. PRAKASAM;—వీలున్నదని అను కొంటాను.

Sri G. SIVASANKARA REDDI:—ఈ ఉత్తరువు అమ లులో వున్నప్పటికీ చాలామంది పలువిధములుగా దీనిని ఉల్లంఘించారనే విషయము ప్రభుత్వమునకు తెలుసునా? తెలిసినట్లయితే ఉన్నత అధికారు లను నియమించి దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri T. PRAKASAM:—అటువంటి ప్రయత్నము ఇప్పుడు ఏమీ చేయము. సాధ్యమైనంత మట్టుకు ఇవి జరగకుండానే చూస్తున్నామని, ఉద్యోగములో ఉండేవాళ్లు ఉద్యోగముమీద ఆశ ఉండేటటువంటి వాళ్లు ఈ rule ప్రకారం నడుచుకుంటున్నారనే అను కొంటున్నాను.

Sri K. RAJAGOPALA RAO:—శాసన సభ్యులను, మంత్రులను కూడా ఈ list లో చేర్పిస్తారా ?

Mr. SPEAKER:—It does not pertain to the question.

Sri K. RAJAGOPALA RAO:—It is quite relevant. Sir.

Mr. SPEAKER:—No.

Remuneration to the Census enumerators in Andhra Districts.

* 263 Q:—Sri K. KRISHNA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(*a*) whether the Census enumerators for the Census of 1951 in Andhra districts have not been paid the remuneration due to them;

(*b*) if so, the arrears of remuneration pending disbursement; and

(*c*) when the entire amount is proposed to be disbursed?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(*a*) The payment of remuneration to enumerators for the Census of 1951 was completed in the districts of Krishna, West Godavari, East Godavari and Srikakulam. A small number of enumerators in the districts of Visakhapatnam, Nellore, Chittoor, Guntur, Cuddapah, Kurnool and Anantapur have not yet been paid the remuneration due to them as their whereabouts are not traceable.

(*b*) The arrears of remuneration are as follows:— Visakhapatnam Rs. 105/-; Nellore Rs. 74/-; Chittoor Rs. 33/8/-; Guntur Rs. 61/-; Cuddapah Rs. 87/9/-; Kurnool Rs. 867/- and Anantapur Rs. 26/-.

(*c*) Instructions were issued by the Collectors concerned to the Tahsildars and other subordinate officers to find out the correct addresses and whereabouts of the enumerators to whom the remuneration is due and disburse the payment.

10th March 1954]

Sri K. KRISHNA RAO:—అధ్యక్షా, ఈ census enumerators జిల్లాబోర్డు సర్వెంట్సుగా కాక గవర్నమెంటు సర్వెంట్సుగా కాని local board servants గా కానిప్పుడు ఇవ్వవలసిన వారి కవాలిలోవ్పుడు జనము ఎట్లా సంభవిస్తుందండి?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇవ్వవలసినవి చాలా చిన్న చిన్న మొత్తాలు. పైగా వాళ్ళు అనేకమంది ఇళ్ళకు యింకా ఎక్కడెక్కడికో మార్చబడ్డారు. వారి అడ్రసులు సరిగా తెలియలేదు. పైగా యివి చిన్న మొత్తాలు గనుక ఎవరెవరికి ఎక్కడెక్కడికి ఎంతెంత పంపాలో కనుక్కోవడం కష్టమని యివి అపుదల అయినవి. వాళ్ళ అడ్రసులు తెలియగానే disburse చేస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఈ enumerators యొక్క మార్పులను గురించి కనుక్కోవడం కష్టమని మంత్రిగారు యింతకుముందే చెప్పారు. జిల్లాబోర్డువాళ్లను జిల్లాలో ఎక్కడికి మార్చబడ్డారో తెలుసుకోవడం కష్టమౌతుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— కొందరు కొంత వరకే ఉద్యోగాలలోకూడా వుండివుం . ఇలాంటివాళ్ళు ఎక్కడెక్కడికో పోయివుంటారు. వాళ్ళందరి అడ్రసులు కనుక్కోవడమంటే, చాలా యిబ్బందులుంటాయి. ఇబ్బందులు లేకపోతే పరవాలేదు. ప్రిల్లందరికి ఈ చిచ్చిన్న చిన్న మొత్తాలు పంపడమనేది కష్టం. These are small amounts, and naturally it must be treated to concern only with very small number of people.

Sri. T. NAGI REDDI:— చిన్నజీతాలు తీసుకునేవారికి, అవి చిన్న మొత్తాలు అయినప్పటికీగూడా, రెండు సంవత్సరాలయినప్పటికీ వారికి యివ్వలేదు. వారికి అవిత్వరలో అందేటట్లుగా చేస్తే, వారు సంతోషించరా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వచ్చే చిక్కు ఈ చిన్నజీతాలవాళ్ళదే కాబట్టి అవిత్వరలో యివ్వమని ఆర్డర్లు ప్యాసుచేశాము.

[10th March 1954

Sri T. NAGI REDDI:— ఒక చిన్న కాగితము పెట్టుకుంటే అని త్వరగా యిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అలాంటి అవసరాలువున్నాయి, దాన్ని apply చేస్తే, వెంటనే యిస్తారు. లేకపోతే విధిగా వెంటనే యివ్వడానికి ప్రయత్నించెస్తారు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:-అధికార్ల యొక్క countersignature వుంటే నేకాని, యివ్వటానికి వీలుండకు అనే కారణము ఒకటి వుంది. అది లేకపోయినందువల్ల యివ్వడం ఆగిపోయిందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— Countersignature ద్వారా ఈ మొత్తాలు disburse చేయడం మంచిదే.

Sri R. SIDDANNA GOWD:— Claim చేసే వుపాధ్యాయుల యొక్క అజాగ్రత్తవల్ల ఈ మొత్తాలు యివ్వబడలేదా, లేక ఆఫీసులలోవున్న సిబ్బందియొక్క అవకతవకలవల్ల యింతకాలంగా యివ్వబడలేదా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— రెండూ కావచ్చుంది.

Sri K. RAJAGOPALA RAO:— ఈ remuneration వ్యవహారం ఎల్లావున్నా, ఉపాధ్యాయులను compel చేయవద్దని చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారు. అటువంటప్పుడు దీనికిగాను ఆ సమయంలో ప్రత్యేకమైన staff ను వేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

The Hon Sri N. SANJEEVA REDDI:— ఎప్పుడో పది పండ్లకొకసారి వచ్చేదానికి, ప్రత్యేకంగా staff ను వేయడమంటే, అది ఖర్చేగాని మరేమియుండదు. అందువల్ల ఆ విధంగా వేయడం దుస్సాధ్యమైన సంగతి.

Cultivation of the Tank Bed Lands.

* 264 Q.—Sri K. KRISHNA RAO :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state.

(a) Further to the answer to the unstarred question No. 175, dated 24-7-1953, in the Madras Legislative Assembly, the reasons banning cultivation of the tank bed lands in fasli 1362, which had been under continuous occupation and cultivation from 1945 to 51; and

(b) if so, whether the Government will take steps to restore the position as it existed prior to 1951 ?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) It is not a fact that cultivation of the tank bed lands in Penubarthi village, Nellore district was banned only in Fasli 1362. The cultivation of these lands was prohibited even in 1921 and the encroachments were being treated as objectionable and penalized every year.

(b) Does not arise.

Sri K. KRISHNA RAO :— ఆర్యా, 144 వ సెక్షను సమయంలో "apprehension of peace" అనే దాన్ని ban చేశారు. ఇప్పుడు ఆ "apprehension of peace" అనేది ఏమీ లేదు. ~~ఈసమ~~ యంలో అంతా landlords rowdism against landless labourers వల్ల జరిగింది కాబట్టి, అది విచారించి ఆ ban ను lift చేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఆ సంగతి నాకు తెలియదు. విచారిస్తాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— ఈ tank beds cultivation వల్ల తగువులకు కారణము అవుతున్నది. tank beds అంటే abolished tank beds క్రింద cultivation జరుగుచున్నది. ఈ cultivation G. M. F. campaign క్రింద యీ beds లో

సాగుచేయుచున్నారు. కొన్ని ఎస్టేట్సులో కూడా tank beds పట్టాలకు యివ్వబడివున్నవి. ఈ cultivation విషయములో తగవులు లేకుండా సక్రమమైన పద్ధతిని ప్రభుత్వం అనుసరిస్తుందా?

The Hon. Sri K. KOTI REDDI :— పట్టాలకివ్వబడిన భూముల విషయములో encroachments ఎక్కడకూడా వుండవు. ప్రభుత్వం penalties కూడా వేయడములేదు. ప్రభుత్వమునకు ఏవైనా భూములు అవసరమైనయెడల వాటికి compensation యిచ్చి ఆ భూమిని తీసుకోవలసి వుంటుంది. తక్కిన విషయాలనుగురించి యిదివరకే నేను చెప్పాను. అయినప్పటికి యీ tank bed cultivation కొన్ని tank beds గవర్నమెంటుకు అవసరమని తోచినచోట్లలో కూడా నిలుపివేయకుండా చేయమంటే, దాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri S. VEMIAH :— పెనుబర్తి గ్రామములో సుమారు 200 ఎకరాలు భూమి, నీరు ఏమాత్రము లేక సాగుచేస్తున్నది. ఆ భూమిని ఇంజనీర్లుకూడా చూచివెళ్ళారు. ఆ భూమిని dry cultivation చేయటానికి ప్రభుత్వం అర్డరుయిస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :— ఆ భూమి విషయంలో cultivation కు ఆక్షేపణ లేకుండావుంటే, చేస్తేచేయవచ్చు. ఈ tank bed lands cultivation చేసే విషయములో 2, 3 కారణములు నేను యిదివరకే చెప్పాను. ఆక్షేపణలు వచ్చినయెడల అది cultivation చేయకూడదు. ఆక్షేపణలువస్తే, దాన్నిగురించి ఆలోచించి చేస్తాము.

Sri B. SANKARAYYA :— ఈ tank bed lands లో cultivation చేస్తే, కొన్నిటికి penalties వేస్తాము అని మంత్రిగారు చెప్పారు. అసలు ఈ cultivation విషయంలో position అంతా review చేస్తామని అంటున్నారు. కాబట్టి ప్రస్తుతానికి ఈ penalties వేయకుండా ఆపుదలచేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :— Penalties వేసే విషయంలో cultivation కు ఆక్షేపణకరంగావుండే భూములకు,

ఉన్నవి statutory penalties కావు, penalties విధించవచ్చును. penalties బాకీగా వేయకపోతే. కల్పిస్తుంది. ఇతర విషయాలంలో కూడా ప్రత్యేకంగా ఆక్షేపణకరంగా ఉండే భూములు, వాటి గవర్నమెంటు eviction notice యిచ్చి స్వాధీనం చేసుకోవడం వుంటుంది.

Sri D. LAKSHMAYYA :—గ్రామప్రజలందుకు ఆక్షేపణ చెప్పనప్పటికి, భూములను రాజకీయబాధితులు అనే పేరుతో పట్టాలు యిచ్చారు. ఆ భూములు యివ్వడం వల్ల ఆ గ్రామప్రజలందరికి యిబ్బందికరంగా వుంటుంది కాబట్టి, అది ప్రభుత్వం రద్దు చేస్తుందా?

The Hon. Sri K. KOTI REDDI :— గ్రామస్థులందరికి ఆక్షేపణ లేదని తెలిసియే ఆ భూములు రాజకీయబాధితులకు ప్రభుత్వం యిచ్చివుంటుంది.

Legal Assistance to the Harijans in the State.

* 265 Q.—Sri S. VEMAYYA :— Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) the number of cases in which the Government have given legal assistance to the Harijans in the State against the caste Hindus ;

(b) whether the Government received the report of Judicial Reform Committee or not ; and

(c) whether the copies are available to the public ?

The Hon. Sri T. VISWANATHAM :—

(a) Legal assistance was given to the Harijans in Srikakulam District in one case under the Removal of Civil Disabilities Act and the case was finally compromised by the parties without consulting the Collector or the Police.

(b) No such Committee was constituted by the Government.

(c) The question does not arise.

(a) Removal of Civil Disabilities Act క్రింద శ్రీకాకుళం జిల్లాలో ఒక కేసులో గవర్నమెంటు హరిజనులకు సహాయముచేశారు. కాని ఆ కేసులో చివరికి కలెక్టరుగాని, పోలీసువారినిగాని సంప్రదించకుండానే, రాజీజరిగింది.

(b) Judicial Reform Committee యొక్క రిపోర్టు వున్నదా అంటే, అటువంటి కమిటీ ప్రభుత్వమువారు ఏర్పాటుచేయలేదు.

(c) జవాబు చెప్పడానికి ఏమీ లేదు

Sri S. VEMIAH :— రాష్ట్రం మొత్తముమీద ఒకే ఒక కేసు వచ్చింది. కాబట్టి ఈ విషయములో అనేక-చోట్ల Collectors కు ఈ legal assistance కొరకు apply చేసినప్పటికిగూడా అటువంటి సహాయము లభించడములేదు. అటువంటప్పుడు deserving cases నైనా take up చెయమని క్రింది వుద్యోగస్థులకు instructions యిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM :— ఆ పనిచేయడం ఇదివరకే జరిగింది.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఆవుత్తరువులు పంపిన తరువాత legal assistance యిచ్చినట్లుగా ఎన్ని కేసులలో రిపోర్టువచ్చింది? composite State లో వున్నప్పటినుంచి కూడా, ఈ ఒక్క కేసేనా?

The Hon. Sri T. VISWANATHAM :— లేదు, లేదు. కలెక్టరుకు apply చేస్తే, ఆయన సహాయము యిస్తాడు. వచ్చినవో లేదో తెలియదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Legal assistance యివ్వమని conditions తో వుత్తరువులు వున్నవా?

The Hon. Sri T. VISWANATHAM :— ఉత్తరువులలో అటువంటి conditions ఏమీలేవు. అయితే అది సరియైన కేసుగా

March 10th 1954]

వుండాలి. Deserving case గా వుంటే ఆలెక్టరు తప్పకుండా legal assistance యిస్తాడు.

Sri S. NARAYANAPPA:— ఈ legal assistance ప్రభుత్వం ఒక్క హరిజనులకే యిస్తారా? లేక యితరులెవరికైనా కూడా యిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— ఇప్పటికిప్పుడు కేవలం హరిజనులకుమాత్రమే యివ్వడమవుతున్నది.

Sri G. SIVASANKARA REDDI:— ఇలాంటి legal sasistance లభ్యమవుతుందనే సంగతి జిల్లాలలో హరిజనులకు తెలియకుండా వున్నది కాని ఈ సంగతి విరివిగా ప్రచారం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri T. VISWANATHAM:— Director of Publicity ని అడుగుతున్నాము. పత్రికలలో వేస్తాము. శాసన సభ్యులు ముఖ్యంగా వారివారి నియోజకవర్గాలలో చెబితే చాలా బాగుంటుంది.

Sri T. NAGI REDDI:— శాసన సభ్యులు వారినియోజక వర్గాలలో తప్పకుండా చెబుతారు. కేసులు మాత్రము ఎక్కువగా వెళ్ళవి. పంపిస్తాముకూడా. కాని నయాతీరంగా ఒకటికాకుండా, ఒకటి పక్కన రెండు సున్నలుగూడ పెట్టటానికి ప్రభుత్వం సహాయము చేస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— సరిగా ను, నమ్మకంగాను ప్రచారంచేస్తే, గవర్నమెంటు కేసులలో ప్రభుత్వం తప్పకుండా సహాయము చేస్తారు.

Sri P. VENKATASUBBAYYA:— Legal assistance యివ్వాలనే G. O. ను ఎటువంటి కేసులలో అమలుపరుస్తారండీ?

The Hon. Sri T. VISWANATHAM:— హరిజనులు ఎక్కడైతే పేదవాళ్ళైవుండి లాయర్లను పెట్టుకోవటానికి అవసరమై

వుంటుందో, అటువంటివారి విషయములో ఉన్నిచోట్లగూడా కలెక్టర్లు ఆలోచించి సహాయము చేస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— హరిజనులకోసం అంటే, హరిజనులలో ధనికులు, పేదవాళ్ళు అనే విచక్షణలేకుండా హరిజనుల కేసులన్నిటిలో సహాయముచేయాలని ప్రభుత్వం ఉత్తరువులు పంపిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— లాయర్లను పెట్టుకోగలిగిన హరిజనులకుగూడా మీకు తోచిన లాయర్లను పెట్టుకుంటారో, లేదో, దానికి సమాధానం నేను చెప్పలేను, లాయర్లను పెట్టుకోలేనివారికి సహాయం కావాలంటే యిస్తారు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఇటువంటప్పుడు ఈ Legal assistance పేద హరిజనులకు అనే వారికేనా?

The Hon. Sri T. VISWANATHAM:— ఆ విషయం గురించి నేను యిదివరకే ఎన్నోసార్లుచెప్పాను. వేరేప్రశ్న వేయండి.

Sri K. RAJAGOPALA RAO:— కృష్ణా జిల్లాలో గుడివాడ తాలూకాలో ఒక గ్రామంలో హరిజనులు అక్రమంగా భూములు ఆక్రమించారని హరిజనులమీద అన్యాయముగా కేసుపెట్టింది. హైకోర్టువారు ఆ భూములు హరిజనులకు యివ్వమని తీర్పుయిచ్చారు. ఆ భూములను యివ్వమని ప్రభుత్వానికి పిటిషను పెట్టుకున్నారు. ఆ భూములను ప్రభుత్వం త్వరలో యిప్పిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:— హైకోర్టులో తీర్పు చెప్పిన దానికి, యిక ఆలస్యము చేయటానికి యేమున్నదని.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అయ్యా, ఈ legal assistance కావాలని అడిగినప్పుడు, అక్కడ వున్న అధికారులు Caste Hindus అయినందువల్ల, వారి విషయంలో గూడ శ్రద్ధాలోపం వుండడమువల్ల, ఆ cases గురించి చాలామటుకు applications అధికారంవున్నను వస్తున్నాయి. అధికారులు Caste Hindus కాబట్టి, హరిజనులను ఏడిపిస్తున్నారు. ఈ సంగతి తెలుసునా?

March 10th 1954]

ఇంతకు ఆ G. O. వారికి వుద్దేశింపబడినది కదా, వారి విషయంలో ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri T. VIWSANATHAM:— గౌరవ సభ్యులు చెప్పినట్లు సరుగా యిక్కడకు applications ఆ cases గురించి యేమీరాలేదు. కాని, గౌరవసభ్యుడు ఆవిధంగా చెప్పినట్లయితే, ప్రయోజనం యేమీవుండదని నేను అనుకొంటున్నాను.

Sri SAKA VENKATA RAO:— ఈ legal assistance సరియైన cases లో మాత్రమే యిస్తారని మంత్రిగారు సెలవిచ్చారు. అవి సరియైనవి అవునో, కాదో అని మొట్టమొదట, judgment ఇవ్వకుండగనే, యెట్లా తెలుస్తుందో చెప్పగలరా ?

The Hon. Sri T. VISWANATHAM:— మొట్టమొదట, judgment యివ్వకముందే అది *prima facie case* అని తెలుసుకోలేకపోతే యెట్లా చెప్పండి.

Sri P. PUNDARIKAKSHACHARYULU:—మెంబర్లు ప్రచారంచేసి, యే కేసులలో legal assistance యిచ్చుటకు వీలున్నో వాటిని ప్రభుత్వ notice కు తీసుకురావలెనని మంత్రిగారు అన్నారు. దానిలో ప్రభుత్వపక్షు మెంబర్లు విన్నీ, ప్రభుత్వ వ్యతిరేకపక్షు మెంబర్లు అనిన్నీ విచక్షణ చూపకూడదని ప్రభుత్వమునకు వుద్దేశ్యముకలదా ?

The Hon. Sri T. VISWANATHAM:— ఆ చార్లుగారు పై జవాబులను సరిగావిననందువల్ల, వారి మనస్సులో వున్నదానికి ప్రశ్న వేశారు. నేను ఆవిధంగా చెప్పలేదు.

Sri R. SIDDANNA GOWD:— అయ్యా, ఇటీవల అనంతపురం జిల్లాలో హారిజనులమధ్య తదితర హిందువులమధ్య బంజరుభూముల విషయంలో అనేక తగాదాలు కోర్టులోవున్నవి. వాటిలో యెన్ని కేసులకు legal assistance యిచ్చినారో మంత్రిగారు తెలిపెదరా ?

The Hon. Sri T. VISWANATHAM:— అది యీవిధంగా అడగడంకాదండి. అనంతపురంలో యీవిధంగా ఫలానా ఫలాన వారికి మధ్య జరిగింది. దీనివిషయంలో Collector కు application

పెట్టుకొన్నారు. అవిచెప్పి అనుకుంటే, దానికి చేయవలసిన కార్యక్రమము చేస్తాము.

Provision of Houses to Harijans in Srikakulam District.

* 266 Q.—Sri P. GUNNAYYA :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state :

(a) in how many villages the homeless Harijans have been provided with houses in Srikakulam district; and

(b) how many are still to be provided?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) and (b) :- Acquisition in 31 villages and assignment proposals in 3 villages have been initiated. 24 of the acquisition proposals are in various stages of acquisition like the submission of 4 (1) or 6 notifications or sanction of award etc. In one case of the village of Konada of Parvatipur taluk house sites have been granted. The remaining 6 cases are under preliminary investigation stage. Of the three assigment cases, the sites have to be laid out into plots and assigned in two cases and the classification of the land into village site has to be made before assignment in the third case.

అధ్యక్షా, ఇల్లులేనివారికి యిల్లుకట్టించలేదు కాని, కొంతవరకు వారికి యింటిస్థలాలను చూపిస్తున్నాము శ్రీకాకుళం జిల్లాలో 31 గ్రామాలలో land acquisition proceedings జరుగుతున్నవి. మూడు గ్రామములలో ప్రభుత్వమునకు చెందిన భూములను వారికి యివ్వడంలో యేర్పాట్లు (assignment proposals) జరుగుతున్నది. 24 ప్రపోజల్సు ఆ గ్రామాలలో 4 (1) notification క్రింద, 6 notification క్రింద acquisition చర్యలు జరుగుతున్నవి. మిగిలిన 6 కేసులలోను preliminary investigation జరుగుతున్నవి. ఈ 3 assignment కేసులలోను, ఇండ్లస్థలములను plots గా విభజించి, రెండు case లకు ఆ land sites assign చేయవలసివున్నది. మూడవది assignment ముందు యివ్వవలసివున్నది. ఇవన్ని త్వరగా యివ్వబడుతవి.

Sri G. BAPANAYYA:—ఇప్పుడు, ఈ pending లో వున్న కేసులు, యెన్ని సంవత్సరములనుండి pending లో వున్నవి?

The Hon. Sri D. SANJIVAYYA: ఇక్కడ దానికి సంబంధించి information లేదు. చాలా గ్రామములకు సంబంధించినవి pending లో వున్నవి. ఒక్కొక్క గ్రామమునకు సంబంధించినటువంటి information యిప్పుడు నేను చెప్పలేను.

Sri PILLALAMARRI VENKATESWARLU అధ్యక్షా ఈ మంత్రిగారు వారికి సంబంధించిన ప్రశ్నలకు యెప్పుడు జవాబు చెప్పినా information లేదని చెప్పుతున్నారు. ఈ Assembly ప్రారంభమైనప్పటినుండీ, ఒకందుకైన సమాధానము చెప్పలేదు. ఈ రకమైన సమాధానాలు చెప్పవద్దని పూర్తి information వచ్చిన తరువాతనే, questions, ను table of the House పై పెట్టడం మంచిది అని చెప్పాము. పూర్తి information లేనప్పుడు, question table మీద పెట్టడం అనవసరము. ఏ department వారైతే information పంపడంలేదో, ఆ department staff పై తగుచర్య తీసుకోవాలి. Department వారు supplementary questions యేవేవి వస్తాయో, వారు ముందుగానే తెలుసుకోవచ్చు. ఆ విధంగా తెలుసుకొని వారు వాటికి సమాధానములు యివ్వాలిగాని, ఈ విధంగా information లేదని సమాధానము చెప్పడము సరికాదు.

The Hon. Sri D. SANJIVAYYA:— వారు దానిమీద యింతకుముందు యిదివరకు ప్రశ్నల సందర్భంలో అధ్యక్షులవారి దృష్టికి తీసుకువచ్చినపుడు, నేను దానికి జవాబుచెప్పాను. ఈ answer కు సంబంధించి, ఒక మాసంక్రితము సమాచారాన్ని సేకరించాము. వారి ఒక్కొక్క ప్రశ్నకు జవాబు వచ్చినప్పుడు, దానిని ఆలోచించి దానిపై యేయే supplementary questions కు information యివ్వడానికి వీలవుతుందో ఆ information తెప్పించడానికి ప్రయత్నిస్తాము. అవి వచ్చిన తరువాత, information తప్పకుండా యిస్తాము.

Sri G. C. KONDAYYA:— మంత్రిగారు సమాధానము చెప్పుతూ, యెన్ని కేసులు pending లో వున్నాయో తెలియదన్నారు.

అటువంటిది నాకు తెలుసు. నాయొక్క నియోజక వర్గమునకు సంబంధించినంతవరకు, కేసులు మూడు సంవత్సరములనుండీ pending లో వున్నవి. అసలు హరిజనులకు house sites యిచ్చే విధానము (చట్టము) లోనే defects వున్నాయని అనుకొంటున్నాను. కనుక cases speed up చేయడానికి, ఈ పద్ధతిని మారుస్తారా? లేక ఈ పద్ధతినే అనుసరిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— వారు చెప్పినది వాస్తవమే. రెండో మూడో, నాల్గో, లేక పది సంవత్సరములనుండో pending లో వున్న cases వున్నాయి. కాని, ఈ land acquisition proceedings చాలా చిక్కులు వున్నాయి. అందుచేత, అసలు ఈ Land Acquisition Act ను amend చేస్తేనేగాని ఆ కేసుల నన్నింటికీ, land acquisition proceedings apply చేసి దాని ప్రకారము త్వరగా land acquire చేయడం వీలుకాదు. కాబట్టి అందులో వుండే defective clauses ను రద్దుచేసినట్లయితే ఆలస్యం యేమీ వుండదు. అందుచేత, దానికి ఒక Amendment Bill కొను వచ్చినపుడు, వారు (opposition party) దానిలో యే clause నూ oppose చేయకుండా ఆమోదించినట్లయితే, అప్పుడు త్వరగా dispose of చేయుటకు చాలా వీలుగా వుంటుంది. ప్పుడు తప్పకుండా ఆలస్యం లేకుండా చేస్తాము.

Sri T. NAGI REDDI:— ఈ answer మంత్రిగారు table మీద పెట్టడంలో చాల క్లుప్తమైన జవాబు పెట్టారు. ఒక వూరికి, ఒక గ్రామానికి land acquisition జరిగి, house sites యివ్వడమైనదని చెప్పారు మిగతా మూడు గ్రామాలలో land acquisition proposals అలాగుననే వున్నాయని చెప్పారు. ఈ land acquisition విషయంలో వారికనేక కష్టాలున్నాయని చెప్పారు. పెద్దపెద్ద పట్నములలో land acquire చేసినప్పుడు, దానికి యేదైనా objection వున్నా, అటువంటిది త్వరలో పూర్తిఅవుతున్నది. ఒక విషయము వుదహారణకు చెప్తున్నాను, మన కర్నూలులో వుండే Queen's Garden ఒక వుదహారణవుండగా, మామూలుగా చిన్నచిన్న పల్లెలలోను, గ్రామాలలోనువుండే house sites ను acquire చేసేదానికి కొన్ని సంవత్సర

ములు పడుతున్నది. ఈ ఆలస్యం యెందుకు జరుగుతున్నదో తెలియ జేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:—కర్నూలులో యిచ్చి నటువంటి విషయంలో హరిజనులకు యిచ్చినట్లుగా, వారికి ఉచితముగా యివ్వ బడలేదు. దానికి వారిదగ్గరనుండి market value వసూలు చేశాము. వారందరూ కలసి Co-operative House Building Society ఒకటి form చేసుకొన్నారు. ఈ విషయములో ప్రభుత్వమే హరిజను లకు యిచ్చే house sites యొక్క ఖర్చులను భరించుకోవలసి వుంటుంది. ప్రభుత్వము private వ్యక్తుల విషయములో యేవిధమైన ఖర్చులను భరించదు. ఆ private వ్యక్తులే ఆ ఖర్చులను భరించుకో వలసి వుంటుంది. అందుచేత, హరిజనులకుయిచ్చే house site విషయంలో యీరకమైన బాధలు, యిబ్బందులు వున్నవి.

Sri C. PULLA REDDI :—కర్నూలులో Queen's Park లో వుండే భూములు వుచితంగా యివ్వలేదన్నారు. Market value కట్టియిచ్చామన్నారు. అయితే రాష్ట్రములోని హరిజనులకు కూడ ఆవిధంగా Co-operative House Building Society Market value కట్టి, త్వరలో వారికి ఇండ్లస్థలములను యిచ్చే యేర్పాట్లు చేస్తారా? వారికికూడ అప్పులు యిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA :—శ్రీపుల్లారెడ్డిగారు రాష్ట్రంలోని హరిజనుల నందరిని ఒకటిగా చేర్చి, వారికి ప్రత్యేక సంఘాలు యేర్పాటుచేసి, ఈగృహ నిర్మాణ సంఘాలను నియమించినట్లు యితే, దానికి తగినట్లుగా, కోరినట్లయితే, వారికి లక్షలాదిగా సహాయం చేయడానికి మేము సిద్ధంగా వున్నాము అని చెప్తున్నాను.

Sri T. NAGI REDDI :— హౌస్ బిల్డింగ్ సొసైటీలకు డబ్బిచ్చి పట్టణాలలో కట్టించే కంటె, పల్లెటూళ్ళలో పెట్టి హరిజనులకు ఎందుకు కట్టించ కూడదు?

The Hon. C. SANJIVAYYA :—ఈ నాడు హరిజనులకు ఇళ్లు కట్టించాలని, స్థలాలు ఇవ్వాలని కూడామీరు చెప్పారు. వీటన్నిటికీ కూడా డబ్బుచూపిస్తే మీరు చెప్పిన ప్రకారం చేయిస్తాం.

[10th March 1954

Sri T. NAGI REDDI :—పట్టణాలలో షాహుకార్లకు ఖర్చు పెట్టే డబ్బు పల్లెల్లో ఉన్న హారిజనులకు ఇవ్వడానికి డైవర్టు చేస్తారా?

The Hon Sri C. SANJIVAYYA:—అయ్యా, మద్రాసు ప్రభుత్వంలో ఉన్నప్పుడు, 1952-53 సంవత్సరములో ఈ rural housing societies క్రింద 20 లక్షల రూపాయలు ప్రత్యేకించారు. ఒక్కటైనా కూడా ఖర్చుకాలేదు. ఆవిధంగా ఏర్పాటు చేసినా కూడా, ప్రత్యేకంగా సహకార శాఖకు సంబంధించిన ఉద్యోగులు పోయి ప్రచారం చేసినాకూడా ఎవరూ ఈ లాభం పొందలేక పోయినారు. అందువల్ల ఇంతకుముందే విశ్వనాథంగారు చెప్పినట్లు ఈ శాసనసభ్యులందరు తమ నియోజక వర్గాలకుపోయి ప్రచారం చేసి applications పెట్టించినచో దాన్ని గురించి ప్రయత్నం చేస్తాము.

Sri P. GUNNAYYA :—అధ్యక్షా! మంత్రిగారు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 32 గ్రామాల్లో హరిజనులకు ఇళ్ళస్థలాలు రెవెన్యూ ఆఫీసర్లు ఎక్వైర్ చేస్తున్నారని చెప్పారు. 3 గ్రామాలలో ఇళ్ళ స్థలాలు ఈ సంవత్సరంలో ఇవ్వబోతున్నారని అంటున్నారు. కొమరాడ అనే గ్రామంలో స్థలం ఇచ్చినమాట నిజమేకాని, ఆస్థలం ఆగ్రామంలో ఉన్న ధనవంతులు ఒకరు ఇచ్చారు. అది గవర్నమెంటు పేరుపెట్టుకోడం ఏమిన్యాయం స్వామీ? (గొల్లున నవ్వులు)

The Hon. Sri D. SANJIVAYYA :—ఇందులోఉన్న సమాచారాన్ని బట్టి చూస్తే ఇది గవర్నమెంట్ ఇచ్చినట్లు తోస్తోంది. చాలా చోట్ల హారిజనులకు స్థలాలు ఇచ్చినప్పుడు ప్రభుత్వ స్థలాలను ఎక్వైర్ చేసి ఇవ్వడంగాని, వాటి భూములను యివ్వడంగాని జరుగుతోంటుంది. ఇప్పుడు ఈ 31 గ్రామాల్లోను individuals దగ్గరనుంచి, ప్రయివేటు ఓనర్సు దగ్గరనుంచి ఎక్వైర్ చేసి ఇస్తున్నాం. ఈ 3 గ్రామాల్లో మాత్రం ప్రభుత్వానికి చెందిన స్థలాలను ఎసైన్ చేస్తున్నాం. కాని అవి ప్రత్యేకమైన వ్యక్తికి చెందింది అయితే దానికి compensation ఇవ్వవలసి ఉంటుంది. ఇప్పుడు, దీని విషయంలో compensation తీసుకున్నారో లేదో తెలియదు. నాదగ్గరవున్న కాగితాలుచూస్తే వారిదగ్గరకూడా acquire చేసినట్లు తోస్తుంది.

March 10th 1954]

* 267 Q.—Sri K. GOVINDA RAO:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) whether the Government propose to suspend the modified Elementary Education Scheme now in force; and

(b) if so, when?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—

(a) and (b):—The whole question of Elementary Education is under examination (will be examined) by a Committee which will report by 31st March 1954 and the scheme to be recommended by the new committee will, it is hoped, be brought into effect in June 1954.

Sri K. GOVINDA RAO:—ఇప్పుడు ప్రభుత్వం ఏర్పరచిన ఈ committee chairman రాజీనామా చేసినట్లు పత్రికల్లో పడ్డది. కొత్తగా chairman ని ఎవరినైనా వేశారా? వేస్తే ఎవర్ని వేశారు? దీని ఆఫీసు ఎక్కడ? దీనికి సంబంధించిన వివరాలు చెప్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—దీనిలో చాలా ప్రశ్నలు ఉన్నాయి. మొదటి ప్రశ్నకు జవాబుచెపితే తక్కిన అర్థం అంతా అందులోనే ఉంటుంది. ఆయన రాజీనామా ఇచ్చారు. తరువాత ఇంకొకరిని chairman గా అడిగాము. ఆయన కన్ సెంట్ ఇంకా చేరలేదు ఇప్పుడు ఈ విషయం ఇంకా అన్వేషణలో ఉంది.

Sri. B. KRISHNAMURTHI RAO:—అధ్యక్షా, ఈ ప్రాథమిక విద్యావిధానం పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించడం, ఆ కమిటీ సభ్యులను అందరినీకూడా కనీసం మార్చి నెలాఖరుకు ఒక రిపోర్టు ఇమ్మని అడగడం జరిగింది. జూన్ జూలై educational academic year ప్రారంభమవుతుంది. ఇప్పుడున్న ఈవిధానాన్ని ఇలాగేఉంచి, ఆ తరువాత కొత్త సంవత్సరం ప్రారంభంలో ఈ కమిటీ ఇచ్చే విధానాన్ని అమలు జరుపుతారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— అది ఆలోచిస్తాం.

Sri M. VEERABHADRAM:— ఆ కమిటీ అధ్యక్షులు రాజీనామా ఇచ్చారని చెప్పారు. ఇంకొకరికోసం అన్వేషణలో వున్నాం అని చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడ్డానికి శ్రీరామమూర్తి కమిటీవారు ఇచ్చిన సిఫార్సులకు దక్కిన మర్యాదే మాకూ దక్కుతుందని వారు రావడం మానివేశారా? లేక మరో కారణం ఏదైనా ఉందా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఒక ప్రశ్నలోంచి ఇంకో ప్రశ్న లోకి వెడుతున్నారు. శ్రీరామమూర్తి కమిటీనివేసిననాడు గౌరవనీయ సభ్యులు కొందరు శంకించారు. అయినా ఆ కమిటీని వేశాం. ఆ కమిటీవారు రిపోర్టు ఇచ్చారు. అది పరిశీలనలో ఉంది. దానికీ దీనికి సంబంధమేమిటో తెలియదు. ఆ కమిటీలో మొత్తం 12 మంది సభ్యులను వేశాం దానికి అధ్యక్షులుగా ఉండడానికి ఓపికతో కూర్చొని పనిచేయ కలిగినవారు కావాలి. ఇప్పుడు ఇంకొకరికి వ్రాశాం. వారి కన్‌సెంట్ లేకుండావారి పేరు చెప్పలేము. వారి కన్‌సెంటు తీసుకున్న తరువాత కమిటీ కూర్చొని రిపోర్టు తయారుచేస్తుంది.

Tax Resources in Nellore Municipality.

* 268Q:—Sri K. KRISHNA RAO :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:—

(a) how, as per the reports of the working of Municipalities in Madras State for 1950-51 and 1951-52 in G. O. 1286 dated 30-6-1952 and G. O. No. 1741 dated 18-8-1953 there has been a sharp fall of percentage of current collection to current demand of tax resources in the case of Nellore Municipality from 86·7 in 1950-51 to 27.4 in 1951-52 while in the same Municipality the corresponding figures for non tax demand and collections were 91·4 and 88·5 respectively; and while the State average of the percentages of current collection to current demand of tax resources was 89·0 in 1950-51 and 86·9 in 1951-52; and

(b) the explanation of the Executive Authority of Nellore Municipality for such sharp fall in collections of tax resources?

The Hon. Sri P. THIMMA REDDI:— (a) and (b):- The general revision of taxes in the Municipality came into effect on 1-4-1951. 8000 revision petitions from aggrieved property owners were filed. The collection staff were busy in connection with the disposal of those papers. There was consequently a fall in collections.

నెల్లూరు మునిసి పాలిటీలో 1-4-51 నుంచి కొత్తగా వేసినప న్నులు అమల్లోకి వచ్చాయి. దానిమీద 8 వేల రివిజన్ పిటీషన్లు వచ్చాయి. మునిసిపాలిటీవారు పన్నులు వసూలు చేయడానికి కొంచం కాలం పడుతుంది. tax evation అనేది ప్రతి మునిసిపాలిటీలోను ఉన్నదే.

Sri K. KRISHNA RAO:—ఈ విధంగా రెండు సంవత్సరాలు ఖచ్చితంగా నిలుపుదలచేసి డిమాండ్ నోటీసుకూడా rate payers కు ఇవ్వకుండా staff అంతాకూడా idle గా ఉంచేటట్లుచేసిన instances ఎక్కడైనా ఉన్నట్లు మంత్రిగారు చెప్తారా?

The Hon. Sri P. THIMMA REDDI:Bill collectors కు పనిలేకుండా చేయవలసిన పనిలేదు. అది ఆంధ్రదేశంలో పేరుపడిన మునిసిపాలిటీ కొత్తగాపన్నులు వేసినప్పుడు 8 వేల రివిజన్ పిటిషన్లు వచ్చిఉన్నాయి. 1952-53 లో ఎక్కువగా వసూలుచేశారు. కొద్దిగా ఉన్న ఎరియర్స్ ఈ సంవత్సరం వసూలు చేయబోతున్నారు.

Sri K. KRISHNA RAO:—నేనుకూడా అక్కడ రేట్ పేయరును. three half years నుంచి ఇవి వసూలుచేయకుండా నిలిపి వుంచారనే విషయం, ప్రభుత్వంకు తెలుసా?

The Hon. Sri P. THIMMA REDDI:—మూడు అర్ధ సంవత్సరాలు ఇవ్వలేదంటే M. L. A. లు కాబట్టి వారంతట వారే కడతా రనుకొని ఉంటారు. కొద్దిగా ఉన్నవాటిని వసూలు చేస్తారు.

Machkund Hydro Electric Project.

* 269 Q.—Sri K. GOVINDA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) when the 1st stage of the Machkund Hydro Electric Project is to be completed ;

(b) when the first unit is likely to come into operation ; and

(c) the areas that will be first supplied with electricity when the first unit comes into operation ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) By the end of the year, 1955.

(b) By June, 1955.

(c) The Machkund Hydro Electric first unit and the Vijayawada and the Visakhapatnam Thermal stations which will have to work as a grid for some time, will supply power from Srikakulam to Ongole.

Sri K. GOVINDA RAO :—ఈపనికి కొంతకాలం క్రితం యిచ్చిన టైము షెడ్యూల్సుకు ఇప్పుడిచ్చిన టైముషెడ్యూల్సుకు చాలా వ్యత్యాసం కనపడుతోంది. ప్రాజెక్టుపని ఆలస్యం కావడానికి retard అయిన కారణం ఏమిటో మంత్రిగారు చెప్పగలరా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— పని ఎక్కువగా retard కాలేదు. మొదట్లో ఒక polish కంపెనీకి కంట్రాక్టు యివ్వడము, వారు సరుకులు సప్లయి చెయ్య లేక పోవడం జరిగినందువల్ల కొంత ఆలశ్యం అయినమాట వాస్తవమే. కాని షెడ్యూలు టైముకన్న విపరీతంగా ఆలశ్యం కాలేదు.

Sri M. HANUMANTHA RAO:— Electricity ని శ్రీకాకుళం జిల్లానుంచి ఒంగోలు వరకు సప్లయి చేస్తామన్నారు. ఇది మెయిన్ లైను మీద నేగాక ప్రక్క నున్న చిన్న చిన్న తాలూకా head quarters గావున్న రేపల్లెలాంటి పట్టణాలకి కూడా సప్లయి చెయ్యడానికి అవకాశాలుంటాయా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—వ్యాలికే మెయిన్ లైను పోతే లాభంలేదు. తాలూకా సెంటర్లయిన రేపల్లె, నందిగామా వంటి తాలూకా సెంటర్లన్నింటికి ఇస్తేనేగాని ఉపయోగం లేదు. ఇవన్నీ స్కీములో include అయివున్నాయి. ఒక వేళ lines ను పెంపుచెయ్యడం కష్టమౌతావచ్చు. ఏదయినా ఒకకోటి రెండు కోట్లు ఖర్చు మనకు వచ్చినప్పటికి వీటిని మా తాలూకా సెంటర్లన్నింటికి తీసుకు పోవడం మా ఉద్దేశ్యం.

Sri K. GOVINDA RAO:—మాచ్‌ఖండ్‌లో Diversion Dam ఎత్తు మొదటి plan ప్రకారం కట్టకుండా 30 అడుగులు తక్కువగా కట్టడం మూలంగా silt up అయి Diversion Dam కు ప్రమాదం యేర్పడుతోంది. దానిని మళ్ళీ ఎత్తు చెయ్యడానికి ఏర్పాట్లు చేయిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—అది నాకు తెలియదు. అయినా నేను మాచ్‌ఖండుకు వెళ్ళలేదు. కొద్ది రోజుల్లో పోవాలనుకుంటున్నాను. వెళ్ళినప్పుడు ఛీఫ్ ఇంజినీర్ గారిని కూడా తీసుకువెళ్ళి అక్కడ personal గా చూసి చేయవలసిన పన్లు వీలైనంత వరకు చేయించాలని ఆశిస్తున్నాను.

Sri K. MALAKONDAYYA:—దీనికి మెయిన్ లైను ఎంతండి?

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఈ ప్రశ్న నాకర్థం కాలేదు. By the end of December 1954 or June 1955, it will be completed

Sri R. SIDDANNA GOWD:—అయ్యా, ఎన్ని కిలోవాట్ల పవర్‌ను ఈ ప్రాజెక్టు జనరేట్ చేస్తుందండి? దీనిని పల్లెలకుకూడా తీసుకుపోయి వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—పల్లెలకు తీసుకు పోయినప్పుడు పవర గదులలోనే పెట్టుకుంటారని అనుకోను. వ్యవసాయానికికూడా ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టులలో తయారయ్యేది ప్రస్తుతం 81 వేల కిలోవాట్లు. Develop అయితే ఒక లక్షకిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుంటుంది.

Sri K. GOVINDA RAO :—విద్యుచ్ఛక్తి లైను వెయ్యడంలో గోగడ 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి రాజ మండ్రినుంచి గుణదలవరకు వేసి, తిరిగి అదితప్పుగావేశామని, ఎత్తుతక్కువ యిందని ఇంకొక 2 లక్షల ఖర్చుపెట్టి అధిపీకించి పారవేశారు. ఇదిముందుగా ఆలోచించుకోకుండా చేసినందువల్ల అయిన దుర్వ్యయముకదా. ప్రభుత్వం తగిన దర్యాప్తు చేసి చర్య తీసుకుంటారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:— వేరేప్రశ్న వేయండి. తప్పకుండా చెపుతాను. ఈ సంగతి మీరు చెప్పే వరకు నాకు తెలియదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ప్రయారిటీలిస్టు తయారుచేసినపుడు 1942-43 సంవత్సరాలలో తయారు చేసిన Postwar schemes లోని ప్రయారిటీని దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా లేక మంత్రిగారికి కావలసిన వారిని దృష్టిలోపెట్టుకుని మళ్ళా priorities తయారుచేస్తున్నారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇప్పటికి తయారుచేసిన స్కీములువున్నాయి. Voluntary loan system పెట్టి నిలుపుదలచేసిన స్కీములన్నీ తిరిగి తీసుకుని పూర్తిచెయ్యాలని చెప్పాము. ఇందులో వెంకటేశ్వర్లుగారని, మరొకరనే విచక్షణలేకుండా శాంక్షన్ అయివున్న స్కీములుఅన్నీ తీసుకుని పూర్తిచెయ్యామని ఉత్తర్వులు యిచ్చాము.

Sri C. SUBBARAYUDU :— క్రొత్తస్కీములు తీసుకునే ముందు కొన్ని థర్మల్ స్టేషన్లుపెట్టారు. అవి పెద్ద నష్టంతో పనిచేస్తున్నాయి. ఆ నష్టాన్ని పూడ్చడానికి, scarcity areas ను దృష్టిలోపెట్టుకొని ప్రయారిటీ వాటికిచ్చి పనిచేయిస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఆలోచిస్తాము.

Headquarters Hospital in Nellore.

* 270 Q.—Sri S. VEMIAH :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

10th March 1954]

(*a*) the number of beds increased in Nellore Headquarters Hospital during 1950-51, 1951-52 and 1952-53; and

(*b*) the expenditure in 1951-52 on (1) staff; (2) on Medicine?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The number of beds increased is given below:

Year	Number of beds increased
1950-51	Nil
1951-52	32
1952-53	10

(b) The expenditure incurred in 1951-52 on the maintenance of the staff and the purchase of medicine is Rs. 67,704 and Rs. 57,625 respectively.

Sri S. VEMIAH :— అయ్యా, ఈ హాస్పిటలులో మంచాలు చాలక, అర్జెంటు కేసులలో నేలమీాద పడుకుంటున్నారు. కాబట్టి మంచాలను ఇంకా ఎక్కువ చెయ్యడానికి ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ?

The Hon. D. SANJIVAYYA :— ఇటువంటి యిబ్బందులు ప్రతి హాస్పిటల్ లోనూ వున్నాయి ఈ హాస్పిటల్ లో యీయేడు 12 beds అదనంగా పెడుతున్నారు.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— District Headquarters hospitals అన్నవి ప్రతి జిల్లాకూ వున్నాయాండి? ఒకవేళ ఎక్కడైనా లేకపోతే ముందైనా పెట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— శ్రీకాకుళం జిల్లాకు తప్ప రాష్ట్రంలో అన్నిచోట్ల వున్నాయి, అక్కడకూడా పెట్టిస్తాము.

Sri T. NAGI REDDI :— శ్రీకాకుళం జిల్లాలో Headquarters hospital లేదని చెప్పారు. ఇక్కడ దీనిని కట్టడానికి ఏమైనా ఆలోచనలు ఇదివరకు జరిగాయా ?

The Hon. Sri D. SANJIVAYYA:— ఈమధ్యనే నేను port polio తీసుకున్నాను. కాబట్టి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వారు ఏమి చేయదలచిందీ నాకు తెలియదు. జిల్లాకొక Headquarters hospital వుండాలన్నది ప్రభుత్వవిధానం కాబట్టి, దీనినిగురించి త్వరలో ఆలోచిస్తాము.

Sri B. SANKARAYYA:— అధ్యక్షా, మామూలు చిన్న చిన్న కేసులు హాస్పిటల్సులో admit చేసుకుంటూ serious cases వచ్చినప్పుడు ఒక్కొక్కసారి admit చేసుకోడానికి నిరాకరిస్తున్నారు. ఇటువంటివి యికముందైనా జరగకుండా చూస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— కేసు ఏది తీవ్రమైనదో, ఏది సామాన్యమైనదో డాక్టర్లకే తెలియాలి. ఏది సీరియస్ కేసో చూచి admit చేసుకుంటూ వుంటారు.

Sri M. VEERABHADRAM:— కట్టబోయే వార్డుతోకలిపి మొత్తం హాస్పిటల్‌లో వున్న beds సంఖ్య ఎంతండి?

The Hon. Sri D. SANJIVAYYA:— కట్టబోయేవార్డుతో కలిపి మొత్తం beds సంఖ్య 142.

Elementary School Teachers in Anantapur District.

*271 Q—Sri T. LAKSHMINARAYANA REDDI:— Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) the reasons for not giving salaries to the Elementary School Teachers in Anantapur District;

(b) whether there were any representations to the Government by the Secretary of Teachers' Federation that salaries were not paid regularly; and

(c) if so, the action taken thereon?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—

(a), (b) and (c): A representation from the Secretary, Elementary Teachers' Union, was received. The non-payment of salaries was due to financial strin-

gency of the Anantapur District Board. The District Board have been given advances and grants to enable it to pay the salaries of its [illegible] teachers besides meeting its other liabilities.

Sri T. LAKSHMINARAYANA REDDI:—ఇంకనుముందు టీచర్లకు జీతాలను యివ్వడం సరిగాలేదు. ఇలాగ చాలాకాలంనుంచి బకాయిలువేసుకుంటూ జరుగుతోంది. ఇక ముందు బకాయిలు వేయకుండా జీతాలను యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—ఇంతవరకు యిచ్చిన గ్రాంట్లనుగురించి చెప్పాను. ఈ question వారే ఊహించుకోవాలి. నవంబరు 26 వ తేదీని గ్రాంట్లు పంపడం జరిగింది. Advance grants of 2 lakhs towards famine relief pending adjustments within the year.

Advance teaching grant of 50,000 rupees for 1952-53 to be disbursed by the Director of Public Instruction.

Advance grant of Rs. 1.3 lakhs towards payment of dearness allowance for 1953-54.

Advance of Rs. 7.5 lakhs repayable with an interest of 4 per cent per annum in four annual instalments.

Sri T. NAGI REDDI:— ఎన్ని నెలలు salary బకాయి పడ్డ తరువాత ప్రభుత్వం జిల్లాబోర్డులకు డబ్బుపంపింది ప్రభుత్వం ముందుముందుగు ఇంక బకాయిలుపడకుండా చర్యలు తీసుకుంటారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—అధ్యక్షా! ప్రతిపక్ష నాయకులకు 1953 వ సంవత్సరం, అక్టోబరు 1 వ తేదీనే మన నూతన ఆంధ్రరాష్ట్రం ఏర్పడినసంగతిని ముందు మనవి చేసి తరువాత సమాధానం చెప్తాను. సెప్టెంబరు, అక్టోబర్ నెలలలో జీతాలు కుంటుపడకుండా యివ్వాలని చెప్పి 14 వ తేదీ నవంబరులో మాదృష్టికి వచ్చింది, 26 వ తేదీ నవంబరులో చర్యతీసుకోవడం జరిగింది Special Officers కు గ్రాంట్లు యిచ్చేటందుకు డబ్బుపంపడంకూడా జరిగింది.

Sri C. SUBBARAYUDU:— ఇంతకు ముందుగా మిత్రులు లక్ష్మీనారాయణరెడ్డిగారు 2, 3 నెలలుగా teachers బాధ పడుతున్నారని చెప్పారు. వారికి వెంటనే జీతములు యిప్పించి దానిని నివారణ చేయడానికి మంత్రిగారు ప్రయత్నంచేస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— జిల్లాబోర్డుల Special Officers లు ముఖ్యంగా ఈ విషయం చూస్తున్నారు. వారి P. A. లు ప్రత్యేకంగా ఈ విషయం చూస్తున్నారు. ఈ విషయమై జీతములు సకాలంలో అందేలాగున గ్రాంట్లుయిచ్చేదానికి కావలసినంత డబ్బు వారి చేతులలో పెట్టాము. వారికిచ్చి వారినే ఈ విషయమై పరిశీలన చేయమని చెప్పాము. అందుచేత సరిగానే పని జరుగుతుందని గ్రహించాలని మనవిచేస్తున్నాను.

Sri S. NARAYANAPPA:—జిల్లాబోర్డు special officer గారికి ఉపాధ్యాయుల జీతాల విషయంలో తగినంత సహాయం యిచ్చినారని చెప్పారు. అయితే అనంతపురం జిల్లాబోర్డునుంచి ఆ స్పెషల్ ఆఫీసరుగారినుండి ఏమైనా report డబ్బుసహాయానికివచ్చినదా? వచ్చియుండినచో ఏమైనా చర్య తీసుకొన్నారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఒకసారి ఇంతకుముందే మనవిచేశాను. 14 వ నవంబరున మాకు report వచ్చింది. 26 వ తారీకున నవంబరులో అన్ని బాపతులకు పదుకొండు లక్షల రూపాయలను అనంతపురం special officer కు పంపించాము.

అనంతపురం సభ్యులు ఇంకాఉంటే ప్రశ్నలు సమగ్రంగా పూర్తి చేసుకోవచ్చు.

Sri B. KRISHNAMURTHI RAO:-జిల్లాబోర్డుల ఉద్యోగుల పరిస్థితికూడా చాలాహీనంగా ఉన్నదని ప్రభుత్వమునకు తెలుసునా? వారికికూడా జీతములను బకాయివేయడం జరుగుతోంది. వారికి వెంటనే ఆ జీతములను యిప్పించే ఏర్పాటుచేసి, ఇకముందునుంచైనా వారికి సరిగా జీతములు ఇచ్చుటకు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఈలాంటి విషయములగురించి ఆలోచించి తగు చర్యలు తీసుకుంటాము.

10th March 1954]

Sri T. NAGI REDDI:—ఇప్పుడు జిల్లాబోర్డులు లేకపోయినా వాటి ఖర్చు ఇంకా ఎక్కువవుతున్నదని ప్రభుత్వానికి తెలుసా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—జిల్లాబోర్డులు రద్దయిపోయాయండి.

An Hon. MEMBER:-జిల్లాబోర్డులు రద్దుకాలేదు. ఎన్నికలను మాత్రం ఇప్పుడు వాయిదా వేయడం జరిగింది.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—వాటిని రద్దుచేయాలనే అభిప్రాయంతోనే ఎన్నికలను వాయిదావేయడం జరిగింది.

Veterinary Hospital in Atmakur

* 272 Q:—Sri G. C. KONDAYYA—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether the Government have any proposal to start a Veterinary Hospital in Atmakur?

The Hon. Sri P. THIMMA REDDI:— No. Sir, ఆత్మకూరులో Veterinary Hospital పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

Sri G. C. KONDDAYYA:—ఆత్మకూరుకు 40 మైళ్ళదూరంలో మాత్రం ఒక Veterinary Hospital ఉన్నది.

The Hon. Sri P. THIMMA REDDI:- 40, 50 మైళ్ళ దూరంలో hospitals లేని-చోట్లకూడా పెట్టే ఆలోచన ఇప్పుడు ప్రభుత్వానికి లేదు.

Sri G. C. KONDAYYA:—(interruption) ఆత్మకూరుకు 40 మైళ్ళ దూరంలో ఉన్నదండి.

The Hon. Sri P. THIMMA REDDI:— చివరకు 50, 60 మైళ్ళ దూరంలోకూడా veterinary hospital లేనిచోట్లకూడా hospitals పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వంయొక్క ఆర్థిక

పన్ను ఏమీ బాగుండలేదు. ప్రతిదానికి డబ్బు అవసరమని మీకు తెలుసునుకదా, అందువల్ల ఇష్టమును పెట్టటానికి ఏమీ ఆలోచనలేదని నేను చెప్తున్నాను.

Books and Dramas Banned by Andhra Government.

*273 Q:—Sri T. LAKSHMINARAYANA REDDI:- Will the Hon. the Deputy Chief Minister be pleased to state the names of Books and Dramas banned by Andhra Government?

The Hon. Sri N. SANJEEVA REDDI:—No book has been forfeited and the performance of no drama has been prohibited by this Government.

ఆంధ్రరాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఒక డ్రామాయుగాని, ఒక పుస్తకమును గాని ban చేయలేదు.

Sri K. RAJAGOPALA RAO:— ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగురాని మంత్రులు ఉన్నందువల్ల వారికి తెలుగు తెలియక కొన్ని పుస్తకాలను, dramas లను అనవసరంగా ban చేశారు. ఆ నిషేధపు ఉత్తర్వులను తిరిగి revise చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఇదివరలో తెలుగురాని మంత్రులున్న ఆ మంత్రివర్గంలో, కొంతమంది తెలుగువచ్చిన సభ్యులుకూడా ఉన్నారు. ఇలా జరిగినట్లయితే వారు యీ విషయాన్ని వారి దృష్టికి అప్పుడే తెచ్చివుంటారు. అయినా యిప్పుడు వాటినిగురించి ఆలోచించుతాము.

Sri T. LAKSHMINARAYANA REDDI:— ఇదివరలో కొందరు మంత్రులు ఆయా డ్రామాలను చూసి, బాగున్నాయనిచెప్పి వారి ఆమోదాన్ని తెలియజేసికూడా వాటిని ban చేశారు. వాటి కొరకై ప్రజలు చాలా ఆందోళన చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ

గ్రామాలపై పెట్టిన ban తీసివేయాలని, వేసుకునేందుకు తిరిగి permission యివ్వాలి. అందుకు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ప్రశ్న మళ్లీ చెపితే అర్థం అవుతుంది.

Sri T. NAGI REDDI :— “ [illegible] గ్రామాలు వారు [illegible]ను ఒప్పుకొన్నారు. ఒప్పుకొనికూడా [illegible] ban చేయడం జరిగింది ఆ వంటివాటిపై ప్రభుత్వం ban తీసివేయడానికి ప్రయత్నిస్తారా ?”

The Hon. Sri N. SANJEEVA REDDI :— Information లేదు. ఆనాటి మంత్రుల అభిప్రాయాలు యిప్పుడెందుకు ? ఇప్పుడు ఇక్కడవున్న మంత్రుల అభిప్రాయాలను చెపుతున్నాము. ఆనాటి మంత్రుల అభిప్రాయములు యిప్పుడెందుకు.

Supply of costly medicines to patients admitted into Government Headquarters Hospitals.

* 274 Q.— Sri C. V. K. RAO :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state —

(a) whether the Government have passed an order that costly medicines should not be supplied to patients admitted into Government Headquarters Hospitals ; and

(b) whether it is a fact that the patient should pay for the cost of those medicines if supplied or purchased for themselves ?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The answer is in the negative.

(b) Yes.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా, ఈ ప్రశ్నలోని (b) భాగంలో “ whether it is a fact that the patient should pay for the cost of those medicines if supplied or purchased for themselves.”

అని ప్రశ్నది. ఇది చాలా ముఖ్యమైనది అగుటవలన దీనిపై supplementary questions వేయుటకు అవకాశం యివ్వాలని అనుకుతున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA:— Please repeat the question.

Sri T. NAGI REDDI:—చాలా ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్న పేదవారికికూడా ఆస్పత్రులలో వారికిచ్చే మందులను ఆసుపత్రిలో ఉన్నవే యిచ్చినారు. వారికోసమై కొన్ని వారుడబ్బు యివ్వనిదే వారికి యివ్వడంలేదు. వారుకూడా ఆస్థితిలో మందుకు డబ్బు యివ్వాలా? అలాకాకుండా కనీసం బీదవారికైన ఆమందులను ఉచితంగా వారు తీవ్రంగా వ్యాధితో బాధపడుతున్నపుడు ఇవ్వవలయునను విషయమును ప్రభుత్వం వెంటనే గుర్తించి, అలాయివ్వటానికి చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

THE Hon. Sri D. SANJIVAYYA:—దీని గురించి మనవి చేస్తాను. ఆస్పత్రులలో ప్రభుత్వమునకు సంబంధించిన మందులను సాధ్యమైనంతవరకు ఆస్పత్రులలోనున్న ప్రతివారికి ఉచితంగా ఈయబడతవి. According to the Madras Medical Attendance Rules, drugs which are not ordinarily and normally availabe in the Medical Store, Madras and which are not included in Lists I and II, if prescribed, have to be paid for by the patients. మీరు దీనిని నిజంగా పరిశీలించి ఉంటే మీకు తెలుస్తుంది. అయినా పేదవారికి ఆస్పత్రులలో మందులను ఉచితంగా యివ్వడం విషయమై ఆలోచిస్తాను.

Sri M. VEERABHADRAM:—ఉదాహరణకు టైఫాయిడ్ జ్వరానికి క్లోరామైసిన్ అనే డ్రగ్గువాడుతారు. ఆమందు కొనడానికి ప్రస్తుత ధరలను బట్టి రు. 90 లు అవుతుంది, బీదవాళ్ళు దానిని కొనుక్కొనడం అసాధ్యం. కాబట్టి ఆమందు వుచితముగా బీదవాళ్ళకిచ్చే ఏర్పాటు చేస్తారా?

10th March 1954]

The Hon. Sri D. SANJIVAYYA:—ఆలోచిస్తామని చెప్పాను. ప్రత్యేకమైన అటువంటి పరిస్థితిలో ఉచితంగా మందులను పేద వారికివ్వడానికి తప్పకుండా ఆలోచిస్తాము.

Sri B. SANKARAYYA:—పేదలకు ఉచితంగా — మందులు supply చేయడం విషయం ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—ఆవిషయాన్ని ఇదివరకే ఆలోచించినాము.

Sri C. SUBBARAYUDU:—ఆనాటి Hospitals యొక్క ఈ rule బీదల విషయంలో అమలు జరగడం లేదు. ఆ rule ను రద్దు చేయుటకు ఈ ప్రభుత్వానికి హక్కు ఉంది. అటువంటి సవరణ చేయడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—సవరించడానికి ఆలోచిస్తాము.

Sri V. CHIDANANDAM:—ధర్మాసుపత్రులలో ఆస్పత్రుల ఎవరికి సహాయం చేయాలా అనేది వ్యక్తిగా ప్రధానంగా ఎవరికి సహాయం చేయకూడదు అనేది ఆలోచించడం సబబు కాదు. ధర్మాసుపత్రులకు వచ్చినవారందరికీ ఉచితంగా వైద్య సహాయం చేయవలసిందే. వచ్చిన వారిలో ఎవరైనా డబ్బున్నవాళ్లు ఇస్తే వసూలు చేయవచ్చును. దీనిని గురించి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—చిదానందంగారు చెప్పినది, డబ్బున్న వారిదగ్గరనుంచి తీసుకొన్ని ఇవ్వలేని వారిదగ్గర నుంచి వసూలు చేయకూడదు అని, దానివిషయమై ఆలోచిస్తామని నేను అన్నాను. నేను చెప్పినది ఆయన జాగ్రతగా వినలేదని నానమ్మకం.

Sri B. KRISHNAMURTHY RAO:—చాలా ఆసుపత్రులలో ఉద్యోగులు మందులు ఎవరికి వాడకుండానే ఖాళీచేస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా ! దానివిషయమై చర్య తీసుకుంటారా ?

[10th March 1954

The Hon. Sri D. SANJIVAYYA :— దీనిని ignorant generalisation అంటారు. ఎక్కడ జరుగుతాయి అంటే కాదు. ఫలానా చోట ఫలానా డాక్టరు ఫలానా పనిచేస్తారు అని specific allegation చేస్తే దానిని గురించి విచారించి కనిపెట్టి చర్య త్వరలో తీసుకోడానికి సిద్ధంగా వున్నాము. ఎక్కడ జరుగుతున్నాయి అంటే మేము ఏమిచేస్తాము.

Total acreage under Sugarcane in Andhra State.

*275 Q.—Sri M. LAKSHMANASWAMI :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) the total acreage under sugarcane in Andhra State in the years 1951-52 and 1952-53 ;

(b) whether the trend is towards increase or otherwise ; and

(c) if the trend is towards decline the reasons and the steps to be taken by the Government ?

The Hon. Sri P. THIMMA REDDI:—

(a) 1951-52 .... 1,16,090 acres.
1952-53 .... 1,29,900 acres.

(b) The trend is upward.

(c) The question does not arise.

Sri K. GOVINDA RAO :—మంత్రిగారు మొత్తం మీద లెక్కలు చెప్పారు కొన్ని ప్రాంతాల్లో చెరుకుపంట తప్పనిసరిగా తగ్గినట్లు కన్పిస్తోంది. సిస్మా ఫార్ములా ప్రకారం Sugar Factory Managers చెరుకుపంట పండించే వారికి సరియైన రేట్లు ఇవ్వక పోవడమే దీనికి కారణమని ప్రభుత్వానికి తెలుసు. రైతులలోవుండే అసంతృప్తిని తగ్గించడానికి సిస్మాఫార్ములా అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI :—సిస్మాఫార్ములాకు దీనికి సబంధంలేదు. ఏప్రాంతంలోనైనా చెరుకు పంటతగ్గడానికి కారణాలు వేరే వుంటాయి. వేరేపంట గిట్టుబాటుగా వుండవచ్చు. మొత్తంమీద చూసుకుంటే 1952-53 లో చెరుకు పంట పెరుగుదలలోనే వున్నది.

Sri K. RAJAGOPALA RAO :— మొత్తంమీద అంకెలు ఇవ్వడంలో సరిగా తెలియడంలేదు. ఫిగర్సు ఎక్కువగా చేయడం జరిగింది. దానికి కారణం సహ్యాద్రి ప్రచారం ... ఇవ్వలేకపోవడమే అని ప్రభుత్వానికి తెలుసును. దీని rectify చేయడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI:—సభ్యులు ఉప ప్రశ్నలు వేసేప్పుడు ప్రశ్నమీద వచ్చిన జవాబును జాగ్రత్తగా చదవాలి అని కోరుతున్నాను. ఫిగర్సులో తగ్గవచ్చును. ప్రశ్న ఒక సంవత్సరానికి మాత్రమే సంబంధించింది. అంతకంటే ఉపప్రశ్నలకు అవకాశం లేదు.

Drinking water well for Harijan Labourers of Maluru.

*776 Q.—Sri K. GOVINDA RAO :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether the Harijan Labourers of Maturu, a village in Anakapalle Taluk. Visakhapatnam District, have made repeated requests to the District Welfare Officer, Visakhapatnam for a drinking water well ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) Only one petition was received by the District Welfare Officer and a copy of it by the Collector of Visakhapatnam.

(b) Construction of the well has been programmed to be taken up in 1954-55.

ADJOURNMENT MOTION.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా, నేను మీకు ఒక adjournment motion ప్రతిపాదిస్తూ కాగితం ఇచ్చాను. దానిని ప్రతిపాదించడానికి అవకాశం ఇవ్వాలి అని కోరుతున్నాను. ఇది చాలా అత్యవసరమైన విషయం. దీనిని చదువుతాను.

[10th March 1954

Mr. Speaker, Sir, I beg to move my adjournment motion, which runs thus:

"This House stands adjourned to discuss a definite matter of urgent public importance, namely, the grave situation caused by the Government in promulgating Section 144 Cr. P. C. in Tanuku and Narsapur taluks in West Godavari district prohibiting all public meetings and raiding the offices of the Communist Party and workers Unions leading to terrorisation of public life."

అక్కడ పరిస్థితులు చాలా ఘోరమైనవిగా తయారైనాయి. ప్రభుత్వం పాక్షిక దృక్పథంతో కమ్యూనిస్టుపార్టీ, వారి సభ్యులు మీటింగులు పెట్టుకుందుకు వీలులేకుండా గ్రామగ్రామానికి 144 వ సెక్షను అనువర్తింపచేసిన విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ప్రభుత్వానికి బాధ్యతగల విషయంగా గత బడ్జెట్ సమావేశంలో తెలియచేసినను, మంత్రివర్గం అక్కడ జరిగిన కేసుల విచారణ సరిగా జరిపించకుండా కార్మికులకు కలెక్టరు, లేబరు ఆఫీసరువచ్చి ఏవిధంగా న్యాయం కలుగచేయాలి అని చెప్పినా యజమానులు ఆ సూచనలను తిరస్కరించి కార్మికులమీద నిర్బంధం జరుపుతూవుంటే కార్మికులు ఆ సూచనలు అంగీకరించినా ప్రభుత్వం వారిమీదనే చర్యతీసుకుంటోంది. 144 వ సెక్షను నరసాపురం, తణుకు పట్టణాలకేకాకుండా తాలూకాలు అంతా అమలు జరుపుతున్నారు అక్కడ కమ్యూనిస్టుపార్టీ మీటింగులు జరుగకుండా అవరోధం కలిగించడం చాలా ప్రమాదకరం అని భావిస్తున్నాను. రోజురోజు వారంటుకూడా లేకుండా search కి వస్తున్నారు. Illegal గా terrorise చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది బహుశా ప్రభుత్వం అవలంభించబోయే నూతన విధానాన్ని అమలు పరచడం అనుకుంటున్నాను. మనముందు అత్యవసరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. దీనిని discuss చేయాలి అని కోరుతున్నాను. ఇటువంటిది ఎక్కడా జరుగలేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 144 వ సెక్షను ఎలా అమలు జరిపారో చెబుతాను. పాక్-అమెరికా పాక్టుమీద మీటింగు పెట్టుకోడానికి వీలులేకుండా 144 వ సెక్షను అమలుచేశారు. రైతులు సమావేశానికి 144 సెక్షను, స్టాలిన్,

[10th March 1954]

నిర్బంధం చేయడానికి 144 వ సెక్షను, ప్రకటించారు ప్రభుత్వం అన్ని హక్కులను హరించివేశారు. అందువల్ల ఈ adjournment motion తప్పకుండా discuss చేయాలి, అని [illegible]న్నాను.

Mr. SPEAKER:—I am giving my ruling. It is the Courts that issue orders under Section 144 Criminal Procedure Code and not the Government.

Sri T. NAGI REDDI:—అక్కడ search చేయడానికి వెళ్ళి [illegible]పుడు కార్యకర్తలకు సంబంధించిన[illegible]. అది executive authority కు సంబంధించినది.

Mr. SPEAKER:-Courts are empowered to issue orders Section 144 Cr. P. C. in proper cases. Aggrieved parties are allowed a right of appeal also. If raiding is vexatious and illegal, law allows a remedy to the aggrieved party. No prima facie case is made out for adjournment of business. Hence I rule the motion out of order.

Sri PILLALAMARRI VENKATESWARLU:— మీరు యిప్పుడు ruling యిచ్చారు. ruling యిచ్చేముందు వ్యతిరేక పక్షం దగ్గరనుంచి adjournment motion వచ్చినప్పుడు పార్టీ నాయకులు సభ్యులు వారందరికీ అభిప్రాయం తీసుకున్న తరువాత adjournment motion మీద ruling యివ్వవచ్చు. అదేదీ లేకుండా త్రోసివేశారు మీరు.

Mr. SPEAKER:-After the ruling is given, there is no room for a point of order. So I cannot allow the hon. Member to speak·

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఇప్పుడు నేను point of order raise చేయడానికి లేవలేకున్నాను. దీనిని out of order అని declare చేయబోయేముందు నా point of order చెప్పడానికి అవకాశం యివ్వాలి.

Mr. SPEAKER:—I want to know how the motion can be allowed. The hon. Member will take his seat. He should not be on his legs when I am speaking. I want the hon. Member to observe the rules. If a particular motion does not fall within the rules, and so, if I do not allow the motion, what is the good of raising a point of order on it and discussing my ruling.

Sri PILLALAMARRI VENKATESWARLU:—నేను రూల్సు ఎప్పుడూ infring చేయలేదు. I am not disputing your ruling.

Mr. SPEAKER:—The hon. Member will resume his seat. I must certainly not allow these rules to be infringed. If the hon. Member is having any grievance, let the rules be amended and I am prepared to abide by the rules.

Sri PILLALAMARRI VENKATESWARLU :—నేను రూల్సు inferingee చేయలేదని అంటున్నాను.

Mr. SPEAKER:— It is the hon. Member that has been repeatedly violating the rules. The hon. Member will resume his seat.

Sri PILLALAMARRI VENKATESWARLU:-Will you allow me to raise my point of order.

Mr. SPEAKER:-1 want the hon. Member to take his seat.

(The hon. Member resumed his seat.)

Sri T. NAGI REDDI:-అధ్యక్షా, నేను ఒక విషయం మీ ముందు తీసుకురావాలని అనుకుంటున్నాను. దయచేసి దీని గురించి జాగ్రత్తగా ఆలోచిస్తారని భావిస్తున్నాను. ఒక serious adjournment motion వచ్చినపుడు దానిగురించి మీరు out of order అని ruling యిచ్చేముందు ఆ adjournment motion గురించి మాట్లాడడానికి అవకాశం ఏవిధంగావుందో చూస్తూ వున్నాం. నిన్న ఒక adjournment motion వచ్చినపుడు దాదాపు అర్థగంటవరకు మాట్లాడడాని

అనా[illegible] ఇచ్చిన [illegible] ను [illegible] తెలిపినదే. adjournment [illegible] i [illegible] important [illegible] [illegible] [illegible] [illegible] తెలుపును. Assembly pr[illegible] d[illegible] [illegible] adjournment motion [illegible] important, un-important అనే [illegible] లేకుండా [illegible] impression [illegible] గా ఒక [illegible] అనుసరించేటట్లయితే protest చెయవలసిన అవసరం ఉన్నది అని విజ్ఞప్తిచేస్తూ దీని ప్రాధాన్యత గుర్తించకపోతే చాల ప్రమాదకరమైన పరిస్థితులువచ్చి అసెంబ్లీ కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి వీలులేకుండా పోతుందని మీముందు పెట్టదలచుకున్నాను. అటువంటి ప్రమాదానికి అవకాశంలేకుండా మాట్లాడ్డానికి 3 నిమిషాలు time ఇచ్చి 2 నిముషాలు కాకుండానే bell కొట్టి అధ్యక్షులు ruling ఇవ్వడం సరైనదిగాలేదని మనవిచేస్తున్నాను. ఈ విధమైన procedure వల్ల అసెంబ్లీకార్యక్రమం సక్రమంగా జరుగనేరదని, ఇట్టి procedure కు మా ప్రతిపక్షం తాలూకు తీవ్రమైన విమర్శ తెలుపుతూ protest చేయవలసివచ్చిందని చెప్పడానికి చాల విచారిస్తున్నానని తెలియజేస్తున్నాను.

Sri G. NAGABHUSHANAM:- I rise on a point of order.

Mr. SPEAKER—Here is a case of an order under Section 144 Criminal Procedure Code being promulgated, apprehending breach of peace. If there is a feeling that that order is wrongly issued, there are courts to look after that. There have been several cases, of late, of similar subjects being made the matter of adjournment motions and brought before this House, and I had to disallow them, as they do not fall within the rules. If I am to allow them to be discussed there is no end to it. Virtually, even to-day, I allowed the Leader of the Opposition two or three minutes to speak after he moved his adjournment motion. Even previous to that, I told him in my chambers, that no prima facie case of adjournment motion can arise. If, in spite of this, the

[10th March 1954

Leader of the Opposition thinks that there is a distinction made by me between one motion and another motion and one member and another member, it is imputing unfairness to the Chair. If he thinks so, let him think so: but hon. Members of the House know what I really am.

Sri T. NAGI REDDI: — I am sorry Sir. నేను with draw చేయదలచుకోలేను. Adjournment motion allow చేయరని నాకు తెలుసు. ఒకటూనా 5 సంవత్సరాలనుంచీ మద్రాసు శాసన సభలో నాకున్న అనుభవంలో ఒకనాడి తప్ప మొగతా adjournment motions allow చేయబడలేదని నాకు తెలుసు; అయినప్పటికీ ఆ adjournment motion మీద అది important అవునో unimportant అవునో చర్చించడానికి అవకాశం యివ్వడం మామూలు. మద్రాసు అసెంబ్లీలో adjournment motion లు మేము చాలాసార్లు యిచ్చినాము. వాటి ప్రాధాన్యతగురించి చెప్పడానికి అర్ధగంట కాకపోయినా 10, లేక 5 నిముషాలైనా అవకాశం యిచ్చిన సందర్భాలు చాలావున్నాయి. నిన్న adjournment motion కు అర్ధగంట వరకు time యిచ్చారుకదా. నేటి adjournment motionకు ఎందుకు time యివ్వకూడదో నాకు అర్థంకావడం లేదు. ఇప్పుడు నేనిచ్చిన adjournment motion చాల ప్రధానమైనది. 82 మందిపై 144 సెక్షను అమలుపరచినపుడు యీవిధమైన విధానంగురించి చెప్పడానికి కనీసం 5 నిముషాలైనా యివ్వలేకపోవడానికి కారణం నాకు అర్థంకావడంలేదు. ఒకసారి Speaker chambers లో యిదిరావటానికి వీలులేదని చెబితే accept కాని adjournment motion floor మీదకే రావడానికి వీలులేదంటే ఏవిధమైన adjournment motions Assembly floor మీదికి రాకుండాపోతవి. ఆంధ్ర అసెంబ్లీకి కొత్త నియమాలు నిబంధనలు అనువర్తింపచేస్తాం అంటే అది వేరేసంగతి. ఈ adjournment motion అవసరం అవునా కాదా అన్నవిషయం చర్చించడానికి అవకాశం యివ్వని యీ విధానంపట్ల మాతీక్షణ protest చెప్పవలసి వచ్చినందుకు చాల విచారిస్తున్నాను.

Mr. SPEAKER :— If the House unanimously says that every adjournment motion brought before the House must be allowed and discussed, I have no objection.

10th March 1954]

* Sri K. KRISHNA RAO :— On a point of order Sir. మీరు చెప్పటలో యీ రూల్సు సరిగాలేక [illegible] మార్చు తని మీరు చెప్పారు. కాని ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీ ఏర్పడినప్పటి నుండి, పాతరూల్సు యిక్కడ [illegible] అని మేము [illegible] రాచించాము. మద్రాసులో Legislative Council [illegible]. దాని కనుగుణ్యంగా అక్కడ రూల్సు ఏర్పర్చబడ్డాయి. కాని Council లేకుండా, Assembly మాత్రమే వుండే ఆంధ్రరాష్ట్రంలో [illegible] రూల్సు వర్తింపజేస్తూన్నారు. యింతేకాదు. కొత్త Assembly మద్రాసులో ఏర్పడినప్పటినుండి, ఆ పాతరూల్సు వర్తించకూడదని, [illegible] రూల్సు వర్తించాలని, అవి ఏర్పర్చాలని మేము కోరుతూవచ్చాము. నేను నవంబరులోనే కొత్త రూల్సువ్రాసి, వాటిని ఆమోదించడానికి పంపాను. కాని ఆరూల్సు అన్నీ బుట్టదాఖలు చేశారు. అవి యిప్పటికీకూడా బైటపడలేదు. యిప్పుడువున్న రూల్సువల్ల మా హక్కులు పూర్తిగా రద్దవుతున్నాయి. మేము ప్రశ్నలువేస్తే, Treasury Benches వారు, insinuations తోటి, insults taunts తోటి జవాబులు యివ్వడం జరుగుతూంది. మేము యీవిధమైన పరిస్థితులలో గమ్మునిరూర్చో వలసి వస్తూంది. ఇది చాలా ఘోరంగావుంది. Treasury Benches admonitions, insults కలిస్తూంటే, మేము యిక్కడ బంధిఖానాలో వున్నట్లు, నిర్బంధింపబడినట్లు మేము sore గా fell అవడం జరుగుతూంది. ఇట్టి పరిస్థితులనుండి విముక్తి అవడానికే new rules వ్రాశాను. నేను కష్టపడి యీరూల్సు నవంబరులో వ్రాసిపంపినా, యింతవరకు తీసికోకపోవడం ఘోరంగావుంది. ఇదేకాదు. మేముప్రశ్నలు వ్రాసి పంపిస్తే Secretariats లో ఏవిధంగా బుట్టదాఖలవుతున్నాయో ఆదేవిధంగా మేము వ్రాసిపంపిన రూల్సు Legislature secretariat బుట్టదాఖలు చేసింది.

యీవిధంగా మా హక్కులు భంగపరచడం, Treasury Benches మాపై, నల్లేరుమీద బండిపోయినట్లు చేయడం చాలా అన్యాయమని, యీ పరిస్థితులు పోయి నూతనమైన rules of procedure ఏర్పర్చాలని కోరుతున్నా.

The Hon. Sri N. SANJEEVA REDDI : What the hon. Member is saying is all unconstitutional, unwarranted and out-of-place. Are we to sit here and listen

to all these things? There is absolutely no point in this kind of debate, for we are not in a position to reply.

Mr. SPEAKER :–Virtually the Opposition does not want any ruling from me.

Sri G. SATYANARAYANA :— మాకు ఒక చిన్న మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :— Even now if the House wants every adjournment motion which is brought before it to be discussed, I have no objection.

Sri G. SATYANARAYANA :— ఒక విజ్ఞప్తి. Adjournment motion కు allow చేయకుంటున్నారు. కనీసము అవి ఏలాగుండాలో ఏలాంటివాటిని మీరు allow చేస్తున్నారో మనవి చేస్తారా ?

Mr. SPEAKER :— The hon. Member, Sri Venkateswarlu, a seasoned member of the Legislature, (Sri P. Venkateswarlu : I am proud of it) if he gives me a list of all adjournment motions which have been disallowed, I shall be glad to tell him why I cannot allow them under the rules. Do not think I am allowing some adjournment motions and not allowing some others. Such imputation has been levelled by the Leader of the Opposition more than once. I am not interested in any adjournment motion. If the House unanimously agrees that every adjournment motion brought before it should be discussed, I have no objection.

Sri PILLALAMARRIVENKATESWARLU:— ఈ rules సరిగాలేవని మార్చాలంటున్నారు. ఇప్పుడున్న rulesబట్టే మా adjournment motion allow చేయాలని అంటున్నాము. నేను చేసిన

10th March 1954]

దానికి తర్వాత Government side కు ఎందుకు admit చేయరాదనో చెప్పిన తర్వాత మీరు ruling యివ్వడము సహజము. యీ rules ప్రకారము ప్రోగ్రామ్‌కి తీసుకురావడానికి ఖచ్చితం ... ది. ఒక precedent కూడ తీసుకువచ్చాను.

Mr. SPEAKER :— I am asking the hon. Member to please read rule 43.

Sri PILLALAMARRI VENKATESWARLU :— It is in my favour. క్రింద చూడండి 44 లో వుంది.

Mr. SPEAKER : The hon. Member will be satisfied only if I allow all the adjournment motions.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Rules 43 and 44 should be read together. Rule 44 lays down :

"After receiving such consent, leave of the Assembly to make the motion may be asked for after questions and before the list of business for the day is entered upon."

Mr. SPEAKER :— Who gave the consent ?

Sri PILLALAMARRI VENKATESWARLU :— We do not want any concession. Let the rules be interpreted.

Mr. SPEAKER :— I have interpreted the rules.

Sri PILLALAMARRI VENKATESWARLU :— This is the way in which you interpret the rules.

Mr. SPEAKER :— When I say I have interpreted the rules, the hon. Member says, 'no, Sir'. If that is the position and if the hon. Member, Sri Pillalamarri Venkateswarlu wants to say that his interpretation is right and mine is wrong then woe unto us all.

Sri T. NAGI REDDI :— Then we are not going to discuss any adjournment motion unless the Speaker feels that the motion is to be allowed as an adjournment motion; otherwise no adjournment motion will be allowed. Is that the position ?

మీరు మమ్ములను adjournment motion move చేయడానికి allow చేయ నిర్ణయించుకుంటేనే తప్ప ఏ members House లో తీసుకరావడానికి వీలులేదని ruling యిచ్చినట్లయితే మేము ఏ adjournment motion యివ్వ అవసరము లేదని అర్థముచేసుకుంటాము. Public importance యొంతో వున్న adjournment motion ను తీసుకురావడానికి, దానినిగురించి మాట్లాడ డానికి అవకాశమిచ్చి తర్వాత, ప్రభుత్వమేమైనా చెప్పదలచుకుంటే చెప్పిన ఆ తర్వాత మీరు ruling యిచ్చినట్లైతే బాగుంటుంది. మీ ruling లో వున్న clearness చెప్పినట్లయితే మాకు తెలిసిపోతుంది, ప్రతిపాదించిన adjournment motion ను త్రోసివేసిన వేరేచర్యలు తీసుకోడానికి అవకాశము కల్గుతుందని నేను భావిస్తున్నాను.

Mr. SPEAKER :— Order, Order.

Sri T. NAGI REDDI :— ఎన్నిసార్లు adjournment motion తీసుకరాలేదు.

Mr. SPEAKER :— ఇది మద్రాసు అసెంబ్లీలో Speaker గారిచ్చిన circular.

Sri T. NAGI REDDI:— మేము కాదని చెప్పలేదు. మేము చెప్పినదంత ఒక్కటే. అది క్రొత్తదికాదు. మద్రాసు అసెంబ్లీలో ఆ ruling క్రిందనే function చేసాము.

Mr. SPEAKER :— I have got here a circular, No. 16. issued by the Speaker of the Composite Assembly, under the signature of Mr. R. V. Krishna Ayyar.

"The hon. Speaker also desires to draw the attention of members to the fact that under the rules of House a motion for adjournment of the House can be

10th March 1954]

made in the House only with the consent obtained before the commencement of the sitting of the Assembly [illegible] which the member proposes to ask for leave to make the motion, and without [illegible] previous [illegible] no motion can be made in the [illegible] House.

Sri T. NAGI REDDI:—Rules [illegible] ఆ rules [illegible]. ఆ rules [illegible]. ఆ rules [illegible] adjournment motion [illegible] ఆ procedure [illegible] adjournment motion discuss [illegible]. adjournment motion [illegible] ఆ rules [illegible]. ఆ rules [illegible] adjournment motion discuss [illegible]

Mr. SPEAKER :—That Speaker alone must explain it. That circular having been issued, if that Speaker allowed every motion to be brought before the House and allowed it to be discussed for half an hour, that Speaker alone should be able to answer.

Sri R. SIDDANNA GOWD:— Adjournment Motions ను మాకు allow చేయాలి.

Mr. SPEAKER :—Then I must allow every motion.

Sri PILLALAMARRI VENKATESWARLU :— You can disallow every motion.

Mr. SPEAKER :—It is not the proper conduct.

Sri T. NAGI REDDI :—We accept your ruling.

Mr. SPEAKER :—It has not been accepted.

Sri T. NAGI REDDI :—We do accept the right of the Speaker to disallow every motion and when you disallow it it is our duty to accept your ruling. But the only point is that there are cases where members of the legislature have brought their adjournment motions to the floor of the House and a certain amount of discussion has been allowed, and are you going to follow that procedure or not?

Mr. SPEAKER :—Even now, let us make it 'by consent of the House' and so let every motion be brought before the House.

10th March 1954]

Mr. SPEAKER :—మీరంతకు ఒప్పుకుంటే "ప్రతి అడ్జర్నుమెంట్ తీర్మానంమీద 15 నిమిషాలు ఇచ్చిన తరువాతనే" అని రూలింగ్ ఇవ్వమంటే ఇస్తాను.

In the face of this circular, unless it is torn to pieces and given the go-bye, what can I do? If the House unanimously says that every motion brought before the House should be allowed, I have no objection.

Sri PILLALAMARRI VENKATESWARLU :—It is not our purpose.

మా ప్రతిఅడ్జర్నుమెంట్ మోషన్‌ను మీరుdis allow చేస్తున్నారు.

Mr. SPEAKER :—46 వ రూలు చదవండి.

Sri PILLALAMARRI VENKATESWARLU:—disallow చేసే హక్కు మీకువుంది. ఆ హక్కును ప్రతిరోజు మీరు ఉపయోగించుకోడానికి హక్కు వున్నది. కాని వచ్చిన adjournment motions లో కొన్నింటిని మీరు disallow చేయవచ్చును.

Mr. SPEAKER :—Every motion given notice of should be allowed according to you?

Sri PILLALAMARRI VENKATESWARLU:—ప్రతి adjournment motion మీద చర్చతీసుకొని రావలెనని నేను చెప్పడంలేదు. కొన్నిటివిషయము లోనే నా protest ను తెలుపు చున్నాను.

Mr. SPEAKER :—Every motion given notice of should be allowed according to you?

Sri T. NAGI REDDI :—ప్రతి adjournment motion ను, మీరుతీసుకొని రాగూడదని చెప్పదలచుకుంటారా? అట్లా చెప్పండి. ముఖ్యమైన adjournment motion ను House లో move చేయుటానికి, దానిమీద discuss చేయుటాని అధికారం, వుందో లేదో, తెలుపు

10th March 1954]

కోవాలి. మాకు రెండే సూత్రాలు కనిపిస్తున్నవి. ప్రతి adjournment motion ను floor కు తీసుకు రావాలా? లేక chamber లోనే, disallow చేయాలా? ఇక్కడున్న పరిస్థితులను బట్టి, అవి — floor కు తీసుకొని రావటానికి వీలున్నది? దానికి ఎంత time ఉన్నాలి? అనేది తేల్చే హక్కు మీకు ఉన్నది.

Mr. SPEAKER :—నాకు యింకొకసారి అర్థం కాలేదు.

Sri T. NAGI REDDI :—No. What I have said is this. It is on record.

Mr. SPEAKER :—I have heard it.

Sri T. NAGI REDDI :—తెచ్చిన ప్రతి motion యొక్క allow చెయ్యమని House కోరుతున్నదా? అని అడిగారు. నేను చెప్పేది ఏమంటే ప్రధానమైన adjournment motion ను floor మీదకు తీసుకొని వచ్చేటటువంటి అవకాశమున్నదా? ముఖ్యమైన adjournment motion కూడా floor ముందుకు తీసుకొని రాకుండా యిక్కడ త్రోసిపుచ్చటమనే పద్ధతి చాలా అన్యాయమని చెప్పుచున్నాను. అన్ని adjournment motions, తీసుకొని రావలెననేటు వంటి రూలింగ్ మాకు లేదు. adjournment motion ను యిక్కడ propose చేయటానికి అవకాశం యివ్వటం, ఆతరువాత, మంత్రులు మిగతావారు ఆలోచించి, దానిని contest చేయటానికి అవకాశం, ఆతరువాత Speaker గారు రూలింగ్ యివ్వటానికి అవకాశాలు వున్నాయి. అటువంటిది చాలా అవసరం. ప్రతి అసెంబ్లీలోనూ చూస్తూనే వున్నాము. ఇప్పటికి తరతరాలుగా పార్లమెంటులోను, అసెంబ్లీలలోను వస్తున్నటువంటి హక్కు. దీనిని కాదని చెప్పటం మాత్రం భావ్యంగాదని చెప్పుచున్నాను.

Mr. SPEAKER :—I am asking the hon. Member to please read the rule. I have given my interpretation.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ప్రతిదానిని మీరు chambers లో disallow చేసే హక్కు మీకు వుంది. చిన్నచిన్న వాటి విషయములో మీరు disallow చేయ

[10th March 1954

వచ్చాను. కాని, కొన్ని ముఖ్యమైన విషయములు తీసుకొని వచ్చినప్పుడు disallow చేయటం భావ్యంగాదు. నిన్నటి రోజున శ్రీ మూర్తి రాజుగారి adjournment motion మీద ఎంత time యిచ్చింది మిగతా వాటికి అవకాశం యివ్వక పోవటం అనేదానినిబట్టి చూస్తే కొన్నిటికి ప్రాముఖ్యం యివ్వటం, మిగతావాటికి ప్రాముఖ్యం యివ్వక పోవటం అనేసంగతి జరగడం తెలుస్తున్నది. మీరాకు అధికారంవున్నది. కాబట్టి మా adjournment motions వచ్చినప్పుడుకూడ మాట్లాడటానికి అధికారం యివ్వమని కోరుతున్నాము. కొన్నితప్పని సరిగా adjournment motion ద్వారా తేవటం అవసరం అవుతవి. ఎన్నో ఘోరకృత్యాలు ప్రతి చోట జరుగుచున్నవి. వాటినిగురించి కనీసం శాసనసభ సమావేశములు జరుగుచున్నప్పుడైనా, చర్చకు తీసుకొని రాకపోతే మరెప్పుడు అవకాశం వుంటుంది? పశ్చిమ గోదావరిజిల్లాలో జరిగినటువంటి ఒక సంఘటనను గురించి శ్రీ నాగిరెడ్డిగారు adjournment motion తీసుకొని వచ్చారు.

Mr. SPEAKER :—144 శెక్షన్ ఆర్డరు యివ్వడం జరిగింది. ఆ మేజస్ట్రేటు అక్కడ కూర్చుని ఏమిచేస్తుంటాడు ?

Sri T. POTHA RAJU:–మద్రాసు అసెంబ్లీలో శ్రీ టి. విశ్వనాథంగారు, Opposition Leader గా వున్నప్పుడు, శ్రీ రాజగోపాలాచార్యులుగారు ప్రధాన మంత్రిగా వున్నారు. శాసనసభ చుట్టూ అద్దు పెట్టారు. దానిమీద adjournment motion తీసుకోని రాబడింది. అది చర్చకు వచ్చినప్పుడు దానిని prove చేయడానికి శ్రీ రాజగోపాలాచార్యులుగారు సమాధానం యిచ్చుటకు అవకాశం యివ్వటం జరిగింది. అట్లాగే, నూతన విద్యావిధానం విషయములో ప్రతికూల ప్రదర్శనాలు జరిగినప్పుడు కొంతమందిమీద లాటీ ఛార్జి జరిగింది. దీనిమీద ఒక adjournment motion ప్రతిపాదించగా, దానికి Speakerగారు అంగీకరించటము, దానిమీద చర్చజరిగినవిషయము అందరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అట్లాగే యీ 144 శెక్షన్ ప్రజలమీద వుపయోగించుట మనే విషయమును గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావలసి యున్నది. ఇటువంటివే, చాలా సందర్భాలు వున్నవి.

10th March 1954]

Sri R. SIDDANNA GOWD:—అధ్యక్షా, నేను ఒక 5 నిమిషాలు మాట్లాడడానికి అనుమతి ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. SPEAKER.—కూర్చోండి. I am allowing members to talk on each and every adjournment motion. Rules are not working here.

The Hon. Sri T. VISWANATHAM.—అధ్యక్షా, తాము చెప్పినటువంటి దానితో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. ఈసందర్భమున నేను చెప్పేనది కొంచెము వినవలసిందని ప్రతిపక్ష సభ్యులకు ప్రార్థన. మద్రాసు అసెంబ్లీలో ఒకప్పుడు 144వ సెక్షను promulgate చేసిన సందర్భమున విశ్వనాథంగారు point of order raise చేయగా దానిని Speaker ఒప్పుకొన్నారని చెప్పారు. అది ఏసందర్భములోనంటే 144 వ సెక్షను జారీచేస్తూ ఆ ఆర్డరులో గౌరవనీయ సభ్యుల మీద కొన్ని ఆరోపణలు చేశారు. ఆవిధమైన ఆరోపణలు Members మీద చేయడంవల్ల, అందులో prima facie case ఉన్నదని చెప్పి Speaker దాన్ని నిన్ను raise చేయమని అడిగారు. ఆ సందర్భములోనే దానిని ఒప్పుకోవడం జరిగిందిగాని, మరే ఇతర సందర్భమునకాదు. తరువాత, ఇతర సందర్భాలలో, 2, 3 మార్లు definite information వచ్చేముందు, ఈవిధంగా raise చేయడం జరిగింది. కాని, అవి day to day administration కు సంబంధించిన వగుటచే వాటిని Speaker ఒప్పుకోలేదు. ఆతరువాతనే అటువంటి తీర్మానాలు move చేయలేదు. ఒకవేళ move చేసిన, వాటిని press చేయడం జరగలేదు. Speaker రూలింగు ఇచ్చిన తరువాత ఎప్పుడూ నేను మాట్లాడింది లేదు. ఇప్పుడు చూడండి. ఈవిషయములో Speaker 12-3 గంటలకు రూలింగు ఇస్తే, ఇప్పుడు 12-43 అయింది. ఇంకా మాట్లాడుతూనే ఉన్నారు. రూలింగు obey చేస్తూనే ఉన్నారు. ఇది ఏసూత్రము న్యాయంగా లేదని మనవిచేస్తున్నాను. ఈవిషయములో తాము ఇచ్చినటువంటి ruling చాలా correct అని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER.—This is the procedure even in the House of the People. Rule 60 of their Rules (1952 Edition) says.

"Subject to the provision of these rules, a motion for an adjournment of the business of the House for the purpose of discussing a definite matter of urgent public importance may be made with the consent of the Speaker."

ఆవిధంగా ఉన్నది. ఇప్పుడు Speaker యొక్క consent లేకనే ఉద్దేశాలు చేస్తే మాట్లాడారు. రూలింగు యిచ్చిన తరువాతకూడ మళ్ళీ ఇంతవరకు మాట్లాడుతున్నారు.

Sri PILLALAMARRI VENKATESWARLU:—మీరు ఆవిధంగా అర్థంచేసుకోకూడదు. మీకు రూలింగు యిచ్చే హక్కులేదని మీరూలింగు obey చేయమని ఎప్పుడు చెప్పలేదు.

Mr. SPEAKER.—It is only that you have been saying and nothing else.

Sri PILLALAMARRI VENKATESWARLU.—వినయ పూర్వకముగా మా rights కొరకు మేము fight out చేస్తున్నాము. అంతే గాని మీరూలింగు respect చేయక పోవడంలేదు.

Mr. SPEAKER.—Hon. Members of the Opposition are showing anything but respect to the rulings.

Sri PILLALAMARRI VENKATESWARLU.—We are showing greatest respect.

Mr. SPEAKER.—నాకు ఇదంతా అవసరంలేదు. ఇంగ్లీషు నాకు ఒకవిధంగా అర్థమైతే Members కు ఇంకోవిధంగా అర్థమౌతుంది. ఏమైనా నాకేమీ objection లేదు.

Don't be under the impression that I am throwing out the adjournment motions merely for the sake of throwing out. There are the rules of the House of the People. There are the rules of the other Assemblies and then there is the circular of the Madras Speaker which I have quoted.

I can only satisfy the hon. Members if I allow every adjournment motion, whether with the consent

of the Speaker or without the consent. If that is the position I have no objection. I will ask the hon. Member's advice from to-morrow.

Sri PILLALAMARRI VENKATESWARLU —
మా ఉద్దేశ్యం అది కాదండి.

Mr. SPEAKER.—I have sufficiently heard him. The hon. Members are interested in showing the utmost disrespect to the Chair.

Sri PILLALAMARRI VENKATESWARLU:—
అది మా ఉద్దేశ్యం కాదని చెప్తున్నాను. Prima facie ఉన్న కేసు దానికి అవకాశము ఇవ్వవలసిందని మాత్రము కోరుచున్నాను.

Mr. SPEAKER:— Who is to decide whether there is a *prima facie* case or not?

Sri PILLALAMARRI VENKATESWARLU.— You have got the right to decide. అయితే మేముచేసే request ఏమిటంటే, ఇదివరకు ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, అనేకంటు చర్చకు అవకాశము ఇవ్వబడింది. అప్పుడు స్పీకరుగారిని అభినందించాము. ఇప్పుడు సంజీవిరెడ్డిగారి నాయకత్వములో ఘోరకృత్యాలు జరుగుచున్నప్పుడు, వాటిని గురించి చర్చించుటకు అవకాశ మివ్వడం లేదు. ఇప్పుడు తాము ఇచ్చినటువంటి decision పొరపాటు పడియుండవచ్చును.

Mr. SPEAKER.—పొరబాటు కాదు. I have been carefully noting the implication of every word that has been used by the hon. Member.

Sri R. SIDDANNA GOWD.— నేను కొంత మార్గాన్ని దానికి అవకాశము యివ్వవలసినదని కోరుచున్నాను.

Mr. SPEAKER:—చెప్పండి. I will allow every adjournment motion hereafter.

Sri R. SIDDANNA GOWD—Adjournment motions ను allow చేయడంలో గాని, disallow చేయడంలోగాని అధ్యక్షుల వారికి సంపూర్ణమైన అధికారం, discretion ఉన్నదన్ని నేను అంగీకరిస్తు

న్నాను. Rule ఎట్లా ఉండినప్పటికీ, ఈ House లోను, composite State లోను, adjournment motion ను disallow చేయక మునుపు, దానిని move చేసిన వారికిని, Opposition Leader కును అవకాశమిచ్చే ఒక పద్ధతిని ఆచరణలో పెట్టుకొన్నారనే విషయం తమ నోటీసుకు తెస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఇదివరలో adjournment motions, నాలుగైదు పెట్టినప్పుడు, తాము వాటికి అనుజ్ఞ ఇవ్వక పోయినప్పటికిని, ఆతీర్మానాలను చదివి మాట్లాడే అవకాశమిచ్చి తరువాత disallow చేశారు. కనుక ఆవిధంగా ఇప్పుడు కూడ అవకాశమివ్వవలెనని కోరుచున్నాను.

Mr. SPEAKER :—Rules, విషయం అక్కరలేదు. మీ adjournment motion చదవండి.

Sri PILLALAMARRI VENKATESWARLU.—అధ్యక్షులవారు సూచించేపద్ధతి సరియైనదికాదేమోనని నేను అనుకుంటున్నాను. వారు patience కూడాకొంత lose చేసుకొని ఉంటారని నేను అభిప్రాయ పడుతున్నాను.

Mr. SPEAKER :—అయితే కానివ్వండి. సిద్దన్న గౌడుగారూ మీ adjournment motion చదవండి.

Adjournment motion re: Suspension of revenue collections in Madakasira.

Sri R. SIDDANNA GOWD :— Sir,

"This House do adjourn itself to consider a definite matter of urgent public importance arising out of demand of the collection of the suspended land revenue of previous two faslis and the simultaneous collection of land revenue of the current fasli, together with the collections of subsistence and the loans granted under the Agricultural and the Land Improvement Acts and that granted for the purchase of seeds and manure by the Agricultural Department and the summary recoveries ordered in the case of uncompleted wells under the well subsidy schemes, especially in view of the recorded generally poor yield of the food and cash crops of the current fasli in the Madakasira

10th March 1954]

taluk of the Anantapur district, after successive bad years of five years and the certainty of driving them into the clutches of moneylenders who charge interest at usurious rates, rendering them incalculable harm."

అసెంబ్లీ రూలు ప్రకారము యీ తీర్మానం యీసభలో మీ దృష్టికి తెస్తున్నాను. 1361,1362 ఫసలీల తాలూకు శిస్తులు వసూలు కాలు పుదలచేసి ఇప్పుడు ఆ రెండు ఫసలీల శిస్తులను, వాటితోపా 1363 ఫసలీ శిస్తున్నూ, జీవ భృతి ఋణాలున్నూ, వ్యవసాయ ఋణాలు, విత్తనాలు, ఎరువులు వగైరాలు కొనుక్కోవడానికి గాను రైతులకు ప్రభుత్వం యిచ్చిన ఋణాలు వసూలు చేస్తున్నారు. అనంతపురం జిల్లా మడకసిర తాలూకాలో బావులకోసం యిచ్చిన ఋణాలలో పూర్తిగా నీరు పడని బావులకు యిచ్చిన ఋణాలను కూడ వసూలు చేయాలని ప్రభుత్వం యిచ్చిన ఉత్తరువులు జారిచేసినందున రైతులకు చాలా కష్టం ఏర్పడ్డది. ఈ సంవత్సరం ఆజ్మాయిషి ఆఫీసర్లు చేసినటువంటి లెక్కల ప్రకారం normal estimated crop రాలేదు. ఈ విషయం వారి లెక్కలవల్ల తెలుస్తున్నది. కలెక్టరువద్దకు వెళ్ళి చెప్పుకొన్నా, సరియైన జవాబు చెప్పలేదు. కాబట్టి రైతులకు యీ కష్టకర పరిస్థితులు ఏర్పడ్డాయి గనుక యీ సమయంలో ప్రభుత్వంవారు యిచ్చిన ఆర్డర్లు సక్రమమైనవి కావు. ఈ పరిస్థితిని గురించి యిక్కడ చర్చించవలసిన అవసరం కలిగింది గనుక యిప్పుడు యీసభా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను.

Mr. SPEAKER.—పన్నులు వసూలు చేయుడమనేది రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన విషయము. ప్రభుత్వం పన్నులు వసూలు చేయాలంటే adjournment motion తెస్తున్నారు. అటువంటి విషయానికి యిది adjournment motion ఎలా అవుతుందండి ?

లక్ష్మినారాయణరెడ్డిగారూ ! మీ adjournment motion చదవండి.

Adjournment motion re: Forcible collection of loans and land revenue in Penukonda.

Sri T. LAKSHMINARAYANA REDDI.—Sir, I move—

"This House stands adjourned to discuss a matter of definite public importance, namely, forcible collection

of well-subsidy loans, subsistance loans, agricultural loans and land revenue of three faslis on a large scale in Penukonda, and Kadiri taluks of Anantapur district."

నేను యీ motion గురించి చెప్పడములో ఎక్కువ టైము తీసుకోదలచలేదు. క్షామములో పేదవాళ్లు ఎంతో బాధపడే సంగతి ప్రభుత్వానికి తెలుసు. యీ విషయము మీ దృష్టికి గూడా తెచ్చియున్నాను. ఇటువంటి సమయములో ప్రభుత్వం మా అనంతపురం జిల్లా పెనుగొండ కదిరి తాలూకాలలో well subsidy loans, subsistance loans, agricultural loans. manure loans, అన్నియు గూడ గత రెండు ఫసలీలవి యీ current fasli ది, మూడు చేర్చి ఒకేపర్యాయము వసూలు చేయటానికి ఉత్తరువులు రైతులమీద జారీ చేశారు. రైతులు యీ ఋణాలు ఒక్క సారిగా కట్టే స్థితిలో లేరు. ఇప్పుడు వారు దుర్భరమైన పరిస్థితిలో మునిగివున్నారు. ఈ విషయము గురించి యిప్పుడు అర్జంటుగా చర్చించవలసిన సమయం వచ్చింది కనుక మీ దృష్టికి తెస్తూ యీ adjournment motion ను ప్రతిపాదిస్తున్నాను. కనుక యిప్పుడు యీ సభ కార్యక్రమం వాయిదా వేయాలని కోరుచున్నాను.

Mr. SPEAKER.— చిదానందంగారూ ! మీ adjournment motion ను గూడా చదవండి.

Adjournment motion re: Openning of a Government College at Kurnool.

Sri V. CHIDANANDAM:— Sir, I move.

"This House stands adjourned to discuss a recent occurrence of a definite matter of urgent public importance, namely the negligence of the Government for not providing in the budget the opening of a Government College at Kurnool, for providing greater facilities and accommodation to the student population in view of the fact that Kurnool has become the capital."

Mr. SPEAKER.—I am disallowing all the motions and am adjourning the House to 2 O' Clock.

The Assembly then adjourned for lunch till 2 P.M.

10th March 1954]

After Lunch-2 P. M.

GENERAL DISCUSSION OF THE BUDGET FOR 1954-1955 (contd)

Sri C. SUBBARAYUDU.- అధ్యక్షా, క్రిందటిసారి budget సమావేశం జరిగినప్పటి యిప్పటికి కొద్ది మాసాలు జరిగింది. అప్పటికి యిప్పటికి తేడాలు యేమైనా వున్నాయా అనే దృష్టితో ఆలోచిస్తే, దేశ శ్రేయస్సు కొరకై రోజురోజూ మార్పులు యేమైనా అభివృద్ధి చెందుతున్నాయా అనే దృష్టితో చూస్తే, ఆదారి యందే అనుసరిస్తున్నారా అంటే, ఏలాంటి అవకాశాలు అగుపడు తున్నాయా, సంతృప్తికరంగా వున్నాయా అంటే, లేదు అని చెప్పక తప్పదు. ఆంధ్రదేశము ముఖ్యంగా వ్యవసాయ దేశము ఆంధ్రదేశములో సగము విస్తీర్ణము కలిగిన ప్రాంతము నిత్యము కరువు కాటకాలతో బాధపడు తున్న ప్రాంతములని మన అందరికీ తెలిసిన విషయము. ఈ ఆంధ్ర దేశము బాగుపడవలెనంటే, యీ నాడు నూటికి, 80 మంది వ్యవసాయముమీద ఆధారపడేవారిని యీ కరువు పిశాచముయొక్క హస్తములనుండి తొలగించినగాని, ఆంధ్రదేశము బాగుపడడానికి వీలు లేదని, ఆంధ్రదేశములోని వ్యవసాయము అభివృద్ధి పడజాలదని, ఆంధ్ర ప్రజలయొక్క, ఆంధ్ర ప్రభుత్వము యొక్క, తదితరులయొక్క ఆర్థిక స్థోమత బాగుపడదనియు హెచ్చరిస్తున్నాను. అట్టిదాని ఫలితములను యితరులుగూడా అనుభవించవలసి వస్తుంది. కాబట్టి, యీనాడు ఆంధ్ర దేశములోవున్న కరువు పిశాచాన్ని తొలగించుటకుగాను, ప్రభుత్వము సమగ్రమైన పరిశీలన చేసి, దానికి యేదైనా ఒక సక్రమమైన విధానము గాని, మార్గంగాని యివ్వడానికి ప్రయత్నంచేసి, ఆ విషయాలన్ని ఆలో చించవలసిన అవసరాన్ని గుర్తించిందా యని, యిప్పటికైనా అందుకు ప్రభు త్వము పూనుకొంటుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. దైవానుగ్రహము వల్ల ఆంధ్రదేశములో నదీ జలాలను సద్వినియోగ పరచుకొనుటకు అనేక మైన అవకాశాలు వున్నాయి. కృష్ణా, గోదావరి, తుంగభద్ర, వంశధార మున్నగునదులు అనేకమున్నవి. ఈ నదీజలాలను సద్వినియోగపరచి, యిప్పుడు ఆంధ్రదేశములో తాండవించుచున్న యీ కరువు పిశాచము నుండి ప్రజలను విముక్తి చేయుటకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదా?

అనే దృష్టితో చూచినట్టైతే, ఒక్కటీ కనబడటము లేదు. ఈ పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణములో జరిగినవనులు పరిశీలించి చూచినట్లయితే, మన యొక్క ఆశ నిరాశగా పరిణమించుచున్నది, తుంగభద్ర నీరు ఎక్కువగా వుపయోగించుకొన్నట్లయితే, వ్యవసాయమునకు ఎక్కువ వుపయోగం వుంటుంది. ఈ కొరతనుండి రక్షించడానికి ప్రభుత్వము ఆలోచించినట్లు లేదు. Dam దగ్గర వున్న నీరును సక్రమంగా వుపయోగించడానికి పరిశీలించినట్లులేదు. నీటిపారుదల యిప్పటికిప్పుడు వాగులో 50 ఆయకట్టు క్రింద చేర్చుకుంటున్నారు ఇంకా 50 నీటిని వుపయోగించుకొనే అవకాశము వుంటుందని ముఖ్యంగా శ్రీ విశ్వనాథంగారు దృష్టిలో పెట్టుకోవాలి. ప్రతి అంగుళము వుపయోగపడుటకు యీ canal capacitis కూడా అభివృద్ధిపరచినప్పటికీ తప్ప, ఆవిధంగా నీటిని సద్వినియోగపరస్తేనే తప్ప, రేపు ప్రొద్దుటికొన్ని ప్రాంతాలు శాశ్వతముగా కరువుకు గురి కావలసివస్తుంది. కొన్ని ప్రాంతాలలో direct irrigation కు facilities లేకుండా పోతుంది. Lift irrigation చాలా ప్రాంతాలలో అభివృద్ధిచెందే అవకాశమునకు వీలులేకుండా వుంది. ఈ major irrigation ప్రాంతాలలో, వాటితోబాటు, lift irrigation కు గల అవకాశాలనుకూడా పరిశీలించి, యీనాడు నిజంగా యేర్పాట్లు చేయడానికి వీలులేకపోయినా, రేపు ప్రొద్దునైనా శక్తి సామర్థ్యములు పురస్కరించుకొని ప్రభుత్వము పరిష్కారము చేయడానికి అవకాశము వుంటుంది. కాబట్టి, ఆదృష్టితో ప్రభుత్వము యింతవరకు ఆలోచనయేమీ చేయలేదు. అంతేకాకుండా ఆనదీజలాలను యే ప్రాంతాలు వుపయోగించుకోవాలి? ఆ అవసరమును యేమైనా తీరుస్తున్నామా? అని ఆ విధంగా ప్రభుత్వము యికముందైనా ఆలోచిస్తుందా అని నేను సందేహిస్తున్నాను. అంతేకాకుండా, కొన్నికొన్ని చిన్న ప్రాజెక్టుల పరిశీలనకూడా జరిగింది. వాటి నన్నింటినీకూడా పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి ప్రయత్నం చేస్తారా? భైరవవానితిప్ప దగ్గర ప్రాజెక్టు ప్రతిసంవత్సరము 5 లక్షల రూపాయలతో ప్రారంభము చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పెద్దపెద్ద ప్రాజెక్టులకు కేటాయించేదానికన్న, యిప్పుడున్న చిన్న ప్రాజెక్టులకు ఆమొత్తమును వినియోగించిన ప్రజోపయోగమునకు వీలవుతుంది. ఈ ప్రాజెక్టులను కట్టేటప్పుడు establishment క్రింద విప

రీతంగా ఖర్చు అవుతున్నది. Upper Pennar Project కు ఒకకోటి రూపాయలు మాత్రమే ఖర్చుపెడతామని అంటే, దాని establishment క్రింద యెంతో అధికమొత్తం ఖర్చు అవుతున్నది. దానిని పూర్తి చేయడానికి యితర ప్రాజెక్టుల విషయంలో మాదిరిగా, 4, 5, 6 మాసాలలోకట్ట వీలయ్యే ప్రాజెక్టులను 4, 5 సంవత్సరములు దట్టుంగా establishment క్రింద ఖర్చుపెట్టడం, మనయొక్క సున్నితమైన సంపదను దుర్వినియోగపర్చిన వాళ్ళమౌతున్నాము. ప్రజలుకూడ దాని ఫలితాలను, తొందరగా అనుభవించడానికి వీలులేకుండా పోతున్నది. నాలుగు పెద్దపెద్ద ప్రాజెక్టులు మొదలుపెట్టుకొని, 10 సంవత్సరములలో పూర్తి చేసేదానికన్న, ఒకటి రెండు చిన్నప్రాజెక్టులను తీసుకొని, వాటిని తొందరగా పూర్తిచేయడం, establishment ఖర్చు తక్కువయ్యేటట్లుగా చూడడం చాలా మంచిది. P. W. D. minor irrigation schemes క్రింద చాలా దండుగగా డబ్బు ఖర్చుపెడుతున్నారు. అట్లు వంటిపనులు సక్రమంగా జరుగుతున్నాయా అని తెలుసుకొనడానికి, ఆయా estimates గురించి తెలుసుకొనడానికి, ఆ తాలూకాలలోని శాసనసభ్యులను, ఆ ప్రాంత ప్రముఖులతోను ఒకకమిటీవేసిన మంచిది, కనుక వారు యీ P. W D. వారు పనులను సరిగాచేస్తున్నారా? లేదా? అని తెలుసుకొనే అవకాశం వుండదని నేను మనవిచేస్తున్నాను. కనుక యీ విషయమును ప్రభుత్వంవారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు దానిపై ఆలోచించవలసియున్నది.

వ్యవసాయము తీసుకొంటే, వ్యవసాయదారులు, రైతులు, వారి పొట్ట పోషించుకొనుటకు అంటే జీవనోపాధికి పంటలను పండిస్తున్నారు. వారు యెంతో కష్టపడి అధికాహారోత్పత్తి చేస్తున్నారు కాని వారి పంటకు తగిన ధరలులేకపోవడంవల్ల వారికి కిట్టుబాటుగావుండా యుంటున్నది. వారి పెట్టుబడి ఖర్చులు ఆదాయమునకు మించిపోతున్నవి. రైతులు విత్తనాలు, శెనగకాయలు మొదలైనవి, కొనుక్కొనేటప్పుడు 4, 5 రూపాయలు చొప్పున పెట్టుబడిపెడితే, ఫలసాయం యెంతో తక్కువకు అమ్ముకుపోతున్నది. వారి పంటకు market విలువలు బాగావుంటే వారికి కరువు వుండదు. కాని, ఇదంతా పురస్కరించుకొని, రైతులకు అనువైన అవకాశములు యివ్వకపోవడంవల్ల వ్యాపారస్థులు, పెట్టుబడి దార్లు, యితర మధ్యవర్తులు, వారివే తలలోకి [illegible] తక్కువ

ధరలకు పోవటంవల్ల, రైతులు పండించిన దానివల్ల ఫలితములు పొందుటలేదు. కనుక, యీ వ్యవసాయాభివృద్ధికి రైతు protectionకు దానికి ప్రత్యేకమైన ఒక departmentను యేర్పాటు చేయాలని, ఆ విధంగా చేసినప్పుడే. వారు సత్ఫలితాలు పొందడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను.

దాని ఫలితాలు ఇతరులు పొందడం జరుగుతున్నది, కనుక ఆ statistics తయారుచేయడానికి ఒక డిపార్టుమెంట్ ఏర్పాటుచేయాలి ఆ విధంగా చేసినరోజున రైతులు సత్ఫలితాలను పొందడానికి వీలౌతుంది. ఈ రోజుల్లో మిల్క్ ప్రొడక్ట్సు గురించి కూడా ఎక్కువశ్రద్ధ తీసుకోవలసి వుంటుందని చెప్తున్నాను. ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు దీనిమీద ఎక్కువ ఖర్చుపెట్టినకూడా లాభం పొందలేక పోతున్నారు. కాబట్టి వాళ్ళకు ఈ మిల్క్ ప్రోడక్ట్సు బాగాచేయడం నేర్పవలసివుంది. ఆ విధంగా చేస్తే వాళ్ళకు రోజుకు 4 లేక 5 రూపాయలు సంపాదించుకోడానికి వీలవుతుంది. ఇతర ప్రాంతాలలో కూడా ఈ పరిశ్రమ వృద్ధిచేయడానికి శ్రద్ధ తీసుకోవలసి వుంటుందని నేను వారిని కోరుతున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU:—

-ధ్యక్షా, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చే రెండవ బడ్జెట్‌లో, మన ఆర్థికమంత్రి విశ్వనాథం పంతులుగారు దీనిలో మొదటి బడ్జెట్ ప్రశంస వచ్చినప్పుడు మనం ఇంకా శైశవదశలో వున్నాం, రెండవసారి మీరు మా సంపూర్ణమైనటువంటి బడ్జెటు చూస్తారని చెప్పారు. అదేమైనా ఇందులో కనబడుతుందేమో అని నేను చాలా ఆశించాను. విశ్వనాథంపంతులుగారంటే ఎక్కువ గౌరవం కలవాళ్ళలో నేనొకణ్ణి. వారు మద్రాసురాష్ట్రంలో Leader of the Opposition గా ఉన్నప్పుడు ఇచ్చినటువంటి ఉపన్యాసాలు ఇప్పుడు పోల్చిచూస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తున్నది. దీనివల్ల ప్రభుత్వ కుర్చీలలో ఈ మార్పు వుంటుందేమోఅని నేను అనుకుంటున్నాను. ఇది విశ్వనాథంగారు తయారుచేసిన బడ్జెటా అనికూడా అనుమానం వేస్తున్నది. క్రిందటిసారే చెప్పాను యీమాట. వీరు బోషాణంపెట్టె అంటే మోస్తున్నారు కాని తాళాలుమాత్రం సంజీవ రెడ్డిగారి చేతుల్లోవున్నాయి. మరోక విమర్శకూడా మనవిచేస్తున్నాను. 1946 లో ప్రకాశం పంతులుగారు మంత్రివర్గం ఏర్పాటుచేసి బడ్జెటు

ప్రజాము చేసిన తరువాత అప్పుడు ప్రజలందరికీ కూడా ఒక విశేషమైన ఉత్సాహం కలిగింది. కాని ఇప్పుడు ఈ బడ్జెటును చూస్తే ఆ టువంటి ఏమీ కలగలేదు. పైగా ఇది నిరాశ ప్రబలజేయుచున్నది. ఆనాడు ప్రకాశం పంతులుగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో ప్రత్యేక ప్రతిపాదనలు చేశారు. ఈనాడు చేసిన ఈ బడ్జెటులో ప్రజలకు దినదినాభివృద్ధి చెందుతున్న నిరుద్యోగసమస్య, భూసమస్యలవిషయంలో ఉన్నటువంటి అశాంతపరిస్థితులు, పరిశ్రమల విషయంలోను కూడా ఈప్రభుత్వం ఏమీ చర్యతీసుకోలేకుండా ఉన్నదని రుజువుచేసుకోడానికి ఇది మనముందు పెట్టబడింది. ఈ బడ్జెటులో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలవారికి ఏమో ఎత్తిపోస్తారని మేము ఆశించాం. ఈమధ్య మా రెండు జిల్లాలనుండి మంత్రులు ఒకరి తరువాత ఒకరు దండయాత్ర చేశారు. ఆ దండయాత్రలో రెండుజిల్లాలలోను రెండు కోట్లరూపాయలు పోస్తున్నాం అనిచెప్పారు. అవి మేము తీసుకోలేక విసిగి చచ్చిపోతాం అనిపించింది. ఇలా సంజీవరెడ్డిగారు చిన్న ఉపన్యాసం ప్రతిచోట ఇచ్చారు. ఒకచోట నారాయణపురం ప్రాజెక్టు అని, మరొకచోట సువర్ణముఖి ప్రాజెక్టు అని చెప్పారు. కాని ఈ బడ్జెటులోవారు చెప్పినమాటలు ఎక్కడా కనిపించవు. రాజగోపాలాచారిగారి ప్రభుత్వంలో ప్రత్యేకించిన రావణాపురం రిజర్వాయరు స్కీము ఒక్కటి తప్ప వేరులేదు. ఇప్పుడు మనం తెలుసుకొన్నది ఏమంటే ఒట్టి ఎండమావులలా ఇందులో ఏమీలేదని అది రుజువుచేసింది. అయితే ఒక విషయం మాత్రం బోధపడుతున్నది. ఇక్కడ ఈ ప్రాజెక్టు కడతాం, అక్కడ ఆ ప్రాజెక్టు కడతాం అనిచెప్పి విడదీసి పాలించడడ అనేవిషయం కనబడుతోంది. ఉదాహరణకు వంశధారపైప్రాజెక్టు ఎక్కడ కట్టాలి అని వచ్చినప్పుడు గొట్టదగ్గరా, సింగిడిదగ్గరా లేక మదనాపురం దగ్గరా అనే సమస్యవచ్చి, కాంగ్రెస్ వారిలోనే ఒకరి మొఖాలు ఒకరు చూసుకోలేని పరిస్థితి ఏర్పడింది ఈ విషయంలో మాత్రం అనగా విడదీసి పాలించడంలో వారు కృతకృత్యులు అయినారు. ఇది చాలా విచారకరమైన విషయం. ఈ ప్రాజెక్టులు ఎందుచేత చేయలేక పోయినారు. మా జిల్లాలో detailed investigation పూర్తయిన స్కీములు అనేకం ఉన్నాయి. వాటిని ఏ మాత్రం ప్రారంభించటం [illegible]. ఇంకా ఏ [illegible] ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ కూడా ప్రారంభం [illegible] తీసుకొచ్చి మొదలుపెడుతున్నారు. ఈ విషయంలో ఒక adjournment

motion కూడా ఇచ్చారు. పార్టీలకు కూడ కట్టుకోవడానికి మాకు ఎవరైతే సహాయం ఇస్తారో వారు చెప్పినవాటిని. వారికి కావలసిన పనులను చేస్తాం అని చెప్పడం కూడా జరిగింది. ఈ విషయంగురించి Heads of States డిమాండు వచ్చినప్పుడు మాట్లాడుతాను.

The Hon Sri T. VISWANATHAM :— ఎప్పుడు చెప్పారు ?

Sri P. PUNDARIKAKSHACHARYULU:—సంజీవరెడ్డిగారు ఇక్కడ ఈ అసెంబ్లీలో చెప్పారు. సుంకిలిబ్రిడ్జి శంఖుస్థాపన చేస్తూ చెప్పారు. ఈవిధంగా ఇది సంజీవరెడ్డిగారి ప్రభుత్వమా లేక ప్రకాశం పంతులుగారి ప్రభుత్వమా అని అనుమానంవస్తున్నది. ప్రకాశం పంతులుగారు చాలా మంచివారు. చాలా విశాలహృదయం కలవారు మా జిల్లాకు వచ్చినప్పుడు కొన్ని స్కీమ్సు సాంక్షనిచ్చారు. అప్పుడు నెల్లూరు జిల్లాలో గోపాలరెడ్డిగారు ఒక స్కీమును తలపెట్టారు. ఎందుకోసం అంటే వారి గ్రామానికి అది పనికివస్తుందని. అయితే అది తీరా పూర్తిఅయిన తరువాత అది వారికి పనికిరాలేదు. అలాగే ఈ నారాయణపురం స్కీమును detailed investigation పూర్తయిన నందివాడ స్కీంకు బదులు ఒక వ్యక్తికి కొన్ని ఎకరాలు భూమి పాడైపోతుందని, ఆయన లాభంకోసంఅని దీన్ని తీసుకొస్తున్నారు. ఇంజనీరింగ్ డిపార్టుమెంటువాళ్లు ఈ నందివాడ స్కీమును పూర్తిచేశామని చెప్పినప్పటికి దాన్ని తీస్కోడంలేదు. అయితే మరొక విషయం. నిన్న మూర్తిరాజుగారు ఎడ్జర్న్మెంటు మోషన్ ఒకటి తెచ్చారు. అది చాలా సంతోషించవలసిన విషయం. ప్రభుత్వం దగ్గరకుపోయి పనిచేయించగల సమర్థతగల మూర్తి రాజుగారే it is a motion of public and urgent importance అని చెప్పారు. దీనిక్రింద ఒక డిపార్టుమెంటు ధవళేశ్వరంలో ఉంటుంది.

విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో జమీందారీలు రద్దుచేశారు కాని అక్కడవున్న చెరువులుగాని, పంటకాల్వలుగాని పూర్వంనుంచి మరమ్మతులు లేకుండా వున్నప్పటికీ వాటిని మరమ్మత్తుచెయ్యడం లేదు. ఇంజనీరింగు డిపార్టుమెంటును అడిగితే మాకు చాలినంత staff లేకపోతే మేము ఏమి చేస్తాము అంటున్నారు. రేపు రైతులు పన్నుల

ఆధారపడినాయి. ఈ రెండింటిని కలిపి ఆలోచించాలి. మన దేశరక్షణ కొరకు అందరినుండి ప్రయత్నం చేసినప్పుడే జయమును సాధించగలమన్న మాటలో అనుమానం లేదు.

శ్రీ ఫైనాన్సుమంత్రిగారు చూపించిన లెక్కలలో కొన్ని సంతోషకరం గాను మరికొన్ని విచారకరంగాను వున్నాయి. Five-Year Plan క్రింద development కొరకు రు. 13,00,80,100/- ఖర్చుచేస్తున్నా మని అన్నారు. ఈ 13 కోట్లు ఖర్చుచేసేటప్పుడు ప్రజానీకంలో తగి నంత ఉత్సాహం కనబడుటలేదు. ప్రజానీకం కదలి తమ అభివృద్ధికోసం ఇదంతా జరుగుచున్నదనే విశ్వాసంతో వారు ముందుకు పోవడానికి వీలుండా అనేవిషయం చాలా తక్కువగా కనిపిస్తోంది. ఆంధ్రరాష్ట్రం ఒక్కదానిలోను ఈ Five Year Plan క్రింద ఇంత పెద్దమొత్తం ఖర్చుపెట్టేటప్పుడు తప్పకుండా ఉత్సాహం రావాలి. అట్లా వచ్చేటట్లు గానే ఈ సొమ్ము ఎందుకు వినియోగపర్చకూడదు? దానికి కారణం ఏమిటంటే మనం ఆలోచించే ఆలోచన సమగ్ర ఆంధ్రరాష్ట్రదృక్పథంతో గాక - శాసనసభ్యుల దగ్గరనుంచి మంత్రులవరకు - తమ నియోజకవర్గం తమవారలు ఎన్నికలలో గెలవడం, అట్లే తమ మంత్రివర్గాన్ని బలపరచే వారు ఏవిధంగా తమ క్రిందకు వస్తారో అనే దృక్పథంతో ఆలోచనలు జరుగుచున్నవి. మ ముఠాకు ఈ పనివల్ల లాభం కలుగుతుందా కల గదా, మన ముఠా ఏమవుతుంది. మన పథకాలు ఏ ముఠామీద ఏ విధంగా ప్రతిబింబిస్తాయి అని చూచుకోవడమే సరిపోతోంది. ఎంతసేపూ మన ముఠాలను ఏవిధంగా కట్టిపెట్టుకువద్దామా మనకు access ఏవైపు నుంచి వుంటుందనే ఆలోచనవదిలి సమగ్ర ఆంధ్రదృక్పథం అలవరచుకో వలసివుంది. ఒకవైపున గాంధీగారిని మావోగారిని ఆదర్శంగా చెప్పు కుంటూ రెండవవైపున అందుకు అనువుగా ప్రజాక్షేమం నిరాడంబరంగా అనులుజరిపే ప్రయత్నంచేయాలి.

మనకు రోజురోజుకు ఖర్చు ఎక్కువైపోతోంది. ఖర్చులు తగ్గించ డానికేమీ ప్రయత్నాలు జరగడంలేదు. ఖర్చు దుబారాకాకుండా చూడకపోతే లాభంలేదు. ఒక ఉదాహరణ చెపుతాను - గవర్నమెంటు వాడుతున్న పోస్టేజిచూస్తే చాలా దుబారా కన్పించుతున్నది. దానికి 3వ వంతుకు తగ్గించడానికి అవకాశంవుంది. కాస్త జాగ్రత్తగాచూస్తే సంవత్సరానికి పోస్టేజి నిమిత్తం ప్రభుత్వానికి 16 లక్షలవరకు ఖర్చవుతో

తోంది. దానికి 5 లక్షలు [illegible] వచ్చు కాని [illegible] బాధ్యతేవరో తెలియదు. [illegible] ఏమిటంటే [illegible] [illegible]

శ్రీ. చిన్నస్వామిగారు మాట్లాడుతూ ఆంధ్రదేశంలో ఆదాయం మన ఖర్చులకు సరిపోక, [illegible] కేంద్రప్రభుత్వం [illegible] అని అడగాలని చెప్పారు. ఇప్పుడు క్రొత్త ఋణపు ప్రారంభం అయింది. పూర్వం అన్ని రాష్ట్రాలు మిగులు బడ్జెట్లు తయారు చేసేవారు. [illegible] వలనుండి కేంద్ర ఆర్థికమంత్రి ఆదేశం ఇచ్చారు. కాని, ఇప్పుడు బొంబాయి గవర్నమెంటు బడ్జెట్లు తప్ప మిగతా రాష్ట్రాలన్నీ లోటు బడ్జెట్లే తీసుకొచ్చాయి. ఇతర దేశాలపై ధనసహాయానికి ఆధారపడితేగాని మనకు గతిలేకుండా పోయింది. కేంద్రప్రభుత్వం కూడా మనకు సహాయం అందుతుందని చెప్తోంది. International Monetary Fund వాళ్లు ఈమధ్య కొందరిని పరిశీలనకు పంపారు. వారు రిపోర్టు బయటపడింది. దాన్లో వారు చెప్పిందేమిటంటే మనం ఇతరదేశాలు ధనసహాయం చేస్తున్నాయి కదా అని మనకిష్టం వచ్చినట్లు బడ్జెట్లు తయారుచేస్తున్నామని, దానివల్ల మనపై సుమారు 200 కోట్ల ఋణం పడిందని చెప్పారు. మనకు యుద్ధానికి పూర్వం 150 కోట్ల స్టెర్లింగునిల్వలుండేవి. ఇపుడు 700 కోట్లవరకువచ్చినా కూడా ఇతర దేశాలనుంచి తెచ్చిన ఋణాలు వారిచ్చిన సహాయాలు 200కోట్లు ఋణం వుంది. International Monetary Fund వాళ్లు ఇతర దేశాలనుంచి ఎక్కువగా డాలర్లు సంపాదించడం ద్వారాను అక్కడక్కడ అదనపు పన్నులు వెయ్యడంద్వారాను మీలోటు భర్తీచేసుకోండి" అంటున్నారు.

మనం డాలర్లు సంపాదించలేకపోయినా పన్నులు వెయ్యడంలో మాత్రం వారుచెప్పిన మాటలను తు. చ. తప్పకుండా అమలుపరుస్తున్నాము. మన రాష్ట్రంలో పుగాకుమీదవచ్చే ఆదాయాన్ని మరచిపోయి 5 కోట్లరూపాయల ఖరీదుచేసే పుగాకు నిల్వలు గుంటూరు, కృష్ణా జిల్లాలలోవుండగా వాటిని ఇతర దేశాలకు ఎగుమతి సౌకర్యాలు కల్గించడయ్యాలంటే ప్రభుత్వం ఏమీ చేయ్యలేకుండా చెవిటివానిముందు శంఖంవూదినట్లు వూరుకుంది. డాలర్లు సంపాదించే అవకాశం కోల్పోతున్నది...

వ్యవసాయ జనులలో ఈనాడు చాలా నిరుత్సాహం పెరిగిపోయింది. దేశాన్ని అన్నివిధాలా అభివృద్ధిచేసుకోడానికి అందరము కృషి చెయ్యాలి. చైనాలో ఇప్పుడు ప్రజలంతా కదలి సమిష్టిగా పనిచేస్తున్నారు వారి అభివృద్ధి ప్రశంసనీయం అని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు, శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారుకూడా పొగుడుతూ వుండగా అదేవిధంగా రాష్ట్రంలో మనమంతా ఎందుకు పనిచెయ్యకూడదు. ఆంధ్రలో community projects, national extension schemes ప్రారంభించాము అన్నారు. మరి ప్రజలలో అవి ఉత్సాహాన్ని రేకెత్తించవేమి? ప్రజలకు సమీపించితే వారెందుకు తనుదిగా కార్యవర్గంలో దూకరు? ఆర్థికాభివృద్ధి మీరు చేసేపనులలో కనిపించడంలేదు. ఆర్థిక విధాలలో ప్రజల మనసూరితులాగిస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది రాజకీయ వివాదాలతో మనం ఎన్నాళ్ళనుంచో ఆశించి సంపాదించిన రాష్ట్రానికి నష్టం కలుగ జెయ్యకండి. మనం విశాలాంధ్ర కావాలంటున్నాము. దానిని పొందాలంటే సరిహద్దు సమస్యలను ముందుగా పరిష్కరించుకోవాలి. దానికి ఒక కమిటీనివేశామంటున్నారు. Reorganisation of States కమిటీనివేసారు. వారేమిచేస్తారో చూడాలి. ప్రభుత్వం వ్యవసాయదార్లకు సౌకర్యాలు, భూసంస్కరణలు, బంజరు భూముల పంపకం అన్నీ వెంటనే చేసి మనలను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

జాన్ మత్తయ్ కమిటీ నివేదిక వస్తూందన్నారు. ఆ కమిటీ వచ్చి రాకముందే పన్నులు నిర్ణయిస్తామంటున్నారు. ఒక నివేదిక సమర్పిస్తే దానిని ఆలోచిస్తాం అంటున్నారు. ఆ జాన్‌మత్తయ్‌కమిటీ రావాలి, వచ్చినతరువాత వాళ్ళు నివేదికను ఒక దానిని సమర్పించాలి, తరువాత దానిని పరిశీలించి తరువాత పన్ను విధానానికి సమస్యా పరిష్కారానికి పూనుకుంటాము అంటున్నారు. కాని ఈ బడ్జెట్‌లో ఏమాత్రం ఈ విషయమై సూచించలేదు. తరువాత నిరుద్యోగులసమస్య మనరాష్ట్రంలో నానాటికీ పెరిగిపోతూంది. ఈ నిరుద్యోగసమస్య ఏలావుందో చూడండి. మొన్న Postal Department లో 190 Posts ఖాళీగా ఉన్నాయి, application కు రూపాయ చొప్పున పంపమంటే ఆ 190 posts కి 40 వేల మంది apply చేశారు అని తెలుస్తోంది. దీనిని బట్టిచూస్తే స్పష్ట

రాష్ట్రంలో నిరుద్యోగం ఎంత ఉధృతంగా పెరిగిపోయిందో కనబడుతుంది. ఈ నిరుద్యోగసమస్యను నివారించుటకు ఒక plan ను వేస్తున్నామని విశ్వనాథంగారన్నారు. ఆ ప్లాను తయారయి కాగితంమీద వచ్చేలోపల నిరుద్యోగము రాష్ట్రం అంతటా పాకిపోయి అందరూ బాగా ఉండటం జరుగుతుంది. చివరికి ఆప్లాన్ కాగితం మీదే ఉండిపోతుంది. తరువాత గుంటూరులో అప్పుల ఒడ్డీగుల ఖరీదులను పెంచకుండా ఉండే దానికి ఒక Bill ను ప్రవేశపెట్టారు; బాగానే ఉంది. ఆ బిల్లును సరిగా implement చేయడం అవసరం. ఆక్కడ చాలావుంది ధనికులు ఎప్పుడైతే హైకోర్టు అనేది వస్తుందని తెలిసిందో అప్పటినుంచి ధరలు విపరీతంగా పెంచటానికి ప్రయత్నిస్తారు. అందుచేత ఆ బిల్లును సక్రమంగా ఆచరణలో పెట్టవలయునని మనవిచేస్తున్నాను. తరువాత జిల్లాబోర్డులను రద్దుచేశారు. ఇపుడు ఇంకా జిల్లాబోర్డులు ఇప్పుడు ఇదివరకటికంటే ఎక్కువ అవుతున్నది. అటువంటపుడు జిల్లాబోర్డులను రద్దుచేసి ఏమి ప్రయోజనం అని నేను అడుగుతున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో నందికొండ ప్రాజెక్టును చేర్చడం విషయమై నిన్న మొన్న కూడా ప్రశ్నలు సమాధానముల కాలంలో అడిగారు. ఈ నందికొండ ప్రాజెక్టువిషయంలో మన ప్రభుత్వం ఇంకా report పంపడం ఆలస్యం అవుతున్నది. అందువల్ల Planning Commission వారు దానిని ఆలస్యం చెయ్యడం జరుగుతోంది. ఆ రిపోర్టు కమిటీ 1వ తారీకు రాకపోతే delay కాక తప్పదు అన్నారు. Delay చేయకుండా వెంటనే నందికొండ ప్రాజెక్టును 590 అడుగుల ఎత్తులో కట్టవలెనని report ను పంపించవలసిన అవసరం ఉంది. ఈ నందికొండ ప్రాజెక్టును ప్రారంభించి అందరూ ఉత్సాహవంతులై కలిసివచ్చేటట్లు చూడాలి. అఖరుగా అట్టున్న ప్రజలంతా ఉత్సాహంగా ఉండేటట్లు చేయాలి. ప్రజలలో ద్విగుణీకృతమైన ఉత్సాహాంకల్పించి, వారందరూ కలిసివచ్చేటట్లు చేయాలి. ఈ నందికొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం సరైనటువంటి యత్నంచేసి పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, దానిని వెంటనే ప్రారంభించుటకు ప్రయత్నములు చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri B. KRISHNAMURTHI RAO:— అధ్యక్షా, క్రొత్తగా వారుద్వార ఆర్థికశాఖా మంత్రిగారు ఆంధ్రరాష్ట్రపు బడ్జెటును ప్రవేశపెట్టారు. ఈ బడ్జెటును సమర్పిస్తూ రాజకీయమైనటువంటి విషయములను

అందులో తీసుకురాకుండా ఉన్నందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఇదే సమయంలో మద్రాసురాష్ట్రంలో బడ్జెటు సమావేశ ప్రారంభంలో గవర్నరుగారి ప్రసంగంలో, చిత్తూరు జిల్లాలోని కొన్ని తాలూకాలు, కొన్ని గ్రామాలు వారికి రావలసివున్నవని గవర్నరుగారిద్వారా వారి ప్రసంగంలో చెప్పించారు. వారు ఆ సరిహద్దు ప్రాంతములను వారి రాష్ట్రంలో కలుపుకొనడానికి చాలా ప్రయత్నములు, కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. ఈ కార్యక్రమం గురించి గవర్నరుగారి ద్వారా ఒక ప్రసంగాన్ని ఇప్పించారు. రాజగోపాలాచార్యులుగారు ప్రతిదినము వారికి రావలసిన ప్రాంతములు ఇవి అని ప్రత్యేకంగా చెప్తూ వుంటారుగాని, తాను యివ్వవలసిన పొన్నేరి, గుడియాత్తం, సేలం జిల్లాలలోని హొసూరు, చెంగల్పట్టు జిల్లాలో కొన్ని ప్రాంతములు గురించి మాత్రం ఏమీ చెప్పరు. వారు ఆ విషయాలను గురించి ఏదో కార్యక్రమమును తయారు చేసి అనుసరించుటకు సిద్ధముగానున్నట్లు పరోక్షంగాకాక ప్రత్యక్షంగానే గవర్నరుగారి ద్వారా తెలియజేశారు. వారివ్వవలసిన ప్రాంతములను గురించి ఏమీ చెప్పలేదే? మనం మనకు రావలసిన ప్రాంతముల విషయమై పరోక్షంలో అనుకుంటున్నామే గాని ఈ విషయమై మనం ఏమీ శ్రద్ధతీసుకొనడం లేదు. మామూలుగా మనం మనకు రావలసిన ప్రాంతముల గురించి పరోక్షంగా మాత్రమే అనుకుంటున్నాము. వారు గవర్నర్ గారి ద్వారా ప్రసంగంలో చెప్పించినపుడు మనం కనీసం ఆ విషయమై బడ్జెటు ప్రసంగంలోనైనా సూచించి ఉంటే బాగా వుండేదని నేను మనవిచేస్తున్నాను. మనకు రావలసిన ఈ సరిహద్దు ప్రాంతముల విషయమై ఒక కార్యక్రమమును ఆచరిస్తామని ఈ బడ్జెటు ప్రసంగంలో ప్రభుత్వం చెప్పివుంటే ఆయా ప్రాంతములలోని ఆంధ్రులకు కాస్త ఆనందం, ధైర్యం కలిగిఉండేది. ఆ ధైర్య సాహసములను వారికి కల్గించుటకైనా ఈ విషయముగురించి ఈ బడ్జెటు ప్రసంగంలో చెప్పనందుకు నాకు విచారమేకాదు తీవ్రంగా నిరశిస్తున్నాను కూడా. ఇంతక్రితం మాట్లాడిన ప్రతిపక్షసభ్యులంతా, "ప్రభుత్వపక్షసభ్యులంటే ప్రత్యేకాభిమానమును ప్రభుత్వమువారు చూపుతున్నారు. అట్లాగేమీ ఈ ప్రభుత్వమువారు చూపుట లేదు. ఇటు నేను ప్రభుత్వపక్షంలో వుండి, ప్రభుత్వాన్ని ప్రతివిషయంలోనూ బలపరుస్తున్నా కాని నా నియోజకవర్గంలో ఏమి పనులు చేయుటకు ఈ ప్రభుత్వం తలపెట్టలేదు. నా నియోజకవర్గం జమీందారీ ప్రాంతంలోనిది. నేను జమీందారీ

ప్రాంతంనుంచి వచ్చారు. ఆ జమీందారీ ప్రాంతంలో చెరువులయొక్క మరమ్మతులు minor irrigation వారు చేస్తూవుంటారు. ఆ ప్రాంతంలో 20 వందల చెరువులు వున్నాయి. ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో 15 వందల చెరువులున్నాయి. వాటికి చాలా కాలంనుంచి మరమ్మతులు లేవు. తుప్పపట్టిపోయి ఉన్నాయి. నా నియోజకవర్గంలోకూడా అంతగా ఏమీ పనిచేయించలేదు. ప్రభుత్వంవారు ప్రభుత్వపక్షం వారికి ప్రత్యేకాభిమానం చూపిస్తున్నప్పుడు నా నియోజకవర్గంలో నున్న పనులన్నీ ఎందుకు చేయలేదు. ఈ ప్రభుత్వం పక్షపాతమైనది కాదని నేను చెప్తున్నాను. నా నియోజకవర్గంలోను ఏమీ పనులు చేయలేదు. మన ప్రభుత్వమునకు ఈ irrigation పథకములకుగాను 5 కోట్ల రూపాయలు loan వస్తుందని చెప్పారు. ఈ 5 కోట్ల రూపాయలను, major irrigation పనులకు గాక, minor irrigation పనులకు మాత్రమే ఖర్చుపెట్టాలి. ఈ major irrigation కంటె minor irrigation పనుల కెక్కువ ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది. ఈ major irrigation పనులను చాలామటుకు Public Works Department వారు deal చేస్తున్నారు. ఈ 5 కోట్ల రూపాయలను ప్రత్యేకంగా ఒక minor irrigation పనుల కొరకే వినియోగించాలి. minor irrigation పనులను Revenue Board వారు deal చేస్తూంటారు. ఈ 5 కోట్ల రూపాయలు minor irrigation schemes కొరకే వినియోగించక major irrigation కు మాత్రం ఈ మొత్తం డబ్బును P. W. D. కు ఇవ్వడం జరుగుతున్నది. చెరువుల మరమ్మతు మొదలైన చిన్నచిన్న పనులు మాత్రమే minor irrigation పనులక్రిందకు వస్తాయి. మొత్తంమీద minor irrigation కు ఈ మొత్తంలో ఏమాత్రం ఖర్చుపెట్టుటలేదు. minor irrigation పనులు చాలా నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. మా నియోజకవర్గంలో మాత్రం ప్రభుత్వం ఎలాంటి minor irrigation పనులు చేయించడం లేదు. అచ్చట చెరువులు మొదలైన minor irrigation పనులేమీ చేయించడంలేదు. కేంద్రప్రభుత్వం యిచ్చినటువంటి నిధిక్రింద, పంచవర్ష ప్రణాళికక్రింద పెద్దపెద్ద ప్రాజెక్టులను మాత్రమే మన ప్రభుత్వం తలపెడుతున్నారు. 10 వేలు, 20 వేలు, 30 వేల రూపాయల లోపుగాఅయ్యే minor irrigation పనులను అసలు మన ప్రభుత్వంవారు నిర్లక్ష్యం చేస్తున్నారు. పెద్దపెద్ద ప్రణాళికలను

మాత్రమే తయారుచేసి వాటిపైననే మన ప్రభుత్వం ఎక్కువడబ్బు ఖర్చు పెడుతున్నారు. ఈనాడు కృష్ణారోడ్ రెగ్యులేటర్ బ్రిడ్జిని మనప్రభుత్వం Planing Commision యొక్క అనుమతిని పొందకుండానే మొదలుపెట్టారు. అది అత్యవసరమని చెప్పి ముందుగానే మొదలుపెట్టి తరువాత Planning Commission వారికి పంపిస్తాము అన్నారు. Revenue మంత్రి కోటిరెడ్డిగారు చాలా మంచివారు. ఆయన ఇప్పుడిక్కడ లేరు. ఆయన Department వాళ్లూ అలాగే చాలా మంచివాళ్ళే. ఆయన మంచితనాన్ని అవకాశంగా తీసుకొని ఏ కార్యక్రమాన్ని జరగకుండా చేస్తున్నారు. కోటిరెడ్డిగారుకూడా రైతువర్గంలోంచి వచ్చినవారే. రైతులకు ఉపయోగమైన పనిచేస్తారు. జమీందారీ ప్రాంతములలోని రైతుల యొక్క పరిస్థితి విషయమై ఆలోచించమని ఒకసారి అడిగియున్నాము. ఆ G. O. ను ఆయన అడిగితే ఆయన Department దగ్గరనుంచి యింకా అది ఆయనదగ్గరకు రానేలేదు. అంత మంచి Department ఆయనది. ఈ విషయంగురించి ఏదో ఒక విధంగా చేస్తే మంచిది ఆ G. O. ను relax చేయించాలి. ఆ పని ఈ 2, 3 సంవత్సరములలో చేయవలెను. ఈ ప్రభుత్వం 2, 3 సంవత్సరముల కాలంపాటు ఉంటుంది. యీలోపలనే ఆ పనిచేస్తే బాగుంటుంది. ఈ G. O. ను relax చేయించాలని ఎన్నో తంటాలు పడ్డాముకాని, ఆ G. O. ఇంతవరకు department నుంచి రానేలేదు. ఇక కాళహస్తీనుంచి ఎన్నికలలో ఉపముఖ్య మంత్రిగారైన సంజీవరెడ్డిగారు వచ్చినందువల్ల అక్కడ స్వర్ణముఖినదికి ఆనకట్ట నిర్మాణానికి పాటుపడ్డారని ప్రతిపక్ష సభ్యులు చాలామంది అన్నారు. ఈ స్వర్ణముఖి scheme ను మనమందరం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో వుండగా రాజగోపాలాచార్యులు గారి ప్రభుత్వమే ఆమోదించినది. అంతేకాని దానికి సంజీవరెడ్డిగారేమీ మహోపకారంతో ప్రసాదించలేదని చెప్తున్నాను.

ఇందులో ఏమిభయంలేదు. వారు చెప్పినదే నేను చెబుతున్నాను. వారిని యోజక వర్గం కాబట్టి వెడతారు. అనవసరంగా మంత్రులు అందరూ వెడుతుంటారు అని అంటున్నారు ఒక సిద్ధాంతం కలిగింది మంత్రివర్గం మీకువ్యతిరేకంగా మేము మాత్రం ప్రచారం చేసుకుంటాము; మీరు మాత్రం కదలకుండా వుండాలంటే ఎలాగ ? మీరూ మేమూ తిరుగుతూ వుంటేనే నడుస్తుంది వ్యవహారము. Development schemes ఎన్నో

పెట్టారు దానికి ఎక్కువ మొత్తాలు కేటాయించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవున్న శాసనసభ్యులకు మాత్రం ఈస్కీముల విషయమై ఏమీ తెలియదు. ఈకార్యక్రమాలు సక్రమంగా అసలు జరగాలంటే ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు, ప్రభుత్వ ఉత్తరువులు అమలుజరిపే ఉద్యోగస్థుల మధ్య పరస్పరంగా అవినాభావసంబంధం వున్నప్పుడే అది సాధ్యమవుతుంది, లేకపోతే జరగదు. ఇదే ఏవిధంగా చూచినా శాసన సభ్యులకు మాత్రం సంబంధంలేదు. మాతాలూకాలో ఫాక్టరు పోయి ఇదివస్తోంది అని చెప్పడానికి వీలులేకుండా వున్నది. Development స్కీములు తయారు చేసేటప్పుడు జిల్లాలో వున్న శాసన సభ్యులను సంప్రదించి తయారు చేసినబాగా వుంటుంది అని సూచిస్తున్నాను.

[At this stage Sri T. Lakshminarayana Reddi occupied the Chair.]

Sri C. PULLA REDDI:—అధ్యక్షా, ప్రతివత్సరం నెప్పుడుంచి ఈబడ్జెటు నిరాశాజనకంగా వున్నదని మేము విమర్శ చేసినప్పుడు కేంద్రప్రభుత్వంనుంచి వచ్చిన సెస్సులను బట్టిగాని అప్పులుగా వచ్చిన గ్రాంటులను బట్టిగాని చెప్పటంలేదు. మేము ఎందుకు నిరాశాజనకంగా వున్నది అని అంటున్నాము? ఇందులో మొత్తం ఆంధ్రదేశంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రిందగాని, పరిశ్రమల క్రిందగాని పాతవాటికే కేటాయించారుగాని క్రొత్త వాటికి ఏమీ కేటాయించలేదు. క్రొత్తస్కీములు ఈబడ్జెటులో ఏమాత్రం చేర్చలేదన్నదే మాముఖ్య విమర్శ. ఏక్రొత్తస్కీములు లేకుండానే రైతాంగం మీద కోటి రూపాయలవరకు క్రొత్తపన్నులను విధిస్తోంది ఈబడ్జెటు. ఈపన్నులు ప్రజలమీద ఏసమయంలో వేయదలచుకొన్నది ప్రభుత్వం? గత సంవత్సరం గోదావరి వరదలతోను గత మూడు సంవత్సరాలుగా రాయలసీమలో కరువువల్లను బాధలుపడి, అప్పులబారిం అమెరికాలో ప్రారంభమై మనకు ప్రాకిన ఆర్థికమాంద్యం వల్ల అనేకమైన కోట్ల కొలది రూపాయిలు విలువగల పొగాకు, వేరుశెనగ మార్కెట్లలో నిలువవుండి పోయినసందర్భంలో ఈ క్రొత్త పన్నులు విధించబడుతున్నాయి. కోటిరూపాయిల వరకు పన్నులు విధించిన రైతాంగానికిముఖ్యమైన ఈనాందారీ జమీందారీ సమస్యలను పరిష్కరించడానికి మరియే ఇతర భూసమస్యల పరిష్కారానికి ఈ బడ్జెటులో ఏప్రయత్నము చేయ

Sri C. Pulla Reddi] [10th March 1954

లేదు. అందువల్లనే ఈబడ్జెటు ఏమీ ఆశకలిగించడం లేదని ప్రతిపక్షంవారి విమర్శ. బడ్జెటులో మూడు కోట్లు రూపాయిలు లోటు వున్నది కాబట్టి పన్నులు వేయవలసి వచ్చింది అని విశ్వనాథంగారు చెప్పినారు. గత శాసన సభలో విశ్వనాథంగారే ఇది కృత్రిమమైన లోటుఅన్నారు. బడ్జెటులో అనేక పనులకు కేటాయించినా కొన్నిపనులు ప్రారంభమే కావని విశ్వనాథంగారు ఇదివరకు చెప్పడమేకాదు, నిన్న ఇచ్చిన ఉపన్యాసంలో కూడా చెప్పినారు. అందువల్లడబ్బు ఖర్చుచేయని పనులకుడబ్బు కేటాయించకుండా P.W.D. కంట్రాక్టుల ఎస్టిమేట్లులో జరిగేమోసాలకు అరికట్ట కలిగితే అమ్మకంపన్నును ఖచ్చితంగా అమలు జరుపగలిగితే ఈ లోటు నిజమైన లోటుగావుండదని విశ్వనాథంగారు గతంలో అనేక ఉపన్యాసాల ఇచ్చారు. వాంఛూగారు వచ్చినపుడు వ్రాసిన వ్యాసంలో ఇదే హెచ్చరించారు. ఈలోటును భర్తీచేయడానికి క్రొత్తపన్నులు వేయకుండానే Prohibition చట్టాన్ని రద్దుచేసి ఆ 5 కోట్లు రూపాయిలతో లోటు భర్తీ చేసుకోడమేకాకుండా అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చుపెట్టాలి అని దేశం నలుమూలలా వచ్చే ఆందోళనను పాటించి ఉన్నట్లయితే బాగుండేది. కాని ప్రభుత్వం అది గమనించకుండా రామమూర్తి కమిటీ సూచనలను ప్రక్కనబెట్టి ప్రొహిబిషను ఖచ్చితంగా అమలు జరపడానికి excise క్రింద 30 లక్షలు కేటాయించింది. ఇందువల్లనే ప్రజలమీద ముఖ్యంగా రైతాంగంమీద క్రొత్తపన్నులు విధించవలసి వచ్చింది. ఈ క్రొత్తపన్నుల పద్ధతి మానుకోవాలి అని చెబుతున్నాను. ఈ పన్నుల విషయంలో బిల్లులు మాత్రం బైటకురాలేదు. నీటితీరువఎంత? ఎకరానికి ఎంత? వాణిజ్య పంటలు ఏవి? పన్ను వేసేది ఎకరానికా, లేక పండే పంట మీద వేస్తారా—ఇవి ఏమీ తెలియజేయకుండా మూడు నామకరణాలు మాత్రంపెట్టి ఈ బడ్జెటు ఆమోదించాలనడం చాలా అక్రమం, అన్యాయంఅని, ఇటువంటి బడ్జెటు ప్రతిపాదించడం నాకు తెలిసినంతవరకు ఇదే మొట్టమొదటిసారి అని మనవి చేయుచున్నాను. దాదాపు 6 నెలలు కష్టపడి తయారుచేసిన బడ్జెటులో ఏపంటమీద ఎంతపన్ను వేస్తారో చెప్పకుండానే ఆమోదించమనడం అన్యాయం. యంత్రాంగం పెరిగింది. అది భర్తీచేయడానికి నరబలి కావలసి వచ్చింది.

ఈనాడు వేస్తున్న కొత్తపన్నులన్నీ రైతాంగంపైన పడుతున్నవి. 21 కోటి రూపాయల ఆదాయములో యీ రైతాంగం 4 కోట్ల, 75

లక్షల భూమిపన్ను కడుతున్నారు. మరం వసూలుచేసే Sales tax అనండి ప్రధానంగా registration fees అనండి, కోర్టు ఆదాయము అనండి, stamp fees అనండి యివన్నికూడా ప్రధానంగా గ్రామీణులనుండి వస్తున్నది అన్నవిషయం ప్రభుత్వానికి తెలుసు. Forest ఆదాయంకూడా గ్రామీణప్రజలనుండి వస్తున్నది. వీటన్నిటిని తీసుకున్నప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో మూడింట రెండువంతులు గ్రామీణ ప్రజానీకంనుండి వస్తున్నది. ఇవన్నీకాకుండా లోకలు రోడ్డు సెస్సు, కొత్తగా ఏర్పడిన పంచాయతీ బోర్డులు కొత్తపన్నులు రైతాంగంనుండి వసూలుచేస్తున్నారు. రైతాంగం దాదాపు 21 కోట్ల రూపాయలలో 13, 14 కోట్ల రూపాయలు రైతాంగంనుంచి వస్తున్నది. రెండు వంతులుపైగా రైతాంగం పన్నులు భరిస్తున్నసమయంలో రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా కొత్తపన్నుల భారం వారిపై వేయడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నదనేది చాల విచారించవలసిన విషయం. ఈనాడు వేసే పన్నులను ఒకదాని తరువాత మరొకటి తీసుకొని చూద్దాము. నీటితీరువ విషయం చూడండి. కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా నాకు తెలిసినంతవరకు పెన్నాడెల్టా వీటిపైన ప్రభుత్వం పెట్టిన investment మొత్తం పూర్తిగా యేనాడో గిట్టుబాటయింది. కృష్ణా డెల్టాపై పెట్టిన పెట్టుబడికంటె అదనపు ఆదాయం వచ్చింది. అయినప్పటికీ రైతాంగం పేదా, ధనిక భేదాభిప్రాయం లేకుండా మూకుమ్మడిగా రైతాంగంపైన నీటితీరువను పెంచడం చాల అక్రమమైన విషయం.

పొగాకు రైతులమీద పన్ను చాల ఎక్కువగా వుంది. దాదాపు 20 కోట్ల రూపాయలు ఆంధ్ర దేశంనుంచి కేంద్రప్రభుత్వం తీసుకుపోతున్నది. ఒకవైపున పొగాకు రైతాంగం మార్కెట్టు లేకుండా 15 కోట్లవరకు పొగాకు నిల్వవుందని గుంటూరుజిల్లా పొగాకు రైతాంగం క్రిష్ణమాచారి గారికి విజ్ఞప్తిచేశారు. మార్కెటింగు సౌకర్యాలు లేకుండానే పొగాకుపై తిరిగి పన్ను వేయడం ఏమి న్యాయంఅని అడుగుతున్నాను. అదేరకంగా వేరుశనగ, ప్రత్తి మొదలగు వాణిజ్యపంటలను రాయలసీమ రైతాంగం వేస్తున్నది. రాయలసీమ శాసనసభ్యులు యీ విషయంపై తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంవున్నది. కరువుకాటకాలకు గురియై అప్పులపాలై ప్రభుత్వం శిస్తు బకాయిలు వసూలుకాకుండావున్న రాయలసీమ రైతాంగంపై వేరుశనగ, ప్రత్తి మొదలగు వాణిజ్య పంటలమీద

Sri C. Pulla Reddi] [10th March 1954

పన్ను వేయడం ఏమి న్యాయం అని అడుగుతున్నాను. తరువాత అభివృద్ధి పన్ను. ఇదివరకు యీ అభివృద్ధిపన్నుకు వ్యతిరేకంగా ఆందోళన నడిపించిన విశ్వనాథంగారి చేతుల్లోనుంచే యీ అభివృద్ధిపన్ను వేయబడిందంటే నాకు చాల జాలికలుగుతున్నది. ఆవైపునుంచి ఆ వైపుకు మారడంలో వస్తుందికాబోలు యీ వైపరీత్యం. ఇంతకాలం రాయలసీమ, శ్రీకాకుళం విశాఖపట్నంలాంటి వెనుకబడిన ప్రాంతాలకు ఎలాంటి సౌకర్యాలు కలిగించకుండా యీ అభివృద్ధిపన్ను వసూలుచేయమన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ప్రజలు dem.nd చేశారు. వాళ్ళ నోరు మూయించడానికి ఈ అభివృద్ధిపన్ను వేస్తున్నాం. దానిలో ఖర్చులుపోగా యేమన్నా మిగిలితే మా పరిస్థితి బాగుచేస్తాం అనడం ఏమి సబబుగా వుందని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రజల కొనుగోలుశక్తిని వృద్ధి పరచడానికి ఆర్థికసమస్యను పరిష్కరించకుండా కొత్తపన్నులు వేస్తే వ్యాపారం స్తంభించిపోతుంది. దానిఅర్థం పరిశ్రమం దెబ్బతింటుంది. దాని అర్థం నిరుద్యోగ సమస్య తీవ్రమై లక్షలాది కార్మికులు ఆకలిమంటలకు ఆహుతి అయిపోతారు. ఈ కష్టాలగురించి ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. రైతుల సమస్యలు పరిష్కరించకుండా కొత్త పన్నులు వేయడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం అని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు అధికారంలోవు ప్రజాస్వామికాన్ని గ్రామాల్లో ఏవిధంగా అమలుపరుస్తున్నారో ఒకటి రెండు వుదాహరణలు చెప్పాల్సి వుంటుంది. నందికొట్కూరు గ్రామంలో కాంగ్రెసువాది ముద్దూరి సుబ్బారెడ్డిగారు ప్రతిపక్షులపైన దాడిచేశారు. కట్టెలతో కాదు. తుపాకులతో వచ్చారు. తీవ్రమైన గాయాలు చాలామందికి తగిలాయి. కండ్లుపోతాయనికూడా భయపడ్డారు. లూటీచేశారు. పోలీసుకి రిపోర్టుయిస్తే వారిపై కేసుపెట్టించారు. వారిని arrest చేశారు. వారిని arrest చేసినసర్కిలు యిన్స్పెక్టరును మంత్రులు జోక్యం కల్గించుకుని ట్రాన్స్ఫరు చేయించారు. ఈవిధంగా చేయడంవల్ల గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడ్డానికి ప్రభుత్వోద్యోగులు సరిగా పనిచేయగలరా అని అడుగుతున్నాను. సర్కిలు యిన్స్పెక్టరును, సబిన్స్పెక్టరును telegraphic order పై వదిలీచేయవలసిన అవసరం యేమి వచ్చింది. ఈవిధంగా మంత్రులు జోక్యం కలుగచేసుకుంటే ఉద్యోగస్థులు తమధర్మాన్ని యేవిధంగా నిర్వహించగలరని అడుగుతున్నాను. దీన్నిబట్టి వీరు స్థాపించేది శాంతికాదు— శ్మశాన శాంతి. దీనిగురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరంవున్నది.

తరువాత మన కంటిఎదురుగా అసెంబ్లీహాల్ ఎదురుగా జరిగిన సంగతి చెబుతాను. ఒక రెడ్డిగారు కోటిరెడ్డిగారి దగ్గరకువచ్చి ఒక నమస్కార బాణం వదిలారు. మరునాడు అక్కడ హోటలు కట్టడానికి శాంక్షను చేశారు. మునిసిపల్ కౌన్సిలు దీనికి వ్యతిరేకంగా యీ హోటలు యిక్కడ వుండడానికి వీలులేదని తీర్మానించారు. ఏ ప్లానులు లేకుండా పర్మిషను యివ్వడానికి రూల్సు విరుద్ధంగా అంగీకరించాయి అని అనుకుంటున్నాను. ఈ హోటలుయజమానిపై కేసుపెట్టాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ఈవిషయాన్ని బాధ్యతగల మంత్రులు జాగ్రత్తగా ఆలోచించాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

[At this stage. the Speaker resumed the Chair]

Sri K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా, ప్రస్తుతం మన ముందున్నటువంటి యీ బడ్జెటు, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ప్రవేశపెట్టిన యీ బడ్జెటుమీద నా అభిప్రాయాలు మనవిచేస్తున్నాను. దీనిలో బంజరు భూముల విషయముగాని, భూసమస్య విషయముగాని, యినాం సమస్యల విషయంలో ప్రభుత్వానికి ఒక పాలసీ వున్నదా అని యీ బడ్జెటు చూసినతరువాత అనుమానం వేస్తుంది. నామట్టుకు నేను ముఖ్యంగా యినాంల సమస్యగురించి మనవిచేస్తున్నాను. మొట్టమొదట ఆర్థికశాఖమంత్రిగారు/ పాతక ఆంధ్రరాష్ట్రంలో ఈనాముల గురించి ordinance పెడతాం అని statement యిచ్చారు. ప్రజలంతా చాల సంతోషించారు. కాని యింతవరకు ఏమి చర్యతీసుకున్నట్టు కనపడలేదు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించినంతవరకు అక్కడ చాలా యినాం భూములున్నాయి. విశ్వనాథంగారి statement వల్ల చాల రైతులు సంతోషించారు. ఆర్డినెన్సుకోసం ఎదురు చూస్తున్నారు. Chief Minister ప్రకాశం పంతులుగారిని ఎన్నికొన్న శృంగవరపు కోటలో వారితో నేను కారులో వెళ్ళినప్పుడు రాజపేట గ్రామంరైతులు ఒక మెమోరాండం తీసుకవచ్చి దాఖలుచేశారు.

నాయనా మమ్ములను భూములనుంచి బయటికి వెళ్ళగొట్టుతున్నారు. అని వాండ్లు తీసుకొచ్చిన ఒక memorandum ను ప్రకాశం గారు submit చేశారు. దానిని ఆ కారులో వున్న R. D. O. గారికి యిచ్చి దానినిగురించి వెంటనే enquire చేయుమని ప్రకాశం పంతులు

గారు చెప్పారు. ప్రకాశం పంతులుగారు అట్లా చెప్పినందుకు నేను చాలా సంతోషిస్తాను. కాని ఆ report ప్రభుత్వానికి చేరిందా? R. D. O. enquire చేశారా? దానిమీద ప్రకాశం పంతులుగారు ఏమైన తెలుసుకున్నారా? ఏమి తెలియదు. ఈ రోజు కూడ యధాపరిస్థితులు జరుగుతూనే వున్నాయి. ఇటువంటివి కొన్నివందల examples వున్నవి. ఇటువంటి సంస్థలకు [illegible] వస్తుందని 100-కి 80మంది [illegible] వ్యవసాయదారులు [illegible] దానిపైన ప్రభుత్వము [illegible] policy [illegible]? ప్రతిదానికి కమిటీలు వేస్తామంటారు. [illegible] కాలయాపనము చేయడము తప్ప మరేమి జరుగ[illegible]. [illegible] irrigation, వర్షధార [illegible] విషయములో తప్పకుండ సహకరించుతాము. [illegible] ఆంధ్రలో minor irrigation పనులు ఏవి తృప్తికరముగా లేవు. [illegible] ప్రభుత్వము ఆలోచిస్తారా అంటే 8 లక్షల రూపాయలు [illegible] budget లో కేటాయించబడింది. కాని [illegible] చేయడము కనబడడము లేదు. [illegible] ఏలాగు బాగుపడాలి. యీ irrigation విషయములో చాలా రాజకీయ ప్రాధాన్యాలువున్నాయి. 5 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వమునుండి తీసుకొచ్చాము అంటారు. దానినిఎక్కడ allot చేశారంటే 3 కోట్ల, 50 లక్షలు రాయలసీమలో చేశారు. ఒక కోటి 50 లక్షలు యితర జిల్లాలకు ఖర్చుపెట్టవలసియున్నది. అందులో విశాఖ సంబంధించినంతవరకు 5 proposals తెలియపరుస్తూ ఒక కోటి రూపాయలు విశాఖకు ఖర్చుపెట్టుతామన్నారు. మేము చాల సంతోషించాము. ఆదిపోయి 2 లక్షల రూపాయలు మాత్రమే sanction చేయడము జరిగింది. అందుచేత ఇటువంటి irrigation విషయములో ఏవి ముందు తీసుకోవాలో ఏవి వెనుక తీసుకోవాలో రాజకీయ ప్రాధాన్యము లేకుండ ఆలోచించాలి. శృంగవరపు కోటలో ఒక మహాసభ జరిగింది. ఆ సభకు ప్రకాశము, సంజీవరెడ్డిగార్లు వచ్చారు. గండికోట ప్రాజెక్టు 3 తాలూకాలకు ఉపయోగపడుతుందని ఆ స్థలాలను ప్రకాశం పంతులుగారు స్వయంగావచ్చి చూచి దానిని తీసికుంటామని మనవి చేశారు. అయితే నేను చెప్పిందేమంటే గండికోటకు 80 లక్షలు ఖర్చు పోతుంది. దానికిముందు 4 లక్షల ఖర్చుతో minor irrigation పనులు తప్పనిసరిగా ప్రభుత్వము తీసికోవాలని మనవిచేశాను. తె[illegible]

[illegible]

మూడు తాలూకాలకు ఉపయోగపడే ప్రాజెక్టు లేకుండా పోయింది కమ్యూనిటీ ప్రాజెక్టుల విషయములో చూడండి. ఒక దానిని [illegible]పురంలోను ఇంకొక దానిని చిత్తూరుజిల్లాలోను పెట్టినారు. యీ కొన్ని నియోజకవర్గ సభ్యులు ఎక్కడ ఉన్నారో చూస్తే తెలుస్తుంది. ఇటువంటి రాజకీయ ప్రాధాన్యం తీసికొని యిటువంటి నిర్ణయాలు తీసుకుంటే మీరు ఎంతోకాలము నిలువలేరని మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో యిచ్ఛాపురం కంటె వెనుకబడిన ప్రాంతాలున్నాయని చెప్పుచున్నాను. అటువంటి పరిస్థితులలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. Budget లో మద్యపాన నిషేధమువల్ల ఆదాయం లోటు వచ్చిందని అంటున్నారు అందువల్ల రైతులమీద water tax వేసి ఒక కోటి రూపాయలు వసూలు చేయదలచుకున్నామన్నారు. 100-150 రూపాయలపైన పన్ను చెల్లించేవాండ్లపైన వేయండి. యీ కోటి రూపాయలు వసూలౌతుంది. రైతులు యిప్పుడే పన్నులు కట్టలేకుండ బాధపడుచు వుంటే యీ water tax వేస్తే ప్రజలకు చాల తీవ్రకష్టము కలుగుతుంది. 100-150 రూపాయల పన్నుచెల్లించే పెద్ద రైతులమీద పన్నువేయుటానికి ప్రభుత్వము పూనుకోవచ్చును. Land reforms కు కమిటీ వేస్తున్నారు. మంత్రిగారు కమిటీ సభ్యులను ఎవరిని తీసుకొంటారో తెలియదు. మద్యపాన నిషేధకమిటీలో సొంటి రామమూర్తిగారిని యింతకుముందువేశారు. విద్యనుగూర్చి కమిటీ సభ్యునిగా వుండమని ఒక ఆయనను అడుగగా ఆయన నిరాకరించారట. కనుక రాజకీయ దృక్పథములో తీసికోకుండ దేశముయొక్క భవిష్యత్తు పరంగా తీసికొని, అటువంటి విషయాలను గమనించాలని కోరుతున్నాను.

Sri K. SANTHAPPA:- అధ్యక్షా, గౌరవసభ్యులారా మీరు యీ అవకాశమిచ్చినందుకు నా కృతజ్ఞతా వందనములు. అనంతపురము జిల్లాలో కల్యాణదుర్గము చాలా వెనుకబడిన తాలూకా. ఎప్పుడు అది క్షామదేవతను పసుపు కుంకుమతో నిలగట్టుకుంటుంది. జీవనదులు లేవు. ఆ తాలూకాకు ఆనుకొని మైసూరు యిలాఖా, నాదాపురమువద్ద వేదావతినది పారుతున్నది. పంచవర్ష ప్రణాళిక క్రింద చేర్చి దానికి ఆనకట్టకట్టిన 10 చెరువులకు నీళ్ళు తెప్పించవచ్చును. ఆ గ్రామాలు (1) నిడువల్లి (2) కుందుర్పి (3) కంబదూరు (4) రాళ్ళబక్కన (5) ములకలేడు (6) [illegible]ూరు (7) హేసందరము (8) ఎదురుకొర చెరువుక్రింద మొత్తంగా 1500 [illegible]

విషయాలు చెప్పాలి. నాకు యిప్పుడు time కొద్దిగా యిచ్చినారు. హరిజనుల ఆస్థుల విషయం వుంది. కేసులు మూడున్నర వున్నాయి. మా [illegible] 11 హరిజన్ హాస్టల్సు వున్నాయి, [illegible] 80 [illegible] వున్నాయి, కాబట్టి ప్రభుత్వమువారు, [illegible] చున్నారు. ప్రభుత్వం చెప్తున్నారు. మా బలత్ [illegible]. కేసుల [illegible] సరిగా చేయరు. [illegible] చాలా [illegible] ఇందును గురించి, హరిజన వెల్ఫేర్ మంత్రి శ్రీ సంజీవయ్యగారు, [illegible] ఖాస్తులు పెట్టుకున్నాము. ఎన్నో సంవత్సరాలు జరుగుతున్నవి. కొంత మంది డబ్బును కూడ డిపాజిట్ కట్టారు. ప్రభుత్వం, అస్థలాలను యిచ్చేదీ లేనిదీ, చెప్పరు. కాబట్టి శీఘ్రముగా పరిష్కారము చేయవలెనని, ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. హరిజనుల డిమాండ్లపై నాకు యెక్కువ అవకాశములు యివ్వాలని కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri B. LAKSHMINARASARAJU:—1954-55 సంవత్సరములో Budget ను ప్రవేశపెడుతూ, ఆర్థికమంత్రిగారు యిచ్చినటువంటి ఉపన్యాసములో, ఏవో కొన్ని మార్పులు చేయటానికి సిద్ధంగా వున్నామని అవి సాధ్యమైనంతవరకు సభ్యులసలహాతో ముందు తీసుకొని వెళ్లుటకు సిద్ధంగా వున్నామని ప్రకటిచేస్తూ యీ సంవత్సరం ప్రకృతి సవ్యముగా వుండటముచేత ఎక్కువ సుభిక్షంగా రాష్ట్రం వుందని చెప్పారు. నిజమే. కొన్ని ప్రాంతాలలో అతివృష్టివల్ల కొన్ని యిబ్బందులు కలిగినా, మొత్తం మీద సుభిక్షముగానే వున్నది. ఇది ప్రకృతిచల్లదనముతప్ప, మరొకటి గాదని అందరు ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేయవలసిన కొన్ని కార్యములు చేయకలిగినంతగా చేయలేక పోవుచున్నది. కారణము ఆర్థికలోపముతప్ప, మరొకటికాదంటున్నారు. నిజమేకావచ్చును. దానికి కావలసిన ధన సహాయం, సర్వవిధాల ప్రభుత్వానికి యిచ్చి తోడ్పడుతామని, అనేక చోట్ల రైతులు చెప్పారు. పశ్చిమ గోదావరిజిల్లాలోని డెల్టా, రైతులు, శబరీనదికి రిజర్వాయరు కట్టించి, పుష్కలంగా, water supply చేయుమని ప్రభుత్వాన్ని కోరుతూ, వడ్డీలేని పద్ధతులమీద అప్పులుగూడా యిస్తామని చెప్పారు. దానిని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో తెలియదు. ఈనాడు పశ్చిమగోదావరి డెల్టాప్రాంతములో గోదావరిలో మూడు ఫర్లాంగుల పొడుగున ఒక ఫర్లాంగు వెడల్పున, యిసుక వేసుకు పోయింది. దీనివల్ల 2 లక్షల యకరాలు, 2½ లక్షల ధాన్యం ఉత్పత్తి

Sri B. Lakshminarasaraju [10th March 1954

అయ్యోదాళువాపంటు, పాడై పోవటానికి సిద్ధంగా వుందని నిన్నటిదినం శ్రీ మూర్తిరాజుగారు adjournment motion లో అన్నారు. దాని విషయమై వెంటనే శ్రద్ధతీసుకొనవలసినదిగా, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మైనరు ప్రాజక్టులకు, చాలాచాలా డబ్బు పెట్టుచున్నమాట నిజమే. ఇవి తప్పకుండ చూడాలి. అలాచేయటానికి ముందు పరిస్థితులను బాగా ఆలోచించాలి. "కొండనాలుకకు మందువేస్తే, వున్న నాలుక, ఊడిపోయినట్లుగా" వుండగూడదు. నా అనుభవపూర్వకముగా చాలా కష్టాలు వస్తున్నవి. ప్రభుత్వమునకు ఋజువుపరిచేటందుకుగాను యీ విషయం చెబుతున్నాను. చాలా ముఖ్యమైన విషయములున్నవి. హరిజనుల ఇండ్లస్థలాల గురించి, బంజరుభూములగురించి, మాకు తోచిన సలహాలు యివ్వాలని అనుకున్నాము. ప్రొద్దున, శ్రీ నాగిరెడ్డిగారు తెచ్చిన adjournment motion లో, 144 శెక్షన్ గురించి చెప్పాలని అనుకున్నాము. అవకాశము చిక్కలేదు. ఇప్పుడు ఓపికగా వింటారని చెబుతున్నాను.

దరిమిలా అక్కడవున్న మోటారువర్కర్సు అంతా యూనియన్‌గా ఏర్పడి, యూనియన్‌లో మోటారులు నడుపుతున్నారు. అక్కడ యజమానులకు యిష్టములేక పోయినది. లేనిపోని కొన్ని కేసులు బనాయించి, యీ యూనియన్‌ను విచ్ఛిన్నము చేయటానికి ప్రయత్నించారు. ఇదివర్కర్సు మధ్యవచ్చిన తగాదాలని, ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ వర్కర్సును, బస్ యజమానులు చాలా అభ్యంతరాలు పెట్టుతున్నారు, ప్రత్యేకశ్రద్ధ తీసుకొని విచారించాలని, అధికారులకు చెప్పుకున్నారు. కాని ప్రభుత్వ అధికారులు, ఎట్టి చర్యతీసుకోలేదు. ఆలోచించిచేస్తామన్నారు. తరువాత అక్కడవున్న బస్ వర్కర్సు వారిలో వారికివున్న తగాదాలను పురస్కరించుకొని చివరకు గలాటాలోకి దిగారు.

దీనిమీద లేనిపోని కథలుకట్టి నర్సాపురం, తణుకు తాలూకాలలో రోడ్లమీద నడిచే bus workers కే కాకుండా ఆ ప్రాంతాల లోని వర్కర్సు అందరి మీద కూడా 144 శెక్షన్ పెట్టి యిప్పుడు చాలా యిబ్బందులు కలుగజేస్తున్నారు. మొన్నను బంజరు భూముల పరిష్కారము కోసము ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నదని చెప్పగా అక్కడివాళ్ళు, ఒక సభను ఏర్పాటు చేసి నన్ను అధ్యక్షత వహించమని చెప్పారు.

అప్పుడు అక్కడ అమలులోవున్న 144 సెక్షన్ ప్రకారము నన్ను మాట్లాడడానికి వీలులేదని చెప్పారు.

అంతేకాకుండా, తణుకు తాలూకాలో ఒక జమీందారుగారికి కొంత భూమివున్నది. దాని విషయమై అక్కడి రైతులకు, జమీందారులకు కొన్ని తగాదాలు ఏర్పడినందువల్ల, ఆ భూమి రక్షణకోసమై, అక్కడ ప్రత్యేకంగా ఒక పోలీసుస్టేషను పెట్టారు. ఆ పోలీసుస్టేషనులో, కొంతమంది constables అనేక రకాల దుశ్చర్యలు, అవినీతిపనులు చేస్తున్నారు. అక్కడికి నీళ్ళకు వెళ్ళే స్త్రీలను పట్టుకొని చాలా అవమానపరుస్తున్నారు. దీనికంతా ఆ జమీందారుని Agent అయిన ఒక అసామి కారకుడుగా ఉన్నాడు. ఈ విధంగా చేస్తూవుంటే, ఒకటి, రెండు దఫాలు ఆ గ్రామప్రజలు వీరిని తగినటువంటి విధముగా, అంటే కొట్టారనుకోండి. దానిమీదట ఆ పోలీసువాళ్ళు ఆ వూరిమీద ధాడి చేసి స్త్రీలను నానారకాలుగా అవమానంచేశారు. ఒక అమ్మాయిని వెంబడించి, ఆమె కోకను లాగుకొనగా, అది ఊడిపోగా, ఆమె తన మానాన్ని రక్షించుకొనుటకు బోర్లు పండుకొనిందని తెలిసింది. ఈ విధంగా జరిగింది. ఈలాంటి శాంతికరమైన రోజులలో గూడ యిటువంటి అన్యాయాలు, అవినీతిపనులు నరసాపురము, తణుకు తాలూకాలలో జరగడానికి కారణమేమిటో గోచరం కావడంలేదు. స్థానికంగా ఉండేటటువంటి ప్రభుత్వోద్యోగులతో చెప్పినప్పటికీ, నిజమే, మేము ఏమి చేస్తాము అని అంటారు. ఏదో పెద్దమనుష్యులని చెప్పి, ఈ విషయాలు చెప్పినప్పుడు, మాదగ్గర తలవూపుతారు. ప్రత్యేకంగా ఇక్కడ సంజీవరెడ్డి గారు అటువంటి విషయాలు మేము అనేకసార్లు వారి దృష్టికి తెచ్చినప్పుడు, చూస్తామని తలవూచడం జరుగుచుండడం, ఏమి జరగకపోవడం మన అనుభవములో చూస్తూనేవున్నాము. కనుక ఈ విషయములో ప్రభుత్వము సరియైన శ్రద్ధవహించవలెనని మనవిచేస్తున్నాను.

ఇక ఆరోగ్యవిషయమై రెండుమాటలు చెప్పదలచుకొన్నాను. అనేకచోట్ల hospitals కట్టాలని చెప్పుతున్నారు. కాని ప్రభుత్వము ఈవిషయంలో శ్రద్ధవహించడంలేదు. మాది జన్నూరు. అక్కడ ఒక rural dispensary పెట్టారు. అక్కడ డాక్టరు బ్రాహ్మణుడు. ఆయ[illegible] యిల్లు, ఆస్పత్రి ఒక్కటే బిల్డింగులోనే వున్నది. అందుచేత వారి

జనులు యింటికి రావడానికి వీలులేదు. వారికి మందులు కావలసివస్తే, ఎంతదూరమైనా డాక్టరువద్దకువచ్చి సంప్రదించుకోవలసి యుంటుంది. ఆ విధంగా వారికి యిబ్బంది వుండకుండ వుండేటట్లు, ఆ గ్రామం బయట ప్రత్యేకంగా hospital కు గాను ఒక building యేర్పాటుచేసి, అక్కడ ఆస్పత్రిని పెట్టవలసి యని చెప్పినా, ఆ విధంగా చేయకుండా కాలయాపన చేశారు. ఈ చిన్న విషయాన్ని కూడ ప్రభుత్వం ఎందుకు తీసుకురావలెనని యిదివరకు తీసుకురాలేదు. ఆ విధంగా అక్కడ వారిజనులకు మందులు యివ్వక పోవడంవల్ల అక్కడున్న ఒకటి మంత్రసానిని తొందరచేశారు. దాని మీదట ఆమె అక్కడనుంచి వెళ్ళిపోయింది. ఈవిధంగావున్న ఆస్పత్రులలోనే, ప్రజలకు సరిగా మందులు అందకపోయే పరిస్థితులున్నప్పుడు, ఉన్న వాటిని ప్రజలకు ఉపయోగకరంగా పెట్టలేని స్థితిలో, ఇక క్రొత్త hospitals ను పెడతామని అంటున్నారు. ఈ hospitals విషయములో, ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని, ప్రజలందరికి నిజముగా ఉపయోగకరముగా వుండేటట్లు, అందరికి అందుబాటులో ఉండేటట్లు చేస్తేనేగాని లేకపోయి వీటివల్ల ప్రయోజనమేమి వుండదని మనవిచేస్తున్నాను. ఈ hospital విషయమై 6 నెలలనుంచి చెప్పుతూ యున్నప్పటికి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకొనివచ్చినప్పటికిని, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోక పోవడంవల్ల యిదే స్థితిలో వున్నది. ఉన్నతాధికారులు ఈ విధంగా శ్రద్ధ తీసుకోకపోతే, క్రిందివాళ్ల విధానం ఏవిధంగా ఉంటుందో ఊహించుకొనవచ్చు. కనుక ప్రభుత్వము ఈ hospitals విషయములో సరియైన శ్రద్ధవహిస్తూ, ఇవి ప్రజలందరికి నిజంగా ఉపయోగపడేటట్లు సరియైన సౌకర్యాలు కల్గించాలని మనవిచేస్తున్నాను.

ఇక రహదార్ల గురించి చెప్పవలసివస్తే, మా నర్సాపురము తాలూకాలో, నర్సాపురమునకు 15 మైళ్ళ దూరమునవున్న సముద్రపు వొడ్డుకు చేపలు పట్టడానికి పల్లెవాళ్ళు పోతూయుంటారు. వాళ్ళు అక్కడవున్న చేపలు పట్టుకొని బ్రతుకుతారు. వారు పోయేందుకు అక్కడ ఒక మట్టి రోడ్డయినా వేయమనిచెప్పి, అక్కడి district board కునూ, Highways అధికార్లతోను చెప్పాము. కాని అటువంటి సౌకర్యము ఏమి చేయలేదు. అక్కడ ఒక రోడ్డు వేసినట్లయితే, అక్కడికి పోయేవారందరికి చాలా ఉపయోగకరంగా వుంటుంది. తరువాత నర్సాపురమునుంచి భీమవరమునకు వెళ్ళేటటువంటి రోడ్డు యిదివరలో కంకరరోడ్డుగావుండేది.

ఇప్పుడు దానికి మరమ్మత్తులు చేయకపోవడంవల్ల అది నష్టం అయి పోయింది. దీనిని ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు చేస్తామని చెప్పారు. కాని ఏమి జరగలేదు. కనుక ఇటువంటి విషయాలలో ప్రభుత్వము వారి యొక్క శ్రద్ధవహించవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri K. V. VEMA REDDI :—అధ్యక్షా, ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన బడ్జెటు అంచనాలను ఆమోదిస్తూ కొన్ని సూచనలుచేయ దలిచాను. ఆంధ్రరాష్ట్రము ఏర్పడి కొద్దిమాసాలే అయింది. ప్రతిరాష్ట్రము లోటు బడ్జెటుతో ప్రారంభమైనది మనకు తెలుస్తున్నది. అదేమో గాని మన ఆంధ్రరాష్ట్రమును కూడ లోటు బడ్జెటుతో ప్రారంభిస్తున్నాము. ఈ లోటు ఎందుకుగాను వచ్చింది దీనిని భర్తీ చేయడం ఏలాగు అనేవిషయమూ ముఖ్యంగా మనం గమనించ వలసి యున్నది. ఈ లోటును కొంతవరకు భర్తీ చేయడానికి కొత్త పన్నులు ప్రభుత్వము వేయదలచింది. దానినికూడ మనము పరిశీలించాలి. దేశములో అనేక సమస్యలను ప్రభుత్వము ఎదుర్కొంటున్నది. ఒక బ్రహ్మాండమైన ప్రణాళికకూడా తయారుచేసింది, దానిని ఆచరణలో పెట్టడానికి ఎంతో ఉత్సాహముతో పనిచేస్తున్నది. ప్రభుత్వము ఏదైనా మంచి పని చేసేటప్పుడు ప్రతిపక్ష సభ్యులుకూడ హర్షించాలి. పొరబాట్లు చేసినప్పుడు విమర్శించవచ్చును. ఈనాడు బడ్జెటు లోటు వున్నప్పటికి ప్రభుత్వం ఏమిచేసిందో మీరు గమనించాలి. ప్రభుత్వము ఈ నిరుద్యోగ సమస్యను, ఇంకా ఇతర విపరీతమైన సమస్యలను పరిష్కారం చేయడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నది. నూతన పన్నులు వేసేవిషయములో, నేనుకూడ ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఈ దినం రైతాంగం ఇదివరకు impose చేసినటువంటి పన్నులు భరించలేక చాలాక్లిష్ట పరిస్థితులలో ఉన్నారు. దానికి తోడుగా ఈ కొత్తపన్నులు గూడ వేయడం సబబుగాదు. ముఖ్యంగా betterment tax అనేది ప్రాజెక్టులు నిర్మించినచోట వేయవచ్చును. అయితే దీనికి కొన్ని మినహాయింపులు ఉండాలి. రాయలసీమ, అదేవిధంగా వెనుకబడి నటువంటి ఇతర ప్రాంతాలను మినహాయించి, మిగిలినచోట్ల ఎక్కడైతే ప్రాజెక్టుల వల్లలాభము పొందినారో అక్కడ ఈ betterment tax ప్రవేశ పెడితే బాగుంటుంది. అయితే 15 రూపాయలకులోపుగా పన్నులు చెల్లించే రైతులను మాత్రము మినహాయించ

వలెనని కోరుతున్నాను. తరువాత వాణిజ్య పంటలపైన పన్ను విధించడానికి ప్రభుత్వం సంకల్పించింది. ముఖ్యంగా రాయలసీమలో రైతాంగం వాణిజ్య పంటలపైనే ఆధారపడి యున్నది. అటువంటప్పుడు దీనిపైన ఈ పన్ను వేసినట్లయితే, రైతులకుచాలా కష్టముగా యుంటుంది. కనుక ఈ commercial crops పైన పన్ను విధించుట మాత్రము మానుకోవలెనని విజ్ఞప్తి చేస్తునాను.

ఇక కొక విషయం. Water rates పన్ను విధించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ water rates పన్ను యిప్పటికే హెచ్చుగా వున్నది కాబట్టి, యికమీదట యేమాత్రం వేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పన్నుల విషయం యిట్లా వుండనివ్వండి. కొత్తపన్నులు వేయకుండా బడ్జెటు లోటును ప్రభుత్వం భర్తీ చేయటానికి అవకాశం వుంటుందా లేదా అని ఆలోచించాలి. పన్ను వేయకుండా భర్తీ చేయటానికి వీలుంది అంటున్నాను. ప్రభుత్వం చేసేటటువంటి ఖర్చులు కొంత తగ్గిస్తేలోటు ఎందుకుభర్తీకాదు? Superfluous departments అంటే Labour Department, Rural Welfare Department Revenue Board వగైరా departments కొన్ని రద్దుచేస్తే, ఖర్చు చాలా మటుకు తగ్గించటానికి అవకాశము వుంటుంది. తరువాత Commercial taxes యిదివరకటికన్న యింకను కొద్ది కట్టు దిట్టములతో వసూలు చేయాలి. ఈ డిపార్టుమెంటునుంచి చాలా మటుకు ఆదాయము పెరుగుతుంది Commercial taxes తోబాటు Sales taxes నుంచికూడా ఆదాయం పెంచటానికి చట్టము మార్పుచేయాలి.

ఈ యాక్టు కమీషను ఏజంట్లకు కూడా వర్తిస్తుంది కాబట్టి, యిది వరకటి కన్న ఎక్కువ ఆదాయము రాబట్టటానికి అవకాశం వుంటుంది కాబట్టి ప్రభుత్వం యీవిషయంలో కృషి చేయాలి. ఈవిషయము యిదివరకు చర్చకు వచ్చినప్పుడు నా అభిప్రాయమును నేను యిచ్చినప్పుడు చాలామంది సభ్యులకు దానిలో విశ్వాసం కలుగలేదు. ప్రజలకు విశ్వాసములేదు. మా మిత్రులకు కూడావిశ్వాసములేదు. ఇంతేకాకుండా, ఈ మధ్య ప్రభుత్వం శొంఠి రామమూర్తి గారితో ఒక కమిటీని Prohibition రద్దు చేయుట అవసరమా కాదా అనేదాన్ని పరిశీలించి నివేదికను పంపమని కోరి

యున్నది. వారు సమగ్రంగా విచారించి నివేదిక ప్రభుత్వానికి పంపారు. వారి నివేదికను జాగ్రత్తగా పరిశీలించి, దానితోబాటు ప్రజల యొక్క అభిప్రాయంకూడా తోడుజేసి, ప్రభుత్వం ఒక నిశ్చిత అభిప్రాయంతో యీ Prohibition ను రద్దు చేసినట్లయితే, ప్రభుత్వానికి లోటు బడ్జెటు అనే చింత వుండదని నాదృఢ నమ్మకము. అప్పుడు ప్రభుత్వం ఎవరిపైనాగాని, కేంద్రప్రభుత్వం మీదగాని ఆధారపడి వుండవలసిన అవసరం వుండదు. ఈ విధంగా ప్రభుత్వం ఖర్చులు తగ్గించకుండా, వీలుగా ఆదాయమును పెంచగల మార్గాలు ప్రభుత్వానికి వుండగా అవి విడిచిపెట్టి ప్రజలమీద అధనంగా కొత్తపన్నులు వేయడం న్యాయంకాదని నా అభిప్రాయము. ప్రజలవద్దనుంచి ఋణమును సేకరించాలని ప్రభుత్వం నానామార్గాలు కల పెట్టుచున్నది. ప్రజలు ఋణములు యిచ్చేశక్తిలో వున్నారా లేదా అనే సంగతి ప్రభుత్వం గమనించినట్లులేదు. ప్రభుత్వం ఏ సమయంలోనైనా స్వశక్తిమీద ఆధారపడాలి. Prohibition సిద్ధాంతం అమలులో వుండాలని మన ప్రభుత్వానికి వుంటే వుండవచ్చు. ఈ సిద్ధాంతంవుంచా మంచిదే కాని, ప్రభుత్వం దాన్ని సరిగా అమలులో పెట్టలేకపోయినప్పుడు ప్రజలు దాన్ని పాటించనప్పుడు, యీ Prohibition యొక్క ప్రయోజనం యేమి? ఈ Prohibition వల్ల ప్రయోజనం కలదా లేదా అని ప్రభుత్వం ఆలోచించి శ్రీరామమూర్తిగారి నివేదికను పరిశీలించి ప్రభుత్వ ఆదాయమును మార్గము చూడవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మరొకవిషయం చెబుతున్నాను. ఈ బడ్జెటులో Capital expenditure క్రింద పదికోట్ల రూపాయలవరకు కేటాయించారు. పెద్ద ప్రాజెక్టులు పూర్తిచేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. అయితే minor irrigation ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాముఖ్యత యివ్వలేదు. రాయలసీమలో minor ప్రాజెక్టులు, ముఖ్యంగా కరువుకాటకాలు తాండవించే వెనుకబడ్డ ప్రాంతాలలో, అభివృద్ధికి తీసుకొని రాతగిన ప్రాంతాలు అనేకము లున్నవి. ప్రభుత్వం యీ చిన్న ప్రాజెక్టులకు ప్రాముఖ్యతనిచ్చి ప్రజలను యీ కరువునుండి తప్పించవలసిన అవసరము వచ్చింది. ప్రభుత్వం యీ విషయములో అశ్రద్ధచేయదని నేను ఆశిస్తున్నాను. ఉదాహరణకు అనంతపురంజిల్లా కదిరి తాలూకాలో చెన్నరాయస్వామి రిజర్వాయరును పంచవర్ష ప్రణాళికలో చేర్పించినందుకు ప్రభుత్వాన్ని అభినందించుచున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో జీవనదులు యేమియు లేవు.

Sri K. V. Vema Reddi] [10th March 1954

బావుల క్రిందనే వ్యవసాయము జరుగుచున్నది. వ్యవసాయపు ఖర్చులు సాధారణముగానే ఉంటున్నవి. ఆ ప్రాంతంలో యిప్పటి పరిస్థితులనుబట్టి వ్యవసాయము రైతులకు లాభకరంగా వుండదు. విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించినట్లయితే, మా ప్రాంతంలో వ్యవసాయమునకు ఎంతో ప్రయోజనకరముగా వుండగలదు. ఇందుకుగాను కదిరి తాలూకాలో ఒక thermal station పెట్టించడమనేది ప్రభుత్వం తలపెట్టుతున్నందుకు నేను అభినందిస్తున్నాను. Minor irrigation projects విషయములో ఎక్కువ సొమ్ము కేటాయించాలి. తరువాత రాయలసీమలో సాధారణముగా చెరువులు జాస్తిగా వున్నవి. అందులో ముఖ్యంగా మా తాలూకాలో సుమారు ఆరు వందల చెరువులున్నవి. ఈ చెరువులు చాలామట్టుకు మరమ్మతులు లేక పాడైపోయియున్నవి. కృష్ణమూర్తిరావుగారు చెప్పినట్లు మా తాలూకా చిత్తూరుజిల్లాలోని పుంగనూరు తాలూకామాదిరిగా వున్నది. ఈ తాలూకాలలో చెరువులక్రింద పంటలు పండించడమనేది ఎక్కువగా వున్నది. ఈ చెరువుల మరమ్మతులు ప్రతిసంవత్సరము చేయించవలసివున్నది. అటువంటిది జరగడంలేదు. కాని ఇందుకుగాను ప్రభుత్వం అవసరమైన సొమ్ము కేటాయించాలి.

తరువాత విద్యాశాఖ పద్దుక్రింద, ఆరోగ్యశాఖ పద్దుక్రింద చాలినంతసొమ్ము కేటాయించబడలేదు. విద్యావిధానములో ప్రభుత్వము ప్రాథమిక విద్యావిధానము ముందుకు తీసుకురావాలని అంటున్నది. ఇందుకుగాను కేటాయించిన సొమ్ము సరిపోదు. ఈ రోజులలో ప్రజలు తమయొక్క పిల్లలకు విద్యరావాలని ఎంతో అభిలషించుచూ వుండే సమయములో, యీపద్దుక్రింద తగినంతసొమ్ము కేటాయించాలని హెచ్చరిక చేస్తున్నాను.

రాయలసీమలో రహదారి సౌకర్యాలు బొత్తిగా సున్న. ఈ రహదార్లు గ్రామాలకుకూడా పోయేటట్లు Planning Commission వారిద్వారా, గ్రామగ్రామాలకు మధ్య ఎంతో దూరము వుంటున్నది గనుక రహదార్లు మెండుగా వేసేటందుకు పంచవర్ష ప్రణాళికలో చేర్పించటానికి ప్రభుత్వము కృషిచేయాలి. National Highways, Provincial Highways కొరకు సొమ్ము కేటాయించాలి. పల్లెలకు బొత్తిగా రోడ్లు సౌకర్యాలు లేనందున, ప్రజలు ముఖ్యంగా వైద్యసాహా

యముకొరకు అమితముగా కష్టపడుచున్నారన్న సంగతి ప్రభుత్వము మరచిపోగూడదు. ఈ వైద్య సౌకర్యాల విషయములో గ్రామాలలో వుండే వాళ్ళకు బొత్తిగా హాస్పిటల్ దగ్గరకు పోలేరు. Mobile units అయినను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము పూనుకోవాలి. ఇలాగా దూరంగావున్న గ్రామస్థులకు అర్జంటుగా వైద్య సహాయము కావలసివస్తే, వాళ్ళు సకాలంలో ఆ సహాయమును తెచ్చుకోగలరా? దాపులోనయినా హాస్పిటల్ వున్నదా అంటే, వుండదు. ఒక వేళవుంటే, ఆ డాక్టరు రాడు. రోగులను హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళుదామా, సరైన conveyance వుండదు. గ్రామాలలోవున్న ప్రజలు వైద్యసౌకర్యాలు లేక ఏ విధంగా బాధపడుచున్నారో ప్రభుత్వం గుర్తించాలని అంటున్నాను. ఈ విషయములో ప్రభుత్వం అశ్రద్ధచేయరని ఆశిస్తున్నాను. ఈ mobile units ఒక్కొక్క తాలూకాకుఒకటైన, రెండైనా, అంతకుమించిఅయినా, కావలసినంత అందుబాటులో వుంటేబాగుంటుంది. ప్రజలు యీనాడు గ్రామాలు విడిచి పట్టణాలకు వచ్చివేసే కారణము ఏమిటో ప్రభుత్వమే గుర్తించాలి. ముఖ్యంగా ప్రజలకు వైద్య విద్య సౌకర్యాలు యీ బడ్జెటు అంశాలలో ప్రసంశనీయము. యిప్పుడువున్న hospitals కూడా మరిన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి చెబుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri CHANDRA RAMALINGAYYA :— అధ్యక్షా, ఈ budget ప్రవేశపెట్టడంలో, ప్రభుత్వ ధోరణిలో, లోగడకూ యిప్పటికీ మార్పులేదు. ముఖ్యంగా రెండు విషయములనుబట్టి దీనినిగూర్చి అర్థము చేసుకోవచ్చు. ఎందుకంటె, యీమధ్య ఒక ప్రశ్న వేసిన సందర్భంలో, శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానము చెపుతూ, పనులు వారికి సహాకారము యిచ్చేవారికే చేస్తున్నాము, సహాయం చేస్తూవుంటాము, అనే ధోరణిలో సమాధానము చెప్పారు. (Interruption)

The Hon. Sri T. VISWANATHAM :— వారావిధంగా చెప్పలేదండి.

Sri CHANDRA RAMALINGAYYA :— ఇక్కడ చెప్పారులెండి.

ఇంతేకాకుండా, ప్రధానమంత్రిగారు యింకొక విషయముచెప్పారు.

Sri Chandra Ramalingayya] [10th March 1954

బంజరు భూముల సమస్య చర్చకు వచ్చినప్పుడు, చర్చఅంతా పూర్తి అయిన తరువాత "మేము చేశాము. మేము చేశాము" అని శ్రీ గంజి నాగేశ్వరరావు గారు మొన్ననే. మీరు చేసినట్లు మీ పత్రికలలో ప్రకటించుకొన్నారని చెప్పారు. దానికి నేను సమాధానము చెప్తున్నాను. ఇన్నాళ్లయి మీరు ప్రభుత్వములోకి వచ్చిన తరువాత, ప్రజలందరికి దానికి కావలసిన పనులు యేమీ మీరు చక్కబెట్టకపోతే, మేము అడుగవలసిన అవసరము వుంటుందని, మా పత్రికలలో వ్రాయవలసిన అవసరం వుందని చెప్తున్నాను. దానినిబట్టి యీ ప్రభుత్వముయొక్క ధోరణి యే మార్గంలో నడుస్తున్నదీ ఈ budget యే పద్ధతుల్లో ప్రవేశపెట్టబడినదీ మనం అర్థంచేసుకోవచ్చు.

ముఖ్యంగా యీ హరిజనులకు యిళ్ళస్థలములు యివ్వాలి అనే G.O. వున్నది. అది బాగానేవుంది అది అక్కడకు వెళ్ళిన తరువాత వారు పిటిషనులు పెట్టినతరువాత ఎన్ని సంవత్సరములకు యిళ్ళు వస్తున్నాయో అనే విషయము మనం చూస్తే, అదంతా అర్థము అవుతుంది. హరిజనుల యిళ్ళకు యెంత కేటాయించారో చూస్తే అర్థముఅవుతుంది. కృష్ణాజిల్లా విషయం చూస్తే, notification అయిన తరువాత 40 యిళ్ళస్థలాలు వున్నవి. వాటికి 2 లక్షల రూపాయలు కావలసి వుంటుంది. కాని వారి చేతుల్లో యెంతడబ్బు వుంటుందంటే, 20 వేల రూపాయలు మాత్రమే వున్నాయి. కనుక వారందరికీ యిళ్ళస్థలాలు రావాలంటే యెన్ని సంవత్సరాలు పట్టేది తెలుసుకోవచ్చు. అయితే రెండవవైపున యేమి చేస్తున్నారు. ఇదివరకు ఉపన్యాసాలలో చెప్పాము. ఇప్పుడు కర్నూలులో Queen's Gardenలో వర్తకుల మార్కెట్టు కట్టడానికి బిల్డింగు నిమిత్తము, గవర్నమెంటు 3 లక్షల రూపాయలు అప్పుయిస్తోంది. ఇంకా అనేకచోట్ల house building societies కు ప్రభుత్వము డబ్బుయిస్తున్నది. ఇవన్నీ చూస్తే ధనవంతులకే వుపయోగపడుతున్నది కాని, బీదవారికి యెట్టి అవకాశము యివ్వడము లేదని తెలుస్తున్నది. ఇందులో మార్పు రావడంలేదు.

ఇక చేనేత పరిశ్రమ విషయం చూస్తే, చేనేత సమస్యను గురించి ప్రచారము చేయుటకు పత్రికలలో ప్రకటించినట్లు, ప్రభుత్వమువారు ఒక సప్తాహము చేయవలసినదిగా కొంత డబ్బు పుష్కలంగా యిచ్చారు.

అసలు చేనేతగుడ్డ అమ్ముడుపోవటం లేదు. అందుచేతనే వారు చాలా నష్టపడుతున్నారు. వారు చాలా హీనస్థితిలో వున్నారు. కాని [illegible] నాయకులుగాని, ప్రభుత్వముగాని దీనికి ముఖ్యకారణం యేమిటో [illegible] లేదు. బట్టలమిల్లులు పోటీవచ్చినందువల్ల, చేనేత గుడ్డ అమ్ముడుపోవటం లేదు అని చెప్పుతున్నారు. అందువల్ల [illegible] ఆలోచించవలసివుంది. ఒక విషయం చెప్తున్నారు. [illegible] పొరపాటుగా అర్థము చేసుకోవద్దు. చేనేతవారికి [illegible] డానికి, చీరలను, దోవతులను [illegible] సహాయంగా ప్రభుత్వం యివ్వడం తప్పు అని [illegible] చెప్పటం లేదు. అసలు మిల్లుబట్ట పోటీవల్ల యీ సమస్య వచ్చినట్లు [illegible]. గ్రామాలకు పోయి వారు కట్టే బట్ట చూస్తే, యిదివరకు యెప్పుడు వారు [illegible] చేనేత బట్టే. వాళ్ళకు యిప్పుడు వచ్చిన సమస్య యేమిటి? గ్రామాల్లో వారి కొనుగోలుశక్తి పడిపోయింది. అందువల్ల చేనేతబట్ట కొనలేక పోతున్నారు. ఎందువల్ల వారి కొనుగోలుశక్తి పడిపోయిందో, ఎందువల్ల వారు చేనేతగుడ్డ కొనలేకపోతున్నారో అర్థం చేసుకోవలసియున్నది. అది చెప్పకుండా చేనేత పరిశ్రమకు, మిల్లుపరిశ్రమకు [illegible] చూపిస్తున్నారంటే వర్గాలమధ్య తగాదాలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ మిల్లువారికి, చేనేత పారిశ్రామికులకు ఒకరిమీద [illegible] ద్వేషాలు పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. రైతాంగం [illegible] చేనేత గుడ్డ కొనడంలేదని రైతాంగంమధ్య, చేనేతవారిమధ్య యేదో విధంగా మనస్పర్థలు రగుల్కొల్పడానికి యివన్ని ప్రచారం చేస్తూవున్నారు. ఇప్పుడు వున్న ముఖ్యమైన సమస్య కొనుగోలుశక్తి ఇది పెరగడం భూసంస్కరణల వెంటనే అవుతుంది. కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడు దేశములో పరిశ్రమాభివృద్ధి కావాలి, ఆర్థికాభివృద్ధి కూడ అవుతుంది. ప్రాజెక్టుల అభివృద్ధికావాలి. ఈ పరిష్కారమార్గం దృష్టిలో పెట్టుకోకుండా, యీరకంగా వర్గాలమధ్య తగవులు రగుల్కొల్పడానికి పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారన్నమాట. ఈ చేనేత విషయంలో కొన్ని రక్షణ సౌకర్యాలు కల్పించినా అవి తాత్కాలికమే. యిది యేకొద్దిమంది సొసయిటీలలోవున్న మెంబర్లకో వుపయోగపడుతున్నాయి. మరొక ముఖ్య విషయం యేమిటంటే, దాదాపు మూడులక్షల మందికి మన రాష్ట్రంలో మగ్గాలు వున్నాయి. ఇందులో సగమునకు తక్కువగా

మాత్రమే చేనేత సహకారసంఘాలలో చేరివున్నవి. అయితే, మీరు యీ యిచ్చిన 20 లక్షల రూపాయల అప్పును యీనాడు యెవ్వరిదగ్గర గుడ్డ కొనడానికి వినియోగపడుతుందంటే, ఏ చేనేత పారిశ్రామికులకు వుపయోగపడుతుందంటే ఈ చేనేత సహకార సంఘాలలో చేరినవారి గుడ్డనుమాత్రమే కొనడానికి వినియోగపడుతున్నది. తతిమ్మావారి దగ్గర గుడ్డకొనడానికి లేదు. వీరంతా Co-operative సంఘాలలో చేరమంటే, ఆ సంగములలో చేరకపోవడము వల్లనే కాదు. వీరిని సంఘములలో చేర్చుకోవడం లేదు. అందుచేత తతిమ్మావారిని గూడా చేర్చుకోపోవడమువల్ల, వారు చేరలేకపోతున్నారు. అందువలన తక్కిన అందరు weavers దగ్గరకూడ గుడ్డ కొనేటట్లు ప్రయత్నం చెయ్యాలని, వారిని గూడా చేనేత సహకార సంఘాలలో తప్పక చేర్చుకొనేటట్లుగా చేయాలనీ నా వుద్దేశ్యము.

అయితే యింకొక విషయము. ఈ చేనేత సహకార సంఘాలు Cess fund నుండి యిచ్చిన అప్పు యెట్లా దుర్వినియోగ పడుతోంది? అని. అక్కడ ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘాల డైరెక్టరుగారు ఒకరు వున్నారు. (ఆయన పేరు మరచిపోయాను లేండి) ఆయన గుడివాడ చేనేత ఎంపోరియంలోకి వెళ్ళి, 8 రూపాయల ఖరీదుచేసే వస్తువులను, 4 రూపాయలకు ఖరీదుచేసి, భీమవరం సంతలో యెక్కువకు అనగా 8-8-0 లకు అమ్ముకున్నారు. అప్పుడు అది తెలిసి చేనేతవారు యిక్కడ చవుకగా వున్నాయని తెలుసుకొని, మాకుగూడ గుడ్డయివ్వండి అని అడిగితే, ఆ ధరకు మీకు యివ్వము అనిచెప్పారు. ఈ విషయంలో అన్ని విషయాలు పూర్తిగా విచారించి, వివరములు పంపించమని వ్రాశాను. ఆ వివరాలు అందిన తరువాత వాటిని మీకు పంపిస్తాను. ఈ విధంగా అది యెకొద్ది మంది స్వార్థపరుల చేతులలోకి వెళ్ళి, వాళ్ళ చేతుల్లో దుర్వినియోగ పడకుండా వుండేటట్లుగా, అమలుపరుచుటకు గట్టి పద్ధతులు చూడవలసిన అవసరం వుందని నావుద్దేశ్యము.

ఇక, పోలీసుశాఖవిషయముగూడ నాముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. నేనుకూడ ఒకవిషయం చెప్పవలసిన అవసరము వుంది. వర్ధమన్నాడుమంచి, కవ్వకరం పోలీసులు యొక్కడే దొంగతనం జరిగిందని చెప్పి, యిద్దరిని తీసుకువెళ్ళి, బందరుతాలుకాకు తీసుకువెళ్ళి, దెబ్బలుకొట్టి, 4 రోజులు తరువాత వదలిపెట్టారు. ఆ గ్రామమునసబువాళ్ళు వచ్చిన

[illegible] report [illegible] Police Demand మీద వ్యతిరేకిస్తున్నాను [illegible] మేము యింటికి [illegible] train లో సగమునుంది [illegible] travel చేస్తున్నారు. మరి, మేము [illegible] అక్కడ C. I. D. వారే. శాసనసభా భవనములో వలెను, [illegible] యెక్కడ చూచినా వారే, పైగా వారు కొంతమంది [illegible] టికెట్లకొరకు సంకేతాలుపెట్టమన్నారు. అందువల్ల, [illegible] డబ్బుఖర్చుపెట్టడము చాలా అనవసరము.

ప్రొహిబిషను రద్దుచేసేంతవరకు కూడ యీ అదనపు taxation విధించరాదనీ, యేరకంగాను యిది మేము అంగీకరించమని చెప్తున్నాను. ఈనుధ్యనిషేధచట్టాన్ని రద్దుచేసేవరకు, మేము యీ budget ను బ్రతిఘటిస్తాము. అసలు యీ budget లోనే యేదో మోసమున్నట్లుగా నాకు అర్థమౌతోంది.

The Hon. Sri T. VISWANATHAM:—"మోసం" అనే మాట parlimentary పరిభాష కాదు.

Sri CHANDRA RAMALINGAYYA:—తెలుగులో ఆ మాట పార్లమెంటరీ పరిభాషకు విరుద్ధంకాదు.

ఎందుకంటే, యిందులో లోటు యెంతో వుండదని చెప్పారు. చివరకు, యీ capital expenditure పద్దుక్రింద యిదంతా ఖర్చు చేయరు. అందుచేత యిదంతా లోటు చూపడమేకాని, వాస్తవమైన లోటుకాదు. ఈ budget speech లోని ఒక వాక్యాన్ని చదివి వినిపి

Sri C[illegible] R[illegible] [10th M rch, 1954

[illegible] . "There [illegible] likely [illegible] some lapses in the provision for [illegible] expenditure [illegible] అని [illegible]. [illegible] [illegible] [illegible] సంవత్సరపు [illegible] [illegible] [illegible]. ఉదాహరణకు ఒక విషయం [illegible] [illegible] బడ్జెట్లో 80 లక్షల [illegible] [illegible] [illegible] ఉత్తరువు అక్కడ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఈ విధంగా మిగిలిన డబ్బు [illegible] [illegible] ఆ budget కాదు. ఇది, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దేశాని కాపుకూ, [illegible] ఉత్తర్వులో [illegible].

Sri M. VENKATASUBBA REDDI :—అధ్యక్షా, మనం ఆశించి [illegible], [illegible], యితర రాష్ట్రములలో వలె, మన ఆంధ్రరాష్ట్ర [illegible], [illegible] గారు [illegible] బడ్జెట్ [illegible] ప్రవేశపెట్టారు. ఆంధ్రరాష్ట్రము [illegible] తోటే, దాదాపు రెండున్నర కోట్ల [illegible] లోటు, [illegible] యిప్పుడు మూడు కోట్ల రూపాయల [illegible] ఈబడ్జెటు [illegible] ప్రత్యక్షమైనది. దీనికి సంబంధించి చాలా సంతృప్తికరమైన సమాధానము [illegible] ధోరణిలోనే నాయకులిచ్చారు. అదేమిటంటే, [illegible] రాజ్యము రావడంతోటే, పునర్నిర్మాణ కార్యక్రమాల [illegible] [illegible] దాని కంటె సత్వరంగా తమదేశం [illegible] రావలెనని ప్రజ [illegible] చటంవల్లనూ, ఆదేవిధంగా నూతన మహా [illegible] ఆంధ్రరాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు, పరిశ్రమలు [illegible] [illegible] సాధించాలనే ప్రజలకోర్కెను సఫలీ[illegible] [illegible] [illegible] అభివృద్ధి ప్రణాళికలు తలపెట్ట[illegible] [illegible] [illegible] డని సెలవిచ్చారు. ఆబడ్జెటులోకూడ [illegible] [illegible] అంకెలతో కొన్ని అభివృద్ధికరమైన నీటిపారుదలకు సంబంధి[illegible] ప్ర[illegible]కలతో, మరికొన్ని యితర విషయములతోను వెలువ[illegible] రు. మొత్తం రెవెన్యూ 21 కోట్ల 2 లక్షుల 81 వేలు అయితే అందు

లో ప్రాజెక్టుల క్రింద 10 కోట్ల 18 లక్షల 82 వేలు. [illegible] ఈ ప్రాజెక్టుల ఖర్చు క్రింద [illegible] దల క్రింద [illegible] ఖర్చులో [illegible] పోషణం చేయుటానికి [illegible] న్నారు. స్వల్పవ్యయంతో [illegible] ఉన్నాయి. [illegible] పల్లి [illegible] వల్ల ఆరువేల ఎకరాలు [illegible] 14 లక్షల [illegible] తుందని estimates [illegible] పూర్తి [illegible]. అది పూర్తిచేయాలనే [illegible] కావడం జరిగింది. దానివల్ల [illegible] ఉన్నటువంటి 14 లక్షల రూపాయలు ఇండియన్ యూనియన్ [illegible] స్వాధీనం చేసుకున్నది. అప్పుడు ఉద్యోగంలో ఉన్న [illegible] ఈ ప్లాను తయారుచేసినవారు ఇప్పుడు చాలా విచారిస్తున్నారు. ఈ 14 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శాశ్వతంగా కరువు నివారణను [illegible] వుంటే, ఆ పేరు మనకే దక్కేదని వారు ఇప్పుడు విచారిస్తున్నారు. అంటే ప్రజలయొక్క ఆర్థిక స్థితి చాలా [illegible] వల్ల ఆ నవాబుల పరిపాలన [illegible] బాగుండేదని [illegible] న్నది. ముఖ్యంగా సిద్ధేశ్వరం అనే ప్రాజెక్టువుంది. కృష్ణా [illegible] బ్రిడ్జి, నందికొండ, సిద్ధేశ్వరం, [illegible] మొదలైన ప్రాజెక్టులు [illegible] ప్రారంభించకపోయినా, [illegible] అయినా ప్రారంభించివుంటే ఈ రాయలసీమ ప్రాంతంలో [illegible] కొంతవరకు అయినా, [illegible] ఉండేది. అందుచేత ఇటువంటి వాటిని ఈ బడ్జెట్‌లో వేయకపోవడం చాలా విచారకరమైన విషయం. రాయలసీమ భవిష్యత్తు ఈ ప్రాజెక్టుల కంటె పరిశ్రమలమీద ఎక్కువగాఆధారపడివుంది ఈ బడ్జెట్‌లో పరిశ్రమలకుగాను 8 లక్షల రూపాయలకంటె ఎక్కువగా కేటాయించబడలేదు. ఆంధ్రా పేపరుమిల్స్ క్రింద, సిరామిక్ యిండస్ట్రీస్ క్రింద యితర టూల్స్ అండ్ ప్లాంట్స్ క్రింద 2 లక్షలు ఉపయోగించారు. అందుచేత ఈపద్దు క్రింద 8 లక్షలుకంటె ఎక్కువ ఉపయోగపడలేదు. ఇది చాలా విచారించతగ్గ విషయం. యంత్రములతో నిండియున్న ఈ యుగంలో ఈ సువిశాలమైన ఆంధ్రదేశంలో 8 లక్షలు మాత్రమే ఉపయోగించడం చాలా విచారకరమైన విషయం. ఎర్రమల, నల్లమల అనే కొండప్రాంతంలో సిమ్మెంటు

[illegible], అది ఆ ప్రాంత్యంయొక్క [illegible] ప్రతిపత్తిని అభివృద్ధిచేయ [illegible] అది చేయకపోవడం చాలా [illegible] నల్లమల కొండప్రాంతంలో [illegible] అయితే అది రాజమండ్రిలో వృక్ష [illegible] దేశంయొక్క [illegible] ప్రయత్నించకపోవడం చాలా [illegible].

Sri. G. SIVASANKARA REDDI:—అధ్యక్షా, మద్రాసు [illegible] ఉపన్యాసంలో చిత్తూరుజిల్లాలోని [illegible] మొదలైన ప్రాంతాలను [illegible]సంపాదించేట్లు ప్రయత్నంచేస్తామని చెప్పారు. బహుశా [illegible] ఆంధ్రప్రభుత్వం మద్రాసులో ఒక్కరోజుకూడా ఉండకుండా చేసే ప్రయత్నాలలో succeed అయినందున, తెలవని తెలంపుగా, అప్రయత్నంగా, సిగ్గుమాలి బళ్ళారిజిల్లాలోని ఎక్కువ ఆంధ్ర జనాభాగలట్టి [illegible] మోకభీర్కాలతోపాటు బళ్ళారిజిల్లాలోని హొస్పేట్ [illegible] అన్యాయంగా మైసూరులో కలుపుకున్నారు [illegible]. ఇలా అందరూ ఆంధ్రభూభాగాలను తమప్రాంతాలలో కలుపుకోవడానికి ప్రయత్నిస్తుండగా మనప్రభుత్వం ఈ బడ్జెటు ఉపన్యాసంలో ఆ విషయం ఏమీ ప్రస్తావించలేదు. కుక్కకాటుకు చెప్పు దెబ్బ అన్న రీతిగా దీనికి దగిన జవాబు చెప్పాలంటే శేలంజిల్లాలో ఉన్నటువంటి హోసూరు మొదలైన తెలుగుప్రాంతాలను, గుడియాత్తం మొదలైన ప్రాంతాలను మైసూరుస్టేటులో ఉన్నటువంటి తుమ్కూరు, చిత్తాల్ దుర్గ, బెంగుళూరు, బళ్ళారిజిల్లాలో గల ఆంధ్రప్రాంతాలతోపాటు, కేంద్రమంత్రి శ్రీ K. C.Reddy గారి స్వస్థానము, కోలారు బంగారు గనులతోపాటు, కోలారుజిల్లా పూర్తిగా మన రాష్ట్రములో చేరేవరకూ ఆంధ్రుడన్నవాడు విశ్రమించకూడదని మనవిచేస్తున్నాను. ఆంధ్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో ఈవిషయం పేర్కొంటుందని ఆశించితిని. కాని అలాంటిది ఏమీ చేయలేదు. కనీసం మంత్రులు రిప్లయి యిచ్చేప్పుడైనా కాని ఈ విషయం గురించి గట్టిగా ప్రస్తావించెదరని ఆశిస్తున్నాను. ఇంతేకాక మైసూరు ప్రదేశ్ కు బార్డరులో ఉన్నటువంటి హిందూపురం, కదిరి, మడకశిర తాలూకాలలో ఉన్నటువంటి ప్రాంతాలవరకు వారికి

electricity ఇచ్చి, మన ప్రాంతంలో ఉన్న గ్రామాలవారికి మైసూరు వారితో కలిస్తే మేము electricity యిస్తాం అని ప్రచారం చేయడం జరుగుతున్నది. కాబట్టి మన ప్రభుత్వంకూడ వారు electricity సప్లై చేస్తేనే కాని వారు మనలో కలిసేమార్గం లేదు. కాబట్టి ఇలా సప్లై చేస్తాం అని చెప్పి మన ప్రభుత్వంకూడ ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ఒక statement యివ్వడమే కాకుండా వెంటనే చర్యతీసుకోవాలని చెప్పుతున్నాను. హిందూపురానికి మైసూరు కరెంటు కొన్ని సంవత్సరాల క్రిందనే వచ్చియుండిన్ని కనిసం 3 మైళ్ళ దూరంలో ఉన్న ఇవంటి ప్రాంతాలకుకూడా electricity extension ఇవ్వలేదు. ఇది ప్రభుత్వము మిక్కిలి సిగ్గుపడవలసిన విషయం. కొన్ని చోట్లనైనా కనిసం హిందూపురం ఫిర్కా అంతకు అయినా electricity extension యివ్వడానికి పూనుకోవాలని కోరుతున్నాను. హిందూపురం తాలూకా తాడికొండకు 3 మైళ్ళలోగల బాగేపల్లి వరకు electricity వచ్చివున్నది. కాన మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి బాగేపల్లినుండి electricity తాడికొండమీదుగా తెచ్చి, గోరంట్లలో ఒక power station నెలకొల్పితే, గోరంట్ల, చిలమత్తూరు, మహమ్మదాబాదు, బుక్కపట్టణం, కొత్తచెరువు ఫిర్కాలకు సులభముగా electricity సరఫరా చేయడానికి మిక్కిలి సులువుగా యుండును. కాన మన ప్రభుత్వం వారు మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి ఆయా ప్రాంతాలకు electricity extension యివ్వడానికి చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. హిందూపురం తాలూకాలో సంజీవరాయపల్లె రైతులు పెన్నానదినుండి వాళ్ల చెరువుకు నీరు తెచ్చుకొంటున్నట్టి కట్టుకాలువకు ఆ గ్రామకరణం, అప్పుడున్న హిందూపురం తహసీలుదారు, అచ్చటిమైనర్ ఇర్రిగేషన్ ఓవర్‌సీయరు మరీకయి, ఒక తప్పు సర్వేనంబరులో, రైతులకు చెడుపుచేయు దురుద్దేశ్యంతో, ఒక అడ్డుకట్టనుకట్టించి నీరురాకుండచేశారు. దానిమీద ఆ రైతులు గవర్నరుగారి దగ్గరనుంచి, సబ్ కలెక్టరుగారివరకు ఆ కట్ట సరియైన సర్వేనంబరులో కట్టాలని అర్జీలిచ్చుకొన్నారు. అప్పటి మద్రాసు రెవిన్యూ మంత్రిగా ఉన్నటువంటి మాణిక్యవేలు నాయకరు గారితో చెప్పినమీదట వారు కలెక్టరుకు ఉత్తరువుచేశారు. షుమారు ఒక సంవత్సరం క్రిందట కలెక్టరుగారు స్వయంగావెళ్ళి ఎన్‌క్వైరీచేసి ఈ అడ్డు తీసేస్తేకాని చెరువునీరు రావడానికి ఎంతమాత్రం దారిలేదని ఒక రిపోర్టు

Sri G. Sivasankara Reddi] [10th March 1954

పంపించారు. దానిమీద ప్రభుత్వంనుంచి ఎలాంటి ఉత్తరువులు ఇంతవరకు రాలేదు. దానిని రెవిన్యూబోర్డు ఆఫీసులో retired Minor Irrigation Supervisor శ్రీ [illegible] అనే ఆయన తన పలుకుబడి ఉపయోగించి ఆ ఆర్డర్సు రాకుండా చేశారు. అని ఒక ఉత్తరముకూడా వచ్చినది. ఇలాంటి red tapism పెరగకుండా చూడమని కోరుతున్నాను.

ప్రతి విషయంలోను ఈ విధంగా అనవసరమైన కాలయాపన జరుగుతూ వుండగా ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం కష్టం. దీనిని గురించి తక్షణమే ప్రభుత్వం చర్యతీసుకోవాలి.

కదిరి తాలూకాలో చౌడేపల్లెలో ఒక చెరువువుంది. 50, 60 సంవత్సరాలుగా దానికట్లు తెగిపోయినందువల్ల చెరువు ఎండిపోయి ఎందుకూ పనికిరాకుండా పోయింది. కావున ఆ గ్రామం పూర్తిగా dry village గా వున్నది. దానిని restore చేయించమని ప్రజలు అధికార్లకు ఎన్ని అర్జీలు పంపుకున్నా తగిన చర్య తీసుకోలేదు

హిందూపురం తాలూకా కలగేరిలో ఒక చెరువువుంది. కట్టుకాలవ సరిగా లేనందున చెరువు సరిగా నిండక పంటదార్లకదేమీ ఉపయోగ పడడం లేదు. దీనిని గురించి 2 సంవత్సరాలనుంచి ప్రజలు అర్జీలు పంపించినప్పటికి ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోడం లేదు. మైనర్ యిరిగేషన్ పనులు మారుమూలల్లోవున్న గ్రామాలలో చెయ్యనంతవరకు ప్రభుత్వాన్ని వారు నమ్మజాలరని నాకు భయంగావుంది. దీనిని ప్రభుత్వం గమనించి Minor Irrigation sources ను తప్పకుండా వెంట వెంటనే అనగా వారి అర్జీలు వచ్చిన తర్వాత కొన్ని నెలలలో రిపేరు చేయించాలని మనవిచేస్తున్నాను.

హిందూపురం తాలూకా సూరప్పగుంటవద్ద షుమారు 80 బీద కుటుంబాలు 4 సంవత్సరాలక్రితం యిళ్ళు, గుడిసెలు కట్టుకుని వుంటున్నారు. 1 సం॥రం క్రిందట ఈ కరువుప్రాంతంలో వున్న యీ గుడిసెలను పడగొట్టి నల్లకీచెట్లు పెంచడానికిగాను కలెక్టరుగారు eviction ఉత్తర్వులు యిచ్చారు. ఇండియా గవర్నమెంటు నిర్వాసులకుకూడా కష్టపడి గృహవసతి కల్పిస్తూ వుండగా, మన ప్రభుత్వం భూమిగాని, యిళ్ళుగాని లేక కూలినాలి చేసుకుని జీవించేవాళ్ళకు భూవసతి, యిళ్ళవసతి కల్పించకపోవడం అటుంచి వాళ్లు అంతకుముందు కట్టుకున్న యిళ్లనుంచి వెళ్ల

గొట్టడం మంచిదికాదని నేను ఉమ్మడిరాష్ట్ర రెవెన్యూ మంత్రిగారైన శ్రీ మాణిక్యవేలు నాయకర్ గారికి చెప్పగా ఆయన stay orders యిచ్చారు. కాని సంవత్సరం దాటినా ఆ నిరుపేదలకు సదరు స్థలాల పట్టాలమీద యిమ్మని రెవిన్యూ మంత్రిగారికి స్వయంగా చెప్పినా యింతవరకు దిక్కూ-మొక్కూ లేకుండాపోయింది. ఇటువంటి అవకతవకలు జరుగుతూవుంటే ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం చాలాకష్టం. కాబట్టి ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri M. PENTANNAIDU:— అధ్యక్షా, నేను కొండ ప్రాంతంలో పుట్టినవాణ్ణి. నాకు మాట్లాడ్డం సరిగా తెలియదు. అందుచేత తప్పులుంటే క్షమించండి. ఆదిఆంధ్రులకు ఆంధ్ర రాష్ట్రానికి మీరు కృష్ణునివలె వున్నారు. అంటే ధర్మం ఎక్కడవుంటే అక్కడ న్యాయాన్ని చేస్తారని నా వుద్దేశ్యము. నేను ఆదిఆంధ్రులనుండి ఎన్నికయి వచ్చాను. కాబట్టి వాళ్ల కష్టసుఖాలు నాకు బాగా తెలుసు. వాటిని తెలియపరుస్తాను. కొండలమీద వుండేవాళ్ళందరూ ఆదిఆంధ్రులే. వాళ్ళకు కట్ట బట్ట, తిన తిండి లేకుండా పస్తులుపడివుంటున్నారు. వాళ్ళను ఉద్ధరించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. వాళ్ళను కొండలమీదనుంచి క్రిందికి దింపి, భూములు, ఋణాలుయిచ్చి, చదువులు చెప్పించి, అన్ని సౌకర్యాలు కలుగజెయ్యాలి.

శ్రీకాకుళంజిల్లా పాలకొండ తాలూకాలో సరిశీపట్నం ఏజెన్సీలో కొన్ని సౌకర్యాలు ఏర్పరిచామని చెపుతున్నారు. సంతోషమే. కాని గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో ప్రభుత్వం యేమీ పనులు చేయించలేదు. నూతులుమాత్రం కొన్ని త్రవ్వించారు. అన్నం లేకపోయినా నీళ్ళయినా త్రాగి బ్రతుకుతారని కాబోలు. స్కూళ్లుగూడా కొన్ని యేర్పాటు చేశారుగాని వాటిలోవి ధనికవర్గంవారి పిల్లలకు చదువులు చెపుతూ. కొండజాతులవారి పిల్లలకు యేమీ చదువులు చెప్పడంలేదు. కారణం ఏమంటే వాళ్ళకు చదువులుచెపితే వాళ్ళు విజ్ఞానవంతులై మనమీద ఎక్కుతారని కాబోలు. స్వతంత్ర భారతదేశంలో వాళ్ళకికూడా తగినవిధంగా విద్యా సౌకర్యాలు కల్గించి వాళ్ళుకూడా అందరితోబాటు బ్రతకడానికి వీలు కల్గించమని కోరుతున్నాను.

మాకు భూములు యిప్పించాలని, జమీందార్లనుండి ఫారెస్టు

Sri M. Pentannaidu] [10th March 1954

గ్రాముల నుండి రక్షించండని, చదువుసంధ్యలు చెప్పించండని, కొండవాళ్లు నాకు అర్జీలిచ్చుకున్నారు. వాటిని నేను ప్రకాశంపంతులుగారికి అందచేశాను. నేను వాళ్ళమధ్యనించి వచ్చిన వాణ్ణికాబట్టి మీరుకూడా వెళ్లి మా కష్టసుఖాలు అసెంబ్లీలో చెప్పి మమ్మల్ని ఉద్ధరించండని నన్ను అడిగారు. ప్రభుత్వానికికూడా పిటిషన్లు పెట్టుకున్నారు.

రిజర్వుఫారెస్టు భూములు సామాన్యంగా 3 సంవత్సరాలకు ఒకసారి కౌలుకు యిస్తూవుంటారు. వాటిని తీసుకున్నవాళ్లు వాటిని బాగుచేసి గంటె, జొన్న, వగైరా పంటలు పండిస్తూ వుంటారు. కాని వాళ్లని జమీందార్లు, ఫారెస్టుగార్డులు బాధపెట్టకుండా ప్రభుత్వం జాగ్రత్తతీసుకోవాలి. వ్యవసాయం చేసుకునేందుకు తగిన నీటి సౌకర్యాలు అక్కడలేవు. మున్నింకులగ్రామం, వలసగ్రామము దగ్గర ఒక ఆనకట్టకడితే ఎన్నో ఎకరాలభూమి సాగవుతుంది. ఆ విధంగా కట్టినందువల్ల అక్కడభూములు అభివృద్ధి పొందడమేకాకుండా కొండజాతులవాళ్లకు సహాయంచేసినవారవుతారు. ఏలువాలుపేటనుంచి నీలకంఠపురంవరకు ఏజెన్సీప్రాంతాల మీదుగా ఒకరోడ్డువేస్తే అక్కడిప్రజలు పట్టణానికివచ్చి వాళ్లుకూడా నాగరికత తెలుసుకుని పైకివస్తారు. ఇప్పుడు మనమంటే వాళ్లకు చాలా భయం. మీవంటివారువస్తే వాళ్లు కొండమీదికి పారిపోతారు. కాబట్టి వాళ్లుకూడా మనుష్యులే అని మనకువలెనే వాళ్ళూ బ్రతకడానికి సౌకర్యాలు కలుగజెయ్యాలని నా మనవి.

మా ప్రాంతంలో కోఆపరేటివ్ సొసైటీలను స్థాపించాలి. అచ్చట ఏమీ తెలియని కొండజాతి వారివద్ద ఒక కుంచంధాన్యం 1 రూపాయి వుంటే 4 రూపాయిలకు అమ్మే షావుకార్లు ఉన్నారు. వారు అలాగే 5 సార్లు అప్పు యిచ్చి ఆ షావుకార్లు ఆడబ్బు యిమ్మని వారిని అడగడం. వాళ్లదగ్గర డబ్బులేకపోతే, వాళ్ల దగ్గరవున్న బండో తెప్పాలో, పశువునో అన్యాయంగా తీసుకుని పోతున్నారు. ఇలాగ అన్యాయం జరగకుండా ఆ ప్రాంతములలో కోఆపరేటివ్ సొసైటీలను స్థాపించి వారికి అన్ని వస్తువులను కంట్రోలు ధరలకు సరఫరాచేసి వారికి తోడ్పడాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

Sri D. RAMABRAHMAM:— అధ్యక్షా, ప్రస్తుతం నూతన ఆంధ్రరాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులైన విశ్వనాథంగారు మనయెదుట

ప్రవేశపెట్టియున్న ఆయవ్యయ పట్టికను బలపరుస్తున్నాను. 1954-55 సం వత్సరమునకు ఈ బడ్జెట్‌ను [illegible] ఉన్నప్పటికీ, [illegible] ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన [illegible] [illegible] ను పూర్తిస్థాయికి [illegible] సామాన్యునకు పన్నులభారము పడకుండా [illegible] పుష్కలంగా [illegible] పెద్దపెద్ద [illegible] చాలావరకు అదనపు పన్నులు విధించుటకు. [illegible] పంటలపైన కూడా అదనపు పన్నులను వేయు [illegible]. వాణిజ్యపు పంటలపై పన్నులు వేస్తున్నందుకు [illegible] విమర్శిస్తున్నారు. ప్రజాసామాన్యంపై పన్నులభారం [illegible] ములపైన, యింకా డబ్బున్నవారిపైన పన్నులు [illegible] వారు దానికి వ్యతిరేకించడం చాలా శోచనీయం. [illegible] వైద్య విద్యా సౌకర్యములు, యితర సౌకర్యములు [illegible] పన్నులభారం ప్రజలపైన పడకతప్పదు. ఆ పన్నులభారం [illegible] ప్రజలపైన పడకుండా డబ్బువున్నవారిపైననే [illegible] వారు సూచనలుచేశారు. వారుకూడా చాల అనుభవము [illegible] మాత్యులు. వారికికూడా తెలుసును. పేద ప్రజానీకంపై పన్నులు పడ కుండా చూస్తున్నందుకు వారిని తప్పక అభినందించవలసియున్నది. ప్రభు త్వంవారు ఇరిగేషన్ స్కీములకు, విద్యుచ్ఛక్తి స్కీములకు మొత్తం 1018.85 లక్షల రూపాయలను కేటాయించినట్లు, ఈ బడ్జెట్‌లో సూచింపబడినది. ఇందులో Irrigation పనులకు 336.26 లక్షలు, విద్యుచ్ఛక్తికి 524.08 లక్షల రూపాయలు కేటాయించారు. ఇంతవరకు సామాన్యంగా పెద్దపెద్ద Irrigation scheme లు గాని, విద్యుచ్ఛక్తి స్కీములుగాని మా చిత్తూరు జిల్లాలో చేయుటకు సూచింపబడలేదు. అసలు చిత్తూరు జిల్లాలో పెద్దపెద్ద ప్రణాళికలను యింతవరకు అమలు జరపలేదు. ఈ బడ్జెటులోకూడా సూచించలేదు. [illegible] స్వర్ణ ముఖినదిమీద ఆనకట్టకట్టే ప్రణాళికను ఈ బడ్జెటులో మన ప్రభుత్వం వారు సూచించినదిలేదు. అవిభక్త మద్రాస్ రాష్ట్రంలో [illegible] కూడా కలిసి sanction చేయించినదే. అంతేగాని ఆంధ్రప్రభుత్వం వారు క్రొత్తగా మొదలుపెట్టినదిమాత్రం కాదు. ప్రతిపక్ష సభ్యులంతా ప్రభుత్వం, ప్రభుత్వపక్షంలోనున్న సభ్యులకే ఎక్కువగా పనులు చేస్తోంది అన్నారు. కాని అలాగ జరగడంలేదు. నా నియోజకవర్గంలో minor

Sri D. Ramabrahmam] [10th March 1954

irrigation పనులు సరిగా జరుగుటలేదు. చెరువుల మరమ్మత్తులు, minor irrigation పనులు చాలా ఎక్కువగా చేయవలసియున్నది. ప్రభుత్వంవారు minor irrigation పనులకు కాక, పెద్దపెద్ద ప్రాజెక్టులకొరకే ఎక్కువడబ్బు ఖర్చుచేస్తూ వాటిపైననే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. ప్రస్తుతపు బడ్జెటులో పెద్దపెద్ద ప్రణాళికలకుగాను 336.26 లక్షల రూపాయలు కేటాయించబడినది. ఈ minor irrigation projectల విషయమై ప్రత్యేకంగా ఒక supplementary Budget లో యేర్పాట్లు చేయాలని [illegible] కోరుతున్నాను. 1937 వ సంవత్సరంలో మద్రాసు రాష్ట్ర Public Works మంత్రిగానుండిన యాకూబ్ హుస్సేన్, Palar Basin rules ను రద్దుచేయాలని, దానిని రద్దుచేస్తేనేగాని ఆ పాలార్ నది నీరు చిత్తూరు జిల్లాలో సద్వినియోగపడదని చెప్పారు. ఇన్నాళ్ళు మద్రాసు రాష్ట్రంలో ఉన్నందువల్ల దీనిని రద్దుచేయు అవకాశం మాకు దొరకలేదు. ఆంధ్రప్రభుత్వం వచ్చిన తరువాతనైనా Palar Basin rules ను రద్దుచేయుటకు వీలుండుననుకున్నాము. కాని ఆంధ్రప్రభుత్వం వచ్చి [illegible] మాసములైనా, మన ప్రభుత్వం Palar Basin rules ను రద్దుచేసి, పాలార్ నదీజలాలను మేము ఉపయోగించుకొనే అవకాశం కల్పించుటకు ఏమీ చర్యలు తీసుకొనలేదు. దానిని రద్దుచేయాలని చెప్పి క్రిందటి బడ్జెటు సమావేశంలో కూడా చెప్పియున్నాను. దీనివిషయమై యింతవరకు చర్యతీసుకొని ఉత్తర్వులు జారీచేయనందుకు నేను చాలా వ్యసనపడుతున్నాను. కీవానయ్య ఒడ్డుదగ్గర ఆనకట్టను repair చేసి ఆ నీటిని చెరువులకు మళ్ళించినట్లయితే అక్కడి ప్రదేశమంతా సస్యశ్యామలంగా పంటలు పండుతాయి. ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుంది. 1937 వ సంవత్సరంనుంచి దీనికి agitation జరుగుతున్ననూ, యింతవరకు దీనిని రద్దుచేయటం జరగలేదు. ఈ బడ్జెటులో కూడా Palar Basin rules ను రద్దుచేసే విషయమై ప్రస్తావించనందుకు చాలా విచారిస్తున్నాను. దీనిని రద్దుచేసినట్లయితే మా చిత్తూరు జిల్లాలో చాలా భూములు సాగులోకి వస్తాయి. దానిని రద్దుచేసే విషయమై పునరాలోచించి వెంటనే దానిని రద్దుచేయుటకు తగు చర్యలను తీసుకోవలయునని ప్రభుత్వంవారిని కోరుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఊరికే ప్రభుత్వం ప్రభుత్వపక్ష సభ్యులకే పనులు చేస్తున్నారని అపోహపడుతున్నారు. అది నిజముకాదు. నా నియోజకవర్గంలో కూడా ప్రభుత్వం ఏమీ పనులు చేయలేదు అని నేను మనవిచేసుకొంటున్నాను.

ఈ పాలార్ [illegible] నదుల, [illegible] [illegible] [illegible] ఎక్కువగా [illegible] [illegible], [illegible] [illegible] నట్లయితే కొన్నివేల ఎకరాలు సాగక్రిందకు వస్తాయి. [illegible] supply channel ను త్రవ్వి ఏర్పాటుచేసి, [illegible] ఆనకట్ట కడితే, అక్కడ 2 వేల ఎకరములకు సాగునీరు [illegible] దానికి అవకాశం వుంటుంది. ఆ తరువాత ఆ ప్రదేశంలో ఒక ఆనకట్ట కట్టవలయునని ప్రభుత్వమును కోరుకున్నాను. Palar Basin rules ను రద్దుచేయుటానికి ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకోవలయునని మనవిచేస్తున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విషయం విద్యుచ్ఛక్తిని ప్రస్తుతం 63 వేల చదరపుమైళ్ళ విస్తీర్ణముగల ప్రదేశమునకు సరఫరాచేయుచున్నారు. ఇపుడు ప్రస్తుతం 39,100 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిమాత్రమే ఉత్పత్తి అగుచున్నది. 1955 వ సంవత్సరంనాటికి 46,6 0 ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి అవగలదని, 1967 వ సంవత్సరంనాటికి 101,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుందని చెప్పి బడ్జెటులో సూచించబడియున్నది. పల్మనేరు లోను, చిత్తూరునుండి, దండికుప్పంనుండి రామకుప్పంవరకు పలమనేరు కున్న విద్యుచ్ఛక్తిని పొడిగించడానికి ఆ స్కీములు 1952-53 సంవత్సరం లోనే sanction అయినవి. ఇంతవరకు sanction అయి తరువాత కూడా పని ప్రారంభంచేయలేదు. వెంటనే పనులు సాగించుటకు ప్రయత్నించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri S. VENKATA RAO:—అధ్యక్షా. ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు దాదాపు 3 కోట్ల రూపాయిల లోటు బడ్జెటును మనముందు పెట్టారు. ఈ ఆర్థిక మంత్రిగారే మనం ఉమ్మడి రాష్ట్రంనుంచి విడిపోవాలి అని వాదోపవాదాలు జరిగేసందర్భంలో వారిచ్చిన స్టేటుమెంటును చూస్తే ఆంధ్రరాష్ట్రం లోటు రాష్ట్రం కాదని, దాని ఆదాయం సరిపోవడమే కాకుండా ఇంకా ఎక్కువగా వుంటుందని చెప్పినట్లు జ్ఞాపకం. అదే ఆర్థిక మంత్రిగారు ఈరోజున ఆంధ్రరాష్ట్రం లోటు బడ్జెటు అని, మూడుకోట్లు రూపాయిలు లోటు చూపించారంటే మనం ఆశ్చర్య పడవలసిన విషయమే. కాని మనం ఈ ప్రభుత్వవిధానాలను తెలుసుకుంటే మనంఅంతగా ఆశ్చర్య పడవలసిన పనేమీలేదు. ఈ ప్రభుత్వం జమిందారులను కోటీశ్వరులను రక్షించేటటువంటి ప్రభుత్వమేకనుక అది చేసేటటువంటి పనులు, ఉపకారాలు అవర్గాలను సంబంధించేవుంటాయి కాని పేదవర్గానికి

సంఘ ఫించిప్రాంతిప్ర అనే విషయాన్ని తెలుసుకుంటే ఆశ్చర్య పడవలసింది ఏమీలేదని నేను అభిప్రాయపడుతున్నాను ఈ ప్రభుత్వం ఎట్లా జమీందారులను రక్షిస్తోందో. ఏరకంగా పోషిస్తోందో ఒక ఉదాహరణ చెబుతాను. ఈ బడ్జెట్లో జమీందారులకు రు. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి అని సూచించడం జరిగింది, అయితే ఇప్పుడు అసలు లోటు బడ్జెటుగావుండి మన కార్యక్రమాలను సాగించడానికి అవరోధాలువున్నప్పుడు ఈజమీందారులకు, 20 లక్షల రూపాయిలు నష్టపరిహారం ఇవ్వకపోతే ప్రమాదం ఏమి? అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ నష్టపరిహారం ఇవ్వకపోతే జమీందారులు నష్టులుపడి చచ్చిపోతారా అని అడుగుతున్నాను. దీనికి రెవెన్యూ మినిస్టరుగారు మొన్ననే ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 15 సంవత్సరాలలో ఎలాగా కమ్యూనిస్టులు పరిపాలనలోకి వస్తారు, వారువచ్చినాక నష్టపరిహారంమాకు ఇవ్వరు కనుక ఇప్పుడే ఇవ్వాలి అని ఆయన చెప్పినారు. ఈ విషయాన్ని బట్టిచూస్తే ఏపద్ధతుల్లో ప్రభుత్వ విధానాలు నడుస్తున్నాయో అర్థం వస్తుంది. మనం ఏరకంగా ఈ లోటును పూడ్చాలి అంటే రాష్ట్రంలో మద్యపాననిషేధాన్ని రద్దుచేసి ఈ లోటును పూడ్చుకోడానికి అవకాశంవున్నది. దీనివల్ల లోటుపూడడమే కాకుండా మన బడ్జెట్టుకు సరిపోయి యింకా మిగులుతుంది. రాష్ట్రంలో పూర్వం దీని మీద ఆదాయం 5 కోట్ల రూపాయిలు వస్తుంటే 19 లక్షలు మాత్రమే ఖర్చువుండేది. ఈనాడుచూస్తే దీనివల్ల 11 లక్షల రూపాయిలు ఆదాయంవస్తూంటే 31 లక్షల రూపాయిలు ఖర్చు అవుతోంది. దీనినిబట్టి చూస్తే ఈ దండుగమారి పద్ధతులను అనుసరించి లోటు బడ్జెటును తెచ్చి అదనపు పన్నులువేసి రైతాంగాన్ని క్రుంగతీసే పద్ధతులవల్ల ఆంధ్రరాష్ట్రానికి ఏమాత్రం శ్రేయస్కరంకాదని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇంకొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రిగారు మద్రాసులో మనకు వుండే ఆఫీసులకు నెలకు రు 11,609 లు అద్దెగా ఇస్తున్నాం అని చెప్పారు. అందుచేత నావిజ్ఞప్తి ఏమిటంటే ఈ ఆఫీసులను సాధ్యమైనంత త్వరలో ఇక్కడకు తీసుకువస్తే ఆంధ్రదేశంలో వుండే భవనాలను స్వాధీనంచేసుకుంటే కొంతడబ్బు మిగిలి మనకు సరిపోతుందని నా అభిప్రాయం. కాని ఈవిషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అనిమాత్రమే చెబుతున్నారు ఈ ఆఫీసులను తరలించడానికి ఎన్ని సంవత్సరాలుకావాలో, ఎంతకాలం ఆలోచిస్తూ వుండాలో నాకు బోధపడడంలేదు. రంగారెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆలోచిస్తోంది,

10th March 1954] [Sri S. Venkata Rao

ఆలోచిస్తోంది అని మాత్రమే చెప్పారు. ఇంతకంటే ప్రభుత్వం తరఫున మాట్లాడేవారు concrete గా చెప్పేది ఏమీ కనిపించటంలేదు.

ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అంటున్నారే, మన దేశానికి స్వతంత్రం వచ్చి ఎన్నాళ్లయినది? చైనాదేశం స్వాతంత్ర్యం సంపాదించి ఎన్నాళ్లయింది? ఈనాటికి ఎన్ని విషయాలలో వారు అభివృద్ధి చెందారు? మనభారతదేశంనుంచి వెళ్ళి వారు ఏలా అభివృద్ధిచెందుతున్నారో మనం చూస్తూవున్నాం. దీనినిబట్టి చూస్తే అసలు ప్రభుత్వానికి [illegible] లోపం వున్నదని స్పష్టమవుతుంది. ఈ ప్రభుత్వానికి మా [illegible] ఈలోటు బడ్జెటు తప్పక వస్తున్నదని, ప్రజానీకానికి ఏ సహాయాలు చేయలేము అనే విషయం అర్థం అవుతుంది. హరిజనాభ్యుదయానికి ప్రభుత్వం 56 లక్షల 20 వేలు కేటాయించింది. ఇందులో, నాకు కనిపించేది ఏమిటంటే, మూడవ వంతు ఆఫీసర్ల జీతాలకే పోతుంది. ఇంక అందులో రెండువంతులు మాత్రమే మిగులుతుంది. ఇంక దీనితో హరిజనులకు ఏమి చేస్తారనేదానికి ఒక ఉదాహరణ చెబుతాను. 1945వ సంవత్సరంలో కాకినాడ తాలూకాలో [illegible]పూడి గ్రామంలో హరిజనులు ఇండ్లస్థలాల గురించి ఒక పిటీషను పెట్టుకున్నారు. మేము డబ్బుపెట్టుకుంటాం అనిచెప్పారు. సొమ్మును రెండు దఫాలుగా చెల్లించినా ఈనాటికికూడా హరిజనులకు ఆ ఇండ్లస్థలాలు రాలేదు. అంటే ఈ ప్రభుత్వం హరిజనులకు చేసిన సహాయం ఏరకంగావున్నదో అర్థమవుతుంది. శ్రీ జి. రామారావుగారు మాట్లాడుతూ, హరిజనులకు కేటాయించిన సొమ్ములోంచి అర్థ సం॥లో మొత్తం 20 లక్షలు రూపాయిలు surrender చేశారు అని చెప్పారు. దీనినిబట్టిచూస్తే హరిజనుల విషయంలో యెంత అశ్రద్ధచూపుతున్నారో బోధపడుతుంది. ఇండ్లస్థలాలగురించి హాస్టల్సుగురించి ప్రభుత్వం అవలంభించే విధానంవల్ల హరిజనులకు ఏలాగు నష్టం కలుగుతుందో యీ దిగువ ఉదాహరణమువల్ల అర్థం అవుతుంది. కాకినాడతాలూకా శీల గ్రామంలో హరిజనులు బైటకు పోడానికి బాట ఏర్పాటుచేయడానికి కొన్ని సంవత్సరాలుగా యెన్నోసార్లు పిటిషన్లు పెట్టుకుంటే అదికూడా యింతవరకూ శాంక్షను కాలేదు. హాస్టల్సు విషయంచూస్తే ఇందులో జరిగే అన్యాయాలు అన్నీ మా side నుంచి సభ్యులు అనేకసార్లు చూపించారు. వాటిని ఈ ప్రభుత్వంగుర్తుకు తీసుకోకుండా వున్నది. మరొక విషయం చెబుతాను. కోరంగి ప్రాజెక్టుక్రింద 18 లక్షలు ఖర్చుపెట్టి

Sri S. Venkata Rao] [10th March 1954

కాలువలు త్రవ్వించారు. వరదసమయంలో కాలువగట్లు అన్నీ కొట్టుకు పోయాయి. ఈ బడ్జెటుచూస్తే ఒకచోటమాత్రం దానికై 3 వేల రూపాయిలు కేటాయించబడింది. 18 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అన్ని యేర్పాట్లు చేసినతర్వాత వరదవచ్చి కొట్టుకుపోయినవాటిని రిపేరు చేయుటకు 3 వేలు మాత్రమే కేటాయించడంవల్ల కొన్ని సంవత్సరాల వరకు అచ్చటిభూమి సాగులోకి రాకుండా పోతుంది. ఈ కోరంగి ప్రాజెక్టు పూర్తిచేస్తే రాబోయే సంవత్సరంనుంచి పంటలు బాగాపండి ఆదాయం కూడా ఎక్కువ రావడానికి వీలువుంటుంది. ఏలేరు రిజర్వాయరు గురించి అక్కడ రైతాంగం ప్రభుత్వానికి మెమొరాండం పంపించారు. ఒక సందర్భంలో సంజీవరెడ్డిగారికి కూడా రిప్రెజెంటుచేయగా ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేట్లువగైరా తయారుచేయుటకు కొంతధనాన్ని కేటాయించామని చెప్పారు. కాని బడ్జెటులోచూస్తే దానికిమాత్రం ఏమీ కేటాయించినట్లు కనిపించడం లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పని చేయాలి అని విన్నవిస్తున్నాను.

Sri S. NARAYANAPPA:—అధ్యక్షా, ఇప్పుడు మనఆర్థిక మంత్రిగారు 1954-55 బడ్జెటును ప్రతిపాదించినారు. ఇటు ప్రభుత్వపక్షం నుంచి కొందరు అటు ప్రతిపక్ష సభ్యులు బడ్జెటును కొంతవరకు విమర్శించినారు. మరికొంతమంది సభ్యులు సూచించినటువంటి సూచనలు నేటిప్రభుత్వం పాటించనందుకు కొంతవరకు యీ పద్ధతిని గర్హించినారు. అటు ప్రతిపక్షంవారు బడ్జెటు సందర్భములో తమతమ వుపన్యాసములలో సూచించిన విధానములు అమలుజరగనందుకు తీవ్రంగా విమర్శించినారు. మద్యపాన నిషేధం తొలగించి తద్వారావచ్చే ఆదాయం ప్రాజెక్టులకు విద్యాభివృద్ధికి వుపయోగించమని సూచించారు. ఈ సలహా సమంజసమైనదికాదు. అయితే యిది లోటుబడ్జెటు. నిజము. అంటే వచ్చే ఆదాయంకంటె ఖర్చుపద్దులు ఎక్కువగా వున్నాయి అన్నమాట. దాని అర్థమేమిటంటే రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలువేసి, వాటి నిర్వహణకు తగిన చర్యలు తీసికొని ముందుకు పోతున్నారని భావించవలసివుంది. ఎందుకంటే సాహసించి వచ్చే ఆదాయంకంటె, హెచ్చుగా ప్రాజెక్టులకు యితర అభివృద్ధి పథకములకు ఖర్చులుపెట్టి మన ప్రభుత్వం చాల వుత్సాహంగా ముందుకువచ్చి ప్రజలలో ఒక నూతన వుత్సాహాన్ని, వికాసాన్ని

కలిగిస్తున్నమాట నిజము. ఇక ప్రభుత్వానికి కొన్ని సలహాలు యివ్వ దలచినాను. వెనుకబడిన జాతుల అభివృద్ధికి స్కాలరషిప్పులనండి, ఇతర సహాయములని చెప్పండి, దాదాపు బడ్జెటులో 2 లక్షల 91 వేలు కేటా యించినట్లు కనిపిస్తుంది. ఈ డబ్బు చాలా స్వల్పము. ఇదివరలో ఆరు మాసముల బడ్జెటు సందర్భములో వీరి అభివృద్ధికి ప్రభుత్వం చాలినంత శ్రద్ధచూపడంలేదని సూచించాము. ఈ వెనుకబడిన జాతులవారు రాష్ట్రం మొత్తంమీద నూటికి 60 మంది వున్నారని ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా శోచనీయంగా వున్నది. వెనుకబడిన జాతులవారి అభివృద్ధికి యింత స్వల్ప మొత్తం కేటాయించడం భావ్యంకాదు. ఎందరో వెనుకబడిన జాతుల విద్యార్థులకు వేతనాలు మంజూరుకాక నానాబాధలు పడుచున్న సంగతి ప్రభుత్వపు దృష్టికి తీసికొనివచ్చినాము. తగిన చర్యలు యింతవరకు జరగ లేదు. గడచిన ఆరుమాసముల బడ్జెటు సమావేశ సందర్భములో వెనుక బడిన జాతులక్రింద రాయలసీమ సెట్టిబలిజీలను చేర్పించి వారికి విద్యా వేతనముల సహాయం లభింపచేయాలని మనవిచేసితిని. ఆర్థికమంత్రిగారు వారి వుపన్యాసంలో దీనిగురించి ఆలోచిస్తాం, తప్పక చేరుస్తామని చెప్పారు. కాని యింతవరకు రాయలసీమ సెట్టిబలిజీలు కష్టాలుపడుతు వున్నారు. హైస్కూలు విద్యార్థులకు కూడా విద్యార్థివేతనాలు యిచ్చే సౌకర్యం ఏర్పాటు చేయవలయును. ఈ శెట్టిబలిజి విద్యార్థులు పూర్తిజీతాలు కట్ట లేక హైస్కూలు, కాలేజి చదవులు చాలమంది మానుకున్నారు. ఇప్పటి కైన యీ బాధను గమనించి రాయలసీమ సెట్టిబలిజీలను వెనుకబడిన జాతులలోచేర్చి వారికి ప్రభుత్వం వచ్చే జూన్ నెలనుండి అయినా సహా యం చేయాలని కోరుతున్నాను. తరువాత చేనేత వారిశ్రామికుల సంగతి చూద్దాము. 20 లక్షల రూపాయలు కో-ఆపరేటివ్ సొసయిటీలలో నిలువవున్న గుడ్డలను కొనుటకు కేంద్రప్రభుత్వంనుండి వచ్చిన సెస్సునిధి నుండి కేటాయించారు. దీనివల్ల సొసయిటీలకు మాత్రం కొంత సౌక ర్యము కలుగుతుంది. ఈ పని అయిన యింతవరకు ఆచరణలోనికి రాలేదు. ఆంధ్రదేశంలో దాదాపు 20 లక్షలమందిజనాభా చేనేతవా రున్నారు. సుమారు 660 సొసయిటీలు వున్నాయి. దాదాపు 3 లక్షలు మగ్గాలుపని చేస్తున్నాయి. 1/3 భాగము మగ్గాలవారు సొసయిటీలలోచేరి వారు. మిగతవారు 2/3 భాగము మగ్గములుగల సంఖ్యబయటవున్నారు. బయటవున్న చేనేతవారి గుడ్డలు అమ్ముడుపోవడంలేదు. మార్కెట్లులేక

మిక్కిలి బాధపడుచున్నారు. కారణమేమిటంటే కేంద్రప్రభుత్వంవారు ఎక్కువధరకు నూలు సప్లయిచేస్తున్నారు. అందువల్ల మిల్లుబట్టల పోటీకి చేనేతగుడ్డలు నిలబడలేకపోతున్నాయి. గృహపరిశ్రమగా పని లేక పన్నెండు కదుళ్లుగల నూలు తయారుచేయు యంత్రములు బొంబాయి రాష్ట్రములో అనుకూలపరచినవిధముగా నూలుతయారుచేసే యంత్రాలు యీ రాష్ట్రములో అమలుజరిపితే సరసమైన ధరలకు నూలులభించి గుడ్డల ధరలుతగ్గి మార్కెట్లో మిల్లుగుడ్డల పోటీకి నిలువగలవు. సొసయిటీల దగ్గరనుంచి నిలువగుడ్డలు కొనివేసినంతమాత్రాన యీవృత్తికి రక్షణ కలుగదు. Collective weaving centres పెట్టండి. గంజికేంద్రములు పెట్టడంతోపాటు ప్రభుత్వంవారే నేసుగ నూలుసరఫరాచేసి, తయారైన గుడ్డను ప్రభుత్వంవారే కొనుపద్ధతి అమలుపరచిన, పనిలేనివారందరికి పనికలుగును. ఈ విధానము అమలుజరపవలయునని విజ్ఞప్తి చేస్తున్నాను. గంజికేంద్రాలకు లక్షలకొలది డబ్బువెచ్చించేబదులు collective weaving centres పెట్టి యీ చేనేతవృత్తిదారులను ప్రస్తుతపు చిక్కులు, యిబ్బందులనుండి తొలగించాలని మనవిచేస్తున్నాను. ఈ చేనేత పరిశ్రామికుల పిల్లలకు హైస్కూళ్ళు, కాలేజీలలో వుచిత విద్యాసౌకర్యములు కల్పించవలయును. వారి పిల్లలకు, పుస్తకాలు గుడ్డలు కొనుక్కొనుటకు స్కాలర్‌షిపులు యిప్పించి యిబ్బందులు తొలగించాలని కోరుతున్నాను. ఈ చేనేత పారిశ్రామికులను కనికరించి వారికొరకు రాష్ట్రప్రభుత్వం కొన్ని ప్రణాళికలు వేసినారు. కాని ఇవి వారి భుక్తిసంపాదనకోసరం సరిగ ప్రయోగపడడంలేదు. చేనేతగుడ్డలపై అమ్మకం పన్ను తొలగించినందుకు ప్రభుత్వంవారి చర్య అభినందించుచున్నాను. తరువాత వైద్యసౌకర్యాల విషయంలో, మాగ్రామం ఉరవకొండలో L. F. Dispensary ఒకటివున్నది. అయితే యిప్పుడు అక్కడ పని చేయు గవర్నమెంటు డాక్టరును తీసివేసి ఆ స్థానములో L. M. P. డాక్టరును వేయుటకు ప్రభుత్వంవారు Special Officer గారు వ్రాసిన రిపోర్టును ఆమోదించినారని రూఢిగ తెలియుచున్నది. జిల్లాబోర్డు పరిపాలన స్పెషల్ ఆఫీసరుగారి పరిపాలనక్రిందకి రాగానే ఈ విషయమై గవర్నమెంటు డాక్టరును తీసివేసి L. M. P. డాక్టరును వేయడానికి గవర్నమెంటుకు సిఫారసుచేశారని తెలియుచున్నది. అందుకు Director of Medical Services ఆమోదించి ప్రభుత్వం ఆమోదానికి పంపగా

10th March 1954] [Sri S. Narayanappa

ప్రభుత్వంవారు ఏవిధమైన ఆలోచన చేయకనే ఉత్తరువులు పంపినారు. ఈచర్య సరికాదు. వెంటనే ప్రభుత్వంవారు పునరాలోచనచేసి యీచర్య మాన్పించి ప్రజలకు వైద్య సౌకర్యములు యథావిధిగా జరుగునట్లు చూడవలయును.

ఈ విషయంలో లెక్కలేనన్ని విజ్ఞప్తులు అప్లికేషన్లు ప్రభుత్వానికి పంపించినాము. విచారిస్తాం అన్నారు. తరువాత యీ L. M. P. డాక్టరును వేయడానికి ఉత్తరువులిచ్చారు. నేమిచ్చిన సలహాలు బుట్టలోకి పోతున్నాయి. ఇట్టిచర్యలు తీవ్రముగ నిరసించవలసివచ్చినది. ఉరవకొండ అనంతపురంజిల్లాలో ముఖ్యమైనపట్టణం ఉరవకొండ, గుత్తి, కళ్యాణదుర్గం తాలూకాల రైతుల స్థితిని అభివృద్ధి చేయించాలని కోరుతున్నాను. తక్కావిరుణాల కంతులు, జీవనభృతి ఋణములు వసూళ్ళు నిలుపుదల చేయించాలని మనవిచేస్తున్నాను. వెనుకబడినజాతుల విద్యార్థులకు సౌకర్యాలు చాలస్వల్పము. కనీసం 5 లక్షలయినా 54-55 బడ్జెట్లో కేటాయించవలయునని మనవిచేస్తున్నాను. రాయదుర్గంనుండి కళ్యాణదుర్గం, కంబదూరు, యితర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా వెంటనే జరిపించవలయును. ఈతాలూకాలో ఎర్రనేలభూములు ఎక్కువ. బావుల ఆసరాక్రింద వ్యవసాయము చాలహెచ్చు. అందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరా అత్యవసరం. ప్రభుత్వవారు గమనించి తగినచర్యలు వెంటనే జరపవలయును. భైరవానితిప్ప ప్రాజెక్టును, మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి, వారి అనుమతిపొంది, యీసంవత్సరం పని ప్రారంభమగునట్లు శ్రద్ధవహించవలయునని విజ్ఞప్తి చేయుచున్నాను.

Sri K. PATTABHI RAMAIAH :— అధ్యక్షా, ఆనాడు ఒక సందర్భములో ప్రకాశంపంతులుగారు రాజ్యాంగచట్టము తయారు చేసినపుడు అంబేత్కార్ నుద్దేశించి, యిది బహు త్యాగాలుచేసిన భారతీయులకుపయోగిస్తుందాఅనిఅన్నానన్నారు. ఈనాడిట్టినన ప్రకాశం పంతులుగారు యీ బడ్జెటును చూచినపుడు అట్టిప్రశ్న వేసుకున్నారా? అయినట్టయితే ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకోడానికి ఆంధ్రప్రజలు కారకులు మనమేమి చేస్తావనిపించింది. ఇదివరకున్న ధోరణిలో మార్పేమీ లేదు. రాష్ట్రానికని ఏదో కొంతడబ్బు కేటాయించారు. అది ప్రజలకు పోతుందా లేక కొంతమంది మధ్యవర్తుల చేతులలో పడుతుందా? ఏ ప్రాజెక్టు విషయములో తీసుకున్నప్పటికి డబ్బు మధ్యనుండే కొద్దిమంది

Sri K. Pattabhi Ramaiah] [10th March 1954

కంట్రాక్టరుపరము, దలారీలపరము, లంచగొండి ఉద్యోగులపరమైపోతున్నది. ప్రజలకు యీ డబ్బు అందుటలేదు. Budget లో ఖర్చుపెట్టేది ప్రజలకు వెళ్ళినట్లయిన బాగుండేది. ప్రజల సహకారము పొందడానికి యీ బడ్జెటు ఏమాత్రము కృషిచేయడము లేదు. పన్నులువేసి ప్రజలను సంతృప్తిపరచడంకల్ల. కొద్దిమందిస్వార్థపరులు లాభాలు దండిగ పొందవచ్చు కాని, అక్కడి ప్రజలయొక్క అవసరాలను పరిష్కరించలేరు. ప్రజల తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలంటే ప్రజల సహకారము కావాలి. యీరోజున Department ల ద్వారా సాగించే development scheme లు Community Projects పెట్టుతున్నారు. ప్రాంతీయ విభేదాలతో యీ projects ను పెట్టుతున్నారని కొందరు సభ్యులు చెప్పారు. రామచంద్రాపురంలో పెట్టిన ప్రాజెక్టు 242 గ్రామాలకు ఉపయోగపడాలని ఉద్దేశింపబడినది. దీనివల్ల అక్కడ యేకొద్ది గ్రామాలకుతప్ప మిగిలిన గ్రామములకు ఉపయోగములేదని మనవిచేస్తున్నాను. పార్టీ పక్షపాతదృష్టితో యీపనులు సాగుతున్నవంటే చాల విచారింపవలసియున్నది. విశాలాంధ్రరాష్ట్రాన్ని సాధించదలచిన ప్రజలను యీవిధముగా తృప్తిపరుస్తామా? Budget అంటే పట్టి అంకెలుకాదు. ప్రతిదానికి డబ్బు కావాలంటారు. డబ్బు అక్కరలేని పనులకూర్చి ప్రభుత్వ మనస్తత్వమేమిటి? డబ్బుతో నిమిత్తము లేకుండనే శాసనము చేయవలసినవి అనేకమున్నాయి. ప్రధానమైన భూసమస్యపట్ల ఏమిచేశారు? ఈరోజున వీరు సరిగా ప్రజల సమస్యా పరిష్కారానికి సిద్ధంగా వుండేటట్లు అయితే సర్వదా ప్రతి పక్షమువారు సహకరించడానికి తయారుగావున్నారు. మేము మీ చెడ్డను మాత్రమే ప్రచారముచేయక మీరు మంచిచేసినట్లయితే దానినికూడ ప్రచారము చేయడానికి సర్వసిద్ధముగా నున్నాము. శాసన సభను కొంతకాలము వ్యవధిలో రద్దుచేయించాలనే కుట్ర ఎవరిదగ్గరనుంచివస్తుంది? అది బయటనున్న మాజీ మంత్రులు చేస్తున్న కుట్ర అని మీరుగమనించడములేదా? ప్రభుత్వము పోతే మళ్ళీ elections వస్తే ఏవో కొన్ని seats సంపాదించుకోవచ్చుననేఆశ వాండ్లకు వుంది. మళ్ళీ elections వస్తే ప్రజల ద్రవ్యము, కోట్లకొలది ద్రవ్యము పాడై పోతుందనిఆలోచించడములేదు. ప్రభుత్వం పోవాలని మేము కాదుఅనేది. మీయొక్కసహచరులుగా చెప్పబడేవారే మీగొంతుల కోస్తున్నారు. మీ నాయకుడైన గాంధీ

మహాత్ముని పేర్కొన్నట్లు నడుచుకుంటే తప్పకుండ ముందుకుసాగి వెళ్ళ గలుగుతారు. ధైర్యంగా మంచిపనులు చేయడానికి పూనుకుంటె మిమ్ములను బలపరుస్తాము. తెల్లఏనుగుల పెంపకం మనకు ఎందుకు. ఎందుకు Governors కు యింతఖర్చు. Governor మరియు ఖర్చుల చెప్పాలంటే ఈ 10 నిమిషములు చాలవు. మంత్రులవిషయంలో శాసన సభ్యులవిషయములో ఎందుకింత పెద్దపెద్ద భవనాలు. Cement Roads ఎవరికి కావాలి. ముఖ్యంగా ముందు ప్రజల తిండివిషయమై ఆలోచించాలి. చైనాలో పెద్ద Officers, High Court Judjes కూడ బస్సులలో పోవడములేదా? కాబట్టి మనలో విలువవుంటే దానికి మెరుగులు అక్కరలేదు. భూషణాలు అక్కరలేదు. ప్రజల సహకారముతోనే ఏపనులైన జరుగుతాయి. ఇప్పుడు శబరిప్రాజెక్టు కట్టితే ఆ ప్రాంతాలవారు సహకరించడానికి సిద్ధంగావున్నారు. కావలసిన డబ్బు కూడ యిస్తామని చెప్పుతున్నారు. ఏనాడో ధవళేశ్వరం ఆనకట్టను యితరదేశాలలోని Capital తో కట్టినారుకదా? ఇది పరాయి ప్రభుత్వము కాదు. ప్రజలు సహకరించడానికి సిద్ధంగావున్నారు ప్రజల దగ్గరనుంచి డబ్బుసేకరించి అన్ని ప్రాజెక్టులు తీసుకోవచ్చును. ఒక్క డబ్బుతోనే కాదు. ప్రజల సహకారముకూడ అవసరము. ప్రజలను కూడగట్టుకోవాలంటే మీయొక్క విధానములోనే పెద్ద మార్పురావాలి. మీయొక్క Department లవారు యిచ్చిన అంకెలనుబట్టి మామూలు పద్ధతిలో చేస్తున్నారు మొన్నటిది మద్రాసు Budget లోని ఒక భాగము కావచ్చును. కాని యిది Finance Minister గారు స్వంతముగా పెట్టిన Budget. మీరు సరియైన విధానాలు అమలుపరచినట్లయితే మీకు బలంవుంటుంది. మీపక్షంవారిని కూడగట్టుకోడానికి వారిని సంతృప్తిపరచడానికి కాదు. మీరు మొత్తము ఆంధ్రప్రజల యొక్క అభివృద్ధిమార్గాన్ని తీసుకున్నట్లయితే మీకు వుంటారు, శాసన సభ సక్రమముగా సాగుతుంది.

Sri R. SIDDHANNA GOWD:— అధ్యక్షా, నేను మొట్ట మొదట రిఫారమ్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్‌ను గురించి మాట్లాడుతాను. ప్రభుత్వము నుండి గ్రామ ఉద్యోగస్థులవరకు అవినీతి చాలా పెరిగిపోయింది. ప్రాజెక్టుల ప్రణాళికలు ఏర్పాటు చేయుటములో నేషనల్ స్కీమ్ను అమలు పర్చుటములో చాలా పక్షపాతమున్నది. ప్రతిపనిలోను

కాంగ్రెసు వారినే ఉద్యోగస్తులుగా ఏర్పాటుచేస్తున్నారు. వీరు సామర్థ్యంలో పనులను చేస్తున్నారనిగానీ, ప్రాజెక్టుల విషయంలో సరిగా చూస్తున్నారనిగాని, చెప్పటానికి వీలులేదు. ఇది చాలా విచారకరము. తాలూకా ఆఫీసు వుద్యోగస్తులు, కలెక్టరాఫీసు ఉద్యోగస్థులు, తక్కావి దరఖాస్తుల విషయంలోను, ఇండ్లదరఖాస్తుల సందర్భములోను, చాలా ఆలస్యం చేస్తూ వుంటారు. ఎవరైనా డబ్బు యిస్తే ఆ కాగితములు ముందుకు వస్తవి. లేకపోతే రావు. మనకు వుండే ప్రభుత్వం స్వాంతమైనది. ప్రజాప్రభుత్వం వచ్చిందని అనుకుంటున్నాము. కాని, ప్రభుత్వ యంత్రాంగములో చాలా సంస్కరణలు జరగవలసి యున్నది. అవినీతి పెరిగిపోయింది. ప్రభుత్వం సామర్థ్యంతో నిర్వహించటములేదు. ఇందువల్ల ప్రజలకు నమ్మకం, వుండజాలదు. మన ఇండియా ప్రభుత్వ ఆర్థికమంత్రిగారు మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యమువచ్చి 7 సంవత్సరములైనప్పటికీ ప్రజాజీవితములో యీ 7 సంవత్సరములు ఎక్కువ వకాదని చెప్పుతూ మన జీవిత చరిత్రలో ఎక్కువేనని చెప్పారు. మన ప్రభుత్వము వారు నదీలోయ ప్రాజెక్టులను నిర్మించలేక పోయినప్పటికీ. విద్యా, వైద్యము, మొదలైన విషయములలో తగిన సౌకర్యాలు చేయలేకపోయినప్పటికీ చింతలేదు. ఇప్పటికైనా ప్రజలకు తగిన సౌకర్యాలు ఏర్పాటుచేయటములో ప్రభుత్వం చర్యతీసుకొనవలెను. నీటితీరువను ఎక్కువచేయటముగురించి (వేరుశనగ, ప్రత్తి, పొగాకు మొదలైన వాటిమీద) చెప్పారు. ఇప్పటికే రైతులు, భరించలేనిపన్నులను మోస్తున్నారు. ఏ దేశాలలోగూడా ఇంత పన్నుల భారంలేదు. ఈ దేశములో రైతులు, చాలా అప్పులతో బాధపడుచున్నారు. మన నారాయణస్వామి నాయుడుగారు ఈ విషయాలను గురించి చెప్పారు. ఇప్పుడు పన్నులభారము చాలా వున్నది. వెనుక చిన్న చిన్న పట్టాదారులకుగూడ, పన్నులు తీసివేస్తామని చెప్పారు. సేల్సు టాక్సు 10 వేలు వచ్చేవారికి మినహాయింపు చేశారు. రైతులకు మాత్రం, ఒక రూపాయి యిచ్చేవారుకూడా భూమిపన్ను యివ్వవలసి వస్తున్నది. ఇట్లా ఎక్కువ పన్ను విధించడం చాలా అన్యాయం. నీటి తీరువ ఒక పన్ను అవుతుంది. యీ భూములలో అవసవు పంటవేస్తే రెండవ పంటకు మరల పన్ను చెల్లించాలా అని నేను ముఖ్యమంత్రిగారిని అడుగుచున్నాను. ప్రభుత్వం అంతా

చాలా అవకతవకలతో నిండియున్నది. క్రాప్ ఎస్టిమేషన్ చేయు విషయంలో 0-4-0 పంటఅయితే, 0-6-0 వేస్తారు. 0-6-0 పంట అయితే, 0-8-0 పంటని, యీ విధంగా వుద్యోగస్తులు ఎక్కువ వ్రాస్తూ వున్నారు. మామూలుగ తహశీలుదార్లు, గ్రామ ఉద్యోగస్తులను పిలిపించి ఎక్కువ అణాలు పంటపండినట్లు వ్రాయమని నిర్భంధము చేస్తారు. మా తాలూకాలో పంట లేదు. సెప్టెంబరువరకు 20 సెంట్లుగూడ వర్షము లేక పంటలు ఎండిపోయినవి. నవంబరులోగూడ వర్షములేదు. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో అతివృష్టి అవటంవల్ల పంటలు చెడిపోయినవి. పరిస్థితులు యిలా వుంటే పంటలు జాస్తిగా పండినవని ఉద్యోగస్తులు వ్రాసినారు. యీ విధంగా వ్రాయమని, కలెక్టర్లు ఆజ్ఞాపించవలసిందేనా? ప్రజా ప్రభుత్వం వున్నప్పుడు మన నాయకులు ఇటువంటి విషయాలలో చాలా ఆందోళన చేస్తూ వుండేవారు. ఇప్పటి వుద్యోగస్థులుగూడ పంటలు పండనప్పుడు ఎక్కువ పంటలు పండినవని వ్రాయటం, చాలా అసంతృప్తికరంగా వున్నదని చెప్పుచున్నాను. ఇంత దొంగతనము దేనికి? అతివృష్టివల్ల పంటలు నష్టమైనప్పుడు ఎక్కువపంట పండిందని వ్రాస్తున్నారు. ఇది నమ్మదగినదేనా? దీనినిగురించి ఒక సవరణ చేయకపోతే season క్రాప్ ఎస్టిమేషన్ విషయంలో సరిగా వుండదని చెప్పుచున్నాను. seasonal crop ఎస్టిమేషన్ విషయంలో తయారుచేసిన లెక్కలు నమ్మగూడదు. ఈ లెక్కలు ప్రభుత్వానికి ఆధారముగా వుంటవి. దీనిపై రెవిన్యూ accounts గవర్నమెంటు వారు తయారుచేసుకుంటారు. ఇది క్రమంగా లేకపోతే రైతులకు చాలా యిబ్బంది వుంటుంది. ఈ గ్రామ ఉద్యోగస్థులకు చాలా మామూళ్లు వుంటాయి. తుపాకిలైసెన్సు యిస్తే మామూళ్లు, అర్జీలు వ్రాసిపెట్టితే, మామూళ్లు ఇవన్నీ indirect గా ప్రజలు యిచ్చుకునే టాక్సులుకావా? ఇదేనా సత్ పరిపాలన, ఇదంతా ఒక "ఫార్సు" అని, నేను అంటాను. కాబట్టి తహశీల్ దార్లను, గ్రామ వుద్యోగస్తులను అందరిని సమావేశపరచి పంటల విషయములో, సరియైన లెక్కలను వేసి పంపునట్లుగా, ఏర్పాటుచేయించాలని కోరుచున్నాను.

మడకశిర తాలూకాలో కన్నడిగలు చాలా మంది వున్నారు. తాము ఏ వుద్దేశ్యంతో, అరవలనుండి విడిపోయినారో, అదే వుద్దేశ్యంలో మేమూ, మైసూరు రాష్ట్రములో చేరవలెనని కోరుతున్నాము.

Sri R. Siddhanna Gowd] [10h March 1954

అంతేకాకుండా 1905 లో తయారు చేసిన District Gazetteer చూచినట్లయితే, అందులో కూడా మడకశిరా తాలూకాలో నూటికి 70 మంది కన్నడం మాట్లాడే వారేనని యున్నది. అంతే కాకుండా ఈ మడకశిరా పట్టణాన్ని ఎవరు కట్టించిందని District Gezetteer చూచి నప్పటికిని, మైసూరు స్టేటులో శిరా అనే పెద్ద పట్టణమున్నది. ఆ శిరా వాళ్ళు కట్టించినది ఈ మడకశిరా. కనుక దానిని ఈ స్టేటులో చేర్చడం సమంజసంగా యుంది. మడకశిరా చుట్టు contiguous గా 4, 5 మైళ్ళలో మైసూరు స్టేటు వుంటున్నది. 70 వంతులు మడకశిరా తాలు లోపల కన్నడం మాట్లాడే వారే ఉన్నారు. నూరు నూటయాభై సంవత్సరముల నుండి ఉద్యోగస్థులు అక్కడ స్కూళ్ళలో పిల్లల నెత్తిమీద తెలుగు రుద్ది నప్పటికీ ప్రజలలో కన్నడం మాట్లాడేది పోలేదు. కన్నడ భాష ఇప్పటికని ఎక్కువగానే యున్నది. కనుక భాషారీత్యా చూచినప్పటికీ లేక geographicalగా చూచినప్పటికి, నైసర్గికంగా చూచినప్పటికీ, మడకశిరా తాలూకా మైసూరు స్టేటుకు చేరుట సమంజసంగా ఉంటుందని ముఖ్య మంత్రి గారికిని, ఉప ముఖ్య మంత్రిగారికిని, ఆర్థిక శాఖా మంత్రి గారికిని, ఇతరసభ్యులందరికిని మనవి చేస్తున్నాను.

ఇక రాజ్ administration విషయంలో మన రైతాంగానికి మన ప్రభుత్వోద్యోగులు సరియైన మర్యాద ఇచ్చి వారిని గౌరవించడం లేదు. Administration అంతా vernacularisation అయితే రైతాంగానికి ప్రజలకు చాలా అనుకూలంగా ఉంటుంది. అప్పుడు ఈ distinction between class and mass అనేది పోతుంది. లేక పోతే ఇప్పుడు వీరికి ప్రభుత్వములో సరియైన మర్యాద ఇవ్వడంలేదు. రైతులు తాలూకాఫీసులకు పోయినప్పుడు వారు కూర్చునేందుకు ఏలాటి సౌకర్యము లేదు, వారిని చాలా హీనంగా చూస్తున్నారు. మన ప్రజా ప్రభుత్వములో, మన దేశానికి మన ప్రభుత్వానికి వెన్నెముక అయినటు వంటి రైతాంగాన్ని మనం గౌరవించనక్కరలేదా ? వారు కూర్చునేందుకు తాలూకాఫీసులలో రెండు బెంచీలైనా ఎందుకు వేయకూడదని అడుగు తున్నాను. మనకు వోటుఇచ్చి మనలను ఎన్నుకొనినపరిపాలకులంతా మన కంటే పెద్దవారని వారిని చూడవలసిన విధమిదేనా ? వారికి గౌరవ మర్యాదలు అక్కరలేదా ? వారు ఆఫీసులకు పనిమీద

వచ్చినప్పుడు వారు కూర్చుండుటకు 1, 2 బెంచీలనైనా ఏర్పాటు చేయించకూడదా ? తరువాత వారినుండి ఏమైనా అర్జీలు వచ్చినట్లయితే వాటికి 5 రూపాయలైనా లంచాలు యివ్వకపోతే వాటిని చించి వేయడం జరుగుతున్నది. ఈ విషయంలో ఎన్నో నిదర్శనాలు చూపించగలను. సాక్షులు కూడ ఉన్నారు. Substancial cases ఉన్నాయి. ఈ లంచగొండి తనము పోయ్యేంతవరకు పరిపాలన బాగుపడదని, ప్రజలు సంతృప్తి చెందరని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER:—Time is over. The hon. Member will please sit.

Sri BOJJA APPALASWAMI:— అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశములో కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు ప్రతిపాదించినటువంటి ఈ బడ్జెటును విమర్శించడమే గాని, మెచ్చుకొనడానికి తాహతు లేదు అనుకొంటాను. ఎందుకంటే ఆర్థికశాస్త్రవేత్తలు, నిపుణులుమాత్రమే దీనియొక్క మంచిచెడ్డలు, లోటుపాట్లు కనుక్కోగలరు. అయినప్పటికీ, అటు కాంగ్రెస్‌పార్టీ సభ్యులు, యిటు ప్రతిపక్షసభ్యులు, ప్రతివారు ఏదో కొంచెము నిరాశ, నిస్పృహ వెల్లడిస్తూ చర్చిస్తున్నారు. కాబట్టి, ఈ బడ్జెటు చాలమట్టుకు సభ్యులందరికికూడ తృప్తికరంగా లేదు అని అనుకొంటాను. 40, 50 కోట్లు ఆంధ్రరాష్ట్రము ఖర్చుపెడుతున్నప్పటికి, ఏవర్గానికికూడ సంతృప్తి లేకుండా ఉండడం ఆశ్చర్యకరంగావున్నది. నామట్టుకు నాకు తృప్తికరంగా కన్పడలేదు. ఎందుకంటే, గత ఎన్నో సంవత్సరాలనుంచి మీరు హరిజనాభ్యుదయం, హరిజనాభ్యుదయం అంటూ గొప్పగా చెప్పుతూ వచ్చారు. ఈ విషయంగురించి విమర్శిస్తున్నందుకు మీ అందరికికూడ కోపమురావచ్చును. ఎంతోమంది ఈ విషయాన్నిగూర్చి ఎన్నోసార్లు అప్పటికప్పుడు విమర్శించారు. దాన్నిగురించి నేనుకూడ విమర్శించడమంటే, అది మీకు అరణ్యరోదనముగా కన్పడవచ్చును. ఈ విషయముగురించి ఎంతమంది విమర్శించినా, వింటూండడమేగాని, దానికి గాను యేమీ చర్యలు తీసుకొన్నట్లు నాకు కనపడలేదు. ఈ బడ్జెటులో ఏదో కొంతైతే మేలు జరుగుతుందని ఆశించాము. ఎందుకంటే, ఇదివరలో ప్రకాశంపంతులుగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఒకకోటి రూపా

Sri Bojja Appalaswami] [10h March 1954

యలు హరిజనులకొరకు ప్రత్యేకించి, ప్రతిఏడు 50, 60 లక్షల రూపాయలు ఖర్చుపెడుతూ ఉండినారు. అందువల్ల, యిప్పుడుగూడ ప్రకాశం పంతులుగారు ప్రధానమంత్రిగా ఉన్నారు. కాబట్టి, కనీసము 70 లక్షల రూపాయలైనా హరిజనాభ్యుదయంకోసం ఖర్చుపెడతారని ఆశించాము. కాని, 56 లక్షలుమాత్రము యిందుకొరకు ఖర్చుపెడుతూ, అందులో 10 లక్షల నిధిని ఏర్పాటుచేశారు. ఇది చాలా అసంతృప్తికరంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. కనీసం 75 లక్షల రూపాయలైనా కేటాయించినట్లయితే, 50 లక్షలు administration కు పోయినప్పటికిని, కేవలం 20 లక్షలైనా హరిజనులకు అందగలదు. ఇప్పుడు యీ ప్రభుత్వమువారు, హరిజనులకు scholarships కని, hostels మొదలగువాటికని, 2, 3 లక్షలుమాత్రం ఖర్చుపెట్టుచుండుట చాలా శోచనీయంగా వున్నది. 10 సంవత్సరములనుంచి హరిజనులకు నివాసస్థలాలు యిస్తామని చెప్పుతున్నారు గాని అందుకు సరియైన ఏర్పాట్లు ఏమీ జరగలేదు. ఎన్నో సందర్భాలలో యీ స్థలాలగురించి చాలా తగాదాలు వచ్చినవి. హరిజనులు ఎన్నో కష్టాలకు గురికావలసివచ్చింది. ఈ విషయాలనుగురించి ప్రతిపక్షసభ్యులు ఎన్నోసార్లు విమర్శిస్తూనే వచ్చారు. ఇవన్నీ ప్రభుత్వానికి తెలియనివి కాదు. అయినప్పటికి హరిజనులకు చెప్పుకోదగినంత సహాయము జరగలేదు. నిజంగా మానవజాతిని ఉద్ధరించదలచుకొంటె తప్పక ఈ హరిజనులకు మొట్టమొదటి ప్రాధాన్యత నిచ్చి, వారిని ఉద్ధరించవలసి యుంటుందని ఆంధ్రప్రభుత్వానికి, ఆంధ్రప్రజానీకానికి హెచ్చరిక చేస్తున్నాను. నిజంగా హరిజనులు పడుతున్న యిబ్బందులు చెప్పతరమవికాదు. ఈ విషయములో పార్టీవివక్షత లేకుండా ప్రతివారు విమర్శిస్తున్నారు. హరిజనజాతి అన్నివిధాలా అడుగన పోయింది. కనుకనే యీవిధంగా విమర్శించవలసివచ్చింది. హరిజనులకు ఎన్నోలక్షలు ఖర్చుపెడుతున్నాము, ఉద్యోగాలు యిస్తున్నాము, యింకా వారికి తృప్తిలేదని గోపాలరెడ్డిగారు చెప్పారని తెలుస్తున్నది. నిజమే, కాంగ్రెసు ప్రభుత్వము కొంత ఖర్చుపెట్టియుండవచ్చు. కాని అది ఏమాత్రము తృప్తికరముగా లేదని చెప్పవలసియున్నది. ఎందుకంటె హరిజనులయొక్క పరిస్థితి గమనించినట్లయితే, వారు చాలా హీనస్థితిలో వున్నారు. వారిని ఉద్ధరించడానికి తృప్తికరమైన సహాయము ఏమిచేశారని అడుగుచున్నాను. ఉద్యోగాలలో చూచుకొన్నట్లయితే,

మన రాష్ట్రములో 189 తాశీల్దార్లు వుండగా, ఒక హరిజనుడైనా తాశీల్దారుగా ఉన్నాడా? లేడా? 89 శేజర్లువుంటే, అందులో ఒకే ఒక హరిజనుడున్నాడు. ఇక non-gazetted officers ఎన్నో వేలకుంటే, కని సము కొన్ని పదులుకూడ హరిజనులు ఉండరని తెలుస్తున్నది. ఇటువంటి పరిస్థితులుంటున్నప్పుడు, హరిజనాభ్యుదయం విషయంలో ఏమి చేస్తున్నారని తృప్తిపడవలసిన ప్రయత్నంలో నాకు అర్థంకావడంలేదు. దీన్ని గురించి సభ్యులందరు విమర్శిస్తున్నారంటే, ఆశ్చర్యపడవలసిన అవసరం లేదని చెప్పుచున్నాను. కనుక ప్రభుత్వము యిప్పుడు చేస్తున్న సహాయం యేమాత్రం చాలదని, హరిజనాభ్యుదయంకొరకు యింకా యెక్కువగా ఖర్చుపెట్టి, దాన్ని ప్రధానంగా తీసుకొని, వారిని ఉద్ధరించవలెనని కోరుతున్నాను.

తరువాత మరొక విషయము మనవి చేయవలసిందేమిటంటే, ఈబడ్జెటులో మా అమలాపురం తాలూకా గురించి ఏవిధమైన ఖర్చు పెట్టకపోవడం చాలా శోచనీయంగా ఉన్నది. అయితే, మీ అమలాపురం చాలా సస్యశ్యామలమైనటువంటి ప్రదేశము, సుఫలాం, సుజలాం అని దాన్ని పొగడి దానికేమికావలసిందని చెప్పుతారేమో. నిజమే అది అటువంటి సస్యశ్యామలైనటువంటి ప్రదేశమే. మరియు అది ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా, యావద్భారత దేశానికికూడ అన్నపూర్ణగా పరిగణించ వలసివుంటున్నది. అటువంటి అమలాపురం తాలూకాకు మీరేమి ఖర్చు పెడుతున్నారు, ఏమిసహాయం చేస్తున్నారని అడుగుతున్నాను. ఒక అణా అయినా దానికి ఖర్చుపెట్టదలచకుండుట చాలా శోచనీయంగా ఉన్నది దీనికి సరియైన సహాయంచేసి కాపాడక పోయినట్లయిన, ఆంధ్ర రాష్ట్రమేకాకుండా, యావద్భారతదేశముకూడా నష్టపడుతుందని హెచ్చరిస్తున్నాను. దేశములో ఉన్న పెద్ద నదీ లోయలలో రెండవదిగా ఈ గోదావరినదీ ముఖద్వారం ఇక్కడ ఉంటున్నది. కావలసిన నావలు, పడవలు నిర్మించుకొనడానికి అవకాశమున్నది. ఈనదిలో ఎప్పుడో కాటన్ దొరగారు కట్టిన ఆనకట్టలు తప్పితే ఈ కాంగ్రెసు ప్రభుత్వము చేసిందేమి లేదు. అమలాపురం తాలూకాలో, సరియైనటువంటి నీటి సౌకర్యములు కల్పుగలిగితే, కావలసినంత పంట పండించే అవకాశమున్నది. కాని ప్రభుత్వము దీని కేవిధమైన సహాయము చేస్తున్నట్లు కన్పడలేదు. ప్రణాళికలో

కొంత [illegible] సంబంధించి యింతవరకు ఏమిలేదు. కనుక ఈ విషయమై ప్రభుత్వము పట్టించుకుండా శ్రద్ధవహించి ఆ తాలూకాకు తగు సహాయం చేయవలెనని కోరుచున్నాను.

ఈ అదనపు పన్నులు విధించే విషయములో 10 రూపాయలు శిస్తులు కట్టేవారికి [illegible] విధించినట్లయితే, వారికి కష్టతరముగా వుంటుంది. 20 రూపాయలు శిస్తుకట్టే వాడిపైన యీ అదనపు పన్ను విధిస్తే కొంచెం [illegible] వుంటుంది. 200 రూపాయలు శిస్తుకట్టే వాడు 50 రూపాయలు [illegible] అదనంగా కట్టితే, నష్టము ఏమిటి? అటువంటి న్యాయానికి [illegible]. భాగ్యవంతులమీద పన్నువేస్తే కష్టము వుండదు. పన్నులమీద పన్నులువేస్తే, ఎంతసేపటికి పేదవారినే ఎక్కువగా బాధించినట్లవుతుంది. భాగ్యవంతులుగావుండి, ఎక్కువ రాబడివచ్చే వారిమీద యీ పన్నులు వేయడం మంచిదిగాని, పేదవారుగావుండి ఏదో విధంగా వ్యవసాయముచేసుకొని పొట్టకూటికి చాలకుండా జీవించేవారిమీద, వారికికూడా పొలము కొద్దోగొప్పో వున్నదనే సాకుతో అదనపుపన్నులు విధించడం న్యాయమేనా అని అడుగుతున్నాను. భాగ్యవంతులుగావున్న వారిమీద, పెద్దపెద్ద భూస్వాములమీద వేసినను వారు భరించగల స్థితిలో వుంటారు.

ఇప్పుడు ప్రభుత్వం ప్రజల ఆందోళనవల్ల యీ prohibition రద్దు చేయడము అవసరమవునా, లేదా అనేదాన్ని నిర్ణయించుటకు ఒక కమిటీని వేశారు. కమిటీ రిపోర్టు వచ్చిందనిన్ని, అది ప్రభుత్వం పరిశీలనలో వున్నదని వింటున్నాము. పల్లెలలోవున్న మాల మాదిగవాళ్లే ఎక్కువగా యీ త్రాగుడుకు అలవాటుపడిన వారని అంటున్నారు. ఈ మాలమాదిగలకోసము యింతవరకు హరిజనోద్ధరణ అని ప్రభుత్వపక్షు సభ్యులు, ప్రతిపక్షు సభ్యులు అంటున్నారు. ప్రభుత్వము ఈ హరిజనులకొరకు ఏమి ప్రయోజనాలు కలిగించింది ఊరికి దూరముగా ఎక్కడనో మురికి ప్రదేశాలలో గుడిసెలు పాకలు వేసుకొని నివసిస్తున్న యీ పేదవాళ్ళసంగతి ప్రభుత్వము విచారించిందా? వాళ్లకు యిళ్లస్థలాలను యివ్వండి అని అంటే ప్రభుత్వము యింతవరకు అతీగతీ కనుక్కొన్న పాపాన పోలేదు. నిజంగా ఈ త్రాగుడుకు

అలవాటుపడిన వాళ్ళను ఆ అలవాటునుంచి తప్పించటానికి ప్రభుత్వా తలపెట్టినను, దీన్ని సక్రమంగా నిర్వహించలేక పోయింది. ఇప్పుడు ప్రభుత్వము prohibition తీసివేసేటట్లయితే, మాల, మాదిగలు అనబడుకొనే హరిజనులకుగాను, యీ prohibition వల్ల వచ్చే ఆదాయము, ఏమైనా ఖర్చుపెట్టదలచారా? దీని ఆదాయము తీసుకొని వెళ్ళి, ఏ electricity కోసమో, ఏ ప్రాజెక్టులకోసమో కైంకర్యము చేయదలచుకున్నారుగాని, హరిజనవాడ అని చెప్పబడే యీ మాలమాదిగలు నివసించే ప్రదేశములో రోడ్లువేయించారా, electricity పెట్టించారా, లాంతరులైనను పెట్టించారా? ప్రభుత్వము యీ మూడేండ్లనుండి ఏమి లాభము చేశారని అనుకుంటున్నారు. బ్రాహ్మణ అగ్రహారాలు లాగు యీ మాలపల్లెలు ఏమైనా వృద్ధికి తెచ్చారా? నేడు irrigation schemes అని, electricity అని, వాటిక్రింద ప్రభుత్వము 50, 60 లక్షలో ఖర్చు చేయబోతున్నారు. మురికి కూపాలలో యిండ్లకుగూడా సరియైన స్థలము వసతిలేకుండా నివసిస్తున్న యీ మాలపల్లెలలో ఏ మునిసిపాలిటీ వారుగాని, పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లుగాని, ఏవైన ప్రయోజనములు, వసతులు కల్పించటానికి, ప్రభుత్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఎందుకు చేయలేదని అడగలిగారా? ఈ హరిజనుల యెడల ఎంత నిరాదరణ చూపుచున్నారో ఎవరికి తెలియకుండా వున్నది? ప్రతిపక్ష సభ్యులుగాని, ప్రభుత్వము పక్షసభ్యులుగాని యీ మాలమాదిగ పల్లెలలోపలికి వచ్చి పరిశీలించారా?

Sri T. NAGI REDDI :— ప్రతిపక్ష సభ్యులు అధికారములో లేరు, మీరు ప్రతిపక్షసభ్యులను వదిలివేసి మాట్లాడండి.

Sri B. APPALASWAMI :— ప్రతిపక్షము కాదు. ఇటువంటి విషయాలలో ప్రభుత్వమునకు వచ్చే 50 కోట్లరూపాయలలో ఏ 30 కోట్లో యీ హరిజనాభివృద్ధికిగాను ఖర్చుచేయుగూడదా! గ్రామప్రాంతాలలో హరిజనులు, అక్కడ భూములు బాగుచేసి, పంటలు పండించి ప్రభుత్వానికి ఆదాయము రావటానికి కారణాభూతులని అని

పించుకోదగరా? గ్రామ ప్రాంతాలకు వెన్నెముకవంటి యీ హరిజనులను ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నారంటే ప్రజలలోను, యీ హరిజనులలోను గగ్గోలము ఎందుకు పుట్టదని అంటున్నాను. Prohibition తీసివేసి, దానివల్ల వచ్చే ఆదాయమును హరిజనోద్ధరణకుగాను ఖర్చుచేయకుండా ఏ Electricity Schemes కొరకో, ప్రాజెక్టుల కొరకో ఖర్చుచేయడము సమంజసమేనా అని అడుగుతున్నాను. ప్రభుత్వము దిక్కు-మొక్కు-లేని యీ పేదహరిజనుల సంగతి పాటించడము లేదని చెప్పకతప్పదు. ప్రభుత్వమువారు యిప్పటికైనను యీ పేద వాళ్ళమీద దయాదాక్షిణ్యము చూసి. వీరిని ముందుకు తీసుకువచ్చే మార్గము ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. టైము చాల సందున సగములో ముగించుచున్నాను.

Mr. SPEAKER :—The House stands adjourned till 11 A. M. tomorrow. (The House then adjourned)
